శ్రీ కంచి కామకోటి పీఠ ఆస్థాన సిద్ధాంతి

శ్రీ హేమలంబ నామ సంవత్సర

గంటల పంచాంగము

2017 2018



అపరిమితమైన గ్రహానుగ్రహమును
పొందుటకు ఉపయోగపడే
ప్రత్యేక వ్యాసం

ధర్మశాస్త్రాలకు అనుగుణంగా
మీ ఇంటిలో ఏర్పరచుకొనే
ప్రత్యేక వ్యాసం

పంచాంగ కర్త

బ్రహ్మశ్రీ లక్కావర్జుల పాండురంగ అప్పా గారి పుత్రుడు,యజ్ఞశ్రీనివాస సిద్ధాంతి గారి ప్రియ శిష్యుడు
కంచిపీఠ పరిపాలిత కాణిపర్తయ వేంచాంగకర్త ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆగమ సలహాదారులు.

"జ్యోతిష కేసరి" "జ్యోతిష చతురానన" "దైవజ్ఞ శిరోరత్న"

బ్రా॥శ్రీ॥ లక్కావర్జుల సుబ్రహ్మణ్య సిద్ధాంతి

గారిచే గుణింపబడినది

మోహన్ పబ్లికేషన్స్ రాజమహేంద్రవరం

వెల: 63-00

పంచాంగ కర్త

కంచిపీఠ ఆస్థాన సిద్ధాన్తి, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఆగమ సలహాదారులు

బ్రహ్మశ్రీ లక్కావఝ్ఝుల సుబ్రహ్మణ్య సిద్ధాన్తి

శ్రీ లలితాంబికా జ్యోతిషామృత నిలయం

హెడ్ ఆఫీస్

5-126, స్ట్రీట్ నెం. 7, బుద్ధా నగర్, బోడుప్పల్ సెల్: 9963732303

బ్రాంచ్ ఆఫీస్

సోమవరప్పాడు, ఏలూరు, ప.గో.జిల్లా, ఆ.ప్ర. సెల్: 9550017546

బ్రాంచ్ ఆఫీస్

ఆలేరు, యాదాద్రి జిల్లా, తెలంగాణ సెల్: 9866839560

Mohan Publications
LIKE US TO FOLLOW
facebook

మోహన్ పబ్లికేషన్స్
రాజమహేంద్రవరం

Mohan Publications
ANDROID APP ON
Google play

దృక్సిద్ధాంత ఆవశ్యకత పై ప్రత్యేక వ్యాసం,

గ్రహ, గ్రహణ మౌఢ్యాది

పంచాంగ గణితం పై ప్రత్యేక వివరణ

అను ఈ వివరములు నెట్ లో లభించే

మా కంచిపీఠ పంచాంగము పీడీయఫ్ లో ఉండవు

ఈ ప్రత్యేక వివరణలు కావలసిన వారు

నాచే గణించబడి మోహన్ పబ్లికేషన్స్ వారి ద్వారా

ముద్రితమైన కంచిపీఠ పంచాంగములోనే ఉండును.

కావలసిన వారు తీసుకోగలరు.

అన్ని అంశములూ పీడీయఫ్‌లో ఇవ్వలేను.

all copyrights to L.S.Siddhanthy

www.granthanidhi.blogspot.in

South India Drik Panchangam Publishers Association

No:9, 4th Street, Kalyan Nagar, Tambaram, Chennai 60045, Tamil Nadu, India
Email: prohithar@gmail.com Fax: 2226 1742

11.6.2016

Declaration on Telugu Yugadhi Date

Sukla Pradamai (Chaitra Sudha Pradama) thithi begins after 28th March sunrise and ends before 29th March sunrise.

As per Drik Sidhantha for year **Hemalamba Telugu yugadhi falls on 28th March 2017 Tuesday.**

Hereby requesting all publishers of Panchangam to kindly follow this directive.

Acknowledged by

Sri Math Panchangam (Narasiman) Vasan Panchangam
Srinivasan Panchangam (Naranarayanan)
Sabhari Panchangam (Sadhasivam)
Sri Mariamman Panchangam (Srinivasan)
Thiruvarul Sakthi Panchangam (Aruvel)
Sri Thanigai Panchangam (Balu Saravana)
Sri Kanchi Petha Paripalitha Panchangam (L.s.siddhanthy)

www.granthanidhi.blogspot.in

PRINCIPAL FESTIVALS AND ANNIVERSARIES
1938 SAKA ERA, 5116-17 KALI ERA (2016-2017 A. D.)

		1938 S.E.	5117 K.E.	2017 A.D.	
67	Guru Gobind Singh's Birthday	15 Pausha	(*ni*) *22 Pausha*	05 Jan.	(Thu)
68	Fateha Yazdahum (Giarhween Sharif)	20 Pausha	(*ni*) *27 Pausha*	10 Jan.	(Tue)
69	Lohri (Punjab, J & K), Bhogi (S. India)	23 Pausha	(*ni*) *30 Pausha*	13 Jan.	(Fri)
70	Pongal (S. India), Makaradi Snana, Tamil New Year's Day, Makara Samkranti (Bengal), Magha Bihu (Assam)	24 Pausha	(*ni*) 01 *Magha*	14 Jan.	(Sat)
71	Mattu Pongal (South India), Kanuvu	25 Pausha	(*ni*) *02 Magha*	15 Jan.	(Sun)
72	Netaji's Birthday	03 Magha	(*ni*) *10 Magha*	23 Jan.	(Mon)
73	Republic Day	06 Magha	(*ni*) *13 Magha*	26 Jan.	(Thu)
74	Sri Panchami, Sarasvati Puja, Vasant Panchami	12 Magha	(*ni*) *19* Magha	01 Feb.	(Wed)
75	Guru Ravidas's Birthday, Floating festival, Tai Poosam	21 Magha	(*ni*) *28* Magha	10 Feb.	(Fri)
76	Shivaji Jayanti	30 Magha	(*ni*) *07 Phalguna*	19 Feb.	(Sun)
77	Birthday of Swami Dayananda Saraswati (Founder of Arya Samaj)	02 Phalguna	(*ni*) *09 Phalguna*	21 Feb.	(Tue)
78	Birthday of Shri Ramakrishna (According to tithi)	09 Phalguna	(*ni*) *16 Phalguna*	28 Feb.	(Tue)
79	Ash Wednesday	10 Phalguna	(*ni*) *17 Phalguna*	01 Mar.	(Wed)
80	Birthday of Shri Chaitanya, Holikadahana, Dol yatra	21 Phalguna	(*ni*) *28 Phalguna*	12 Mar.	(Sun)
81	Holi	22 Phalguna	(*ni*) *29 Phalguna*	13 Mar.	(Mon)
		1939 S.E.			
82	Indian New Year's Day	01 Chaitra	(*ni*) *08 Chaitra*	22 Mar.	(Wed)
83	Vasanta Navaratrarambha, Chaitra Sukladi (Gudi Padava, Ugadi), Cheti Chand (Sindhi New Year's Day), Telugu New Year's Day	07 Chaitra	(*ni*) *14 Chaitra*	28 Mar.	(Tue)
84	Gauri Tritiya (Gangaur)	09 Chaitra	(*ni*) *16 Chaitra*	30 Mar.	(Thu)
85	Vasanti Pujarambha	13 Chaitra	(*ni*) *20 Chaitra*	03 Apr.	(Mon)
86	Annapurna Puja, Rama Navami	14 Chaitra	(*ni*) *21 Chaitra*	04 Apr.	(Tue)
87	Mahavira Jayanti (Jain)	19 Chaitra	(*ni*) *26 Chaitra*	09 Apr.	(Sun)
88	Hazrat Ali's Birthday	21 Chaitra	(*ni*) *28 Chaitra*	11 Apr.	(Tue)
89	Vaisakhi (Punjab, Haryana, Delhi, H.P. & Odisha), Visu (Kerala)	23 Chaitra	(*ni*) *30 Chaitra*	13 Apr.	(Thu)
			5118 K.E.		
90	Dr. B.R.Ambedkar Jayanti, Beginning of Nirayana 5118 K.E. Cheiraoba (Manipur), Good Friday	24 Chaitra	(*ni*) *01 Vaisakha*	14 Apr.	(Fri)
91	Vaisakhadi (Bengal), Bahag Bihu (Assam), Shilhenba (Manipur), Easter(Holy) Saturday	25 Chaitra	(*ni*) *02 Vaisakha*	15 Apr.	(Sat)
92	Easter Sunday	26 Chaitra	(*ni*) *03 Vaisakha*	16 Apr.	(Sun)

PUBLISHED BY
THE DIRECTOR GENERAL OF METEOROLOGY POSITIONAL ASTRONOMY CENTRE
INDIA METEORLOGICAL DEPARTMENT LODI ROAD, NEW DELHI

www.granthanidhi.blogspot.in

శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు

శ్రీ కంచికామకోటి పీఠ ఆస్థాన సిద్ధాంతి వారి

శ్రీ హేమలంబ నామ సంవత్సర

గంటల పంచాంగము

2017 **2018**

పంచాంగకర్త :

"జ్యోతిష కేసరి" "జ్యోతిష చతురానన" "దైవజ్ఞ శిరోరత్న"

బ్రహ్మశ్రీ దైవజ్ఞ లక్కావఝ్ఝుల సుబ్రహ్మణ్య సిద్ధాంతి

AP ENDOWMENTS AGAMA ADVISOR, KANCHI PETHA PANCHANGAKARTHA

WWW.SIDHANTHI.COM

e-mail: lssiddhanthy@gmail.com, lssiddhanthy.blogspot.com

9963732303, 9550017546, 9866839560.

© **All Copyrights to L.S.SIDDHANTHY**

మోహన్ పబ్లికేషన్స్

అజంతా హోటల్ ఎదురుగా,

కోటగుమ్మం, రాజమండ్రి -533 101.

WWW.MOHANPUBLICATIONS.COM

google play store / mohan publications

facebook Like us to follow /Mohanpublications

sale e-books - www.**kinige**.com / **daily Hunt** app

www.granthanidhi.blogspot.in

॥ గురువందనమ్ ॥

శ్రీలక్ష్మీగణపతయే నమః శ్రీమాత్రే నమః శ్రీగురు దక్షిణామూర్తయే నమః

శ్లో॥ స్కందత్రయాత్మకం శాస్త్రం ఆద్యాం సిద్ధాన్త సంజ్ఞికం !
ద్వితీయం జాతకస్కందం తృతీయం సంహితాహ్వయం !!
శ్లో॥ యథాశిఖమయూరాణాం నాగానాం మణయోయథా !
తత్తద్వేద వేదాంగ శాస్త్రాణాం సిద్ధాన్తం మూర్ధినిస్థితం !!

విద్వజ్జనులకు నా నమస్కారం.

నాపై అపారమైన కరుణాకటాక్షములతో నన్ను అనుగ్రహించి నాకు శ్రీముఖమును ప్రసాదించిన **శ్రీకంచికామకోటి పీఠ జగద్గురువులు శ్రీశ్రీశ్రీ జయేంద్ర సరస్వతీ మహాస్వామి వారికి, శ్రీశ్రీశ్రీ విజయేంద్ర సరస్వతీ మహాస్వామి వారికి** నా శతకోటి వందనములు.

ఈ ప్రపంచమునందు గల అనేక శాస్త్రములకు ప్రాణ రూపమైనటువంటి స్కందత్రయాత్మకమగు జ్యోతిష శాస్త్రమును ఎంతో చక్కగా అతి తక్కువ కాలంలో నామీద ఎనలేని ప్రేమ, వాత్సల్యములతో నేర్పిన నా గురువర్యులు **బ్ర॥శ్రీ॥వే॥ యజ్ఞా శ్రీనివాస సిద్ధాన్తి గారికి** శతసహస్రాధిక ప్రణామములు. శాస్త్ర పరముగా నాకు అనేక విధములుగా సందేహ నివృత్తి చేసిన,చేస్తున్న **బ్ర॥శ్రీ॥ బి.మణికంఠన్ గారికి,** నన్ను ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రేరేపించిన నా స్మార్త గురువర్యులు **బ్ర॥శ్రీ॥వే॥ మార్తి వెంకట్రామశర్మగారికి, బ్ర॥శ్రీ॥వే॥ మంచినీళ్ల పాండురంగశర్మగారికి, బ్ర॥శ్రీ॥వే॥కుప్పా.శివసుబ్రహ్మణ్య అవధాని** (M.A."Tripul") **గారికి బ్ర॥శ్రీ॥వే॥మార్తి లక్ష్మీ నరసింహశాస్త్రి గారికి,** మరియు మా పితామహులు **బ్ర॥శ్రీ॥వే॥ లక్కావర్జుల పాపయ్య శాస్త్రి గారికి, బ్ర॥శ్రీ॥వే॥ వేలమూరి సుబ్రహ్మణ్య శాస్త్రి గారికి,** మా పెద్దనాన్నగారైన **యల్.యస్.వి.శాస్త్రి** గారికి, మా పినతండ్రిగారైన **ఆంజనేయశర్మ** గారికి, ప్రత్యక్షంగా ఆశీస్సులనందించి నన్ను పలు విధములుగా ప్రోత్సహించిన నా **మాతా పితరులకు** నా కృతజ్ఞతాపూర్వక శతాధిక వందనములు.

శ్లో॥ ఏక మేవాక్షరం యస్తు గురుః శిష్యః ప్రబోధయేత్ !
పృథివ్యాం నాస్తి తద్రవ్యం యద్ధత్వా చానృణీ భవేత్ !!

అన్నట్లుగా నాకు ఉపకారం చేసిన పై గురువర్యులందరికీ గురు ఋణం తీర్చు ద్రవ్యం కనిపించక కృతజ్ఞతతో పాదాభివందనములు చేయుచూ .....

నా ఉపాస్యదైవమగు శ్రీ లలితాత్రిపురసుందరీదేవి ఈ **"హేమలంబ" నామ సంవత్సరం** లో జనులందరికీ భోగభాగ్యములను ప్రసాదిస్తూ ప్రతి సం॥ ఈ పంచాంగం జనులందరికీ మోద, ఆమోదములను కల్గించాలని ఆశిస్తూ....

మీ ... "దైవజ్ఞ" యల్. సుబ్రహ్మణ్య సిద్ధాన్తి

www.granthanidhi.blogspot.in

THE NOBLE ASTROLOGICAL HOUSE OF INDIA

శ్రీ లలితాంబికా జ్యోతిషామృత నిలయం వారి
ఉగాది శుభాభినందనములతో...

శ్రీ హేమలంబ నామ సంవత్సర

కంచిపీఠ పరిపాలిత కాలనిర్ణయ పఞ్చాఙ్గమ్ - ౧౦

కటాక్షోదయార్ద్రాం
కరే జ్ఞానముద్రాం ।
కళాభిర్వినిద్రాం
కలాపై సుభద్రాం ।

పురంద్రీం వినిద్రాం
పురస్తుంగభద్రాం ।
భజేశారదాంబా
మజస్రంమదంబాం ॥



దృక్సిద్ధాంత ఆవశ్యకత, పంచాంగ సంస్కరణ పై ప్రత్యేక వివరణ

అహర్గణాదిగా గ్రహణ,మౌఢ్య గణితాదులు వివరణాత్మక ప్రత్యేక వ్యాసం

పంచాంగ కర్త :

బ్రహ్మశ్రీ లక్కావఝ్ఝుల పాండురంగ శాస్త్రి గారి పుత్రుడు, యజ్ఞ శ్రీనివాస సిద్ధాంతి గారి ప్రియ శిష్యుడు
కంచిపీఠ పరిపాలిత కాలనిర్ణయ పంచాంగకర్త, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆగమ సలహాదారులు,
"జ్యోతిష కేసరి" "జ్యోతిష చతురానన" "దైవజ్ఞ శిరోరత్న"

బ్రా॥శ్రీ॥ దైవజ్ఞ లక్కావఝ్ఝుల సుబ్రహ్మణ్య సిద్ధాన్తి

గారిచే గుణింపబడినది

జాతక, వాస్తు, ముహూర్త, ప్రశ్న, వివాహ, దేవాలయ వాస్తు, దేవాలయ ప్రతిష్ఠాది వైదిక కార్యక్రమాదుల నిర్వాహణ

సెల్ : **9963732303, 9550017546, 9866839560,**

www.sidhanthi.com **e-mail :** lssiddhanthy@gmail.com www.lssiddhanthy.blogspot.com

©All Copyrights to L.S.SIDDHANTHY

www.granthanidhi.blogspot.in

పంచాంగకర్త పరిచయం

పేరు	:	**లక్కావర్ఝుల సుబ్రహ్మణ్య సిద్ధాన్తి** (యల్.యస్.సిద్ధాన్తి)
జననం	:	01-01-1988. (ప్రభవ సం॥ పౌష్య శు॥ త్రయోదశి)
తల్లిదండ్రులు	:	**యల్. పాండురంగశాస్త్రి, రమాదేవి** గార్లు
జన్మస్థలం	:	గ్రా॥ సోమవరప్పాడు, మం॥ దెందులూరు, ఏలూరు ప.గో.
ప్రస్తుత నివాసం	:	హైద్రాబాద్. సెల్ నెం. 9963732303, 9550017546.
విద్యార్హత, గురువులు	:	శ్రీవేంకటేశ్వర వేదసంస్కృత పాఠశాలలో **మార్తి వెంకట్రామ శర్మ** గారి వద్ద వైదిక స్మార్తం, **యజ్ఞ శ్రీనివాస సిద్ధాన్తి** గారి వద్ద స్కందత్రయం (సిద్ధాన్తం, జ్యోతిషం, సంహిత) పూర్వసిద్ధాన్తం, కేత్కరీయ జ్యోతిర్గణిత దృక్ సిద్ధాన్తం, దేవాలయ వాస్తు, ఖగోళ గణితం, **మణికంఠన్** గారి వద్ద కేరళీయ ప్రశ్నా శాస్త్రం, ధర్మశాస్త్రం దూరవిద్యలో యం.ఏ.
వృత్తి	:	2008 వ సం॥ నుండి సశాస్త్రీయమైన దృక్ సిద్ధాన్త రీత్యా శ్రీకంచి పీఠ పరిపాలిత **శ్రీకాలనిర్ణయ పంచాంగమును గణించుట**, పంచదశకర్మలు, దేవాలయ ప్రతిష్ఠాదులు, ఉగ్రరథ, భీమరథ, రుద్ర, సుదర్శన, చండీయాగాదులు చేయించుట, **ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆగమ సలహాదారులు.**
ప్రవృత్తి	:	157 దేశములకు కాలసవరణతో తిథి నక్షత్ర వర్జ్యాది గ్రహణ వివరములను ఇంటర్‌నెట్ ద్వారా అందించుట, పూరాతన గ్రంధములను, తాళపత్ర ప్రతులను పరిశోధన చేసి తెలుగులోకి అనువదించుట, నల్లగొండ, వరంగల్, రంగారెడ్డి వైదికబ్రాహ్మణ సంఘములకు పంచాంగమును అందించుట, ఉచితముగా జ్యోతిష విద్యాబోధన చేయుట, పుత్రజాతకము ద్వారా వంశములోని వారి జాతకములను పరిశీలించుట అంశము పై పరిశోధించుట, అపోలోవారి "బీ పాజిటీవ్" మాసపత్రికకు వ్యాసములు అందించుట
సన్మానములు	:	మాజీ సిక్కిం గవర్నర్ వి.రామారావు గారితో **"జ్యోతిషకేసరి"** తేజ ఆర్ట్స్ వారి తరుపున సి.నా.రే. గారితో **పండితసత్కారం** నల్లగొండ వైదిక బ్రాహ్మణ సంఘం, రంగారెడ్డి వైదిక బ్రాహ్మణ సంఘం వార్ల తరుపున **పండిత సత్కారం** వైష్ణవీ ఆర్ట్స్ వారి తరుపున **"జ్యోతిషచతురానన"** శ్రీకంచిపీఠం జగద్గురువుల సమక్షంలో పండిత సదస్సులో **"దైవజ్ఞ సత్కారం"** విఖనస ఆర్ట్ తెనాలి వారి తరుపున **"దైవజ్ఞ శిరోరత్న"** భక్తి టీ.వి. వారి తరుపున కోటిదీపోత్సవంలో **"దైవజ్ఞ సత్కారం"** శ్రీశృంగేరీ పీఠ జగద్గురువుల చే **"పండిత సత్కారం"**

www.granthanidhi.blogspot.in

☎ : 044-27222115
Fax : 044-27224305, 372090060
Email :-skmkanci@md3vsnl.netin

Sri Chandramouleeswaraya Namaha:
Sri Sankara Bhaghavadpadacharya Paramparagatha Moolamnaya Sarvagnapeeta :
His Holiness Sri Kanchi Kamakoti Peetadhipathi
JAGADGURU SRI SANKARACHARYA SWAMIGAL
Srimatam Samsthanam
No. 1, Salai Street, Kanchipuram - 631 502.

యాత్రాస్థానం – విజయవాడ
తిథి – శ్రావణ శుద్ధ షష్ఠి (దుర్ముఖ)

శ్రీముఖమ్

వేదమున విధించబడిన నిత్యశ్రౌతస్మార్తాది సకల సత్కర్మానుష్ఠానమునకు తగిన కాలము నిర్ణయించుట జ్యోతిశ్శాస్త్రపు ముఖ్యప్రయోజనము. జటిల గణిత సాధ్యమైన తిథివార నక్షత్ర యోగకరణాదుల నిర్ణయము బహుప్రాచీన కాలము నుండి అట్టి గణనమునందు నిష్ణాతులైన మనపంచాంగకర్తలు చేయుచూ వచ్చుచున్నారు. కాగా కొన్ని పంచాంగములందు గ్రహణాది ప్రత్యక్ష గోచరములు కూడా తప్పిపోయెడి పొరపాట్లు దొర్లుచున్నవి. ఇట్టి ప్రమాదములను పరిహరించుటకు, తగునిర్ణయములు తీసుకొనుటకు దోహదముగా **శ్రీమఠం** పరాపర గురువుల కాలము నుండి **పంచాంగ పండిత సదస్సులు** నిర్వహించుచున్నది.

ఈసంవత్సరము కూడా ఆగస్ట్ 8 వ తారీఖు నుండి రెండుదినములు ఈ సదస్సు జరిగినది.

గత నాలుగు సంవత్సరములుగా ఈసదస్సుకు వచ్చి చర్చలలో ప్రధాన భూమికను నిర్వహిస్తున్న శ్రీ **దైవజ్ఞ యల్.సుబ్రహ్మణ్య సిద్ధాన్తి** గారు **2008** నుండి **శ్రీకంచికామకోటి పీఠ పరిపాలిత కాలనిర్ణయ పంచాంగమును** వెలువరించుచున్నారు. ఇందలి నిర్ణయములన్నియూ శ్రీమఠమునందు నిర్వహింపబడు పంచాంగ పండిత సదస్సు నందు ఆమోదింపబడినవిగా ఉండును.

శ్రీ హేమలంబ నామ సంవత్సరమునకు కూడా ఇదేవిధముగా పంచాంగము వెలువరించబోవుచున్నారని తెలుసుకొని ఎంతయో సంతసించినాము.

ఆస్తికులందరూ ఈ పంచాంగమును తమ అనుష్ఠానములలో ఉపయోగించుకుని ఫలితములను పరిపూర్ణముగా పొందగలరు గాక యనియు, పంచాంగకర్తకు సకలశ్రేయోభివృద్ధి కలుగగలదనియు నారాయణస్మృతి పూర్వకముగా ఆశీర్వదించుచున్నాము.

నారాయణస్మృతిః

www.granthanidhi.blogspot.in

విషయ సూచిక

ఇష్టదేవతా ప్రార్థన 8-12
ద్వాదశ రాశుల వారికి స్తోత్రములు 13
నామనక్షత్ర,రాశి,గణ,నాడి పొంతనములు 14
సందిగ్ధముగా ఉన్నపేర్లకు వివరణ 15
కలశ,వృషభ చక్రం 16
ప్రయాణమునకు ఆనందాది యోగములు 17
తారాబల చక్రం 18
దినాధిపతుల, తారాబల ఫలములు 19
ప్రతిదిన హోరా చక్రం 20
హోరాధిపతుల ఫలములు 21
గౌరీపంచాంగం 22
శ్రీహేమలంబ సం।। నిర్ణయపీఠిక 23
శ్రీహేమలంబ సం।।ఫలితాంశం 24-25
వర్షలగ్న జగల్లగ్న ఫలితములు 26-27
అబ్దఫలనిరూపణ, ఫలితాంశములు 28
రాజాది నవనాయక, ఉపనాయక
నిర్ణయ ఫలితములు 29-33
వాస్తుకర్తరి, మౌఢ్య, పుష్కర నిర్ణయములు 34
గ్రహణ నిర్ణయములు 35-37
వర్షధాన్యాదుల నిర్ణయం 38-39
కార్తెల వివరములు 40
కందాయ ఫలములు, ఆదాయవ్యయములు 41
పండుగల నిర్ణయములు 42-55
వైష్ణవ తిరునక్షత్ర, మధ్వ పుణ్యతిథులు 56-57
సంక్రమణ పుణ్యకాల వివరములు 58-59
గ్రహ సంచారములు 60-68
అష్టసిద్ధాంత సార శుభకాలములు 69
శ్రీహేమలంబ సం।।మాసాధిపతులు 70
మాసాధిపతులు ఫలితములు 71
అదృష్ట సంఖ్యా వివరములు 72
ఏకవింశతి మహాదోషములు,అపవాదములు 73-78
వివాహాది శుభముహూర్తములు 79-88
కాల మహిమ 89
మేష రాశి ఫలితములు 90-91
వృషభ రాశి ఫలితములు 92-93
మిథున రాశి ఫలితములు 94-95
కర్కాటక రాశి ఫలితములు 96-97
సింహ రాశి ఫలితములు 98-99
కన్య రాశి ఫలితములు 100-101
తుల రాశి ఫలితములు 102-103
వృశ్చిక రాశి ఫలితములు 104-105
ధనూ రాశి ఫలితములు 106-107
మకర రాశి ఫలితములు 108-109
కుంభ రాశి ఫలితములు 110-111
మీన రాశి ఫలితములు 112-113
వధూవర గుణమేళన చక్రం 114-115
శంఖుస్థాపనాది శుభముహూర్తములకు
యోగ్యమైన తిథివార నక్షత్ర
లగ్న శుద్ధి చక్రం 116-117
శిశుజనన పాదదోషవివరములు 118-119
వివాహ విషయమై అష్టకూటాది వివరములు 120-121
కుజదోషము వివరణ 122
ఉపయుక్త విషయములు 123-124
రాహుకాల, దుర్ముహూర్త, ఘాతవివరములు 125
శుభకార్యములకు శుభ సమయములు 126
పురిటి విషయములు 127
బిడ్డల విషయమై శుభాశుభములు 128
విద్యా విషయమై శుభాశుభములు 129
వ్యాపార విషయమై శుభాశుభములు 130-131
గృహ విషయమై శుభాశుభములు 132
వ్యవసాయ విషయమై శుభాశుభములు 133-135
జననకాల నక్షత్ర ఫలితములు 136-137
బాలారిష్టాది వివరములు 138
మృత విషయమై గృహ విసర్జన వివరములు 139
రజస్వలా విషయములు 140
ఆశౌచ సమయ నిర్ణయ చక్రం 141-144
బల్లిపాటు, శరీరమదురుట ఫలములు 145
ప్రయాణ సంబంధ విషయములు 146
స్వప్న విషయములు 147
రవ్యాది గ్రహ వివరములు 148
దశాంతర్దశా చక్రం 149
శాస్త్రీయ వాస్తువివరణ 150-156
సంఖ్యాశాస్త్రం 157
సూర్యోదయ, సూర్యాస్తమయ చక్రం 158-159
దేశాంతర సంస్కార చక్రం 160-161
ప్రతిదిన గ్రహస్ఫుట చక్రం 162-176
ప్రతిదిన లగ్నాంతకాలములు 177-186
శ్రీహేమలంబ నామ సం।।
తిథ్యాది పంచాంగం 187-223
ఉపవాస వ్రతతిథి పట్టిక 224
దృక్సిద్ధాంతావశ్యకత పై వివరణ 225-233
గ్రహ గణితం ప్రత్యేక వ్యాసం 234-244

www.granthanidhi.blogspot.in

పంచాంగ శ్రవణ ఫలం

వేదాఙ్గమగ్ర మఖిలం జ్యోతిషాం గతికారణమ్ । ఆరధయన్వివస్వన్తం తపస్తేపే సుదుశ్చరమ్ ।
వికలానాం కలా షష్ట్యా తత్షష్ట్యా భాగ ఉచ్యతే । తత్రింశత్ భవేద్రాశిః భగణో ద్వాదశైవతే ॥
తిథిర్వార నక్షత్రం యోగః కరణమేవచ । పఞ్చాఙ్గమితి విఖ్యానాం లోకానాం ఉపకారకః ॥
వారశ్చ ఘటికాచైవ దివనిత్యా తతః పరమ్ । వర్షమాస యుగశ్చైవ పరివృత్తిః అనుక్రమాత్ ॥
తిథేశ్చ శ్రియమాప్నోతి, వారాదాయుష్య వర్ధనం। నక్షత్రాదుద్ధరతే పాపం, యోగాద్రాగ నివారణం।
కరణాత్కార్య సిద్ధిశ్చ పంచాంగ ఫలముత్తమం। కాలవిత్కర్మ కృద్ధీమాన్ దేవతానుగ్రహం లభేత్

వేదములకు నేత్రస్థానమైనటువంటి జ్యోతిష శాస్త్రమునకు మూలాధారము వికలలు, కలలు, ఘడియలు, రాశులు, భగణములు, వర్షమాసాది గణితములసమాహారమగు పంచాంగము. ఈ పంచాంగము 5భాగములతో ఉండును. తిథి, వారము, నక్షత్రము, యోగము, కరణము అను ఈ అయిదింటినీ తెలుసుకుని శుభాశుభకర్మలను ఆచరించవలయును.

తిథులయందు జయ, భద్ర, నంద, రిక్త, పూర్ణ తిథులను భేదములు కలవు, ఒక్కొక్క తిథియందు ఒక్కొక్క కర్మ అతిశీఘ్రముగా ఫలించును. అట్టి తిథిని ప్రతినిత్యము తెలుసుకొనుట వలన కీర్తి ధనవృద్ధి కలుగును.

ఛాయాగ్రహములుకాక మిగిలిన సప్తగ్రహములకు సంకేతముగా ఏర్పడిన వారమును ప్రతిన్యిము తెలుసుకొనుట వలన ఆయుర్వృద్ధి కలుగి ఆపదలు తొలగును.

నక్షత్రముల యందు క్షిప్ర, దస్ర, మైత్ర, మృదు, స్థిర, ఉగ్ర, సాధారణ, చర అనుభేదములు కలవు, ఒక్కొక్క నక్షత్రమందు ఒక్కొక్క కర్మ అతిశీఘ్రముగా ఫలించును , అట్టి అశ్విన్యాదిగా కల 27నక్షత్రములను తెలుసుకొనుట వలన పాపక్షయమగును.

విష్కుంభాదిగా కల 27యోగములను తెలుసుకొనుట వలన రోగనివారణ జరుగును.

బవాదిగా కల 11 స్థిర, చర కరణములను తెలుసుకొనుట ద్వారా కార్యసిద్ధి కలుగునని శాస్త్రవచనము.

తిథులు ः పాడ్యమి, చవితి, షష్ఠి, అష్టమి, నవమి, ద్వాదశి, చతుర్దశి, అమావాస్య, అవమ, త్రిద్యుస్పృక్ ఈ తిథులు అశుభప్రదములు.

వారములు ः ఆదివారము, మంగళవారము, శనివారములు అశుభప్రదములు.

నక్షత్రములు ः భరణి, కృత్తిక, పునర్వసు, ఆశ్రేష, మఖ, పూర్వఫల్గుణి, విశాఖ, జ్యేష్ఠ, పూర్వాషాఢ, పూర్వాభాద్ర నక్షత్రములు అశుభప్రదములు.

యోగములు ः విష్కుంభము, గండము, అతిగండము, శూలము, వ్యాఘాతము, వ్యతీపాత్, వైధృతి యోగములు అశుభప్రదములు.

కరణములు ः శకుని, చతుష్పాత్, నాగవ, కింస్తుఘ్న కరణములు అశుభప్రదములు.

ఈ విధముగా తిథి, వార, నక్షత్ర, యోగ, కరణాది వివరములను తెలుసుకుని ప్రతి పనులయందు ఏవిధముగా ప్రారంభించాలో, ఏసమయములో ప్రారంభించాలో అను విషయములను తెలుసుకుని ఆచరించిన విఘ్నములు లేకుండా సర్వ కార్యములు త్వరితముగా సిద్ధించునని శాస్త్రవచనము.

యజ్ఞా వంశాబ్ధి చంద్రాయ శ్రీనివాస మహాత్మనే !

కళ్యాణ పుర వాసాయ దైవజ్ఞ గురవేనమః !!

www.granthanidhi.blogspot.in

నవగ్రహ స్తోత్రము

(గ్రహ దోషముల నివృత్తికై చదువ వలసిన స్తోత్రం)

శ్లో॥ వందనం సుముఖోదేవ వందనం చాఖువాహన ।
వందనం విఘ్నరాజాయ వందనం స్కంద పూర్వజ ॥

శ్లో॥ ఆదిత్య ప్రముఖాః ఖేటాస్తధా మేషాదిరాశయః ।
లోకానాముపకర్తారః పాతుమామిహ సర్వదా ॥

శ్లో॥ జపాకుసుమ సంకాశం కాశ్యపేయం మహాద్యుతిమ్ ।
తమోరిం సర్వపాపఘ్నం ప్రణతోస్మి దివాకరమ్ ॥

శ్లో॥ దధిశంఖ తుషారాభం క్షీరోదార్ణవ సముద్భవమ్ ।
నమామి శశినం సోమం శంభోర్మకుట భూషణమ్ ॥

శ్లో॥ ధరణీ గర్భ సంభూతం విద్యుత్కాంతి సమప్రభమ్ ।
కుమారం శక్తిహస్తం తం మంగళం ప్రణమామ్యహమ్ ॥

శ్లో॥ ప్రియంగు కలికాశ్యామం రూపేణా ప్రతిమం బుధమ్ ।
సౌమ్యం సౌమ్య గుణోపేతం తం బుధం ప్రణమామ్యహమ్ ॥

శ్లో॥ దేవానాంచ ఋషీణాంచ గురుం కాంచాన సన్నిభమ్ ।
బుద్ధిమంతం త్రిలోకేశం తం నమామి బృహస్పతిమ్ ॥

శ్లో॥ హిమకుంద మృణాళాభం దైత్యానాం పరమం గురుమ్ ।
సర్వశాస్త్ర ప్రవక్తారం భార్గవం ప్రణమామ్యహమ్ ॥

శ్లో॥ నీలాంజన సమాభాసం రవిపుత్రం యమాగ్రజమ్ ।
ఛాయ మార్తాండ సంభూతం తం నమామి శనైశ్చరమ్ ॥

శ్లో॥ అర్ధకాయం మహావీరం చంద్రాదిత్య విమర్ధనమ్ ।
సింహికా గర్భ సంభూతం తం రాహుం ప్రణమామ్యహమ్ ॥

శ్లో॥ ఫలాశ పుష్పసంకాశం తారాకా గ్రహమస్తకమ్ ।
రౌద్రం రౌద్రాత్మకం ఘోరం తం కేతుం ప్రణమామ్యహమ్ ॥

పై స్తోత్రములను, శ్లోకములను నిత్యం పఠించుట వలన సర్వగ్రహ దోషములు తొలగుట, కార్యములలో ఆటంకములు తొలగి, ఆయురారోగ్య భాగ్యములతో విద్యా, ఉద్యోగ వ్యాపారాదులలో లాభములు చేకూరును.

www.granthanidhi.blogspot.in

గణేష పంచ రత్నమాల



శ్లో॥ ముదాకరాత్త మోదకం సదావిముక్తి సాధకం ।
కళాధరావ తంసకం విలాసిలోక రక్షకమ్ ।
అనాయకైక నాయకం వినాశి తేభ దైత్యకం ।
నతాశుభాశు నాశకం నమామితం వినాయకమ్ ॥ 1

శ్లో॥ నతేతరాతి భీకరం నవోది తార్క భాస్వరం ।
నమస్సురారి నిర్జరం నతాధి కాపదుర్ధరమ్ ।
సురేశ్వరం నిధీశ్వరం గజేశ్వరం గణేశ్వరం ।
మహేశ్వరం తమాశ్రయే పరాత్పరం నిరంతరమ్ ॥ 2

శ్లో॥ సమస్త లోక శంకరం నిరస్త దైత్య కుంజరం ।
దరేతరో దరం వరం వరేభవక్త్ర మక్షరమ్ ।
కృపాకరం క్షమాకరం ముదాకరం యశస్కరం ।
మనస్కరం నమస్కృతాం నమస్కరోమి భాస్వరమ్ ॥ 3

శ్లో॥ అకించ నార్తి మార్జనం చిరంత నోక్తి భాజనం ।
పురారి పూర్వ నందనం సురారిగర్వ చర్వణమ్ ।
ప్రపంచనాశ భీషణం ధనంజయాది భూషణం ।
కపోలదాన వారణం భజేపురాణ వారణమ్ ॥ 4

శ్లో॥ నితాంతకాంత దన్తకాన్తి మన్త కాన్త కాత్మజమ్ ।
అచింత్య రూప మన్త హీన మన్తరాయ కృన్తనమ్ ।
హృదన్తరే నిరన్తరం వసన్త మేవ యోగినాం ।
తమేక దన్త మేవతం విచిన్తయామి సంతతమ్ ॥ 5

శ్లో॥ మహాగణేశ పంచరత్న మాదరేణ యోన్వహం ।
ప్రజల్పతి ప్రభాతకే హృదిస్మరన్ గణేశ్వరమ్ ।
ఆరోగతామ దోషతాం సుసాహితీం సుపుత్రతాం ।
సమాహితాయురష్టభూతి మభ్యుపైతి సోచిరాత్ ॥

॥ శ్రీ ఆది శంకరాచార్య కృత గణేష పంచరత్న మాలాస్తోత్రమ్ సంపూర్ణమ్ ॥

www.granthanidhi.blogspot.in

శ్లో॥ చక్రస్థే చతురే చరాచర జగన్నాధే జగత్పూజితే
వార్తాళీ వరదేవతాభయకరే వక్షోజ భారాన్వితే
విద్యేవేదకలాప మౌళి గుళికే విద్యుల్లతా విగ్రహే
మధ్యేపూర్ణ సుధారసార్ధ హృదయే మాం పాహిలలితాంబికే॥

శ్లో॥ నాదే నారదమంతురాద్య వినుతే నాదాంత నాదాత్మికే
నిత్యే నీలపతాత్మికే నిరుపమే నీవారశూకోపమే
కాంతే కామకళే కదంబ నిలయే కామే కరాంతస్థితే
మద్విద్యే మదభీష్టకల్పలతికే మాం పాహి లలితాంబికే ॥

శ్లో॥ మౌనవ్యాఖ్యా ప్రకటిత పరబ్రహ్మ తత్వం యువానం
వర్శిష్ఠాంతే వసదృషి గణైః ఆవృతం బ్రహ్మనిష్ఠైః ।
ఆచార్యేంద్రం కరకలిత చిన్ముద్ర మానందమూర్తిం
స్వాత్మారామం ముదితవదనం దక్షిణామూర్తిమీడే ॥

శ్లో॥ విశ్వం దర్పణ దృశ్యమాన నగరీ తుల్యం నిజాంతర్గతం।
పశ్యన్నాత్మని మాయయా బహిరివోద్భూతం యథా నిద్రయా
యస్సాక్షాత్కురుతే ప్రభోధసమయే స్వాత్మానమేవాద్వయం
తస్మై శ్రీ గురుమూర్తయే నమ ఇదం శ్రీదక్షిణామూర్తయే॥

శ్లో॥ విశ్వంపశ్యతి కార్యకారణతయా స్వస్వామిసంబంధతః
శిష్యాచార్యతయా తథైవ పితృపుత్రాద్యాత్మనా భేదతః
స్వప్నే జాగ్రతివాయఏషపురుషో మాయా పరిభ్రామితః
తస్మై శ్రీ గురుమూర్తయే నమ ఇదం శ్రీదక్షిణామూర్తయే॥

శ్లో॥ దత్తాత్రేయం మహాత్మానం వరదం భక్తవత్సలం
ప్రసన్నార్తిహరం వందే స్మర్తృగామీ నమావతు ॥

శ్లో॥ శరణాగత దీనార్త పరిత్రాణ పరాయణం
నారయణం విభుం వందే స్మర్తృగామీ నమావతు ॥

శ్లో॥ స్కందం షణ్ముఖం దేవం శివరూపం ద్విడ్భుజం
కుమారం స్వామినాథం తం కార్తికేయం నమామ్యహం ॥

శ్లో॥ ఆరోగ్యం పద్మబంధుర్వితరతు సతతం సంపదం శీతరోచిః
భూలాభం భూమిపుత్రస్సకలగుణయుతాం వాగ్విభూతిం చ సౌమ్యః
సౌభాగ్యం దేవమంత్రీ వితరతు సతతం భార్గవశ్శౌర్యమార్కిః
ధైర్యం రాహుశ్చ కీర్తిం సకల శుభయుతాం కేతురిష్టార్థ సిద్ధిమ్ ॥

శ్లో॥ **శ్రీ వేంకటాచలాధీశం శ్రియాధ్యాసిత వక్షసం**
శ్రిత చేతన మందారం శ్రీనివాసమహంభజే ॥

www.granthanidhi.blogspot.in

నిత్య పారాయణ శ్లోకములు

నిద్రలేచునప్పుడు (భూ ప్రార్థన)

శ్లో॥ సముద్ర వసనే దేవీ పర్వత స్థన మండలే ।
విష్ణుపత్నీ నమస్తుభ్యం పాదస్పర్శం క్షమస్వమే ॥

కర దర్శనం (లేవగానే అరచేతులు చూసుకుంటూ)

శ్లో॥ కరాగ్రే వసతే లక్ష్మీః కరమధ్యే సరస్వతీ ।
కరమూలే భవేద్గౌరీ ప్రభాతే కరదర్శనం ॥

స్నానము చేయుటకు ముందు

శ్లో॥ అతిక్రూర మహాకాయ కల్పాంత దహనోపమ ।
భైరవాయ నమస్తుభ్యం అనుజ్ఞాం దాతుమర్హసి ॥

తిలకధారణ చేయునప్పుడు

శ్లో॥ చతుర్భుజే చంద్రకళావతంసే కుచోన్నతే కుంకుమరాగశోణే ।
పుండ్రేక్షు పాశాంకుశ పుష్పబాణ హస్తే నమస్తే జగదేకమాతః ॥

సూర్యనమస్కారం చేయుచూ

శ్లో॥ ఉదయే బ్రహ్మరూపశ్చ మధ్యాహ్నేతు మహేశ్వరః ।
అస్తకాలే స్వయం విష్ణుః త్రిమూర్తిశ్చ దివాకరః ॥

తల్లి తండ్రులకు, గురువులకు నమస్కరించునప్పుడు

శ్లో॥ మాతాపితృసమం దైవం నదైవం పితరమర్చయేత్ ।
సర్వతీర్థఫలం జ్ఞేయం మాతృ (పితృ) వందనతాం సదా ॥

శ్లో॥ నిత్యానందైక కందాయ నిర్మలాయ చిదాత్మనే ।
జ్ఞానోత్తమాయ గురవే సాక్షిణే బ్రహ్మణే నమః ॥

దేవతా దర్శనము చేయునప్పుడు

శ్లో॥ అగ్నిర్దేవో ద్విజాతీనాం మునీనాం హృది దైవతం ।
ప్రతిమాః కర్మబుద్ధీనాం సర్వత్ర సమదర్శినాం ॥

భోజనమునకు ముందు

శ్లో॥ అహం వైశ్వానరోభూత్వా ప్రాణినాం దేహమాశ్రితః ।
ప్రాణాపాన సమాయుక్తః పచామ్యన్నం చతుర్విధం ॥

భోజనము చేయునప్పుడు

శ్లో॥ అన్నం బ్రహ్మ రసో విష్ణోః భోక్తా దేవో మహేశ్వరః ।
ఏవం సంచిత్య భుంజానో దృష్టి దోషైర్నలిప్యతే ॥

భోజనము చేసిన తరువాత

శ్లో॥ అగస్త్యం కుంభకర్ణంచ శమ్యంచ బడబానలం ।
ఆహార పరిణామార్థం స్మరామిచ వృకోదరం ॥

www.granthanidhi.blogspot.in

ఔషధ (వైద్య) సేవ చేయునప్పుడు

శ్లో॥ ధన్వంతరిం గరుత్మంతం ఫణిరాజంచ కౌస్తుభం ।
అచ్యుతం చ అమృతం చంద్రం స్మరేత్ ఔషధ కర్మణీ ॥

సంధ్యా దీపమును వెలిగించునప్పుడు

శ్లో॥ శుభం భవతు కళ్యాణీ ఆరోగ్యం ధన సంపదం ।
మమ శత్రు వినాశాయ సాయం జ్యోతిర్నమోస్తుతే ॥

చంద్ర దర్శనము చేయునప్పుడు

శ్లో॥ క్షీరసాగర సంపన్న లక్ష్మీ ప్రియ సహోదర ।
హిరణ్య మకుటాన్ భాస్వత్ బాలచంద్ర నమోస్తుతే ॥

గోసేవ చేయునప్పుడు

శ్లో॥ గావోమే మాతరస్సర్వా గావోమే పితరస్సదా ।
గావో మమగ్రతస్సంతు గావోమే సంతు పృష్ఠతః ॥
గావోమే హృదయే సంతు గవాం మధ్యే వసామ్యహమ్ ॥

తులసీ మాతను నమస్కరించినప్పుడు

శ్లో॥ యన్మూలే సర్వతీర్థాని యన్మధ్యే సర్వదేవతాః ।
యదగ్రే సర్వ వేదాశ్చ తులసీం త్వాం నమామ్యహమ్ ॥

పిడుగులు పడినప్పుడు, భయము కల్గు సమయముల యందు

శ్లో॥ అర్జునః ఫల్గుణః పార్థః కిరీటీ శ్వేతవాహనః ।
భీభత్సుర్విజయః కృష్ణస్సవ్యసాచి ధనుంజయః ॥

అశ్వత్థ (రావి) వృక్ష దర్శనము చేయునప్పుడు

శ్లో॥ మూలతో బ్రహ్మరూపాయ మధ్యతో విష్ణురూపిణే ।
అగ్రతో శివరూపాయ వృక్షరాజాయతే నమః ॥

బిల్వ (మారేడు) వృక్ష దర్శనము చేయునప్పుడు

శ్లో॥ త్రిదళం త్రిగుణాకారం త్రినేత్రంచ త్రియాయుధం ।
త్రిజన్మ పాప సంహారం ఏకబిల్వం శివార్పణం ॥

ప్రయాణము చేయునప్పుడు

శ్లో॥ వనమాలీ గదీశార్ఙ్గీ శంఖీచక్రీచనందకీ ।
శ్రీమాన్నారాయణో విష్ణుర్వాసుదేవోభిరక్షతు ॥

శ్లో॥ ఆపదామపహర్తారం దాతారం సర్వసంపదాం ।
లోకాభిరాం శ్రీరాం భూయో భూయో నమామ్యహమ్ ॥

నిద్రపోయే ముందు

శ్లో॥ రామస్కందం హనూమంతం వైనతేయం వృకోదరం ।
శయనే యఃస్మరేన్నిత్యం దుఃస్వప్నం తస్య నశ్యతి ॥

శ్లో॥ బ్రహ్మాణం శంకరం విష్ణుం యమం రామం ధనుం బలిం ।
సప్తైతాన్ యఃస్మరేన్నిత్యం దుఃస్వప్నం తస్య నశ్యతి ॥

www.granthanidhi.blogspot.in

ద్వాదశ రాశుల వారు ఈ సంవత్సరం పఠించవలసిన ధ్యాన శ్లోకములు

మేష రాశి వారు ఈ సంవత్సరం పఠించవలసిన ధ్యాన శ్లోకం

శ్లో॥ మాతా మరకతశ్యామా మాతంగీ మధుశాలినీ !
కుర్యాత్ కటాక్షం కళ్యాణీ కదంబ వనవాసినీ !!

వృషభ రాశి వారు ఈ సంవత్సరం పఠించవలసిన ధ్యాన శ్లోకం

శ్లో॥ శ్రీరామచంద్ర శ్రీకృష్ణా సూర్యచంద్రకులోద్భవే !
కౌసల్యా దేవకీ పుత్రౌ రామకృష్ణా గతిర్మమ !!

మిథున రాశి వారు ఈ సంవత్సరం పఠించవలసిన ధ్యాన శ్లోకం

శ్లో॥ ఆయూరక్షతు వారాహి ధర్మం రక్షతు వైష్ణవి !
యశం కీర్తించ లక్ష్మించ ధనం విద్యాంచ చక్రిణి !!

కర్కాటక రాశి వారు ఈ సంవత్సరం పఠించవలసిన ధ్యాన శ్లోకం

శ్లో॥ ప్రాతర్వదామి లలితే తవపుణ్యనామ కామేశ్వరీతి కమలేతి మహేశ్వరీతి !
శ్రీశాంభవీతి జగతాం జననీ పరేతి వాగ్దేవతేతి వచనాత్రిపురేశ్వరీతి !!

సింహ రాశి వారు ఈ సంవత్సరం పఠించవలసిన ధ్యాన శ్లోకం

శ్లో॥ హృదయే బ్రహ్మ రూపశ్చ మధ్యాహ్నేతు మహేశ్వరః !
అస్తకాలే స్వయం విష్ణుః త్రిమూర్తిశ్చ దివాకరః !!

కన్య రాశి వారు ఈ సంవత్సరం పఠించవలసిన ధ్యాన శ్లోకం

శ్లో॥ స్కందో గుహషణ్ముఖశ్చ ఫాలనేత్ర సుతప్రభుః !
పింగళః కృత్తికాసూనుః శిఖివాహో ద్విషడ్భుజః !!

తుల రాశి వారు ఈ సంవత్సరం పఠించవలసిన ధ్యాన శ్లోకం

శ్లో॥ శివస్య హృదయం విష్ణుః విష్ణోశ్చ హృదయం శివః !
యదా శివమయో విష్ణుః ఏవం విష్ణు మయశ్శివః !!

వృశ్చిక రాశి వారు ఈ సంవత్సరం పఠించవలసిన ధ్యాన శ్లోకం

శ్లో॥ తరుణీ శాంభవీ ఛిన్నఫాలా సాభద్రదాయినీ !
ఉగ్రా ఉగ్ర ప్రభా నీలా కృష్ణనీలా సరస్వతీ !!

ధనస్సు రాశి వారు ఈ సంవత్సరం పఠించవలసిన ధ్యాన శ్లోకం

శ్లో॥ మేధాం విద్యాం బల ప్రజ్ఞాం సంపదం పుత్ర పౌత్రకం ।
దేహిమే శారదా దేవి స్మరామి ముఖ సంస్థితాం ॥

మకర రాశి వారు ఈ సంవత్సరం పఠించవలసిన ధ్యాన శ్లోకం

శ్లో॥ రక్తమాల్యాంబరధరం భూషణై రరుణైర్యుతం !
ఏవమాత్మని వాతీరే ధ్యాయేద్దేవం సుదర్శనం !!

కుంభ రాశి వారు ఈ సంవత్సరం పఠించవలసిన ధ్యాన శ్లోకం

శ్లో॥ గంగాధరం శశిధరం ఉమాకాంతం జగత్ప్రభుం !
దధతం జ్ఞాన ముద్రాం చ దక్షిణామూర్తి మాశ్రయే !!

మీన రాశి వారు ఈ సంవత్సరం పఠించవలసిన ధ్యాన శ్లోకం

శ్లో॥ సర్వభాధా ప్రశమనం త్రైలోక్య స్యాఖిలేశ్వరి !
ఏవమేవత్వయా కార్యం అస్మద్వైరి వినాశనమ్ !!

రాశి ఫలితములు ఈ సంవత్సరము గ్రహసంచారమును బట్టి వ్రాయడం జరిగింది. ప్రతి ఒక్కరి జాతకం వారి జన్మ జాతకము ద్వారా లభ్యమగును. ఇతర వివరములకై సిద్ధాంతి గారిని సంప్రదించగలరు. 9963732303, 9550017546, 9866839560.

www.granthanidhi.blogspot.in

నక్షత్ర, రాశి, గణ నాడీ పొంతనములు చూచుటకు సులభ చక్రము

ప్రథమాక్షరాలు	నక్షత్రం	వర్గు	గణం	నాడి	రాశి	అదృష్ట దిశ	అదృష్ట వారం
చు,చె,చో,ల.	అశ్విని	గుఱ్ఱం	దేవ	ఆది	మేషం	నైఋతి	గురు
లీ,లు,లే,లో.	భరణి	ఏనుగు	మనుష్య	మధ్య	మేషం	పడమర	శుక్ర
ఆ,ఈ,ఊ,ఏ.	కృత్తిక	మేక	రాక్షస	పార్శ్వ	1మే,3వృ	తూర్పు	ఆది
ఓ,వా,వీ,వు.	రోహిణి	పాము	మనుష్య	పార్శ్వ	వృషభం	ఉత్తరం	సోమ
వే,వో,కా,కి.	మృగశిర	పాము	దేవ	మధ్య	2వృ,2మి	దక్షిణం	మంగళ
కూ,ఘం,జ్ఞ,ఛ.	ఆర్ద్రా	కుక్క	మనుష్య	ఆది	మిథునం	వాయవ్యం	శుక్ర
కే,కో,హా,హి.	పునర్వసు	పిల్లి	దేవ	ఆది	3మి,1కర్కా	ఈశాన్యం	గురు
హూ,హే,హో,డ.	పుష్యమి	మేక	దేవ	మధ్య	కర్కాటకం	దక్షిణం	శని
డీ,డు,డే,డో.	ఆశ్రేష	పిల్లి	రాక్షస	పార్శ్వ	కర్కాటకం	ఉత్తరం	బుధ
మా,మీ,మూ,మే.	మఖ	ఎలుక	రాక్షస	పార్శ్వ	సింహం	నైఋతి	గురు
మో,టా,టీ,టు.	పుబ్బ	ఎలుక	మనుష్య	మధ్య	సింహం	పడమర	శుక్ర
టే,టో,పా,పి.	ఉత్తర	ఆవు	మనుష్య	ఆది	1సిం, 3క	తూర్పు	ఆది
పూ,ష,ణ,ఠా.	హస్త	బఱ్ఱె	దేవ	ఆది	కన్యా	ఉత్తరం	సోమ
పే,పో,రా,రి.	చిత్తా	పులి	రాక్షస	మధ్య	2క,2తు	దక్షిణం	మంగళ
రూ,రే,రో,తా.	స్వాతి	బఱ్ఱె	దేవ	పార్శ్వ	తుల	వాయవ్యం	శుక్ర
తీ,తూ,తే,తో.	విశాఖ	పులి	రాక్షస	పార్శ్వ	3తుల,1వృ	ఈశాన్యం	గురు
నా,ని,నూ,నే.	అనూరాధ	లేడి	దేవ	మధ్య	వృశ్చికం	దక్షిణం	శని
నో,యా,యీ,యు.	జ్యేష్ఠ	లేడి	రాక్షస	ఆది	వృశ్చికం	ఉత్తరం	బుధ
యే,యో,బా,బి.	మూల	కుక్క	రాక్షస	ఆది	ధనస్సు	నైఋతి	గురు
బూ,ధా,భా,ధా.	పూర్వాషాఢ	కోతి	మనుష్య	మధ్య	ధనస్సు	పడమర	శుక్ర
బే,బో,జా,జి.	ఉత్తరాషాఢ	ముంగీస	మనుష్య	పార్శ్వ	1ధ,3మక	తూర్పు	ఆది
జూ,జే,జో,ఖ.	శ్రవణం	కోతి	దేవ	పార్శ్వ	మకరం	ఉత్తరం	సోమ
గా,గి,గూ,గే.	ధనిష్ఠ	సింహం	రాక్షస	మధ్య	2మ,2కుం	దక్షిణం	మంగళ
గో,సా,సీ,సు.	శతతార	గుఱ్ఱం	రాక్షస	ఆది	కుంభం	వాయవ్యం	శుక్ర
సే,సో,దా,ది.	పూర్వాభాద్రా	సింహం	మనుష్య	ఆది	3కుం,1మీ	ఈశాన్యం	గురు
దూ,శం,ఝా,థ	ఉత్తరాభాద్రా	ఆవు	మనుష్య	మధ్య	మీనం	పడమర	శని
దే,దో,చా,చి.	రేవతి	ఏనుగు	దేవ	పార్శ్వ	మీనం	ఉత్తరం	బుధ

స్త్రీ రాశి నుండి పురుష రాశి వరకు లెక్కించవలయును.

2-12 మృత్యువు, 12-2 ఆయువు, 3-11 సౌఖ్యము, 11-3 దుఃఖము, 4-10 ప్రీతి, 10-4 హాని, 5-9 శుభం, 9-5 దరిద్రం, 6-8 లాభం, **(పాఠాంతరే కలహం)** 8-6 పుత్ర లాభం,7-7 శుభం, ఈ విధముగా రాశి కూటములు తెలియవలెను.

www.granthanidhi.blogspot.in

సందిగ్ధముగా ఉన్న పేర్లకు నక్షత్ర వివరణ

శ్లో ॥ నామాఖిలస్య వ్యవహారేతుః శుభావహం కర్మసు భాగ్యహేతుః !
నామ్నైవ కీర్తిం లభతే మనుష్యః తతః ప్రశస్తం ఖలు నామకర్మ !!

శ్లో ॥ ద్వంద్వాక్షరంతు యత్ప్రోక్తం ప్రథమాక్షర వర్జితమ్ !
ద్వంద్వ నామ ఇతి ప్రోక్తం ద్వితీయం నామసంగ్రహమ్ !!

శ్లో ॥ వర్ణేశ్వరం చైత్వమౌత్వం యత్రాదౌ వర్తతే సదా !
తత్ర పూర్వాక్షరం గ్రాహ్యమిత్యుక్తం బ్రహ్మయామిళే !!

ప్రహ్లాద్, ప్లవన్, హ్లాదిని, క్లేష, లౌకిక,	అశ్విని 4 పాదం
ఐశ్వర్య, ఐంద్ర	కృత్తిక 1 పాదం
తృణ,ఋష్యశృంగ	కృత్తిక 3 పాదం
వృష, స్వప్న, స్వాతి	రోహిణి 2 పాదం
శ్వేత, వైకుంఠ	మృగశిరా 1 పాదం
కృష్ణ, కృపా, క్రాంతి	మృగశిరా 3 పాదం
కీర్తి	మృగశిరా 4 పాదం
జ్ఞానానంద	ఆర్ద్రా 3 పాదం
కౌసల్య, కైక, కైంకరి, కైలాసం	పునర్వసు 1 పాదం
మౌనిక	పుబ్బ 1 పాదం
మృగ,మృడ,ఫణి,పౌడి,స్పందన,పౌరోహిత	ఉత్తర 3 పాదం
క్షేమ, క్షేత్రపాల	హస్త 2 పాదం
ప్రభాకర్, బ్రహ్మ, భ్రామరి,భ్రమరాంబ,	
ప్రణీత,ప్రేమ,ప్రవంతి,శ్రావణ్,శ్రావ్య	చిత్త 3 పాదం
శ్రీనివాస్, శ్రీకర్, శ్రీకాంత్, శ్రీధర్	చిత్త 4 పాదం
ద్రోణ, ద్రౌపతి	స్వాతి 3 పాదం
సృజన్, హృష్ణ	స్వాతి 1 పాదం
స్నుష	అనూరాధ 3 పాదం
స్నేహ	అనూరాధ 3 పాదం
త్ర్యంబక	జ్యేష్ఠ 2 పాదం
శ్యామల, చ్యవన, చ్యుతి, జ్యోతి	మూల 2 పాదం
భీముడు	మూల 4 పాదం
భారతి, భైరవుడు,భావానంద	పూర్వాషాఢ 3 పాదం
ధూర్జటి, ధ్వజ, ధ్యాస, ధృవ	పూర్వాషాఢ 2 పాదం
ఖుతుబుద్దీన్, ఖైరున్నీస	శ్రవణం 4 పాదం
గౌతమి, గౌరి	శతభిష 1 పాదం
సౌందర్య	పూ.భా. 2 పాదం
దైవజ్ఞ, ద్రాక్ష, ధ్వజ, ద్యుతి	పూర్వాభాద్ర 3 పాదం
శాంకరి,శౌనక,శోభ, శైలజ, శృత,శివ,శంకర్	ఉత్తరాభాద్ర 2 పాదం
చైతన్య, చౌడన్య	రేవతి 3 పాదం

www.granthanidhi.blogspot.in

కలశ వృషభ చక్రం

గృహారంభ, గృహ పవ్రేశ శుద్ధి కొరకు ఉపయోగపడు చకమ్రు.

సూర్యుడున్న నక్షత్రం నుండి నిత్య నక్షత్రం వరకు లెక్కించవలెను.

కలశ శుద్ధి			వృషభ చక్రం		
1	శిరస్సు ...	మృత్యుప్రదం	3	శిరస్సు ...	మృత్యుప్రదం
4	తూర్పుభాగం ...	పరదేశ గమనం	4	ముందుకాళ్ళు ...	దురవస్థ
4	దక్షిణభాగం ...	నిర్భయం	4	వెనుకకాళ్ళు ...	చిరకాల శుభం
4	పశ్చిమభాగం ...	ధాన్యవృద్ధి	3	తోకయందు ...	దేశ సంచారం
4	ఉత్తరభాగం ...	దరిద్రం	4	ఎడమప్రక్క ...	ధనవృద్ధి
4	మధ్యభాగం ...	సంతానహాని	4	కుడి పార్శ్వం ...	ధాన్యవృద్ధి
3	కంఠస్థానం ...	సంపద	3	వృష్ట భాగం ...	సంపద
3	క్రింది భాగం...	పూర్ణాయుష్యం	3	ముఖం ...	పశువృద్ధి

వాస్తు పురుష స్థితి : భాద్రపద, ఆశ్వీయుజ కార్తీక మాసములయందు తూర్పు శిరస్సుగాను మార్గశిర పుష్య మాఘ మాసములయందు దక్షిణ శిరస్సుగాను, జ్యేష్ట ఆషాఢ శ్రావణ మాసములయందు ఉత్తర శిరస్సుగాను, ఎడమవైపున పరుండి యుండును కావున అతని దృష్టి ప్రసరించిన దిక్కునకు పాదములుండిన దిక్కునకు గృహమును కట్టకూడదు.

గండ పురుష స్థితి : వైశాఖ, ఆషాఢ, కార్తీక, ఫాల్గుణ మాసములలో నాకాశమునను చైత్ర ఆశ్వీయుజ భాద్రపద మాఘ మాసములలో పాతాళమునను, జ్యేష్ట, శ్రావణ, మార్గశిర, పుష్య మాసములలో భూమియందును గండపురుషుడు సంచరించును. భూమి యందున్నప్పుడు రజస్వల, ప్రసూతి మొదలగునవి సంభవించిన అశుభము తక్కిన ప్రదేశములనుండునప్పుడు శుభము.

మాసనామ చక్రము (ధర్మ సింధు వచనాత్)

మాసం	స్త్రీలకు	పురుషులకు	మాసం	స్త్రీలకు	పురుషులకు
చైత్రం	భూదేవి	వైకుంఠుడు	ఆశ్వీయుజం	చంద్రావతి	యోగీషుడు
వైశాఖం	కళ్యాణి	జనార్ధనుడు	కార్తీకం	లక్ష్మి	పుండరీకాక్షుడు
జ్యేష్ఠం	సత్యభామ	ఉపేంద్రుడు	మార్గశిరం	వాగ్దేవి	కృష్ణుడు
ఆషాఢం	పుణ్యవతి	యజ్ఞపురుషుడు	పుష్యం	పద్మావతి	అనంతుడు
శ్రావణం	రూపవతి	వాసుదేవుడు	మాఘం	శ్రీదేవి	అచ్యుతుడు
భాద్రపదం	ఇందుమతి	హరిః	ఫాల్గుణం	సావిత్రి	చక్రి

www.granthanidhi.blogspot.in

ప్రయాణమునకు
ఆనందాది యోగ వివరణ

ఆది	సోమ	మంగ	బుధ	గురు	శుక్ర	శని	యోగం	ఫలం
అశ్వి	మృగ	ఆశ్లే	హస్త	అనూ	ఉషా	శత	ఆనంద	**ద్రవ్యలాభం**
భర	ఆర్ద్రా	మఖ	చిత్త	జ్యేష్ట	అభి	పూభా	కాలదండ	**కార్యవిఘ్నం**
కృత్తి	పున	పుబ్బ	స్వాతి	మూల	శ్రవ	ఉభా	ధూమ్రాక్ష	**ధనహాని**
రోహి	పుష్య	ఉత్త	విశా	పూషా	ధని	రేవ	ప్రజాపతి	**కార్యసిద్ధి**
మృగ	ఆశ్లే	హస్త	అనూ	ఉషా	శత	అశ్వి	సౌమ్యక	**కార్యసిద్ధి**
ఆర్ద్రా	మఖ	చిత్త	జ్యేష్ట	అభి	పూభా	భర	ధ్వాంక్ష	**కార్యవిఘ్నం**
పున	పుబ్బ	స్వాతి	మూల	శ్రవ	ఉభా	కృత్తి	ధ్వజ	**రాజ్యలాభం**
పుష్య	ఉత్త	విశా	పూషా	ధని	రేవ	రోహి	శ్రీవత్స	**లక్ష్మీలాభం**
ఆశ్లే	హస్త	అనూ	ఉషా	శత	అశ్వి	మృగ	వజ్ర	**కలహం**
మఖ	చిత్త	జ్యేష్ట	అభి	పూభా	భర	ఆర్ద్రా	ముద్గర	**మరణం**
పుబ్బ	స్వాతి	మూల	శ్రవ	ఉభా	కృత్తి	పున	ఛత్ర	**రాజ్యలాభం**
ఉత్త	విశా	పూషా	ధని	రేవ	రోహి	పుష్య	మిత్ర	**కార్యసిద్ధి**
హస్త	అనూ	ఉషా	శత	అశ్వి	మృగ	ఆశ్లే	మానవ	**స్త్రీలాభం**
చిత్త	జ్యేష్ట	అభి	పూభా	భర	ఆర్ద్రా	మఖ	పద్మకః	**ఐశ్వర్యం**
స్వాతి	మూల	శ్రవ	ఉభా	కృత్తి	పున	పుబ్బ	అంబ	**భోజనలాభం**
విశా	పూషా	ధని	రేవ	రోహి	పుష్య	ఉత్త	ఉత్పాత	**ద్రవ్యనాశః**
అనూ	ఉషా	శత	అశ్వి	మృగ	ఆశ్లే	హస్త	మృత్యు	**ప్రాణహాని**
జ్యేష్ట	అభి	పూభా	భర	ఆర్ద్రా	మఖ	చిత్త	కాలః	**కార్యహాని**
మూల	శ్రవ	ఉభా	కృత్తి	పున	పుబ్బ	స్వాతి	సిద్ధి	**కార్యసిద్ధి**
పూషా	ధని	రేవ	రోహి	పుష్య	ఉత్త	విశా	శుభం	**శుభకార్యసిద్ధి**
ఉషా	శత	అశ్వి	మృగ	ఆశ్లే	హస్త	అనూ	అమృతం	**స్త్రీ సంతోషం**
అభి	పూభా	భర	ఆర్ద్రా	మఖ	చిత్త	జ్యేష్ట	ముసలం	**భోజనహాని**
శ్రవ	ఉభా	కృత్తి	పున	పుబ్బ	స్వాతి	మూల	గదా	**అశుభం**
ధని	రేవ	రోహి	పుష్య	ఉప	విశా	పూషా	మాతంగ	**స్వర్ణలాభం**
శత	అశ్వి	మృగ	ఆశ్లే	హస్త	అనూ	ఉషా	రాక్షస	**క్లేశం**
పూభా	భర	ఆర్ద్రా	మఖ	చిత్త	జ్యేష్ట	అభి	చర	**దుర్వార్త శ్రవణం**
ఉభా	కృత్తి	పున	పుబ్బ	స్వాతి	మూల	శ్రవ	స్థితి	**కార్యసిద్ధి**
రేవ	రోహి	పుష్య	ఉత్త	విశా	పూషా	ధని	వర్ధమాన	**శయ్యాలాభం**

వారశూలలు :- శని, సోమ తూర్పు, గురు దక్షిణం, ఆది, శుక్ర పశ్చిమం మంగళ, బుధ ఉత్తరం వారశూలలు ఐనందున ఆ దిక్కున ప్రయాణం పనికిరాదు.

ప్రయాణమునకు పనికి వచ్చునవి :- మంగళవారం తూర్పు, సోమ, శనివారములు దక్షిణం, బుధ,గురువారంపశ్చిమం,ఆది,శుక్రవారములుఉత్తరదిక్కునకుప్రయాణంచేయుట శుభప్రదము.

www.granthanidhi.blogspot.in

తారాబల చక్రం (దినాధిపతుల నిర్ణయము)

నిత్య నక్షత్రములు →	అశ్విని	భరణి	కృత్తిక	రోహిణి	మృగ	ఆర్ద్రా	పునర్వ	పుష్య	ఆశ్రేష
జన్మ నక్షత్రములు	మఖ	పుబ్బ	ఉత్తర	హస్త	చిత్త	స్వాతి	విశాఖ	అనూ	జ్యేష్ఠ
↓	మూల	పూ.షా.	ఉ.షా.	శ్రవణం	ధనిష్ఠ	శత	పూ.భా.	ఉ.భా.	రేవతి
అశ్వి-మఖ-ముల	జన్మ	సంపత్	విపత్	క్షేమ	ప్రత్యక్	సాధన	నైధన	మిత్ర	పరమైత్ర
భర-పుబ్బ-పూ.షా.	పరమైత్ర	జన్మ	సంపత్	విపత్	క్షేమ	ప్రత్యక్	సాధన	నైధన	మిత్ర
కృత్తి-ఉత్త-ఉ.షా.	మిత్ర	పరమైత్ర	జన్మ	సంపత్	విపత్	క్షేమ	ప్రత్యక్	సాధన	నైధన
రోహి-హస్త-శ్రవ	నైధన	మిత్ర	పరమైత్ర	జన్మ	సంపత్	విపత్	క్షేమ	ప్రత్యక్	సాధన
మృగ-చిత్త-ధని	సాధన	నైధన	మిత్ర	పరమైత్ర	జన్మ	సంపత్	విపత్	క్షేమ	ప్రత్యక్
ఆర్ద్రా-స్వాతి-శత	ప్రత్యక్	సాధన	నైధన	మిత్ర	పరమైత్ర	జన్మ	సంపత్	విపత్	క్షేమ
పున-విశా-పూ.భా.	క్షేమ	ప్రత్యక్	సాధన	నైధన	మిత్ర	పరమైత్ర	జన్మ	సంపత్	విపత్
పుష్య-అనూ-ఉ.భా.	విపత్	క్షేమ	ప్రత్యక్	సాధన	నైధన	మిత్ర	పరమైత్ర	జన్మ	సంపత్
ఆశ్రే-జ్యేష్ఠ-రేవతి	సంపత్	విపత్	క్షేమ	ప్రత్యక్	సాధన	నైధన	మిత్ర	పరమైత్ర	జన్మ

జన్మనక్షత్రం మొదలుకొని నిత్య నక్షత్రం వరకు గణించి వచ్చిన ఫలితాన్ని

9 చే భాగించగా శేషం =

1 – జన్మతార – మయూరవాహనారూఢుడైన సూర్యుడధిపతి
2 – సంపత్తార – అశ్వవాహనారూఢుడైన బుధుడు అధిపతి
3 – విపత్తార – మేషారూఢుడైన రాహువు అధిపతి
4 – క్షేమతార – గజారూఢుడైన గురుడు అధిపతి
5 – ప్రత్యక్తార – వాయసారూఢుడైన కేతువు అధిపతి
6 – సాధనతార – జంబుకారూఢుడైన చంద్రుడు అధిపతి
7 – నైధనతార – సింహారూఢుడైన శని అధిపతి
8 – మిత్రతార – గరుత్మంతాధిష్ఠిత శుక్రుడు అధిపతి
9 – పరమమిత్రతార – హంసాధిష్ఠిత కుజుడు అధిపతి

జన్మ, విపత్ ప్రత్యక్ నైధన తారలు దోషప్రదం.

విశేషం : ప్రధమ జన్మతార, ద్వితీయ విపత్తార, తృతీయ ప్రత్యక్ తార, సర్వకాలమున నైధన తారను విడువవలెను.

జన్మతారకు – తోటకూర దానం
విపత్తారకు – గుడం దానం
ప్రత్యక్తారకు – లవణదానం
నైధనతారకు – సువర్ణ సహిత తిలలు దానమిచ్చిన దోషము తొలగునని శాస్త్ర వచనం.

www.granthanidhi.blogspot.in

దినాధిపతుల, తారాబల ఫలములు

1. రవి : (జన్మతార) శారీరక శ్రమ అధికమగుట, శిరోవేదన, మానసిక ఆందోళనలు, అధిక శ్రమతో కార్యసఫలము, రాజకీయచర్చలు, అకాల భోజనము, విశ్రాంతి లేక సంచారము, సాయంత్రము వేళ శుభకార్యప్రాప్తి ధనలాభాదులు, గొప్పవారి దర్శనము.

2. చంద్ర : (సాధనతార) మిత్రులను,బంధువులను కలుసుకొనుట, గైరవ మర్యాదలు వృద్ధిచెందుట, ఆకస్మిక ఆనందములు, కార్యసిద్ధి, కుటుంబ సంతోషములు, స్త్రీ సౌఖ్యము, సంతోషవార్తలు వినుట, నూతన, వస్త్రధారణ, ధనప్రాప్తి, సద్గురువుల దర్శనము.

3. కుజ : (పరమమిత్రతార) ధనప్రయత్నములు, వ్యాపార, వృత్తియందు చర్చలు, ధనప్రాప్తి, ఎరుపు వస్తువులందు శ్రద్ధ, కఠిన వాదములు, శరీర చికిత్సలు కలుగును. పశువులు కొనుటకు, అమ్ముటకు, ప్రయాణములు చేయుట, ఆత్మస్తుతి, పరనింద.

4. బుధుడు : (సంపత్తార) శ్రమతో పనులు పూర్తి అగుట, శుభవార్తాశ్రవణము , యాత్రలు చేయుట, ఉద్యోగ, వృత్తులందు వ్యాపారములందు కొత్త ఆలోచనలు కలుగుట , శుభకార్యసిద్ధి, ఋణప్రాప్తి, వేదాంత శాస్త్ర విలాసవంతులతో గోష్ఠి, దైవతారాధన.

5. గురువు : (క్షేమతార) కార్యానుకూలము, శుచిత్వముపై శ్రద్ధ, గౌరవ వృద్ధి, సుఖ భోజనము, దైవపూజలు నూతన శుభ దర్శనములు కుటుంబ సౌఖ్యములు కులాచార ధర్మములాచరించుట, మిత్రుల కలయిక, పుణ్యకార్యములు చేయుట, స్వల్పమిత్ర విరోధములు, వృత్తి, ఉద్యోగములందు శ్రమఅధికం, అధికారుల మన్ననలు.

6. శుక్ర : (మిత్రతార) సుఖ వస్తువులపై ఇష్టత, కుటుంబ సౌఖ్యము, స్త్రీలతో ఆనందోత్సవములు, విలాస వస్తు సందర్శన, వస్తువాహనాదులు కొనుగోలు చేయుట, మిత్రులను కలుసుకొనుట, వృత్తియందు స్వల్పముగా చాంచల్య స్త్రీలతో వైరములు శుభమూలక చర్చలకు, ఋణములు తొలగుట, కళాకారులను కలుసుకొనుట.

7. శని : (నైధనతార) దేహబాధ, అలసట, తొందరపాటుతనము, కష్టనష్టములు ఏర్పడుట, మనోవేదన, పూర్వ వైరములు పెంచుకొనుట, వ్యతిరేక వాదములు, శరీరశ్రమ కొన్ని ప్రయాణములందు కార్య విఘాతములు, శ్రమతో కార్యనిర్వాహణ, వాహన సేవ.

8. రాహు : (విపత్తార) ఆకస్మిక కలహములు, భూసంబంధ చర్చలు, ఆరోగ్య లోపము, శత్రువీక్షణ, శత్రుబాధ, ఆకస్మిక నిందలు, కార్యవిలంబనములు, జంతు, విషశస్త్ర బాధలు కల్గును. దుర్వార్తాశ్రవణము, కోపస్వభావము, మలిన వస్త్రధారణ,ఆడంబరమునకై వృధా ప్రయత్నములు, అకాల భోజనములు, విరక్తి, సాహసకార్యములకై యత్నించుట.

9. కేతువు : (ప్రత్యక్తార) శ్రమాధిక్యము, దేవతా సందర్శనములు, జంతు సంబంధమైన ఇబ్బందులు,చోరభీతి, కిందివర్గంతో, స్త్రీ, పురుషులలో వైరములు, దైవభక్తి, వృత్తియందు ఉద్యోగములందు కోపముతో సంచరించుట, అధికారుల వలన మాటలు పడుట,

www.granthanidhi.blogspot.in

ప్రతి దిన హోరా చక్రము

ప్రతీ హోర 1 గంట కాలము ఉండును. **దివా హోరలు**

	6-7	7-8	8-9	9-10	10-11	11-12	12-1	1-2	2-3	3-4	4-5	5-6
ఆది	సూర్య	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ	చంద్ర	శని
సోమ	చంద్ర	శని	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	సూర్య
మంగ	కుజ	సూర్య	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ	చంద్ర
బుధ	బుధ	చంద్ర	శని	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ
గురు	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ
శుక్ర	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు
శని	శని	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	సూర్య	శుక్ర

రాత్రి హోరలు

	6-7	7-8	8-9	9-10	10-11	11-12	12-1	1-2	2-3	3-4	4-5	5-6
ఆది	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ
సోమ	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు
మంగ	శని	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	సూర్య	శుక్ర
బుధ	సూర్య	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ	చంద్ర	శని
గురు	చంద్ర	శని	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	సూర్య
శుక్ర	కుజ	సూర్య	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ	చంద్ర
శని	బుధ	చంద్ర	శని	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ

సూర్యోదయము 6-00 గం॥లకు అయినప్పుడు పై హోరలను తీసు కోవలయును. సూర్యోదయానికి 1 గంట కలిపిన అధిపతి వచ్చును.

భూమికి పై భాగమున చంద్రుడు, చంద్రునికి పై భాగమున – బుధుడు, బుధుడికి పై భాగమున – శుక్రుడు, శుక్రునికి పై భాగమున – సూర్యుడు, సూర్యునికి పై భాగమున – కుజుడు, కుజునికి పై భాగమున – గురుడు, గురునికి పై భాగమున – శని, శనికి పై భాగమున నక్షత్ర మండలము కలదు.

సూర్య సిద్ధాంత గ్రంధమునందు చెప్పబడినట్లుగా భూమికి నాల్గవది మొదటి వారాధిపతిగా అతడి నుండి నాల్గవ వాడు ద్వితీయ వారాధిపతిగా ఈ విధముగా ఏడు వారములు ఏర్పడినవి. అదే విధముగా ఏ వారాధిపతికి అతడి హోర నుండే ఆ రోజు ప్రారంభమై మూడు పర్యాయములు తిరిగి, తిరిగి మరల ముగ్గురు హోరాధిపతులు పూర్తైయి నాల్గవ హోరాధిపతితో రెండవ రోజు ప్రారంభమగును.

హోరాధిపతుల సూచిక : రవి, శుక్రుడు, బుధుడు, చంద్రుడు, శని, గురుడు, కుజుడు ఈ విధంబుగా వారాలలో హోరలు ఏర్పడినవి.

www.granthanidhi.blogspot.in

హోరా కాలములో చేయు పనులు

1. రవి : రాజకీయ వ్యవహారములు, నోట్లు, దస్తావేజులు వ్రాయుటకు, క్రయవిక్రయాదులకు, ఉద్యోగ ప్రయత్నములకు, అప్లికేషనులు వ్రాయుటకు, సన్మానములకు, దావా, అపీళ్ళు చేయుటకు, ప్లీడర్లను, వైద్యులను కలుసుకొనుటకు సాహస కార్యములకు, అధికార దర్శనమునకు, చట్ట సంబంధమైన వ్యవ హారములు నడుపుటకు మంచిది.

2. చంద్ర : ఉద్యోగములో ప్రవేశం, వ్యవసాయం, తోటపనులు, పెద్దలను దర్శించుట, స్త్రీలను కలియుట, నీటి ప్రయాణము, గృహసంబంధ పనులు, నూతులు, చెఱువులు త్రవ్వుటకు, నూతన ఆభరణములు ధరించుటకు, వెండి పాత్రలు వాడుకొనుట, భుజించుట, తెలుపు వస్తు వ్యాపారములకు, స్థల మార్పులకు మంచిది.

3. కుజ : సాహస కార్యములకు, కృషికి, అగ్ని సంబంధమగు పనులు చేయుటకు, సైన్యములో చేరుటకు మంచిది. పొయ్యి వేయుటకు, శుభకార్యము లకు మంచిదికాదు. కష్టనష్టములు, విరోధములు, చిక్కులు కలుగును. అశుభమైనది. గ్యాస్ స్టౌ, ఫ్రిజ్, మిక్సీ, గ్రైండర్ మొ॥నవి వాడుటకు మంచిది.

4. బుధ : వ్యాపారమునకు సంబంధించిన పనులు, శుభ ప్రయత్నములు, నూతన కట్టుబడులకు, సమస్త వ్రాత పనులు, ప్రయాణమునకు, జ్యోతిష, శిల్ప, గణితములు నేర్చుకొనుటకు, రాయబారము సలుపుటకు, స్వర్ణ, వస్త్ర వ్యాపార విషయములకు మంచిది.

5. గురు : ఔషధ సేవకు, బాకీలు వసూళ్ళకు, లాటరీలు వేయుట, నూతన వస్తు వస్త్రాదులు ధరిం చుట, ఉద్యోగం, పిల్లలను ఉయ్యాలలో వేయుట, నూతన గ్రంథ పఠనము, వివాహ ప్రసంగములకు, అన్నిరకములైన శుభకార్యము లకు, ధనము బ్యాంకులలో నిల్వ చేయుటకు మంచిది.

6. శుక్ర : స్త్రీ – పురుషుల సమాగమం, శుభప్రయత్నములు, స్త్రీలతో ప్రసంగము, నూతన వస్తు వస్త్రధారణ, ప్రయాణం, ఔషదసేవ, పత్యం పెట్టుట, అలంకారములు చేయించుట. నిశ్చయ తాంబూలములకు, తీర్థయాత్రలు చేయుటకు, అధికారులకు కలుసుకొనుటకు, నూతన వాహనములు ఉపయోగించుటకు అన్నిటికి శుభం.

7. శని : సేవకావృత్తికి, ఇనుము, మినుగులు, నూనె, తారు కీలు, చేపలు, ఆయిల్స్, పాతయినుము వ్యాపారములకు, భూమి వ్యవహారములందు మంచిది. సేవకావృత్తియందు ప్రవేశించుటకు మంచిది. మిగిలిన ఎట్టి కార్యములు చేయరాదు.

www.granthanidhi.blogspot.in

గౌరీ పంచాంగము

	(దివా ముహూర్తములు)							(రాత్రి ముహూర్తములు)						
గం॥ని॥	ఆది	సోమ	మంగ	బుధ	గురు	శుక్ర	శని	ఆది	సోమ	మంగ	బుధ	గురు	శుక్ర	శని
7-30	ఉద్యో	అమృ	రోగం	విషం	ఉద్యో	రోగం	విషం	శుభం	రోగం	జ్వరం	లాభం	సుఖం	అమృ	విషం
9-00	లాభం	విషం	ఉద్యో	అమృ	విషం	జ్వరం	అమృ	అమృ	లాభం	ఉద్యో	రోగం	రోగం	జ్వరం	ఉద్యో
10-30	విషం	ఉద్యో	జ్వరం	శుభం	జ్వరం	అమృ	జ్వరం	జ్వరం	ఉద్యో	కుహం	విషం	కుహం	కుహం	విషం
12-00	అమృ	లాభం	లాభం	ఉద్యో	లాభం	కుహం	ఉద్యో	రోగం	ధనం	లాభం	ఉద్యో	లాభం	లాభం	అమృ
1-30	శుభం	జ్వరం	అమృ	రోగం	అమృ	లాభం	శుభం	కుహం	రోగం	రోగం	శుభం	ఉద్యో	శుభం	కుహం
3-00	ధనం	అమృ	ఉద్యో	శుభం	విషం	సుఖం	లాభం	లాభం	అమృ	లాభం	లాభం	జ్వరం	ధనం	రోగం
4-00	అమృ	లాభం	విషం	ధనం	కుహం	ధనం	ధనం	ఉద్యో	విషం	ఉద్యో	ధనం	లాభం	అమృ	అమృ
6-00	విషం	ధనం	లాభం	అమృ	జ్వరం	అమృ	లాభం	రోగం	జ్వరం	ధనం	లాభం	ఉద్యో	విషం	లాభం

నవగ్రహములు ఇచ్చు స్థాన ఫలములు - దైవజ్ఞకర్ణామృతే

గ్రహం	1	2	3	4	5	6	7	8	9	10	11	12
రవిः	చలనం	భయం	సంపత్	హాని	చాపల్యం	శత్రునాశం	పీడా	రోగం	దుఃఖం	లాభం	జయం	వ్యయం
చంద్రः	సుఖం	వ్యయం	లాభం	హాని	కార్యహాని	శుభం	లాభం	మరణం	వైరం	లాభం	సుఖం	వ్యయం
కుజः	దుఃఖం	దౌర్భాగ్యం	లాభం	పీడ	భయం	ధనలాభం	అనర్థం	భయం	వ్యయం	సుఖం	లాభం	రోగం
బుధः	బన్ధనం	సువర్ణం	పీడా	రిపుక్షయం	దరిద్రం	ఆభరణం	లాభం	సిద్ధి	నష్టం	లాభం	సుఖం	వ్యయం
గురుः	త్యాగం	ధనం	అనర్థం	దరిద్రం	సంపద	క్లేశం	ఆరోగ్యం	నష్టం	లాభం	పీడ	లాభం	నష్టం
శుక్రः	ఆరోగ్యం	భూషణం	లాభం	రతి	ప్రియం	హాని	పీడా	భూలాభం	ధాన్యం	సంతోషం	ధనం	సుఖం
శనిः	ఆపద	హాని	సంపద	రోగం	నష్టం	లక్ష్మీ	దీనత్వం	మరణం	రోగం	సుఖం	లాభం	దరిద్రం
రాహు కేతు	భయం	కలహం	భాగ్యం	మానహాని	వ్యయం	సుఖం	భయం	చౌర్యం	విరోధం	నష్టం	జయం	మరణం

www.granthanidhi.blogspot.in

శ్రీ హేమలంబ నామసంవత్సర నిర్ణయ పీఠిక

శ్లో॥ అబ్దాదౌ బంధుసంయుక్తో మంగళస్నాన మాచరేత్ !
వస్త్రైరాభరణైర్దైహ మలంకృత్య తతశ్శుచిః !!
విఘ్నేశం భారతీన్ ఖేటాన్ దైవజ్ఞ మభిపూజ్యచ !
సంవత్సర ఫలం సమ్యక్ శ్రుత్వా విప్రాన్ సమర్చయేత్ !!
యద్వర్షాదౌ నింబకుసుమం శర్కరామ్లఘృతైర్యుతం !
భక్తితం పూర్వయామేన తద్వర్షం సౌఖ్యదాయకమ్ !!

అథసృష్ట్యాది విచారః

స్వస్తిశ్రీ సూర్య సిద్ధాన్తానుసారేణ సకల శ్రౌత స్మార్త నిత్య కామ్య కర్మ అనుష్ఠాన సకల వ్యవహార సమస్త జగదుత్పత్తి స్థితి లయకారణ హేతు భూతస్య శ్రీ మహావిష్ణోర్దివ్య నాభి కమల సముద్భూతస్య చతుర్ముఖ బ్రహ్మణః పరమాయుః వర్షశతం తత్రార్ధం గతం, ద్వితీయ పరార్ధే, శ్రీమత్ శ్వేత వరాహ కల్పే, ప్రథమ మాసే, ప్రథమ పక్షే, ప్రథమ దివసే, ద్వితీయ యామే, సూర్యోదయాది తృతీయ ముహూర్తే, త్రయోదశ ఘటికాయాం ద్విచాత్వారింశత్ విఘటికో పరియాతాః

సృష్ట్యాధిగతసౌరాబ్దాః	**1955885118**
వర్తమాన మహాయుగ గతాబ్దాః	**3897217**
వర్తమాన కలియుగ గతాబ్దాః	**5118**
శాలీవాహన శకగతాబ్దాః	**1939**
శ్రీమత్ శంకరాచార్య అవతారగతాబ్దాః	**2089**
ప్రభవాది గతాబ్దాః	**31**

అబ్ద నిరూపణం

అధాస్మిన్ దేశలోక వ్యవహారార్థం చాంద్రమానాబ్దో గ్రాహ్యః, చాంద్రమానేన చైత్ర శు॥ ౧ దివి 28-03-2017 భౌమవార ప్రభృతి **శ్రీ "హేమలంబ"** నామ సంవత్సరః. శ్రీశైలస్య దక్షిణదేశే సౌరమానాబ్దో గ్రాహ్యః, సౌరమానేన చైత్ర బు॥ ౩ దివి 14-04-2017 భృగువార ప్రభృతి పునః రవి మేష సంక్రమణ పర్యన్తం **శ్రీ"హేమలంబ"** నామ సంవత్సరః. వింధ్యస్య ఉత్తరదేశే బార్హస్పత్య మానాబ్దోగ్రాహ్యః, బార్హస్పత్యమానేన **శ్రీ "సాధారణ"**నామ సంవత్సరః. సర్వత్ర ఫలదర్శనార్థం గురూదయాబ్దో గ్రాహ్యః, సర్వత్ర గురూదయవశాత్ **"చైత్రాబ్దః"**॥

తత్ర పితృదేవతాకం సప్తమ యుగం వర్తమానం, అస్మిన్ మహాయుగే సంవత్సర పరివత్సర, ఇదావత్సర, అనువత్సర, ఇద్వత్సరాణాం మధ్యే అగ్ని దేవతాకం **"సంవత్సర"** నామక సమస్త కళ్యాణ భాజనస్య **శ్రీ "హేమలంబ" నామ సంవత్సరః.**

www.granthanidhi.blogspot.in

శ్రీ హేమలంబ నామ సంవత్సర ఫలితాంశ నిర్ణయం

శ్లో॥ శ్రీ కళ్యాణ గుణావహం రిపుహరం దుస్వప్న దోషాపహమ్ ।
గంగాస్నాన విశేష పుణ్యఫలదం గోదాన తుల్యం నృణామ్ ॥
ఆయుర్వృద్ధిద ముత్తమం శుభకరం సంతాన సంప్రదమ్ ।
నానాకర్మ సుసాధనం సముచితం పంచాంగమాకర్ణ్యతామ్ ॥

శ్లో॥ ఆదిత్యం తేజసాం స్థానం హేమలంబ కృతాహ్వయమ్ ।
సప్త సప్తి సమారూఢం జగతాం నేత్రమాశ్రయే ॥

శ్రీ **"హేమలంబ"** నామ సంవత్సరమునకు అధిదేవత తేజో ముఖముతో శంఖ చక్ర గదా పద్మములను చేతధరించి సప్తాశ్వరథమును అధిరోహించి ప్రసన్నతతో జగత్తునకు వెలుగును ప్రసాదించునటువంటి **"ఆదిత్యుడు"** అను నామధేయము కలిగిన శ్రీ సూర్యభగవానుడు. ఈ హేమలంబ నామ సంవత్సరం **12** మాసములతో **355** రోజులతో విరాజిల్లుతున్నది.

ఈ సంవత్సరమున నృపాధిపత్యం, రసాధిపత్యములు **కుజునకు,** మంత్రిత్వం **శుక్రునకు**, సేనాధిపత్యం **బుధునకు**, సస్య, నీరసాధిపత్యములు **సూర్యునకు,** ధాన్యాధిపత్యం **శనికి,** అర్ఘ, మేఘాధిపత్యములు **గురునకు,** పశుపాలకాధిపత్యం **యముడికి,** స్థానరక్షక, స్థానబహిష్కర్తాధిపత్యములు **శ్రీకృష్ణునకు** కల్గినవి. సముద్రరోహిణి చక్రమునకు **తటస్థానము** కలుగుట వలన రాజులు పరస్పర విరోధులగుట, సామాన్య వర్షములు కురియుట, బంగారము, ఆభరణములకు ధరలధికమగుట, స్త్రీలకు అధికారములు ఏర్పడుట జరుగును.

ఈ సంవత్సరమున గ్రహాధిపత్యములను పరిశీలించగా రక్షణ శాఖల వారికి మంచి గుర్తింపులు వచ్చుట, ప్రయివేట్ సంస్థలు అధికమగుట, వైద్య విధానములో నూతన మార్పులు ఏర్పడుట, పర్యాటక ప్రాంతములయందు, పుణ్య క్షేత్రములయందు పటిష్టమైన రక్షణ ఏర్పరిచి ప్రజలను కాపాడుటలో ప్రభుత్వం సఫలమగుట, రాష్ట్రముల మధ్య పోరు అధికమగుట, కేంద్ర ప్రభుత్వంతో సఖ్యత సన్నగిల్లుట, సాఫ్ట్‌వేర్ రంగము యందు భారీ కుంభకోణములు బయట పడుట, అభివృద్ధి పరంగా ఉన్నతంగా ఉన్ననూ ప్రభుత్వ పథకములు ప్రజలకు చేరుటలో ఆలస్యము జరుగుట, దక్షిణప్రాంతముల యందు అగ్ని ప్రమాదములు, రోగ భయములు అధికమగుట, మీడియా రంగములో నష్టములు వాటిల్లుట, ప్రముఖ వ్యక్తుల అవినీతి బయటపడుట, న్యాయవ్యవస్థకు, రక్షణ శాఖకు మధ్యలో సఖ్యత లేకపోవుట, నిత్యావసర వస్తువుల ధరలధికమగుట, అన్నిరంగముల యందు అభివృద్ధి ఏర్పడుట, పురావస్తు శాఖల వారికి మంచి గుర్తింపు వచ్చుట, విప్లవ భావాలు మళ్లీ మొదలగుట జరుగును.

ఈ సంవత్సరమున పంటలు లాభసాటిగా పండుట, పరికరములు అధికమగుట, ఖగోళ పరమైన పరిశోధనలు విజయవంతమగుట, ఖగోళ శాస్త్రజ్ఞులకు మంచి గుర్తింపులు వచ్చుట, చాలాకాలంగా నిలిచి ఉన్న ప్రభుత్వ ప్రాజెక్ట్ పనులు పూర్తి అగుట, దేశ సరిహద్దులయందు వివాదములు ప్రబలుట, సరిహద్దు రక్షణ శాఖ వారు సమర్ధవంతంగా రక్షణ కల్పించుట, చిన్నతరహా, చేతి పరిశ్రమలకు మంచి గుర్తింపులు వచ్చి వృద్ధిచెందుట,

www.granthanidhi.blogspot.in

బ్యాంక్ లావాదేవీలలో మార్పులు వచ్చుట, ప్రజలకు వడ్డీభారము తగ్గుట, ప్రభుత్వమునకు, ప్రజలకు ఆదాయ వనరులు పెరుగుట, మతపరమైన వివాదములు, మతమార్పిడిలు అధికమగుట, స్త్రీలకు మంచిగుర్తింపు వచ్చుట, వైద్యులకు, వైద్యాలయములకు కొత్తకళ సంతరించుకొనుట, నైఋతి, దక్షిణ ప్రాంతములయందు అగ్ని సంబంధమైన ఇబ్బందులు ఏర్పడుట, క్రీడారంగములో అభివృద్ధికై మార్పులు చేయుట, మఠాధిపతులకు, పీఠాధిపతులకు ఇతరుల నుండి ఇబ్బందులు ఏర్పడుట, పాలకులకు స్వాభిమానము వలన శత్రుత్వములు పెరుగుట, భూమి, పెట్రోల్, డీజిల్, గృహములకు, గృహనిర్మాణ సామాగ్రికి ధరలధికమగుట, వేడిగాలులధికమగుట, విదేశీమారకము విలువ పెరుగుట, విదేశీ ప్రయాణములధికమగుట, అధికారమునకై ఎంతకైననూ ప్రాకులాడుట జరుగును.

చైత్ర వైశాఖముల యందు రాజకీయ ఒడిదుడుకులు, ధాన్యాది పదార్థములకు ధరలు తగ్గుముఖం పట్టుట, అధికారులకు అధికారముపై మక్కువ అధికమగుట, సరిహద్దు ప్రాంతములయందు వివాదములేర్పడుట, జ్యేష్ఠాది మాసత్రయమున దక్షిణ నైఋతి ప్రాంతముల యందు అగ్ని సంబంధ ఇబ్బందులు వచ్చుట, ధాన్యాది సమస్త వస్తువులకు ధరలధికమగుట, భూములకు ధరలధికమగుట, రక్షణ శాఖల వారికి మంచి గుర్తింపు వచ్చుట, భాద్రపదమున అధిక వర్షములు ఏర్పడుట, ప్రముఖులకు ఆరోగ్య భంగములు, పసుపు, మిర్చి, చింతపండు, ఉప్పు, మిరియాలు, పప్పుదినుసులు, గృహోపకరణములు, వెండి, బంగారం ధరలు అధికమగుట, కార్తీకమున పాలకులకు ఇబ్బందులు అధికమగుట, వర్గపోరులు ఏర్పడుట, విప్లవ నినాదములు ప్రబలుట, ధాతుసంబంధమైన వస్తువులకు ధరలధికమగుట, విదేశీ ప్రయాణములు అధికమగుట, మార్గశీర్షాది మాసచతుష్టయమున నూతనరోగములు ప్రబలుట, రక్షణ శాఖవారికి, వైద్యులకు పని ఒత్తిడి అధికమగుట, కవులకు, శాస్త్రవేత్తలకు, పండితులకు గుర్తింపులు వచ్చుట, న్యాయవ్యవస్థలో మార్పులు జరుగును.

ఈ సంవత్సరమున 04-05-2017 గురువారం మ॥ 02-38 ని॥ నుండి 28-05-2017 ఆదివారం రా॥ 07-33 ని॥ వరకు **వాస్తు కర్తరి.**
20-03-2017 సోమవారం నుండి 31-03-2017 శుక్రవారం వరకు **శుక్రమౌఢ్యమి.**
12-10-2017 గురువారం నుండి 09-11-2017 గురువారం వరకు **గురుమౌఢ్యమి.**
28-11-2017మంగళవారం నుండి 19-02-2018సోమవారం వరకు **శుక్రమౌఢ్యమి.**

ఈ సంవత్సరం 12-09-2017 మంగళవారం నుండి శ్రీ సార్ధ త్రికోటి తీర్థరాజ సహిత **కావేరీ నదికి** పుష్కర ప్రారంభం జరుగును.
07-08-2017 న **పాక్షిక చంద్రగ్రహణం.** 31-01-2018 న **సంపూర్ణ చంద్రగ్రహణం.**

ఈ సంవత్సరమునందు ఎర్రని భూములు, నల్లని భూములు, ఎర్రని పంటలు, కందులు, మిర్చి, మినుములు, నువ్వులు, నల్లధాన్యములు, ఆవాలు, ఉల్లిపాయ, పొగాకు, కాఫీగింజలు, తేయాకు బాగుగా పండును. ఈ సంవత్సరమునందు **2 తూముల వర్షము, 4 తూములగాలితో 9 వీసముల పంటతో** దేశము క్షేమారోగ్యములతో సుభిక్షముగా ఉండును.

స్వస్తి ప్రజాభ్యః పరిపాలయంతాం న్యాయేన మార్గేన మహిం మహీశాః ।
గో బ్రాహ్మణేభ్యః శుభమస్తు నిత్యం లోకాస్సమస్తా స్సుఖినో భవంతు ॥
॥ సర్వేషాం సమస్త సన్మంగళాని భవంతు శ్రీ శుభమస్తు ॥

www.granthanidhi.blogspot.in

వర్షలగ్న జగల్లగ్న ఫలితాంశములు

చంద్ర రవి (శుక్ర)	బుధ కుజ **లగ్నం**		
కేతు	**వర్ష లగ్నం**		
	28-03-2017		రాహు
	ఉ॥ 08-26		
శని			(గురు)

(శుక్ర)	రవి (బుధ)	కుజ	
కేతు	**జగల్లగ్నం**		
లగ్నం	**13-04-2017**		రాహు
	రా॥ 02-04		
(శని)		చంద్ర	(గురు)

శ్రీ హేమలంబ నామ సంవత్సరం వర్షలగ్నం మేషలగ్నం, అధిపతి కుజుడు. జగల్లగ్నం మకర లగ్నం, అధిపతి శని.

వర్షలగ్నమును పరిశీలించగా లగ్న అష్టమాధిపతి బుధునితో కలిసి లగ్నమందుండి చతుర్థ, సప్తమ, అష్టమ స్థానములను వీక్షించుట, ద్వితీయ సప్తమాధిపతి వక్రించి వ్యయమందు రవిచంద్రులతో కలిసి షష్ఠమ స్థానమును వీక్షించుట, తృతీయ షష్ఠమాధిపతి కుజునితో కలిసి లగ్నమందుండి సప్తమ స్థానమును వీక్షించుట, చతుర్థ పంచమాధిపతులిద్దరూ వ్యయమందుండి షష్ఠమ స్థానమును వీక్షించుట, భాగ్య వ్యయాధిపతి షష్ఠమమందు వక్రించి ద్వితీయ, దశమ, వ్యయస్థానములను వీక్షించుట, దశమ, లాభాధిపతి భాగ్యస్థానమందుండి తృతీయ, షష్ఠమ, లాభ స్థానములను వీక్షించుట, రుచక, సునభ, గజకేసరి,సంచార, ద్విగ్రహ, త్రిగ్రహాది **యోగముల వలన**

దేశపాలకులు దేశ అభివృద్ధినికాంక్షిస్తూ కొన్ని ప్రత్యేక చర్యలు చేయుట, తద్వారా అంతఃశత్రువులు, స్వపక్షపోరులు పాలకవర్గంవారికి అధికమగుట, ఆర్థిక వ్యవస్థలో అధిక సమస్యలను ఎదుర్కోవలసివచ్చుట, ప్రతిపక్ష వివాదములు అధికమగుట, రహదారులయందు ప్రమాదములు ఏర్పడుట, మతవాదములు ప్రబలుట, బ్యాంక్ వాటాలు, పన్నుశాతపు విలువలు పెరుగుట, న్యాయస్థాన వివాదములు అధికమగుట, ఆర్థికపరమైన విద్యాపరమైన, నిర్మాణ పరమైన కుంభకోణములు బయటపడుట, కళాకారులకు, పండితులకు, కవులకు, నటులకు అవమానములు ఏర్పడుట, వైమానిక పరంగా అభివృద్ధిచెందుట, జాతీయధనముతో దేశఅభివృద్ధికై చేయుపనులలో సత్వర ఫలితము కనబడకపోవుట, స్త్రీలకు ప్రత్యేక గుర్తింపులు ఏర్పడుట, నావికాదళం వారికి అనుకోని సమస్యలు ఏర్పడినప్పటికీ వాటిని తిప్పికొట్టుట, నిర్మాణాది పనులకై ధనవ్యయం అధికమగుట, రాజకీయ ప్రాముఖ్యత కల ప్రముఖ నాయకులకు ఇబ్బందులు వాటిల్లుట, మత సంబంధమైన వివాదములు తగ్గుముఖం పట్టుటకు చేయు ప్రయత్నములు సఫలమగుట జరుగును.

www.granthanidhi.blogspot.in

జగలగ్నమును పరిశీలించగా లగ్న ద్వితీయాధిపతి వ్యయమందుండి ద్వితీయ, షష్ఠమ, నవమ స్థానములను వీక్షించుట, తృతీయ వ్యయాధిపతి భాగ్యస్థానమందు వక్రించి లగ్న, తృతీయ, పంచమ స్థానములను వీక్షించుట, చతుర్థ, లాభాధిపతి పంచమ మందుండి అష్టమ, లాభ, వ్యయస్థానములను వీక్షించుట, పంచమ, దశమాధిపతి తృతీయమందు వక్రించి భాగ్యస్థానమును వీక్షించుట, షష్ఠమ, భాగ్యాధిపతి చతుర్థమందు వక్రించి దశమ స్థానమును వీక్షించుట, సప్తమాధిపతి దశమస్థానమందుండి చతుర్థమును వీక్షించుట, అష్టమాధిపతి చతుర్థమందుండి దశమమును వీక్షించుట, అనభ, పర్వత, ధన, ద్విగ్రహాది **యోగముల వలన**

పాలక పక్షం వారికి ప్రతినిత్యం ప్రతిపక్షం వారిద్వారా ఇబ్బందులు ఏర్పడుట, ఐననూ ప్రభుత్వం చాకచక్యంతో ముందుకు వెళ్లుట, విదేశ వివాదములు మెల్లమెల్లగా తగ్గుముఖం పట్టుట, ప్రభుత్వం చేయు విధానముల ద్వారా ఉత్తమ ఫలితములు ఏర్పడుట, రక్షణశాఖ వారి కోసమై అధిక ధనము వెచ్చించవలసి వచ్చుట, ప్రముఖ దేశములకు భారతదేశము మార్గదర్శకముగా ఉండుట, కాశ్మీర్, నాగాలాండ్, మెజోరాం, మణిపూర్, మేఘాలయ, బీహార్ మొదలగు ప్రదేశములయందు పటిష్టమైన రక్షణ ఏర్పరచవలసి వచ్చుట, ఈశాన్య సరిహద్దు ప్రాంతములయందు ఇబ్బందులు వాటిల్లుట, శత్రుదేశములవారు దొంగచాటుగా ఉపద్రవములు కల్పించుట, ప్రభుత్వం చొరవ వలన ధరలు తగ్గుముఖం పట్టుట, నిరుద్యోగ సమస్యలు తగ్గుముఖం పట్టుట, యువతకు క్రొత్తక్రొత్త ఆదాయ వనరులు ఏర్పడుట, బ్యాంకు లావాదేవీలలో మార్పు వచ్చి సామాన్యుడికి వడ్డీభారము తగ్గుట, చిన్నతరహా పరిశ్రమలకు మంచి గుర్తింపు వచ్చుట, అంతరిక్ష పరిశోధకులకు, రక్షణ శాఖవారికి, మేనేజ్‌మెంట్ నిపుణులకు గర్వించదగ్గ గుర్తింపులు వచ్చుట, రోగసంబంధమైన భయములు తొలగిపోవుట, వైద్యాలయములు, సరిఅయిన వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండుట, న్యాయవ్యవస్థలో మార్పులు ఏర్పడుట, చిన్న రాష్ట్రముల పాలనలో అభివృద్ధి ఏర్పడుట, నైఋతి, దక్షిణ ప్రాంతములయందు అగ్ని సంబంధమైన ఇబ్బందులు ఏర్పడుట, క్రీడారంగములో మంచి అభివృద్ధి ఏర్పడుట, ప్రయివేట్ రంగములో మార్పులు ఏర్పడుట, దేవాలయములు ఆర్థిక పరమైన అభివృద్ధి చెంది భక్తులకు విశేషమైన వసతులు ఏర్పరుచుట జరుగును.

కావున ప్రతిఒక్కరు ప్రతి గ్రామమందు గోవులను సేవించుట, వృక్ష సేవ చేయుట, సహస్రలింగార్చనలు, రుద్రయాగములు చేయుట, పండితులను, గురువులను, దైవజ్ఞులను సత్కరించుట, బీదలకు ఎరుపు వస్త్రాలు దానం చేయటం వలన దేశమునందు శుభములు చేకూరును.

- దైవానుగ్రహ సిద్ధిరస్తు -

- మంగళం మహత్ - శ్రీశ్రీశ్రీశ్రీశ్రీ -

www.granthanidhi.blogspot.in

అబ్ద ఫలనిరూపణం

శ్రీ హేమలంబ నామ సంవత్సరం

శ్లో॥ ధరామరాగోకుల రాజబృందాధర్మ ప్రసక్తా ఖలు హేమలంబే !
సీదంతి సర్వే విరలార్ఘ సస్యైరవృష్టిభిః క్షుద్భయ పీడితాశ్చ !!

శ్లో॥ హేమలంబో నృపాస్సర్వే పరస్పర విరోధినః !
ప్రజాపీడాత్వనర్ఘస్యాత్ తథాపి సుఖినో జనాః !!

శ్రీ హేమలంబ నామ సంవత్సరమున రాజులు ప్రజలను సక్రమముగా పరిపాలించెదరు, కానీ కొన్నిచోట్ల రాజులు పరస్పర విరోధులగుట, చోరులు, దుర్మార్గులు ప్రబలుట, ధాన్యాదుల ధరలు హెచ్చుతగ్గులగుట, సామాన్య వర్షములు, ఉరుములు మెరుములు, వేడిగాలులు అధికము, బంగారము, ఆభరణములు ధరలధికమగును.

వత్సరారంభ భౌమ వార ఫలం

శ్లో॥ భౌమే నృపే వహ్నిభయం జనక్షయం చౌరాకులం పార్థివ విగ్రహంచ !
దుఃఖం ప్రజావ్యాధి వియోగ పీడా స్వల్పం వయోముంచతి వారివాహః !!

శ్రీ హేమలంబ నామ సంవత్సరారంభము మంగళవారం అగుట వలన అగ్ని భయము, జనక్షయము, కర్మాగారములు వృద్ధి చెందుట, పరిశ్రమలకు అభివృద్ధి చేకూరుట, ఖగోళ పరిశోధనలు విజయము చేకూరుట, రక్షణ శాఖకు, వైద్యశాఖకు మంచి గుర్తింపులు వచ్చుట, కొన్ని ప్రాంతముల యందు వ్యాధిభయము ప్రబలుట జరుగును.

బార్హస్పత్యమానేన శ్రీ సాధారణ నామ సంవత్సరం

శ్లో॥ జలవృష్టికరాః పయోధరాః పశువృద్ధిః సుఖినోఖిలానరాః !
క్షితిపాః నిరతా నమత్సరే నతి సాధారణ నామ్ని వత్సరే !!

సాధారణ నామ సంవత్సరములో పాడిపంటలు బాగుగా పండుట, జలము వృద్ధిగా నుండుట, దైవపూజలయందు ఆసక్తి పెరుగుట జరుగును.

గురూదయ వశాత్ చైత్రాబ్ద ఫలం

శ్లో॥ చైత్రాబ్దే భూమిపాః స్వస్థాక్షోణీచాల్పఫలప్రద !
సుదుర్లభంచోత్తమాన్నం ప్రీతాః సాధు జనస్యచ !!

చైత్రాబ్దమున సామాన్య వర్షములు, సస్యములు మధ్యమముగా ఫలించుట, కోశాగార, ధాన్యాగారములు వృద్ధిలో ఉండుట, సాధువులకు అభివృద్ధితో పాటు అపవాదులు ఏర్పడుట జరుగును.

పంచవర్షాత్మకమగు యుగము(చక్రం)లో పితృఆధిపత్యమైన 7వ యుగము (చక్రము) నందు సంవత్సర నామక వత్సర ప్రీతికై **అగ్నిని ఆరాధించుట, పౌష్టికమైన యాగములు,** ధాన్యము, వెండి, రాగి, ఎరుపు వస్త్రములు దానముచేయుట, దేవాలయములను, నిర్మించుట, పోషించుట, **అన్నదానములు చేయుట,** వృక్షములను పెంచుట, **గురువులను, దైవజ్ఞులను, సత్కరించుట** వలన శుభములు చేకూరును.

www.granthanidhi.blogspot.in

శ్రీ హేమలంబ నామ సం॥ నాయక ఉపనాయక నిర్ణయః

వత్సరారంభం	**రాజ్ఞః**	రాష్ట్రాధిపః	శుభాధిపః	**కుజ**
మేష సంక్రమణం	**మంత్రిః**	దేశోద్యోగాధిపః	అశ్వాధిపః	**శుక్ర**
వృషభ సంక్రమణం		పురోహితః	గజాధిపః	**రవి**
మిథున సంక్రమణం	**అర్ఘాధిపః**	పశూనామధిపః		**గురు**
కర్కాటక సంక్రమణం	**సస్యాధిపః**	దేవాదయాధిపః		**రవి**
సింహ సంక్రమణం	**సేనాధిపః**	పురుషాధిపః		**బుధ**
కన్య సంక్రమణం		పరీక్షకః	గ్రామనాయకః	**శని**
తుల సంక్రమణం	**రసాధిపః**	వస్త్రాధిపః		**కుజ**
వృశ్చిక సంక్రమణం		గ్రామపాలకః	రత్నాధిపః	**గురు**
ధను స్సంక్రమణం	**ధాన్యాధిపః**	వృక్షాధిపః		**శని**
మకర సంక్రమణం	**నీరసాధిపః**	జంగమాధిపః		**రవి**
కుంభ సంక్రమణం		గణకః	సర్పాధిపః	**చంద్ర**
మీన సంక్రమణం		దైవజ్ఞః	మృగాధిపః	**బుధ**
ఆర్ద్రా ప్రవేశం	**మేఘాధిపః**	స్త్రీణామధిపః		**గురు**
కుంభాయనం			వర్షాధిపః	**శుక్ర**
మీనాయనం			తటాకాధిపః	**రవి**

నాయక, ఉపనాయకులు 32 మందిలో 16 మంది శుభులు, 16 మంది అశుభులు. శుభాశుభం సమముగా ఉన్నది.

దేశఫల నిర్ణయం

శ్లో॥ కాంభోజ కాశ్మీర కళింగ దేశే రాజ్ఞ ఫలం । బాహ్లిక మాళవేషు మంత్ర్యుద్భవం ।
పౌండ్ర విధర్భదేశే సస్యాధినాథస్య ఫలంతు శిష్టం ।
చీనాంగ వంగదేశేషు రసాధిఫలం జగుః ।
గౌడమాగధ దేశేషు నీరసాధిపతేః ఫలం । **ఆంధ్రదేశేషు** సర్వేషు ఫలమార్ద్రాదిజం భవేత్ ।
మేషరాశిఫలం మత్స్యే గౌడే శేషంతు సర్వతః ।
పురోహితోద్భవం వంగేష్వంగేషు చ పరిక్షకమ్ ।
కైరాతదేశే గణకాత్ కృకరే గ్రామపాలకమ్ ।
దైవజ్ఞాద్భర్బరేదేశే కాశ్మీరే మేషసంక్రమాత్ ॥
సంవత్సరఫలంశ్రుత్వా యస్సాంవత్సరికోత్తమమ్ ।
సంతోషయతి తేనైవ తోషితాస్సకలా గ్రహాః ॥

www.granthanidhi.blogspot.in

రాజాధి నవనాయక ఫలములు

రాజా కుజ ఃః

శ్లో॥ భౌమస్య రాజ్యేగ్నిభయం ధరిత్రీ సస్యేనహీనా క్వచిదేవవృష్టిః !
చోరాః ప్రభూతా మనుజేశ్వరాణాం స్యాద్విగ్రహోన్యస్య జయాయనూనం !!

కుజుడు రాజు అగుట వలన అగ్నిభయములు ఏర్పడుట, రాజులు పరస్పరముగా విజయమునకై తీవ్ర ప్రయత్నములు చేయుట, ఎర్రని వస్తువులు, ఎర్రని రంగులు, కందులు, మిర్చి, పగడములు, బెల్లం, మత్తుపదార్థములు, విషవస్తువులు, రసాయనిక పదార్థములు, ఎరువులు, కలప, యంత్రపరికరములు, చమురు, ఉల్లి, పొగాకు, తేయాకు, కాఫీగింజలు, బంగారం, రాగి, వెండి, సిమెంట్, కంకర, భూమి ధరలు పెరుగును.

వాహన ఫలము

శ్లో॥ జనానాం భ్రమితే సర్వే చతుష్పాదాః ప్రపీడితాః !
విఫలా సకలాధాత్రీ నౌకావాహన వత్సరే !!

రాజు నౌకావాహనారూఢుడగుటచే సముద్ర భయోత్పాతములు ఏర్పడుట, రవాణా లో ఇబ్బందులు ఏర్పడుట, వాహన ప్రమాదములు ఏర్పడుట, ధరలధికమగుట జరుగును.

మంత్రి శుక్రఃః

శ్లో॥ స్త్రీ పుంసోర్తి సదా ప్రీతిః ఫలితా సస్యజాతయః !
భవంతిగావః సుదుఘాః భృగుపుత్రేతు మంత్రిణి !!

శుక్రుడు మంత్రి అగుట వలన స్త్రీ పురుషులు పరస్పరం అన్యోన్యత్వముతో ఉండుట, పాడి పంటలు వృద్ధిచెందుట, ప్రజలు ధర్మ కార్యముల యందు, దైవ కార్యముల యందు ఆసక్తి కలిగి ఉండుట జరుగును.

సైన్యాధిపతి బుధఃః

శ్లో॥ వాతాహతా వారిధరా కదాచిద్వర్షంతి సస్యాని తథా ఫలంతి !
లోకాస్సదా పీడిత కామచారాః సైన్యాధిపత్యే ఖలు చంద్రజస్య !!

బుధుడు సైన్యాధిపతి (రక్షణశాఖకు) అధిపతి అగుటవలన వాయుపీడితమైన వర్షములు పడుట, కొన్నిచోట్ల మంచి వర్షములు కురియుట, పాడి పంటలు బాగుగా ఫలించుట, స్త్రీపురుషులు కామాసక్తత చెందిఉండుట జరుగును.

సస్యాధిపతి రవిఃః

శ్లో॥ సస్యాధీశే భాస్వతి విరళానిచ సర్వ సస్యాని !
అతి విపులం త్వీతిభయం కుళుత్థ చణకాది వృద్ధిస్యాత్ !!

రవి సస్యాధిపతి అగుట వలన ఈతి బాధలచే కీటకబాధలచే మొదటి పంట నష్టము వాటిల్లిననూ రెండవ పంట లాభించుట, సస్యములు బాగుగా పండుట, ఉలవలు, శనగలు బాగుగా ఫలించుట, కందులు, వేరుశనగ పంటలకు ధరలు తగ్గుట జరుగును.

www.granthanidhi.blogspot.in

ధాన్యాధిపతి శనిః

శ్లో॥ కృష్ణధాన్యాని సర్వాణి సూక్ష్మధాన్యాని యానిచ !
కృష్ణ భూమిస్సుఫలితా ధాన్యాధీశే శనైశ్చరే !!

శని ధాన్యాధిపతి అగుట వలన నల్లని ధాన్యములు, సూక్ష్మ ధాన్యములు బాగుగా పండుట, నల్లని భూములు బాగుగా ఫలించుట జరుగును.

అర్ఘాధిపతి గురుః

శ్లో॥ సువృష్టిభిర్ధాన్యధనైర్విరాజితా భూమిః మహాయజ్ఞ పరైర్మహీసురైః !
నిత్యోత్సవైర్మంగళతూర్యనిస్వనైరర్ఘాధిపే దేవగురౌచ శశ్వత్ !!

గురుడు అర్ఘాధిపతి అగుట వలన ధనధాన్యములు వృద్ధిచెందుట, సువృష్టులు కురియుట, యజ్ఞాది క్రతువులు అధికముగా జరుగుట, ఉత్సవాదులు, శుభకార్య క్రమములు అధికముగా జరుగుట, పండితులకు గుర్తింపు వచ్చుట జరుగును.

మేఘాధిపతి గురుః

శ్లో॥ సస్యార్ఘ వృద్ధిభిస్తుష్టా భవేద్ధాత్రీ నిరంతరం !
వీతరోగ భయాస్సర్వే మేఘాధీశే బృహస్పతౌ !!

గురుడు మేఘాధిపతి అగుట వలన వర్షములు బాగుగా కురియుట, పంటలుబాగుగా పండుట, కొన్నిచోట్ల ధరలు తగ్గుట, మరికొన్నిచోట్ల విపరీతముగా పెరుగుట, రోగబాధలు ఏర్పడిననూ రోగనివృత్తి జరిగి పశుసంపద వృద్ధిచెందుట జరుగును.

రసాధిపతి కుజ ఃి

శ్లో॥ జీరకా లవణం సర్పి స్తిల తైల గుడాదయః !
శూన్యార్ఘం యాంతితే సర్వే భౌమే యది రసాధిపే !!

కుజుడు రసాధిపతి అగుట వలన జీలకర్ర, ఉప్పు, నెయ్యి, నూనె, బెల్లం ధరలు తగ్గుముఖం పట్టుట జరుగును.

నీరసాధిపతి రవి ఃి

శ్లో॥ నీరసాధిపతౌ సూర్యే తామ్ర చందనయోరపి !
రక్తమాణిక్య యుక్తానాం జాయతే వృద్ధిరుత్తమా !!

రవి నీరసాధిపతి అగుట వలన మాణిక్యములకు, బంగారం, వెండి, రత్నములు, వాహనములకు ధరలధికమగును.

దైవజ్ఞ బుధ ఃి

శ్లో॥ దైవజ్ఞే చంద్రసుతే దైవజ్ఞా స్సర్వ శాస్త్ర తత్వజ్ఞాః !
సమ్యగ్విచార్య సకలం వదంతి పృథ్వీభృతాం నిత్యం !!

బుధుడు దైవజ్ఞుడు అగుట వలన దైవజ్ఞులు శాస్త్రములను బాగుగా పరిశీలించి సత్యమును తెలిపెదరు, దైవజ్ఞుల మధ్య వాదోపవాదములు అధికమగును.

www.granthanidhi.blogspot.in

పశుపాలకః యమః

శ్లో॥ అనర్ఘశ్చాల్పవృష్టిశ్చ స్వల్పక్షీరం తథాగవాం !
పశుపీడా భవేన్నిత్యం యమేతు పశునాయకే !!

పశుపాలకత్వం యముడికి వచ్చుట వలన పశువులకు అనారోగ్యములు వచ్చుట, దేశీయ పశుసంపద ప్రాణభయములు ఏర్పడుట జరుగును.

గోష్టప్రాపకః గోష్ట బహిష్కర్తా శ్రీకృష్ణః

శ్లో॥ బహుక్షీర ప్రదాగావస్సర్వే వ్యాధి వివర్జితా !
గోష్ఠాద్బహిః ప్రాపణంతు శ్రీకృష్ణేన కృతం తదా !!

గోష్టప్రాపక,గోష్టబహిష్కర్తాధిపత్యములు శ్రీకృష్ణనికి వచ్చుట వలన స్వదేశీ పశుసంపదకు అనారోగ్యములు తగ్గుముఖం పట్టుట,పశు సంపద వృద్ధిచెందుట జరుగును.

వరుణ నామాకో మేఘుః తత్ఫలం

శ్లో॥ వారుణో నామ మోఘోసౌ సముద్రాంతం ప్రవర్షతి !
మహాఘోరం మహాఘాతం వర్షం వాయుసమన్వితం !!

మంచి వర్షములు కురియును, కానీ తూర్పు, ఆగ్నేయ ప్రాంతముల యందు తుఫాన్ గాలులు వీచుట, సముద్ర తీర ప్రాంతములయందు ఇబ్బందులేర్పడుట, వాయు సహిత వర్షములు ఉండును.

ఆఢక నిర్ణయము

శ్లో॥ షష్టియోజన విస్తీర్ణం శతయోజనమున్నతం !
ఆఢకస్య ప్రమాణంతు దేవమానేన గణ్యతే !!

విభాగం ఃశ్లో॥ దశ భాగాస్సముద్రేషు పర్వతేషు తథానవ !!
ధరణ్యామేకభాగస్యాదేవం వర్షతి చ త్రిథ !!

దేవమానముచే కొలుచు పాత్ర 60 యోజనముల విస్తీర్ణం, 100 యోజనముల ఎత్తు కలిగి 10 భాగములు సముద్రమందు, 9 భాగములు పర్వతములయందు, 1భాగము భూమి యందు వర్షం కురుయుట జరుగును. 2 తూముల వర్షం, 4 తూముల గాలి, 9 వీసముల పంట కలుగును.

భూ వాహక విరాట నామ శేషః తత్ఫలం

శ్లో॥ భూమిం వహే విరాటేతు భూమిస్వస్థా సుభిక్షకృత్ !
ప్రజానాం సుఖమారోగ్యం సువృష్టిః సర్వ దిక్షుచ !

విరాటుడు భూవాహకుడు అగుట సుభిక్షములు, సువృష్టి కలుగును.

సముద్ర రోహిణి చక్రం - తట స్థానం తత్ఫలం

శ్లో॥ యజి విధి ధిష్ణ్యం పతతి తటస్థం !
శుభజల వృష్టిః ధనకణవృద్ధిః !!

రోహిణి తటస్థానమందు వసించుట వలన శుభప్రదము, సువృష్టులు, ధన ధాన్య వృద్ధి, పశువృద్ధి కలుగును.

www.granthanidhi.blogspot.in

గురు సంచార ఫలం

శ్లో॥ యదా కన్యాగతే జీవే హృష్టాః పుష్టాః ధరాసురాః !
అధ్వరే నిరతాస్సర్వే సదాస్వస్థాః క్షితీశ్వరాః !!

శ్లో॥ జీవే తులా గతే సర్వం ధాతుమూలా కులం జగత్ !
తథాపి ధాత్రీ సంకీర్ణా ధనధాన్య సువృష్టిభిః !!

గురుడు కన్య, తుల రాశుల యందు సంచారము చేయుట వలన పాలకులకు వర్గపోరులధికమగుట, నిరుద్యోగ సమస్య అధికమగుట, పంటలు సమృద్ధిగా పండుట, యజ్ఞయాగాదులయందు ఆసక్తి అధికమగుట, భక్తి భావము పెరుగుట, పండితుల మధ్య వివాదములు ప్రబలుట జరుగును.

శని సంచార ఫలం

శ్లో॥ ఇనసూనుగతాద్రాశేః త్రిషడాయగతే గురౌ !
వింధ్యాద్రి లంకయోర్మధ్యే పతంతి శవకోటయః !
శ్లో॥ ధనూరాశి స్థితే మందే భూపానాం మహోపద్రవః !
జనానాం వ్యాధిపీడా చక్షుఃపీడా శస్త్రబాధతః !!
శ్లో॥ ఐంద్రాది త్రితయే వక్రం కరోతి రవినందనః !
రాజ్యాధీశ మృతిం కుర్యాత్ ఋతుత్రయే !

శని ధనస్సు రాశి యందు, వక్రించి వృశ్చిక రాశియందు సంచారము చేయుట వలన, శనికి పదకొండవ రాశిలో గురుడు ఉండుట వలన లంక మొదలుగా వింధ్య పర్వత ప్రాంతము వరకూ గల మధ్య ప్రాంతములో భారీగా జన నష్టములు, అగ్ని ప్రమాదములు ఏర్పడుట, కాశ్మీర ప్రాంతములయందు, సరిహద్దు ప్రాంతముల యందు, రక్షకభటులకు, రాజపురోహితులకు, ప్రభుత్వ అధికారులకు బెడదలు అధికమగుట, రోగ భయములధికమగుట, అకాలమరణములు, పశ్చిమ, ఉత్తరఈశాన్య ప్రాంతముల యందు కలహములు, కల్లోలములధికమగుట, ప్రముఖులైన పాలకులు అకాల మరణములు పొందుట, సురాష్ట్రం, అగర్తల ప్రాంతముల యందు ప్రాణ నష్టములు వాటిల్లును.

Consult Me For ..

New york,Techwon,Los Angeles,
Chicago,London,Mexico...etc International any Places
Tithi, Nakshatra,Varjya, Marriages & all the Good Timings

AP ENDOWMENTS AGAMA ADVISOR, KANCHI PETHA PANCHANGAKARTHA

Brahma Sri.DAIVAGNA L. SUBRAHMANYA SIDDHANTHY

WWW.SIDHANTHI.COM

e-mail: lssiddhanthy@gmail.com, lssiddhanthy.blogspot.com

9963732303, 9550017546, 9866839560.

వాస్తుకర్తరి, మౌఢ్య, పుష్కర, నిర్ణయములు

వాస్తుకర్తరి నిర్ణయము

ఈ సంవత్సరం వైశాఖ శు॥ ౯ నవమి గురువారం దివి. 04-05-2017 న మ॥ 02-38 ని॥లకు వాస్తు కర్తరి(డొల్లు కర్తరి) ప్రారంభం.

దివి. 11-05-2017 గురువారం మ॥ 12-02 ని॥లకు నిజ కర్తరి ప్రారంభం.

దివి. 28-05-2017 ఆదివారం రా॥ 07-33 ని॥లకు వాస్తుకర్తరి సమాప్తం.

శుక్ర మౌఢ్య నిర్ణయం

శ్రీ దుర్ముఖ నామ సం॥ ఫాల్గుణ బ॥ ౭ సప్తమి తత్కాల అష్టమి సోమవారం దివి. 20-03-2017 న సా॥ 05-02 ని॥లకు పశ్చాదస్తమిత శుక్రమౌఢ్యమి ప్రారంభం.

ఈ సంవత్సరం చైత్ర శు॥ ౪ చవితి తత్కాల పంచమి శుక్రవారం దివి. 31-03-2017న రా॥ 01-08 ని॥లకు ప్రాక్ ఉదయ శుక్రమౌఢ్యమి సమాప్తం.

తిరిగి మరలా

ఈ సంవత్సరం మార్గశిర శు॥ ౯ నవమి తత్కాల దశమి మంగళవారం దివి. 28-11-2017 న రా॥ 12-30 ని॥లకు ప్రాగస్తమిత శుక్రమౌఢ్యమి ప్రారంభం.

ఈ సంవత్సరం ఫాల్గుణ శు॥ ౪ చవితి సోమవారం దివి. 19-02-2018న రా॥ తె॥ 04-27 ని॥లకు పశ్చాదుదయ శుక్రమౌఢ్యమి సమాప్తం.

గురు మౌఢ్య నిర్ణయం

ఈ సంవత్సరం ఆశ్వీయుజ బ॥౭ సప్తమి తత్కాల అష్టమి గురువారం దివి. 12-10-2017 న రా॥ 07-39 ని॥లకు పశ్చాదస్తమిత గురుమౌఢ్యమి ప్రారంభం.

ఈ సంవత్సరం కార్తీక బ॥ ౬ షష్ఠి తత్కాల సప్తమి గురువారం దివి. 09-11-2017న రా॥ 12-43 ని॥లకు ప్రాక్ ఉదయ గురుమౌఢ్యమి సమాప్తం.

పై మౌఢ్యములయందు శుభకార్యక్రమములు వర్జనీయము. కావున చేయకూడదు.

పుష్కర నిర్ణయం

శ్రీ హేమలంబ నామ సంవత్సర భాద్రపద బ॥ ౭ సప్తమి మంగళవారం దివి. 12-09-2017 న ఉ॥ 06-51 ని॥లకు గురువు తుల రాశిలో ప్రవేశిస్తున్నాడు. ఈ రోజు నుండి శ్రీసార్థత్రికోటి తీర్థరాజ సహిత **కావేరీ నదికి** పుష్కర ప్రారంభము జరుగును.

పుష్కర కాలములో స్నానయోగ్యమైన కావేరీ నదీతీరములు తమిళనాడులో చిదంబరం, శ్రీరంగం, తంజావూరు, కుంభకోణం ప్రాంతములయందు కలవు.

సూచన :- గురు గ్రహం రాశి మారినప్పటి నుండి పన్నెండు రోజులపాటు పుష్కరములు జరుగును. అటువంటి పుణ్య సమయమునందు తృణము దానము చేసిననూ అనంతకోటి ఫలితములను ఇచ్చును. కావున పుష్కర సమయమునందు దానాదులు, జపాదులు, పితృదేవతల సంతృప్తికై చేయు పితృకర్మలు చేసిన శుభములు చేకూరును.

www.granthanidhi.blogspot.in

రవిచారౌ ఆర్ద్రా ప్రవేశ కాలఫలమ్

శ్రీ హేమలంబ నామ సంవత్సరం జేష్ఠ బ।। ద్వాదశి తత్కాల త్రయోదశి బుధవారం దివి. 21-06-2017 న రా।।తె।। 05-08-13 సె।।కు శ్రీ సూర్య భగవానుడు ఆర్ద్రా నక్షత్రములో ప్రవేశించుచున్నాడు.

బ।। త్రయోదశి తిథి	–	జలప్రదః
బుధ వారం	–	అర్ఘ్య వృద్ధిః
కృత్తిక నక్షత్రం	–	సువృష్టి
ధృతి యోగం	–	సుభిక్షం
గరిజ కరణం	–	జనక్షయం
వృషభ లగ్నం	–	సస్యవృష్టి
తెల్లవారుఝాము కాలం	–	సస్యవృద్ధి
భరణీ మండలే	–	సస్యవృద్ధి

గ్రహణ నిర్ణయము

చంద్ర గ్రహణం

స్వస్తిశ్రీ హేమలంబ నామ సంవత్సర శ్రావణ శు।। ౧౫ సోమవారం దివి. 07-08-2017 శ్రవణ నక్షత్ర చతుర్థ పాద సంచార సమయే కేతుగ్రస్త పాక్షిక చంద్ర గ్రహణం.

సూర్య అస్తమయం	సా।। 6-47 ని।।
చంద్రోదయం	సా।। 6-24 ని।।
గ్రహణ స్పర్శాకాలం	**రా।। 10 గం।। 52 ని।। 59 సె।।కు**
గ్రహణ మధ్యకాలం	**రా।। 11 గం।। 50 ని।। 29 సె।।కు**
గ్రహణ మోక్షకాలం	**రా।। 12 గం।। 48 ని।। 07 సె।।కు**

గ్రహణ ఆద్యన్త పుణ్యకాలం 1 గంట 55 ని।।ల 8సె।।

ఈ గ్రహణం భారతదేశముతో పాటు యూరప్, ఆఫ్రికా, ఆస్ట్రేలియా, ఆసియా ప్రాంతములయందు కూడా కనిపించును.

ఫలం :- ఈ గ్రహణం శ్రవణ నక్షత్రం యందు సంభవించుటచే శ్రవణం,రోహిణి,హస్త నక్షత్రముల వారు, మకర రాశి వారు ఈ గ్రహణం చూడరాదు.

నిత్యభోజన ప్రత్యాబ్దికముల విషయము :

నిత్య భోజన ప్రత్యాబ్దికాదులు మరునాడు ఏర్పరుచుకోవలయును. ఉపాకర్మాదులు గ్రహణ దూషితం అవ్వడం వలన ఈ రోజు ఆచరించకూడదు, ఉపాకర్మాది నిర్ణయములకై పండుగల నిర్ణయముల పట్టిక పరిశీలించగలరు.

పిల్లలు,రోగులు, ముసలి వారు ఉ।। 11-00 గం।।ల లోపు భోజనాదులు చేసుకోవచ్చును.

సాధకులు, మంత్రోపాసకులు ఉదయము నుండి ఉపవాస దీక్షతో ఉండవలయును. దేవాలయములు ఉ।। 10-00 గం।। నుండి మూసిఉంచి గ్రహణ అనంతరం శుద్ధి చేసి దేవాలయములు తెరువవలయును.

www.granthanidhi.blogspot.in

సంపూర్ణ చంద్ర గ్రహణం

స్వస్తిశ్రీ హేమలంబ నామ సంవత్సర మాఘ శు॥ ౧౫ బుధవారం దివి. 31-01-2018 పుష్యమీ నక్షత్ర చతుర్థ పాద, ఆశ్లేషా నక్షత్ర ప్రథమ పాద సంచార సమయే రాహుగ్రస్త సంపూర్ణ చంద్ర గ్రహణం.

సూర్య అస్తమయం	సా॥ 6-10 ని॥
చంద్రోదయం	సా॥ 6-09 ని॥
గ్రహణ స్పర్శాకాలం	**సా॥ 5** గం॥ **18** ని॥ **27** సె॥
గ్రహణ నిమీలన కాలం	**సా॥ 6** గం॥ **21** ని॥ **47** సె॥
గ్రహణ మధ్య కాలం	**సా॥ 6** గం॥ **59** ని॥ **51** సె॥
గ్రహణ ఉన్మీలన కాలం	**రా॥ 7** గం॥ **37** ని॥ **52** సె॥
గ్రహణ మోక్షకాలం	**రా॥ 8** గం॥ **41** ని॥ **11** సె॥

గ్రహణ ఆద్యన్త పుణ్యకాలం 3 గంటల 22 ని॥ల 44 సె॥

ఈ గ్రహణం భారతదేశముతో పాటు ఆసియా, ఆస్ట్రేలియా, ఫసిఫిక్, నార్త్, వెస్ట్ అమెరికా ప్రాంతములయందు కూడా కనిపించును.

ఫలం ఃఁ ఈ గ్రహణం పుష్యమి, ఆశ్లేష నక్షత్రముల యందు సంభవించుటచే పుష్యమి, అనూరాధ, ఉత్తరాభాద్ర, ఆశ్లేష జ్యేష్ఠ, రేవతి, నక్షత్రముల వారు, కర్కాటక రాశి వారు ఈ గ్రహణం చూడరాదు.

నిత్యభోజన ప్రత్యాబ్దికముల విషయము ఃఁ

నిత్య భోజన ప్రత్యాబ్దికాదులు మరునాడు ఏర్పరుచుకోవలయును.

సాధకులు, మంత్రోపాసకులు ఉదయము నుండి ఉపవాస దీక్షతో ఉండవలయును. దేవాలయములు సూర్యోదయము నుండే మూసిఉంచి గ్రహణ అనంతరం శుద్ధి చేసి దేవాలయములు తెరువవలయును.

భారతదేశమున కనిపించని గ్రహణములు

21-08-2017 న **సంపూర్ణ సూర్యగ్రహణం** నార్త్ అమెరిక, సౌత్ అమెరిక, ఫసిఫిక్, అట్లాంటిక్ ప్రాంతములయందు కనిపించును.

15-02-2018 న **పాక్షిక సూర్యగ్రహణం** సౌత్ అమెరిక, అట్లాంటిక ప్రాంతముల యందు కనిపించును.

కనిపించని గ్రహణములకు నియమములు పాటించవలసిన అవసరములేదు.

గ్రహణ సమయ నియమాదులు

అమావాస్య పాడ్యమి తిథుల సంధియందు **సూర్యగ్రహణం**, పౌర్ణమి పాడ్యమి తిథుల సంధియందు **చంద్రగ్రహణం** సంభవించును. రాత్రియందు సూర్యగ్రహణం పగటి చంద్రగ్రహణం ఆచరణ యోగ్యం కానిది. మేఘాచ్ఛాదితమైనను ఆచరణ యోగ్యం. సందేహం కల్గిన శాస్త్రమును సరిచూసుకొని ఆచరించవలయును. గ్రహణములు కల్గునపుడు సర్వవర్ణులకు సూతకం కలుగును. కనుక స్పర్శ ప్రారంభమునకు స్నానంచేసి

www.granthanidhi.blogspot.in

ముక్తికాలం పూర్తికాగానే ముక్తిస్నానం చేయవలయును. ఈ గ్రహణ సమయమున వండిన పదార్థములు జలం, చల్ల పెరుగు పాలు భక్ష్య వస్తువులు వర్జనీయం, తిలలు ధర్భలు, వాటియందు ఉంచిన దోషం లేదు. సూర్య చంద్రగ్రహణములు ఎంత కాలమో చాక్షుష దర్శనం ఎప్పుడవునో అది మోక్షకాలం. మేఘాది ప్రతిబంధకం కల్గినప్పుడు శాస్త్రమును ఆశ్రయించవలయును. సూర్యగ్రహణమునకు 4 యామములు చంద్ర గ్రహణమున 3 యామములయందు నుండి భుజింపకూడదు. శ్రాద్ధం నిత్యనైమిత్తికములలో సాయంత్రం రాత్రి సమయాలలో పెట్టకూడదు. కాని గ్రహణ సమయంలో నిర్వర్తించవచ్చును.

శ్లో॥ **గ్రస్యమానే భవేత్స్నానం గ్రస్తే హోమోర్క చంద్రయోః !**
మండలే ముచ్యమానేతు దానం ముక్తౌతు మజ్జనం !!

గ్రహణస్పర్శా సమయంలో స్నానం, జపం, మధ్యకాలంలో హోమం, దేవతార్చనం, శ్రాద్ధం విడుచుచుండగా బ్రాహ్మణపూజ దానాదులు ముక్తిస్నానం చేయుట ద్వారా అనంతకోటి ఫలితం పొందుదురు. గ్రహణ కాలంలో హిరణ్య శ్రాద్ధం చేయవలయును. శక్తి లేని పక్షములో అఖరికి తర్పణాదులు విడిచినను అనంతమైన పుణ్యప్రదం, గ్రహణ కాలమున మంత్రోపాసకులు బ్రహ్మోపదేశం తీసుకొన్నవారు, గాయత్రీ మంత్ర ఉపాసకులు తత్తన్మంత్రములను యధాశక్తిగా జపాదులు చేయవలయును. లేనిచో మంత్రమాలిన్య దోషము కలుగును.

రాహు/కేతు గ్రస్త సోమో/సూర్యోపరాగ సమయే మంత్రమాలిన్య దోష నివృత్యర్థం యధాశక్తి (ఉపాసన) మంత్ర జపం కరిష్యే !. అని సంకల్పించి జపం చేయవలయును.

ఈ గ్రహణ కాలమున శయనించిన రోగం కల్గును. మైధునం చేసిన గ్రామ సూకర జన్మ వచ్చును. ఆదర్శావేక్షణం (అద్దం చూడటం) మొదలగు భోగములు కల్పించుకున్న కుష్టివ్యాధి కలుగును. భోజనం చేసిన నరకం సంప్రాప్తించును. గ్రహణ కాలమందు సర్వులు దైవ చింతనతో ఉండవలయును.

ఈ గ్రహణ కాలమున సర్వజలములు నదులు వాపికూప తటాకాదులు గంగాజలంతో సమానం. **విప్రుడు, బ్రహ్మతో, దైవజ్ఞుడు విష్ణువుతో బ్రహ్మచారి సదాశివునితో సమానం.** తృణప్రాయమైన దానం అనంత కోటిఫలం ఇచ్చును, ఈ గ్రహణ కాలమున గో, భూ మొదలగు 98 దానములలో ఏ దానం చేసినను మహా ఫలప్రదం.

ఈ గ్రహణం జన్మ నక్షత్రం నామ నక్షత్రం జన్మరాశి పంచమరాశి సప్తమ రాశి దశమ, ద్వాదశ రాశుల యందు సంభవించిన వారు గ్రహణ శాంతి చేయించుకోవలయును. సువర్ణ సూర్య ప్రతిమను, రజిత చంద్ర ప్రతిమను రాగి సర్ప ప్రతిమను పూజ చేసి మూడింటితో పాటుగా యధాశక్తి ధన ధాన్యాదులు దానమివ్వవలెను. దీనిద్వారా మహా ఫలమగు పుణ్యం సంప్రాప్తం అగును.

గ్రహణానంతరం ప్రతి ఒక్కరు అశ్వత్థ వృక్షమును గాని, ఉసిరిక వృక్షమును గాని దర్శించవలయును. దీని ద్వారా గ్రహణంలో సంపాదించిన పుణ్యం ద్విగుణీకృతం అగును.

www.granthanidhi.blogspot.in

శ్రీ హేమలంబ నామ సం॥ వర్ష ధాన్యాదుల నిర్ణయము

వర్షం	– 11	మాత్సర్యం	– 13	నిద్ర	– 09
ధాన్యం	– 07	సుఖం	– 03	ఆలస్యం	– 06
శీతం	– 13	దుఃఖం	– 07	ఉద్యోగం	– 09
తృణం	– 07	భోగం	– 09	శాంతం	– 10
ఉష్ణం	– 17	విడంబం	– 09	క్రోధం	– 09
మరుతం	– 13	మనోవేదన	– 07	డంబం	– 05
ప్రజావృద్ధి	– 15	ద్వేషం	– 03	మిత్రబేధం	– 04
తన్నాశం	– 15	ప్రతిష్ఠ	– 15	ఇష్టత	– 10
రాజత్వం	– 11	అప్రతిష్ఠ	– 09	రసనిష్పత్తి	– 07
ఉగ్రం	– 05	ద్యూతం	– 19	ఫలనిష్పత్తి	– 09
పుణ్యం	– 05	మత్తత	– 11	ఉత్సాహం	– 08
పాపం	– 05	పురుషోత్పత్తి	– 19	**జ్ఞానం**	– 03
వ్యాధి	– 11	స్త్రీ ఉత్పత్తి	– 09	అజ్ఞానం	– 11
ఉపశమనం	– 11	ధాతువాదం	– 15	కపటం	– 17
ఆచారం	– 17	భయం	– 03	నిష్కపటం	– 07
అనాచారం	– 17	శౌర్యం	– 07	ధార్మికం	– 09
జననం	– 15	దుష్టనిగ్రహం	– 11	అధార్మికం	– 03
మరణం	– 15	శిష్టపాలనం	– 15	**గో వృద్ధి**	– 01
దేశోపప్లవం	– 03	సత్యం	– 19	తన్నాశం	– 07
దేశస్వాస్థ్యం	– 17	అసత్యం	– 05	సస్యకీటవృద్ధి	– 13
చోరభయం	– 09	విశ్వాసం	– 07	తన్నాశం	– 13
తన్నాశం	– 15	అవిశ్వాసం	– 09	శరభవృద్ధి	– 01
అగ్నిభయం	– 03	దయ	– 11	తన్నాశం	– 01
శాంతి	– 09	నిర్ధయ	– 13	మశకవృద్ధి	– 01
మృగవృద్ధి	– 19	న్యాయం	– 15	తన్నాశం	– 07
మృగ దుర్భిక్షం	– 17	అన్యాయం	– 17	మత్కుణవృద్ధి	– 04
కీటకభయం	– 03	**సస్యవృద్ధి**	– 04	తన్నాశం	– 07
తన్నాశం	– 13	తన్నాశం	– 06	వృశ్చికవృద్ధి	– 10
మూషకోద్భవం	– 15	పశువృద్ధి	– 04	తన్నాశం	– 10
తన్నాశం	– 09	తన్నాశం	– 07	వ్యాఘ్రవృద్ధి	– 13
సర్పవృద్ధి	– 13	శుకవృద్ధి	– 07	తన్నాశం	– 10
తన్నాశం	– 11	తన్నాశం	– 07	**పక్షివృద్ధి**	– 02
కామం	– 03	ధూమవృద్ధి	– 08	తన్నాశం	– 01
లోభం	– 07	తన్నాశం	– 08	ధేనువృద్ధి	– 05
మోహం	– 07	**క్షుధ**	– 08	తన్నాశం	– 01
మదం	– 03	తృష్ణ	– 05	మహిషవృద్ధి	– 05

www.granthanidhi.blogspot.in

తన్నాశం – 05	**సువర్ణవృద్ధి** – 00	ధాత్రీవృద్ధి – 01
మృగవృద్ధి – 01	రజితవృద్ధి – 02	**అతివృష్టి** – 11
తన్నాశం – 04	తామ్రవృద్ధి – 08	అనావృష్టి – 11
ఖగవృద్ధి – 04	కాంస్యవృద్ధి – 02	మూషికవృద్ధి – 05
తన్నాశం – 01	లోహవృద్ధి – 12	శలభవృద్ధి – 13
అశ్వవృద్ధి – 03	అయస్కాంతవృద్ధి – 08	శుకవృద్ధి – 09
తన్నాశం – 03	త్రపువృద్ధి – 10	స్వచక్రవృద్ధి – 03
గజవృద్ధి – 01	సీసవృద్ధి – 10	పరచక్రవృద్ధి – 17
తన్నాశం – 01	రసవృద్ధి – 06	**స్వప్న** – 06
ఊష్ట్రవృద్ధి – 02	**వ్రీహివృద్ధి** – 08	సుషుప్తి – 02
తన్నాశం – 02	శాలివృద్ధి – 08	జాగ్రత – 08
విప్రవృద్ధి – 03	కుళుత్థవృద్ధి – 08	వైశూన్య – 02
తన్నాశం – 02	తిలవృద్ధి – 12	క్రోధం – 12
క్షత్రియవృద్ధి – 05	మాషవృద్ధి – 10	జ్ఞానం – 08
తన్నాశం – 04	ముద్గవృద్ధి – 08	అజ్ఞానం – 10
వైశ్యవృద్ధి – 04	సర్శఫవృద్ధి – 02	భుక్తి – 10
తన్నాశం – 01	చణకవృద్ధి – 14	ధ్యానం – 06
శూద్రవృద్ధి – 05	ఆఢకవృద్ధి – 14	**అండజవృద్ధి** – 11
తన్నాశం – 03	గోధుమవృద్ధి – 12	తన్నాశం – 07
మ్లేచ్ఛవృద్ధి – 04	కోద్రవవృద్ధి – 04	స్వేదజవృద్ధి – 13
తన్నాశం – 04	ప్రియంగవవృద్ధి – 10	తన్నాశం – 07
సంకరవృద్ధి – 03	యవవృద్ధి – 12	ఉద్భిజవృద్ధి – 17
తన్నాశం – 01	శ్యామావృద్ధి – 06	తన్నాశం – 13
నవరత్నవృద్ధి – 03	రాజమాషవృద్ధి – 14	జరాయుజవృద్ధి – 15
తన్నాశం – 05	నీవారవృద్ధి – 16	తన్నాశం – 15
మరకతవృద్ధి – 02	శింబుధాన్యవృద్ధి – 12	స్థావరవృద్ధి – 11
మాణిక్యవృద్ధి – 03	**పనసవృద్ధి** – 07	తన్నాశం – 05
వజ్రవృద్ధి – 04	నారికేళవృద్ధి – 04	జంగమవృద్ధి – 05
వైఢూర్యవృద్ధి – 05	మాతులవృద్ధి – 07	తన్నాశం – 05
గోమేధికవృద్ధి – 01	జంబీరవృద్ధి – 16	**విద్యుత్తు** – 13
పుష్యరాగవృద్ధి – 01	ఖర్జూరవృద్ధి – 10	శిలాపాతం – 03
ఇన్ద్రనీలవృద్ధి – 01	రంభాఫలవృద్ధి – 19	గర్జితం – 06
ప్రవాళవృద్ధి – 01	చూతఫలవృద్ధి – 07	
మౌక్తికవృద్ధి – 01	కపిత్థవృద్ధి – 19	***WWW.SIDHANTHI.COM***
ఇతరరత్నవృద్ధి – 01	తింత్రిణీవృద్ధి – 25	

BrahmaSri. DAIVAGNA L. SUBRAHMANYA SIDDHANTHY
e-mail: lssiddhanthy@gmail.com,9963732303, 9550017576, 9866839560.

www.granthanidhi.blogspot.in

కార్తెల చక్రం

కార్తెపేరు	తేది	వారం	సమయం	వాహనం	ఫలం
అశ్విని	13-04-2017	గురు	రా॥ 02-04	గాడిద	అల్పవృష్టి
భరణి	27-04-2017	గురు	సా॥ 05-52	నక్క	సువృష్టి
కృత్తిక	11-05-2017	గురు	మ॥ 12-02	దున్న	అల్పవృష్టి
రోహిణి	25-05-2017	గురు	ఉ॥ 08-15	గుఱ్ఱం	సుభిక్షం
మృగశిర	08-06-2017	గురు	ఉ॥ 06-06	మేక	నిర్జలం
ఆర్ద్రా	21-06-2017	బుధ	రా॥తె॥ 05-08	గాడిద	అల్పవృష్టి
పునర్వసు	05-07-2017	బుధ	రా॥తె॥ 04-39	నక్క	సువృష్టి
పుష్యమి	19-07-2017	బుధ	రా॥తె॥ 04-14	నెమలి	మహావాయువు
ఆశ్రేష	02-08-2017	బుధ	రా॥తె॥ 03-03	ఎలుక	పర్వత వృష్టి
మఖ	16-08-2017	బుధ	రా॥ 12-47	మేక	నిర్జలం
పుబ్బ	30-08-2017	బుధ	రా॥ 08-39	ఏనుగు	సుభిక్షం
ఉత్తర	13-09-2017	బుధ	మ॥ 02-35	కప్ప	సువృష్టి
హస్త	26-09-2017	మంగళ	రా॥తె॥ 05-59	నెమలి	మహావాయువు
చిత్త	10-10-2017	మంగళ	రా॥ 07-03	ఎలుక	పర్వత వృష్టి
స్వాతి	23-10-2017	శుక్ర	రా॥తె॥ 05-28	మేక	నిర్జలం
విశాఖ	06-11-2017	సోమ	మ॥ 01-39	గాడిద	అల్పవృష్టి
అనూరాధ	19-11-2017	ఆది	రా॥ 07-39	ఎలుక	పర్వత వృష్టి
జ్యేష్ఠ	02-12-2017	శని	రా॥ 11-58	మేక	నిర్జలం
మూల	15-12-2017	శుక్ర	రా॥తె॥ 03-01	ఏనుగు	సుభిక్షం

లగ్నశుద్ధి వివరములు

శ్లో॥ ప్రవేశే ద్వాదశశుద్ధి పట్టమేకాదశస్తధా ।
ప్రాశనం దశమంశుద్ధి నవ సీమంతచౌలయోః ॥
ఉపనీతంచాష్టమంచ వివాహం చైవసప్తమే । షష్ఠేతు నవవస్త్రాణి ప్రయాణం చైవపంచమే ॥
చతుర్థే శతృసంయోగం తృతీయే రాజదర్శనం । ద్వితీయే ధననిక్షేపం లగ్నం స్త్రీసంగమం తథా ॥

ప్రవేశమునకు ద్వాదశశుద్ధి, పట్టాభిషేకమునకు ఏకాదశశుద్ధి, అన్నప్రాశనకు దశమశుద్ధి, సీమంత,చౌలములకు నవమ శుద్ధి, ఉపనయనమునకు అష్టమశుద్ధి, వివాహమునకు సప్తమశుద్ధి, నూతనవస్త్రధారణకు షష్ఠమశుద్ధి, ప్రయాణమునకు పంచమ శుద్ధి, శతృ ప్రాంతమునకు వెళ్లుటకు చతుర్థశుద్ధి, రాజ (అధికార) కలయికకు తృతీయశుద్ధి, ధన సంబంధమైన ద్వితీయశుద్ధి, స్త్రీకలయికకు లగ్నశుద్ధి తప్పనిసరి అని శాస్త్రవచనం.

www.granthanidhi.blogspot.in

కందాయ ఫలములు

అ	భ	కృ	రో	మృ	ఆ	పు	పుష్య	ఆశ్లే	మఖ	పుబ్బ	ఉత్త	హస్త	
1	4	7	2	5	0	3	6	1	4	7	2	5	ప్రథమం
1	2	0	1	2	0	1	2	0	1	2	0	1	ద్వితీయం
1	4	2	0	3	1	4	2	0	3	1	4	2	తృతీయం

చి	స్వా	విశా	అనూ	జ్యే	ము	పూ.షా.	ఉ.షా.	శ్ర	ధ	శత	పూ.భా.	ఉ.భా.	రేవతి
0	3	6	1	4	7	2	5	0	3	6	1	4	7
2	0	1	2	0	1	2	0	1	2	0	1	2	0
0	3	1	4	2	0	3	1	4	2	0	3	1	4

శ్లో॥ ఆదిశూన్యే మహా వ్యాధి ! మధ్య శూన్యే మనో వ్యథా !!
అంత్యశూన్యేర్థ నాశస్యాత్ ! త్రిశూన్యే నిష్ఫలం భవేత్ !!
విషమేష్వర్థ లాభస్యాత్ ! సమేతు సమతా భవేత్ !!
శూన్యేతు శూన్య మాప్నోతి ! కందాయ ఫలమీదృషం !!

మొదటి సున్నా ఉన్నచో మహా వ్యాధి(భయం), మధ్య సున్నాఉన్నచో మనో వ్యధ(ఋణాధికం) చివరి సున్నా ఉన్నచో ధనహాని, మూడు సున్నాలు ఉన్నచో అనేకమగు ఇబ్బందులు కలుగును. సరిసంఖ్య వచ్చిన సమమైన ఫలితము, బేసిసంఖ్య వచ్చినచో ధనలాభము కలుగును. (ఒక్కొక్క కందాయము నాలుగు మాసములు ఫలితము నిచ్చును.)

ఆదాయ వ్యయములు

రాశి	ఆదాయం	వ్యయం	రాజపూజ్యం	అవమానం
మేషం	08	14	04	03
వృషభం	02	08	07	03
మిథునం	05	05	03	06
కర్కాటకం	14	02	06	06
సింహం	02	11	02	02
కన్య	05	05	05	02
తుల	02	08	01	05
వృశ్చికం	08	14	04	05
ధనస్సు	11	05	07	05
మకరం	14	14	03	01
కుంభం	14	14	06	01
మీనం	11	05	02	04

www.granthanidhi.blogspot.in

శ్రీ హేమలంబ నామ సం॥ పండుగల నిర్ణయం

శ్రీ హేమలంబ నామ సంవత్సర చాంద్రమాన ఉగాది నిర్ణయం

దృక్ పద్ధతి రీత్యా

ది.వి.28-03-2017 మంగళవారం సూర్యోదయం 6 గం॥ 14 ని॥ 41 సె॥కు.
శ్రీ దుర్ముఖ నామ సం॥ ఫాల్గుణ బ॥అమావాస్య ౫౮-౨౯, (**ఉ॥ 08** గం॥ **26** ని॥ **12** సె॥),
శ్రీ హేమలంబ నామ సం॥ చైత్ర శుద్ధ ప్రతిపద (ఏష్యా) ౫౩-౦౬, (**రా॥తె॥ 05** గం॥ **44** ని॥ **36** సె॥).
ఈ విధముగా వచ్చుట వలన పాడ్యమి అవమ తిథి అయినది. పాడ్యమికి మరుదినము ఏమాత్రమూ స్పర్శ లేదు.

పూర్వ పద్ధతి రీత్యా ది.వి.28-03-2017 మంగళవారం శ్రీ దుర్ముఖ నామ సం॥ ఫాల్గుణ బ॥అమావాస్య ౫౮-౫౭, (**ఉ॥ 08** గం॥ **37** ని॥).
ది.వి.29-03-2017 బుధవారం శ్రీ హేమలంబ నామ సం॥ చైత్ర శుద్ధ ప్రతిపద ౦-౫౩, (**ఉ॥ 06** గం॥ **59** ని॥). చైత్ర శుద్ధ విదియ (ఏష్యా) ౫౫-౦౪, (**రా॥తె॥ 05** గం॥ **05** ని॥).

శ్లో॥ దిన ద్వయే తద్వ్యాప్తౌ వవ్యాప్తౌవా పూర్వైవ ॥ (ధర్మసింధు, నిర్ణయ సింధు).
చైత్రేసిద ప్రతిపది యోవారోర్కోదయే సవర్షేశః ।
ఉదయ ద్వితయే పూర్వోనోదయ యుగళే పి పూర్వస్స్యాత్ ।
యస్మాచ్చైత్ర సితాదేరుదయాద్భానోః ప్రవృత్తిరబ్దేరితి ॥
(జ్యోతిర్నిబంధం, నిర్ణయ సింధు).

శ్లో॥ వత్సరాదౌ వసంతాదౌ బలిరాజ్యే తథైవచ ।
పూర్వ విద్ధైవ కర్తవ్యా ప్రతిపత్పర్వదా బుధైః ॥ (వృద్ధ వసిష్ఠ).
శ్లో॥ తిథి శ్శరీరం తిథిరేవ కారణం తిథి ప్రమాణం తిథిరేవ సాధనం ॥
శ్లో॥ శుక్ల ప్రతిపత్ పూర్వవిద్ధా గ్రాహ్యా ప్రతిపద్యమావాస్యేతి యుగ్మవాక్యాత్ ॥
(కాలనిర్ణయ చంద్రిక).

శ్లో॥ దినద్వయే ఉదయ వ్యాప్తవవ్యాప్తౌవా పూర్వైవ ॥
(భగవంత భాస్కర, సమయ మయూఖ).

యదా పూర్వేద్యురుదయ కాలం పరిత్యజ్యోపరి సర్వత్ర వ్యాప్నోతి పరేద్యురుదయకాల మాత్రం వ్యాప్నోతి తదానీముదయానంతర భావిన్యాముఖ్యత్వాత్ త్రిముహూర్త వ్యాప్తిర్దినద్వయేప్యభావేచ ద్వయోరపి గౌణకాలత్వేసతి కింగ్రాహ్యమితి వివక్షాయాం పూర్వదినే కర్మకాల వ్యాప్తి భూయస్త్వాత్తస్యైవ గ్రహణ న్యాయతః ॥

ఆదిత్యోదయ వేళాయాం అల్పాపిచ తిథిర్భవేత్ । పూర్ణా ఇత్యేవమంతవ్యా ప్రభూతానోదయం దినేతి । తదా పూర్వేద్యుస్సంగవమారభ్య పరేద్యురుదయాత్ప్రాగేవ తిథిక్షయవశాత్ప్రతిపత్సమాప్తా । తదా యద్యపి దినద్వయేపి ఉదయ ముహూర్త త్రయస్య స్పర్శోనాస్తి తదా పూర్వేద్యురేవానుష్ఠేయం ॥ (కాల మాధవీయం).

www.granthanidhi.blogspot.in

శ్రీ హేమలంబ నామ సం॥ పండుగల నిర్ణయం

వంద సంవత్సరములకు పూర్వము **పూర్వ పద్ధతి రీత్యా** శ్రీ శోభకృత్ నామ సంవత్సరము 29-03-1903 ఆదివారము రోజున అమావాస్య తిథి ౧-౧౭, **(దృక్ రీత్యా** ౧-౪౦,) 30-03-1903 సోమవారము రోజున చైత్రశు॥ ప్రతిపద తిథి ౦-౨౧, **(దృక్ రీత్యా** ౦-౨౮,) అని వచ్చినప్పుడు అప్పటి సిద్ధాంతులు, పండితులు జగద్గురువులను ఆశ్రయించగా పై ధర్మ శాస్త్ర గ్రంధములను ఉదహరిస్తూ ఉదయకాల "ముహూర్తత్రయ వ్యాపినీత్వము" లేనందున ముందురోజే ఉగాది అని నిర్ణయించిరి.

ఈ సంవత్సరం కూడా పూర్వపద్ధతి వారికి 29-03-2017 న మూడు ముహూర్తములు (6ఘడియలు) లేనందున వారుకూడా ముందురోజే (**28**-03-2017 మంగళవారం రోజుననే) ఉగాదిని నిర్ణయించవలయును. అదేవిధముగా...

పరేద్యుః ప్రతిపదభావో యది తదా అమాయుక్తాపి కార్యా ॥ (వసిష్ఠ).

పై ఆధారముల వలన **దృక్‌పద్ధతిరీత్యా** ది.వి. 28-03-2017 మంగళవారము రోజున ప్రతిపద సంగవ కాలమందు ఆరంభించి తిథి క్షయము వలన పరదినమందు (29-03-2017 బుధవారం) ఉదయమునకు పూర్వమే సమాప్తి పొందుచున్నది. ఉదయకాలములో ప్రతిపద లేనందున పూర్వ దినమందు అమావాస్య మూడు ముహూర్తములు వ్యాప్తి ఉండి ప్రతిపద క్షయమైనందున **(క్షీయమాణేతు పూర్వైవ)** ముందు రోజే (**28**-03-2017 మంగళవారం రోజుననే) ఉగాదిని ఆచరించవలయును.

రెండుదినముల యందు ఉదయ స్పర్శ లేదు, అట్టి సమయమందు ఏ తిథి యందు సూర్యుడు అస్తమించుచున్నాడో ఆ తిథి సాకల్యముగా తెలియదగినది, ఏ తిథి యందు సూర్యుడు ఉదయాస్తమయము పొందునో అది పూర్ణ తిథి అగును, విభేదించిన ఖండ తిథి అగును.

కావున ధర్మసింధు, నిర్ణయసింధు, కాలనిర్ణయ చంద్రిక, కాలమాధవీయం, భగవంత భాస్కర, వృద్ధ వసిష్ఠ, వీరమిత్రోదయ, జ్యోతిర్నిబంధం మొదలగు ధర్మశాస్త్ర గ్రంధముల ఆధారముగా ప్రతిపద క్షయ వశముచేత మరునాటి సూర్యోదయమునకు పూర్వమే పూర్తి అగుట వలన సర్వులూ **ది.వి. 28-03-2017 మంగళవారము** రోజుననే చాంద్రమాన శ్రీ హేమలంబ నామ సంవత్సర ఉగాది పండుగను ఆచరించవలయును.

28-03-2017 రోజుననే శ్రీ హేమలంబ నామ సంవత్సర చాంద్రమాన ఉగాది.

దృక్ పద్ధతి ద్వారా వచ్చిన తిథులే సర్వ కర్మలకూ గ్రాహ్యము

॥ దృక్తుల్యతాం సిద్ధే స్తైరిహ పర్వ ధర్మ నయ సత్కార్యాదికం త్వాదిశేత్ ॥

మరిన్ని వివరములకు దృక్ ఆవశ్యకత పై పంచాంగములో నేను ఇచ్చిన వ్యాసము గమనించగలరు.

అంతరిక్ష నిరూపణకు సరిపోయే దృక్సిద్ధాంతమే సర్వదా ఆచరణ యోగ్యము.
ఇట్టి నిర్ణయములు 08-08-2016 నుండి 09-08-2016 వరకు జరిగిన పంచాంగ పండిత సదస్సు లో జగద్గురువులచే ఆమోదించబడినవి.

విద్వత్కృపాభిలాషి దైవజ్ఞ యల్.సుబ్రహ్మణ్య సిద్ధాన్తి

www.granthanidhi.blogspot.in

శ్రీ హేమలంబ నామ సం॥ పండుగల నిర్ణయం

శ్రీరామ నవమి నిర్ణయం

ది.వి. 04-04-2017 మంగళవారం చైత్ర శు॥అష్టమి ౧౩-౧, (ఉ॥ **11-20**),
పునర్వసు ౪౨-౪౧, (రా॥ **11-12**).
ది.వి. 05-04-2017 బుధవారం చైత్ర శు॥నవమి ౯-౪౯, (ఉ॥ **10-03**),
పుష్యమి ౪౧-౫౦, (రా॥ **10-52**).

ఈ విధముగా వచ్చుట వలన
చైత్ర శుక్ల నవమ్యాం శ్రీరామనవమీ వ్రతం కార్యమ్ । సా మధ్యాహ్న వ్యాపిని గ్రాహ్యా ॥
తథాచోక్తం అగస్త్య సంహితాయాం ॥
శ్లో॥ చైత్రమాసే శుక్ల పక్షే నవమ్యాంతు పునర్వసౌ ।
మధ్యాహ్నే కర్కటకే లగ్నే జాతో రామస్త్వయం హరిః ॥ (వ్రతనిర్ణయ).

పై ఆధారముల వలన మధ్యాహ్న వాపినీత్వము కలిగిన ది.వి. 04-04-2017 మంగళవారము రోజున **స్మార్తులు** శ్రీరామనవమీ వ్రతోపవాసాదులు ఆచరించవలయును.

శ్లో॥ నవమీచాష్టమీ విద్ధా త్యాజ్యా విష్ణు పరాయణైః ।
ఉపోషణం నవమ్యాంవై దశమ్యామేవ పారణమ్ ॥ (వ్రతనిర్ణయ).
శ్లో॥ యదాతు పూర్వదివసే నవమీ దూషితం భవేత్ ।
పరస్మిన్తు కళామాత్రం నవమీ యదినాస్తిచేత్ ॥
కేవలం దశమీమేవ ఉత్సవార్థం ప్రకల్పయేత్ ॥
చైత్రశుక్లాష్టమీ విద్ధా రహితా కలయాపిచ ॥
పరవేధ యుతావాపి కర్తవ్యా నవమీ దివా ॥ (పరమ పురుష సంహిత).

పై ఆధారముల వలన అష్టమీ విద్ధ లేనటువంటి ది.వి. 05-04-2017 బుధవారము రోజున **వైష్ణవులు** శ్రీరామనవమీ (జయన్తీ) వ్రతోపవాసాదులు ఆచరించవలయును.

చైత్ర బహుళ ఏకాదశి నిర్ణయం

ది.వి. 21-04-2017 శుక్రవారం చైత్ర బ॥దశమి ౫౭-౨౩, (రా॥తె॥ **4-54**).
ది.వి. 22-04-2017 శనివారం చైత్ర బ॥ఏకాదశి ౫౫-౨౦, (రా॥తె॥ **4-04**).
ది.వి. 23-04-2017 ఆదివారం చైత్ర బ॥ద్వాదశి ౫౩-౧౫, (రా॥తె॥ **2-26**).
ఈ విధముగా ఏకాదశికి అరుణోదయ వేధ ఉండుట వలన
ఉదయాత్ ప్రాక్ చతస్రస్తు నాడికా అరుణోదయ ఇతి ॥
శ్లో॥ దశమీ శేష సంయుక్తో యదిస్యాదరుణోదయః ।
నైవోపోష్యం వైష్ణవేన తద్దినైకాదశీ వ్రతం ॥
శ్లో॥ అరుణోదయ వేళాయాం దశమీ యది దృశ్యతే ।
ఉపోష్య ద్వాదశీం శుద్ధాం త్రయోదశ్యాంతు పారణమ్ ॥ (వ్రతనిర్ణయ, గరుడ).

పై ఆధారముల వలన **స్మార్తులు** ది.వి. 22-04-2017 న ఉపవసించి ది.వి. 23-04-2017 న పారణ చేయవలయును.

మధ్వ, వైష్ణవులు అరుణోదయ వేధ కలిగిన ఏకాదశిని వదిలి ది.వి. 23-04-2017 న ఉపవసించి ది.వి. 24-04-2017 న పారణ చేయవలయును.

www.granthanidhi.blogspot.in

శ్రీ హేమలంబ నామ సం॥ పండుగల నిర్ణయం

అక్షయ తృతీయ నిర్ణయం

ది.వి. 28-04-2017 శుక్రవారం వైశాఖ శు॥విదియ ౧౧-౩౦, (ఉ॥ **10-29**).
ది.వి. 29-04-2017 శనివారం వైశాఖ శు॥తదియ ౨-౩౬, (ఉ॥ **6-55**),
ఉపరి శు॥చవితి ౫౧-౪౯, (రా॥తె॥ **3-39**).

ఈ విధముగా వచ్చుట వలన

అక్షయ్య తృతీయా త్రిముహూర్త వ్యాపినీ గ్రాహ్యా ॥
త్రిముహూర్తాధిక వ్యాప్తి సత్వే పరా । త్రిముహూర్త నూనత్వే పూర్వా ॥
(ధర్మసింధు).

పై ఆధారముల వలన శనివారము రోజున త్రిముహూర్త వాపినీత్వము లేకపోవుట వలన సర్వులూ ది.వి. 28-04-2017 శుక్రవారము రోజున అక్షయ్య తృతీయ జప హోమ తర్పణ దానాది క్రియలు ఆచరించవలయును.

ఆషాఢ బహుళ ఏకాదశి నిర్ణయం

ది.వి. 19-07-2017 బుధవారం ఆషాఢ బ॥దశమి ౩-౫౫, (ఉ॥ **7-25**),
ఉపరి బ॥ఏకాదశి ౫౨-౩౬, (రా॥తె॥ **4-27**).
ది.వి. 20-07-2017 గురువారం ఆషాఢ బ॥ద్వాదశి ౪౮-౨౧, (రా॥ **1-12**).

శ్లో॥ విద్ధాప్యేకాదశీ గ్రాహ్యా పరతో ద్వాదశీ యది ॥

పై ఆధారముల వలన **స్మార్తులు** దివి. 19-07-17 బుధవారం బ॥దశమి ఉపరి బ॥ఏకాదశి రోజున ఉపవసించి దివి. 20-07-17 గురువారం బ॥ద్వాదశి రోజున పారణ చేయవలయును.

శ్లో॥ విద్ధైకాదశీ యత్ర పరతో ద్వాదశీ యది ।
ద్వాదశ్యాముపవాసంచ త్రయోదశ్యాంతు పారణం ॥

పై ఆధారముల వలన **మధ్వ,వైష్ణవులు** విద్ధ ఏకాదశిని విడిచిపెట్టి దివి. 20-07-17 గురువారం బ॥ద్వాదశి రోజున ఉపవసించి దివి. 21-07-17 శుక్రవారం బ॥ త్రయోదశి రోజున పారణ చేయవలయును.

గరుడ (నాగ) పంచమి నిర్ణయం

ది.వి. 27-07-2017 గురువారం శ్రావణ శు॥చవితి ౨-౪౮, (ఉ॥ **7-01**).
ది.వి. 28-07-2017 శుక్రవారం శ్రావణ శు॥పంచమి ౧-౫౦, (ఉ॥ **6-38**).

శ్రావణ శుక్ల పంచమ్యాం నాగపూజా కార్యా । సా పరవిద్ధా గ్రాహ్యా ॥
పరేద్యుః పంచమీ త్రిముహూర్తానోచేత్ పూర్వైవ గ్రాహ్యా ॥
(భవిష్య, వ్రత నిర్ణయ).

పై ఆధారముల వలన గరుడ పంచమిని ఎల్లవేళల యందూ పరవిద్ధనే తీసుకోవలయును, కానీ మరునాడు త్రిముహూర్త వ్యాపినీత్వం లేనప్పుడు పూర్వ విద్ధలోనే గరుడపంచమీ వ్రతమును ఆచరించవలయును. సర్వులూ ది.వి. 27-07-2017 గురువారము రోజున గరుడ పంచమీ వ్రతమును ఆచరించవలయును.

www.granthanidhi.blogspot.in

శ్రీ హేమలంబ నామ సం॥ పండుగల నిర్ణయం

ఉపాకర్మ నిర్ణయం

శ్లో॥ గ్రహణే సంక్రమేవాపి మౌఢ్యేపి గురుశుక్రయోః ।
ప్రోష్ఠపద్యాం ఉపాకుర్యాత్ శ్రావణేదూషితే యది ॥
శ్లో॥ ఉపాకర్మ నకుర్వీత క్రమాత్ సామర్గ్యజుర్విదః ।
గ్రహ సంక్రాంతి యుక్తేషు హస్త శ్రవణ పర్వసు ॥

పై ఆధారముల వలన శ్రీ హేమలంబ నామ సంవత్సర శ్రావణ పౌర్ణిమ, శ్రవణ నక్షత్రం చంద్రగ్రహణం వలన దూషితమగుట వలన ఋగ్వేదులకు శ్రవణ నక్షత్రమున ఉపాకర్మ పనికిరాదు, యజుర్వేదులకు శ్రావణ పౌర్ణిమ యందు ఉపాకర్మ పనికిరాదు, సామవేదులకు శ్రావణమాసం పనికిరాదు.

ప్రతివర్షం క్రీయమాణోపాకరణీతు మూఢాది దోషోపేతే ఽ పి ॥
శ్రావణ ఏవకార్యమిత్యుక్తం భవతి ॥
గ్రహణంతు ఉభయత్రాపి వర్జ్యమేవ కార్యం ॥

పై ఆధారముల వలన మౌఢ్యాది దోషములయితే ప్రతి వర్షము వారికి ఇబ్బంది లేకుండా చేసుకోవచ్చు, కేవలం మొదటిసారి చేసుకునేవారికే దోషం అని చెప్పవచ్చు.

కానీ చంద్రగ్రహణ దూషితమగుట వలన మొదటిసారి ఉపాకర్మ చేసుకొనువారికి, ప్రతి వర్షం చేసుకొనువారికీ ఇద్దరికీ పనికిరాదు.

శ్లో॥ అధ్యాయానాముపాకర్మ శ్రావణ్యాం తైత్తిరీయకాః ।
బహ్వృచశ్శ్రవణే కుర్యుః హస్తఋక్షే సామవేదినః ॥
పూర్ణిమా శ్రవణ హస్తైః పరయుతాః కార్యాః ॥

ఋగ్వేద ఉపాకర్మ నిర్ణయం

ఋగ్వేదులకు శ్రవణ నక్షత్రం ప్రాధాన్యం కానీ శ్రవణ నక్షత్రం గ్రహణ దూషితమగుట వలన హస్తపంచమీ గ్రాహ్యా॥

దివి. 28-07-17 శుక్రవారం శ్రావణ శు॥పంచమి హస్త నక్షత్రం రోజున ఋగ్వేదీయులు ఉపాకర్మ ఆచరించవలయును.

యజుర్వేద ఉపాకర్మ నిర్ణయం

యజుర్వేదీయులకు పౌర్ణిమ ప్రాధాన్యం

దివి. 06-09-17 బుధవారం భాద్రపద శు॥పౌర్ణిమ రోజున యజుర్వేదీయులు ఉపాకర్మ ఆచరించవలయును.

సామవేద ఉపాకర్మ నిర్ణయం

సామవేదీయులకు హస్తా నక్షత్రం ప్రాధాన్యం

దివి. 25-08-17 శుక్రవారం భాద్రపద శు॥చవితి హస్త నక్షత్రం రోజున సామవేదీయులు ఉపాకర్మ ఆచరించవలయును. (**గమనిక** సామవేదీయులు సామవేద శాఖాధిపతి మౌఢ్యమి ఉండుట వలన శాఖాధిపతి శాన్తిచేసుకుని ఉపాకర్మ ఆచరించవలయును).

www.granthanidhi.blogspot.in

శ్రీ హేమలంబ నామ సం॥ పండుగల నిర్ణయం

శ్రీ కృష్ణాష్టమి నిర్ణయం

ది.వి. 14-08-2017 సోమవారం శ్రావణ బ॥సప్తమి ౩౪-౨౮, (**రా॥ 7-45**),
భరణి ౫౪-౫౮, (**రా॥తె॥ 3-57**).

ది.వి. 15-08-2017 మంగళవారం శ్రావణ బ॥అష్టమి ౨౯-౦౧, (**సా॥ 5-39**),
కృత్తిక ౫౧-౨౦, (**రా॥ 2-31**).

ది.వి. 16-08-2017 బుధవారం శ్రావణ బ॥నవమి ౨౩-౦౫, (**మ॥ 3-17**),
రోహిణి ౪౭-౮, (**రా॥ 12-50**). సింహ సంక్రమణం రా॥ 12-47ని.లకు.

ఈ విధముగా వచ్చుట వలన

శ్లో॥ అష్టంమ్యాం శ్రావణేమాసి కృష్ణపక్షే నరాధిప ।
అర్ధరాత్రే జగన్నాథో దేవక్యాం అవతారయేత్ ॥ (**వ్రతనిర్ణయ**).

శ్రావణ కృష్ణాష్టమి శ్రీ కృష్ణ జన్మాష్టమి । సా అర్ధరాత్ర వ్యాపిని గ్రాహ్యా ॥

పై ఆధారముల వలన స్మార్తులకు నక్షత్రము కంటే తిథి ప్రాధాన్యము అధికము కావున అష్టమికి అర్ధరాత్రి వ్యాపినీత్వం కలిగిన ది.వి. 14-08-2017 సోమవారం రోజుననే **స్మార్తులు** శ్రీకృష్ణాష్టమి వ్రతం ఆచరించవలయును.

సంక్రాన్తి దోష యుక్తాయాం వైష్ణవైర్నగ్రాహ్యం । సింహస్థే రవౌ శ్రావణే భాద్రేచ రోహిణీ యది అదూషితా భవేత్ తదా పరా గ్రాహ్యేత్యలం భూయసా ॥

శ్లో॥ అష్టమీ సప్తమీయుక్త రోహిణీ కృత్తికాన్వితా ।
తద్దినం వర్జయేద్ధీమాన్ తదన్యేవాసరే చరేత్ ॥

శ్లో॥ అష్టమ్యాం నవమ్యాం వా దశమ్యాం చ తథా పునః ।
మృగేణ సహితాష్టమ్యాం జయంత్యారాధనం కురు ॥

శ్లో॥ అష్టమ్యాం వా నవమ్యాం వా దశమ్యాం యది రోహిణీ ।
సా జయన్తి ఇతి విఖ్యాతా విష్ణువ్రత పరాయణైః ॥

శ్లో॥ వాజి విద్ధాష్టమీ త్యాజ్యా వహ్ని విద్ధాచ రోహిణీ ।
దశమ్యామేకాదశీ విద్ధాహంతి పుణ్యం పురాకృతం ॥

పై ఆధారముల వలన శ్రవాణ మాసము యందు అష్టమి, రోహిణీ నక్షత్రములకు సంక్రమణ దోషము ఉండుటచే భాద్రపద మాసమునందు సింహార్క యోగము, రోహిణీ యుక్త పరవిద్ధాష్టమి అయిన ది.వి. 13-09-2017 బుధవారం రోజున **పాంచరాత్రులు, వైఖానసులు** గోకులాష్టమిని, శ్రీ కణ్ణన్‌తిరునక్షత్ర వ్రతములను ఆచరించవలయును.

www.granthanidhi.blogspot.in

శ్రీ హేమలంబ నామ సం॥ పండుగల నిర్ణయం

శ్రీ సరస్వతీ పూజా నిర్ణయం

ది.వి. 27-09-2017 బుధవారం ఆశ్వీయుజ శు॥సప్తమి ౩౨-౩౫, (**రా॥ 7-08**),
జ్యేష్ఠ ౯-౪౧, (**ఉ॥ 9-58**),
ది.వి. 28-09-2017 గురువారం ఆశ్వీయుజ శు॥అష్టమి ౩౮-౪౬, (**రా॥ 9-36**),
మూల ౧౭-౮, (**మ॥ 12-57**),

ఈ విధముగా ఉండుట వలన

శ్లో॥ మూలాద్యక్షత్రయే రాజన్ దేవీం పుస్తక రూపిణీం ।
పూజయేత్ భక్తి భావేన శ్రవణార్క్షే విసర్జయేత్ ॥
శ్లో॥ మూలాదౌ పూజనం దేవ్యా శ్రవణాదౌ విసర్జనం ।
తావుభౌ నిశిచేత్ స్యాతాముభే ప్రాతః పరేహని ॥
శ్లో॥ ఏతత్సరస్వతీ పూజనం మూలస్యాద్య పాదే కార్యమ్ ।
శ్రవణాద్యపాదే విసర్జనం ॥

పై ఆధారముల వలన మూలా నక్షత్రం మొదటి పాదములో పుస్తకరూపిణి, జ్ఞాన ప్రదాయిని అయిన సరస్వతీదేవిని ఆరాధించవలయును. మూలానక్షత్రం రాత్రి సమయంలో (సూర్యాస్తమయం తరువాత) ప్రారంభమయితే మరునాడు ఉదయం ఆచరించవలయును. అట్లుగాక సంగవకాలం నుండియే మూలా నక్షత్రం ఉండుట వలన మూలానక్షత్రం మొదటిపాదం ఉన్న దివి. 27-09-17 బుధవారం రోజుననే సర్వులూ శ్రీసరస్వతీదేవి ఆరాధన చేయవలయును.

త్రిరాత్ర కలశస్థాపన నిర్ణయం

ది.వి. 26-09-2017 మంగళవారం ఆశ్వీయుజ శు॥షష్ఠి ౨౬-౨౫, (**సా॥ 4-40**),
ది.వి. 27-09-2017 బుధవారం ఆశ్వీయుజ శు॥సప్తమి ౩౨-౩౫, (**రా॥ 7-08**),
జ్యేష్ఠ ౯-౪౧, (**ఉ॥ 9-58**),

ఈ విధముగా ఉండుట వలన

శ్లో॥ ఆరభ్య పూజనం దేవ్యామూలబుక్షే సప్తమీ దినే ।
విధివచ్చైవ కర్తవ్యం యావద్వైష్ణవమృక్షకం ॥
మూలబుక్ష అసంభవే కేవల సప్తమ్యామేవ దేవీపూజనం కార్యం ।
అశ్విన శుక్లసప్తమ్యాం దేవీత్రిరాత్ర వ్రతారంభః। సాప్రదోషవ్యాపినీగ్రాహ్యా॥

పై ఆధారముల వలన త్రిరాత్ర కలశస్థాపన మూలా నక్షత్రం ఉన్ననూ లేకపోయిననూ సప్తమితిథి యందు ఆచరించవలయును. సప్తమి ప్రదోష కాలమందు ఉండవలయును. సప్తమి ముందురోజు ప్రదోషంలో ఉన్ననూ మరునాడు ఉదయాస్తమయ ప్రదోష కాలముల లో ఉండటం, ప్రదోషంలో మూలానక్షత్ర సంయోగం ఉండటం వలన ది.వి 27-09-17 బుధవారం రోజుననే త్రిరాత్ర కలశస్థాపన చేయవలయును.

www.granthanidhi.blogspot.in

శ్రీ హేమలంబ నామ సం॥ పండుగల నిర్ణయం

నాగచతుర్థి (నాగుల చవితి) నిర్ణయం

ది.వి. 23-10-2017 సోమవారం కార్తీక శు॥చవితి ౬౦-౦, (**పూర్తి 24** గం॥),
ది.వి. 24-10-2017 మంగళవారం కార్తీక శు॥చవితి ౨-౧౫, (**ఉ॥ 7-06**),
ఈ విధముగా వచ్చుట వలన

శ్లో॥ మధ్యాహ్నే పూజయేత్ సర్పాన్ తస్యాం పుష్పాక్షతాదిభిః ।
నాగచతుర్థీ వినాయక చతుర్థీవత్ మధ్యాహ్న వ్యాపినీ గ్రాహ్యా ॥
శ్లో॥ దినద్వయేపి వర్తేత మధ్యాహ్నేచేత్ చతుర్థికా ।
తదాపూర్వైవ కర్తవ్యా నపరాతు కదాచన ॥
మాతృవిద్ధత్వ గుణస్యాధికత్వాత్ పూర్వైవ గ్రాహ్యా ॥

పై ఆధారముల వలన చవితి రెండురోజులు ఉన్ననూ ముందురోజు మధ్యాహ్న వ్యాపినీత్వము, పూర్ణత్వ గుణాధిక్యము ఉండుట వలన ది.వి 23-10-17 సోమవారం రోజుననే వల్మీక పూజ, నాగచతుర్థీ వ్రతము ఆచరించవలయును.

సుబ్రహ్మణ్య షష్ఠి (స్కంద షష్ఠి) నిర్ణయం

ది.వి. 24-11-2017 శుక్రవారం మార్గశిర శు॥షష్ఠి ౬౦-౦, (**పూర్తి 24** గం॥),
ది.వి. 25-11-2017 శనివారం మార్గశిర శు॥షష్ఠి ౩-౫౮, (**ఉ॥ 7-57**),
ఈ విధముగా వచ్చుట వలన

శ్లో॥ యదా షష్ఠీ త్రిముహూర్త వ్యాపినీ భవతి తదా స్కందపూజనే పరా ।
నోచేత్ పూర్వైవ గ్రాహ్యా ॥

పై ఆధారముల వలన షష్ఠి రెండురోజులు ఉన్ననూ ముందురోజు త్రిముహూర్త వ్యాపినీత్వము, గుణాధిక్యము ఉండుట వలన ది.వి 24-11-17 శుక్రవారం రోజుననే సుబ్రహ్మణ్య షష్ఠి వ్రతము ఆచరించవలయును.

వైష్ణవ కృత్తికాదీపోత్సవ నిర్ణయం

ది.వి. 02-12-2017 శనివారం మార్గశిర శు॥చతుర్దశి ౪౬-౬, (**రా॥ 12-57**),
భరణి ౧౪-౧, (**మ॥ 12-07**),
ది.వి. 03-12-2017 ఆదివారం మార్గశిర శు॥పౌర్ణిమ ౩౬-౫౫, (**రా॥ 9-17**),
కృత్తిక ౭-౫౫, (**ఉ॥ 9-21**),
ఈ విధముగా ఉండుట వలన

శ్లో॥ చతుర్దశ్యాం విద్ధయాతు కృత్తికాదూషితో యది ।
పౌర్ణమాస్యాంతు రోహిణ్యాం కుర్యాదేతన్మహోత్సవం ॥
వృశ్చికమాస ప్రయుక్త కృత్తికా సహిత పౌర్ణమీ గృహీత్వా ॥

పై ఆధారముల వలన వృశ్చిక మాసములో కృత్తికానక్షత్ర ప్రాధాన్యము గల దేవాలయాదుల యందు దివి. 02-12-17 శనివారం రోజున కృత్తికా దీపోత్సవములు ఆచరించవలయును. పై ఆధారముల వలన వృశ్చిక మాసములో పౌర్ణిమ తిథి ప్రాధాన్యము గల దేవాలయాదుల యందు దివి. 03-12-17 ఆదివారం రోజున కృత్తికా దీపోత్సవములు ఆచరించవలయును.

www.granthanidhi.blogspot.in

శ్రీ హేమలంబ నామ సం॥ పండుగల నిర్ణయం

పౌష్య మాస సంకష్ట హర చతుర్థి నిర్ణయం

ది.వి.04-01-2018 గురువారం పౌష్య బ॥తదియ ౩౬-౫౧, (**రా॥ 9-31**), చంద్రోదయం రా॥8-32
ది.వి.05-01-2018 శుక్రవారం పౌష్య బ॥చవితి ౩౦-౩౧, (**రా॥ 7-00**), చంద్రోదయం రా॥9-31
ఈ విధముగా ఉండుట వలన

సంకష్టహర చతుర్థీ సా చంద్రోదయ వ్యాపినీ గ్రాహ్యా ॥
శ్లో॥ చంద్రోదయే యదా నస్యాద్యది వాపి దినద్వయే ।
ప్రదోష వ్యాపినీ గ్రాహ్యా చతుర్థీ సంకటవ్రతే ॥ ఇతి నారద పురాణే ॥

పై ఆధారముల వలన సంకష్టహర చతుర్థీ వ్రతమును చంద్రోదయ సమయంలో బ॥చవితి ఏరోజు ఉంటుందో ఆరోజు ఆచరించవలయును.రెండురోజులలో చంద్రోదయ వ్యాపినీత్వము లేనప్పుడు ప్రదోష వ్యాపినీత్వము కలిగిన మరునాడే ఆచరించవలయును. దివి. 05-01-18 శుక్రవారం రోజుననే సంకష్టహరచతుర్థీ వ్రతమును ఆచరించవలయును.

మాఘ శుద్ధ ఏకాదశి నిర్ణయం

ది.వి.27-01-2018 శనివారం మాఘ శు॥దశమి ౧౧-౦౧, (**ఉ॥ 11-14**).
ది.వి.28-01-2018 ఆదివారం మాఘ శు॥ఏకాదశి ౪-౩, (**ఉ॥ 8-27**).
ఉపరి శు॥ద్వాదశి ౫౨-౬, (**రా॥తె॥ 5-17**).
ది.వి.29-01-2018 సోమవారం మాఘ శు॥త్రయోదశి ౪౭-౪౧, (**రా॥ 1-53**).

శ్లో॥ ఏకాదశ్యుదయేత్కించిత్ పరేహ్ని ద్వాదశీ నచేత్ ।
త్యక్త్వా శుద్ధామపి స్మార్తైః కర్తవ్యా దశమీయుతా ॥

పై ఆధారముల వలన **స్మార్తులు** ది.వి. 27-01-2018 న ఉపవసించి ది.వి. 28-01-2018 న పారణ చేయవలయును.

మధ్వ, వైష్ణవులు ది.వి. 28-01-2018 న ఉపవసించి ది.వి. 29-01-2018 న పారణ చేయవలయును.

మహాశివరాత్రి నిర్ణయం

ది.వి.13-02-2018 మంగళవారం మాఘ బ॥త్రయోదశి ౩౯-౩౩, (**రా॥ 10-34**),
ది.వి.14-02-2018 బుధవారం మాఘ బ॥చతుర్దశి ౪౫-౫౫, (**రా॥ 12-46**),
ఈ విధముగా ఉండుట వలన

శ్లో॥ మాఘ కృష్ణ చతుర్దశ్యాం ఆదిదేవో మహానిశి ।
శివలింగ తయోద్భూతః కోటి సూర్యసమప్రభః ॥
కృష్ణపక్షే భవేద్యాతు మాఘమాసే చతుర్దశి । శివరాత్రి రితిప్రోక్తా మహాపాతకనాశినీ । యద్యర్ధరాత్ర పర్యన్తం భవేచ్ఛివ చతుర్దశి ॥ అస్యామేవ మహాశివరాత్రిః । సాఽర్ధరాత్ర వ్యాపినీ గ్రాహ్యా ॥ ప్రతిమాసేపి కర్తవ్యా కృష్ణపక్షే చతుర్దశీ । ప్రదోష వ్యాపినీ చైవ పూర్వావా యదివా పరా

www.granthanidhi.blogspot.in

శ్రీ హేమలంబ నామ సం॥ పండుగల నిర్ణయం

పై ఆధారముల వలన మహాశివరాత్రి పర్వదినమునకు అర్ధరాత్రి కాలమునకు చతుర్దశి ఉండవలయును, ముందురోజు అర్ధరాత్రి వ్యాపినీత్వము కలిగిననూ మరునాడు ప్రదోష, అర్ధరాత్రి వ్యాపినీత్వము కలిగి ఉండుట వలన సంపూర్ణ గుణాధిక్యము ఉండుట వలన దివి. 14-02-18 బుధవారం రోజుననే సర్వులూ మహాశివరాత్రి పర్వదినమును ఆచరించవలయును.

లింగోద్భవకాలము రా॥ 12గం॥26ని॥58సె॥ నుండి 12గం॥33ని॥31సె॥ వరకు.

సంవత్సర నామ నిర్ణయం

ఇప్పటి తెలుగు (చాంద్రమాన) , తమిళ (సౌరమాన) వత్సరాదిని కొన్నికొన్ని ప్రాంతములలో **1**. హేమలంబ **2**. హేమలంబి **3**. హేవళంబ **4**. హేవళంబి **5**. హేవిళంబి **6**. ఏవళంబి. అని ఇలా పలు పలు రకములుగా వాడుకలో పిలుస్తూ ఉన్నారు. కానీ అసలైన పదమేమిటి, సంకల్పమునకు ఏమి చెప్పాలి అని ప్రామాణికమైన గ్రంధములను పరిశీలిస్తే

శ్లో॥ హేమలంబో విలంబోథ వికారీ శార్వరీ ప్లవః ॥ నిర్ణయసింధు (పేజీ 2),

భగవంత భాస్కరః సమయమయూఖ (పేజీ 174), నారదసంహిత (పేజీ 41), దైవజ్ఞ రంజనమ్ (పేజీ 46), పంచాంగపీఠిక (పేజీ 25), దైవజ్ఞ కర్ణామృతం (పేజీ56).

శ్లో॥ హేమలంబేన సంపదః ..॥ అగ్నిపురాణం, 139వ అధ్యా. 9వ శ్లో. (పేజీ 389),

శ్లో॥ దుర్ముఖస్తదనుప్రోక్తో హేమలంబక సంజ్ఞకః ॥ జ్యోతిర్విదాభరణం (పేజీ 53),

శ్లో॥ హేమలంబ ఇతి సప్తమే యుగే స్యాత్ ॥ బృహత్సంహిత, 8వఅధ్యా.39వశ్లో. (పేజీ 77),

శ్లో॥ హేమలంబో నృపాస్సర్వే పరస్పర విరోధినః ॥ నారదసంహిత (పేజీ 48),

శ్లో॥ సప్తమీ హేమలంబాఖ్యా.... ॥ చతుర్వర్గ చింతామణి, వ్రతఖండ (పేజీ 213),

శ్లో॥ ధరామరాగోకుల రాజబ్రుందాధర్మ ప్రసక్తా ఖలు హేమలంబే ।
సీదంతి సర్వే విరలార్ష సస్యైరవృష్టిభిః క్షుద్భయ పీడితాశ్చ ॥ పంచాంగపీఠిక,

శ్లో॥ ఆదిత్యం తేజసాం స్థానం హేమలంబ కృతాహ్వయమ్ ।
సప్త సప్తి సమారూఢం జగతాం నేత్రమాశ్రయే ॥ శాన్తి కమలాకరం(పేజీ 672),

శ్లో॥ హేమలంబో నృపాస్సర్వే పరస్పర విరోధినః ।
ప్రజాపీడాత్వనర్ఘస్యాత్ తథాపి సుఖినో జనాః ॥ పంచాంగసరళి, సిద్ధాంత సరళి.

శ్లో॥ విమోహినీ హేమలంబే పీతవర్ణా మృగాసనా ॥ వీరమిత్రోదయః పూజాప్రకాశ (పేజీ358),

పై ప్రామాణిక గ్రంధముల ఆధారముల వలన **హేమలంబ** అనే పదమే సరి అయినది అని 08-08-16 రోజున విజయవాడ లబ్బీపేట లో జరిగిన విద్వత్సభలో నిర్ణయించడమైనది.

www.granthanidhi.blogspot.in

శ్రీ హేమలంబ నామ సం॥ పండుగల నిర్ణయం

పండుగలు	ఇంగ్లీషుతేది
చైత్రం	
యుగాది, వత్సరారంభం	28.03.17
వసన్త నవరాత్రారంభం	28.03.17
చంద్రోదయం	29.03.17
నక్షత్రమానాబ్దం	30.03.17
ఉత్తమ మన్వాది	30.03.17
శుక్రమౌఢ్యమి త్యాగం	31.03.17
లక్ష్మీ పంచమి, నాగారాధన	01.04.17
కూర్మకల్పాది	01.04.17
మత్స్యజయన్తి	01.04.17
రమణ మహర్షి జయన్తి	02.04.17
భవాన్యుత్పత్తి	04.04.17
అశోకాష్టమి	04.04.17
శ్రీరామనవమి	04.04.17
శ్రీరామజయన్తి	05.04.17
ధర్మ దశమి	06.04.17
మతత్రయ ఏకాదశి	07.04.17
వాడపల్లి తీర్థం	07.04.17
మహావీర జయన్తి	09.04.17
రౌచ్యక మన్వాదిః	10.04.17
శ్రీహనుమద్విజయోత్సవం	10.04.17
మేషసంక్రమణం రా॥2-04 ని॥కు	13.04.17
తమిళ వత్సరాది	14.04.17
సంకష్టహర చతుర్థి	14.04.17
స్మార్తానాం ఏకాదశి	22.04.17
మధ్వ వైష్ణవానాం ఏకాదశి	23.04.17
మాసశివరాత్రి	25.04.17
వైశాఖం	
చంద్రోదయం	27.04.17
అక్షయ తృతీయ	28.04.17
త్రేతాయుగాది	28.04.17
పరశురామ జయంతి	28.04.17
శ్రీ శంకరాచార్య జయన్తి	30.04.17
వాస్తు కర్తరి ప్రారంభం	04.05.17
సర్వేషాం ఏకాదశి	06.05.17
నృసింహజయన్తి	09.05.17
బుద్ధ పూర్ణిమ	10.05.17
నిజ కర్తరి ప్రారంభం	11.05.17
పార్థివ కల్పాది	13.05.17
వృషభ సంక్రమణం	
రా॥ 10-56 ని॥లకు	14.05.17
సంకష్టహర చతుర్థి	14.05.17
శ్రీహనుమజ్జయన్తి	21.05.17
సర్వేషాం ఏకాదశి	22.05.17
మాస శివరాత్రి	24.05.17
జ్యేష్ఠం	
చంద్రోదయం	27.05.17
బుద్ధ జయన్తి	27.05.17
వాస్తు కర్తరి త్యాగం	28.05.17
మతత్రయ ఏకాదశి	05.06.17
కూర్మ జయన్తి	05.06.17
భౌచ్యక మన్వాది	09.06.17
ఏరువాక పౌర్ణిమ,వృషభపూజ	09.06.17
సంకష్టహర చతుర్థి	13.06.17
మిథున సంక్రమణం	
రా.తె. 5-32 ని॥లకు	14.06.17
సర్వేషాం ఏకాదశి	20.06.17
మాస శివరాత్రి	22.06.17
వటసావిత్రీ వ్రతం	23.06.17
ఆషాఢం	
చంద్రోదయం	25.06.17
స్కంద పంచమి	28.06.17
లక్ష్మీ వ్రతారంభం	03.07.17
చాక్షుష మన్వాది	03.07.17
సర్వేషాం తొలి ఏకాదశి	04.07.17
చాతుర్మాస్య వ్రతారంభం	05.07.17
వ్యాసపౌర్ణిమ, గురుపౌర్ణిమ	09.07.17

www.granthanidhi.blogspot.in

శ్రీ హేమలంబ నామ సం॥ పండుగల నిర్ణయం

పండుగలు	ఇంగ్లీషుతేది
సంకష్టహర చతుర్థి	12.07.17
కర్కాటక సంక్రమణం	
సా. 4-24 ని॥లకు	16.07.17
దక్షిణాయనం ప్రారంభం	16.07.17
రుద్రసావర్ణిక మన్వాది	16.07.17
ఆడి కృత్తిక	19.07.17
స్మార్తానాం ఏకాదశి	19.07.17
మధ్వ వైష్ణవానాం ఏకాదశి	20.07.17
మాస శివరాత్రి	22.07.17
చుక్కల అమావాస్య	23.07.17
శ్రావణం	
చంద్రోదయం	24.07.17
నాగ (గరుడ) పంచమి	27.07.17
ఋగ్వేదోపాకర్మ	28.07.17
సూర్య షష్ఠి వ్రతం	29.07.17
సర్వేషాం ఏకాదశి	03.08.17
వరలక్ష్మీ వ్రతం	04.08.17
వరాహ జయన్తి	06.08.17
రాఖీపౌర్ణమి	07.08.17
శ్రీ హయగ్రీవోత్పత్తి	07.08.17
విఖనస జయన్తి	07.08.17
చంద్రగ్రహణం	07.08.17
సంకష్టహర చతుర్థి	11.08.17
శ్రీకృష్ణాష్టమి	14.08.17
భారత స్వాతంత్ర్య దినోత్సవం	15.08.17
సింహ సంక్రమణం	
రా॥12-47 ని॥లకు	16.08.17
మత్రత్రయ ఏకాదశి	18.08.17
మాస శివరాత్రి	20.08.17
అగ్నిసావర్ణిక మన్వాది	21.08.17
పొలాల అమావాస్య	21.08.17

పండుగలు	ఇంగ్లీషుతేది
భాద్రపదం	
చంద్రోదయం	23.08.17
బలరామ జయన్తి	24.08.17
తామస మన్వాది	24.08.17
వినాయక చవితి	25.08.17
సామవేదోపాకర్మ	25.08.17
ఋషి పంచమి	26.08.17
మత్రత్రయ ఏకాదశి	02.09.17
వామన జయన్తి	03.09.17
విశ్వరూప యాత్ర	06.09.17
యజుర్వేదోపాకర్మ	06.09.17
మహాలయ పక్షారంభం	06.09.17
ఉండ్రాళ్ళతద్ధి	08.09.17
సంకష్టహర చతుర్థి	09.09.17
భరణీ మహాలయం	10.09.17
కావేరీ నదికి పుష్కర ప్రారంభం	12.09.17
సూర్య సావర్ణిక మన్వాది	13.09.17
వైష్ణవ శ్రీకణ్ణన్‌తిరునక్షత్రం	13.09.17
కన్య సంక్రమణం	
రా॥12-40 ని॥లకు	16.09.17
సర్వేషాం ఏకాదశి	16.09.17
యతీనాం మహాలయం	17.09.17
కలియుగాది	17.09.17
మాస శివరాత్రి	18.09.17
విష శస్త్ర హత జనానాం మహాలయం	18.09.17
మహాలయ అమావాస్య	19.09.17
ఆశ్వీయుజం	
శ్రీదేవీ శరన్నవరాత్రారంభం	21.09.17
చంద్రోదయం	21.09.17
లలితా పంచమి	25.09.17
శ్రీసరస్వతీదేవి పూజ	27.09.17
త్రిరాత్రకలశస్థాపనం	27.09.17

www.granthanidhi.blogspot.in

శ్రీ హేమలంబ నామ సం॥ పండుగల నిర్ణయం

పండుగలు	ఇంగ్లీషుతేది
దుర్గాష్టమి	28.09.17
మహార్నవమి	29.09.17
సార్వోచిష మన్వాది	29.09.17
విజయదశమి(దసరాపండుగ)	30.09.17
సర్వేషాం ఏకాదశి	01.10.17
శరత్పౌర్ణిమ	05.10.17
అట్లతద్ది	08.10.17
సంకష్టహర చతుర్థి	08.10.17
గురుమౌఢ్యమి ప్రారంభం	12.10.17
సర్వేషాం ఏకాదశి	15.10.17
తుల సంక్రమణం	
మ॥12-35 ని॥లకు	17.10.17
నరకచతుర్థశి	18.10.17
మాస శివరాత్రి	18.10.17
దీపావళి, ధనలక్ష్మీపూజలు,	19.10.17
కేదార వ్రతములు.	19.10.17
కార్తీకం	
బలిపాడ్యమి	20.10.17
యమద్వితీయ	21.10.17
చంద్రోదయం	21.10.17
నాగులచవితి.	23.10.17
కృత యుగాది	29.10.17
సర్వేషాం ఏకాదశి	31.10.17
స్వాయంభువ మన్వాది	01.11.17
చిల్కుద్వాదశి, క్షీరాబ్ధి ద్వాదశి	01.11.17
తులసీకృష్ణ వివాహం	01.11.17
వైకుంఠ చతుర్దశి	02.11.17
కార్తీక పౌర్ణమి	04.11.17
దక్షసావర్ణిక మన్వాది	03.11.17
సంకష్టహర చతుర్థి	07.11.17
గురు మౌఢ్యమి త్యాగం	09.11.17
సావిత్రి కల్పాది	10.11.17
ఇంద్రసావర్ణిక మన్వాది	10.11.17
మతత్రయ ఏకాదశి	14.11.17
వృశ్చిక సంక్రమణం	
మ॥12-21 ని॥లకు	16.11.17
మాస శివరాత్రి	16.11.17

పండుగలు	ఇంగ్లీషుతేది
మార్గశిరం	
చంద్రోదయం	19.11.17
సుబ్రహ్మణ్య షష్ఠి	24.11.17
ప్రళయ కల్పాది	28.11.17
శుక్రమౌఢ్యమి ప్రారంభం	28.11.17
మతత్రయ ఏకాదశి	30.11.17
గీతాజయన్తి, వైకుంఠ ఏకాదశి	30.11.17
వైష్ణవ సాంప్రదాయ	
కృత్తికా దిపోత్సవం	02.12.17
శ్రీ దత్తాత్రేయ జయన్తి	03.12.17
సంకష్టహర చతుర్థి	06.12.17
సర్వేషాం ఏకాదశి	13.12.17
ధనుస్సంక్రమణం	
రా॥తె॥ 3-01 ని॥లకు	15.12.17
మాస శివరాత్రి	16.12.17
పౌష్యం	
చంద్రోదయం	19.12.17
రైవత మన్వాది	29.12.17
సర్వేషాం **ముక్కోటి** ఏకాదశి	29.12.17
ఆంగ్లపత్సరాది	01.01.18
సంకష్టహర చతుర్థి	05.01.18
త్యాగరాజ స్వామి ఆరాధన	06.01.18
సర్వేషాం ఏకాదశి	12.01.18
భోగి పండుగ	13.01.18
మకర సంక్రమణం	
మ॥01-46 ని॥లకు	14.01.18
సంక్రాన్తి పండుగ	14.01.18
ఉత్తరాయణం ప్రారంభం	14.01.18
కనుమ పండుగ	15.01.18
మాస శివరాత్రి	15.01.18

www.granthanidhi.blogspot.in

శ్రీ హేమలంబ నామ సం॥ పండుగల నిర్ణయం

పండుగలు	ఇంగ్లీషుతేది	పండుగలు	ఇంగ్లీషుతేది
మాఘం		**ఫాల్గుణం**	
చంద్రోదయం	18.01.18	చంద్రోదయం	17.02.18
వసంత పంచమి	22.01.18	**శుక్ర మౌఢ్యమి త్యాగం**	19.02.18
రథసప్తమి	24.01.18	సర్వేషాం ఏకాదశి	26.02.18
వైవస్వత మన్వాది	24.01.18	దక్షిణభారతప్రాంత కామదహనం	28.02.18
భీష్మాష్టమి	25.01.18	ఉత్తరభారతప్రాంత కామదహనం	01.03.18
మధ్వ నవమి	26.01.18	**హోళికోత్సవం**	01.03.18
స్మార్తానాం ఏకాదశి	27.01.18	బ్రహ్మసావర్ణిక మన్వాది	01.03.18
మధ్వ వైష్ణవానాం ఏకాదశి	28.01.18	వసంతోత్సవం	02.03.18
భీష్మైకాదశి	28.01.18	బ్రహ్మకల్పాది	04.03.18
భీష్మ ద్వాదశి	28.01.18	సంకష్టహర చతుర్థి	05.03.18
వరాహ కల్పాది	29.01.18	మత్స్యత్రయ ఏకాదశి	13.03.18
సంపూర్ణ చంద్రగ్రహణం	31.01.18	**మీన సంక్రమణం**	
సంకష్టహర చతుర్థి	03.02.18	రా॥11-43 ని॥లకు	14.03.18
సర్వేషాం ఏకాదశి	11.02.18	మాసశివరాత్రి	15.03.18
కుంభ సంక్రమణం			
రా॥02-48 ని॥లకు	12.02.18	**శ్రీ విలంబ నామ సంవత్సర**	
మహా శివరాత్రి	14.02.18	**యుగాది**	**18.03.18**
మాస శివరాత్రి	14.02.18	చంద్రోదయం	18.03.18
ద్వాపర యుగాది	15.02.18		

ఇట్టి పండుగల నిర్ణయములు, మౌఢ్య, పుష్కర, సంక్రమణ, గ్రహసంచార, గ్రహణ, నిర్ణయములన్నియూ శ్రీ కంచికామకోటి పీఠ జగద్గురువులు చాతుర్మాస్య దీక్ష చేయుటకు విజయం చేసిన విజయవాడలో లబ్బీపేట శ్రీవేంకటేశ్వరస్వామి వారి దేవాలయ ప్రాంగణములో జగద్గురువుల సమక్షంలో 08-08-2016 నుండి 09-08-2016 వరకు జరిగిన పంచాంగ పండిత సదస్సు లో జగద్గురువులచే ఆమోదించబడినవి.

17.5.17	బుధ	బ।। సప్తమి	శ్రవణం	మేషం	రా.తె.4-58	పక్షక	పుష్కర	వివాహం, గృహప్రవేశం.
18.5.17	గురు	బ।। అష్టమి	ధనిష్ఠ	మకరం	రా. 11-28	పంచక	పుష్కర	వివాహం.
18.5.17	గురు	బ।। అష్టమి	ధనిష్ఠ	మీనం	రా. 02-28	పంచక	పుష్కర	వివాహం.
18.5.17	గురు	బ।। అష్టమి	ధనిష్ఠ	మేషం	రా.తె.4-54	పంచక	పుష్కర	వివాహం.
19.5.17	శుక్ర	బ।। నవమి	శతతార	మకరం	రా. 11-23	ధృవక	పుష్కర	వివాహం.
19.5.17	శుక్ర	బ।। నవమి	శతతార	మీనం	రా. 02-23	పంచక	పుష్కర	వివాహం.
19.5.17	శుక్ర	బ।। నవమి	శతతార	మేషం	రా.తె.4-49	ధృవక	పుష్కర	వివాహం.
20.5.17	శని	బ।। నవమి	శతతార	కర్కాటకం	ఉ. 10-04	పంచక	పుష్కర	వివాహం, ప్రతిష్ఠ.
21.5.17	ఆది	బ।। ఏకాదశి	ఉ।।భాద్ర	మకరం	రా. 11-16	పంచక	పుష్కర	వివాహం, గృహప్రవేశం.
21.5.17	ఆది	బ।। ఏకాదశి	ఉ।।భాద్ర	మీనం	రా. 02-16	ధృవక	పుష్కర	వివాహం, గృహప్రవేశం.
21.5.17	ఆది	బ।। ఏకాదశి	ఉ।।భాద్ర	మేషం	రా.తె.4-42	పంచక	పుష్కర	వివాహం, గృహప్రవేశం.
22.5.17	సోమ	బ।। ఏకాదశి	ఉ।।భాద్ర	కర్కాటకం	ఉ. 09-57	పంచక	పుష్కర	ప్రతిష్ఠ, శుభాదులు.
జ్యేష్ఠ మాసం 26-05-2017 శుక్ర నుండి 24-06-2017 శని వరకు								
26.5.17	శుక్ర	శు।। పాడ్యమి	రోహిణి	కర్కాటకం	ఉ. 09-40	ధృవక	పుష్కర	వివాహం, ప్రతిష్ఠ. శుభాదులు.
26.5.17	శుక్ర	శు।। విదియ	మృగశిర	మేషం	రా.తె.4-21	పంచక	పుష్కర	వివాహం, గృహప్రవేశం.
27.5.17	శని	శు।। విదియ	మృగశిర	కర్కాటకం	ఉ. 09-36	పంచక	పుష్కర	వివాహం, ప్రతిష్ఠ. శుభాదులు.
28.5.17	ఆది	శు।। చవితి	పునర్వసు	మకరం	రా. 10-47	ధృవక	పుష్కర	శుభాదులు.
29.5.17	సోమ	శు।। చవితి	పునర్వసు	కర్కాటకం	ఉ. 09-28	మార్తాండ	పుష్కర	ఉపనయనం, గృహారంభం, ప్రతిష్ఠ.
31.5.17	బుధ	శు।। సప్తమి	మఖ	మకరం	రా. 10-35	పంచక	పుష్కర	వివాహం, గృహప్రవేశం.
31.5.17	బుధ	శు।। సప్తమి	మఖ	మీనం	రా. 01-35	పంచక	పుష్కర	వివాహం.
31.5.17	బుధ	శు।। సప్తమి	మఖ	మేషం	రా.తె.4-01	పంచక	పుష్కర	వివాహం, గృహారంభం, గృహప్రవేశం.
01.6.17	గురు	శు।। అష్టమి	మఖ	కర్కాటకం	ఉ. 09-16	పంచక	పుష్కర	వివాహం.

www.granthanidhi.blogspot.in

తేది	వారం	తిథి	నక్షత్రం	లగ్నం	సమయం	పంచక	అంశ	వివరములు
02.6.17	శుక్ర	శు॥ నవమి	ఉత్తర	మకరం	రా. 10-27	మార్తాండ	పుష్కర	వివాహం.
02.6.17	శుక్ర	శు॥ నవమి	ఉత్తర	మీనం	రా. 01-27	పంచక	పుష్కర	వివాహం.
02.6.17	శుక్ర	శు॥ నవమి	ఉత్తర	మేషం	రా.తె.3-53	మార్తాండ	పుష్కర	వివాహం.
03.6.17	శని	శు॥ దశమి	ఉత్తర	కర్కాటకం	ఉ. 09-09	ధృవక	పుష్కర	వివాహం, ఉపనయనం, గృహారంభం, ప్రతిష్ఠ.
03.6.17	శని	శు॥ దశమి	హస్త	మకరం	రా. 09-38	ధృవక	వర్ధ్ని	వివాహం.
03.6.17	శని	శు॥ దశమి	హస్త	మీనం	రా. 01-24	మార్తాండ	పుష్కర	వివాహం.
03.6.17	శని	శు॥ దశమి	హస్త	మేషం	రా.తె.3-50	ధృవక	పుష్కర	వివాహం.
04.6.17	ఆది	శు॥ ఏకాదశి	హస్త	కర్కాటకం	ఉ. 09-05	మార్తాండ	పుష్కర	వివాహం, ఉపనయనం, గృహారంభం, ప్రతిష్ఠ.
04.6.17	ఆది	శు॥ ఏకాదశి	చిత్త	మకరం	రా. 10-20	పంచక	పుష్కర	వివాహం, గృహప్రవేశం.
04.6.17	ఆది	శు॥ ఏకాదశి	చిత్త	మేషం	రా.తె.3-46	పంచక	పుష్కర	వివాహం, గృహారంభం, గృహప్రవేశం.
05.6.17	సోమ	శు॥ ఏకాదశి	చిత్త	కర్కాటకం	ఉ. 09-01	మార్తాండ	పుష్కర	ఉపనయనం, గృహారంభం, ప్రతిష్ఠ.
07.6.17	బుధ	శు॥ చతుర్దశి	అనూరాధ	మీనం	రా. 01-09	మార్తాండ	పుష్కర	వివాహం.
07.6.17	బుధ	శు॥ చతుర్దశి	అనూరాధ	మేషం	రా.తె.2-28	పంచక	వర్ధ్ని	వివాహం, గృహప్రవేశం.
08.6.17	గురు	శు॥ చతుర్దశి	అనూరాధ	కర్కాటకం	ఉ. 08-50	ధృవక	పుష్కర	వివాహం, గృహారంభం, ప్రతిష్ఠ. శుభాదులు.
08.6.17	గురు	శు॥ పౌర్ణిమ	అనూరాధ	మకరం	రా. 10-05	ధృవక	పుష్కర	వివాహం, గృహప్రవేశం.
08.6.17	గురు	శు॥ పౌర్ణిమ	అనూరాధ	మీనం	రా. 01-05	ధృవక	పుష్కర	వివాహం.
10.6.17	శని	బ॥ పాడ్యమి	మూల	కర్కాటకం	ఉ. 08-42	ధృవక	పుష్కర	వివాహం, గృహారంభం, ప్రతిష్ఠ. శుభాదులు.
10.6.17	శని	బ॥ విదియ	మూల	మకరం	రా. 09-57	ధృవక	పుష్కర	వివాహం, గృహప్రవేశం.
10.6.17	శని	బ॥ విదియ	మూల	మీనం	రా. 12-57	ధృవక	పుష్కర	వివాహం.
10.6.17	శని	బ॥ విదియ	మూల	మేషం	రా.తె.3-23	ధృవక	పుష్కర	వివాహం, గృహారంభం, గృహప్రవేశం.
15.6.17	గురు	బ॥ షష్ఠి	ధనిష్ఠ	కర్కాటకం	ఉ. 08-24	పక్షమార్తా	పుష్కర	వివాహం, ఉపనయనం, గృహారంభం, ప్రతిష్ఠ.
15.6.17	గురు	బ॥ షష్ఠి	శతతార	మకరం	రా. 09-39	పక్షక	పుష్కర	వివాహం, గృహప్రవేశం.
15.6.17	గురు	బ॥ షష్ఠి	శతతార	మేషం	రా.తె.3-06	పక్షక	పుష్కర	వివాహం, గృహప్రవేశం.
18.6.17	ఆది	బ॥ నవమి	ఉ॥భాద్ర	కర్కాటకం	ఉ. 08-12	పక్షమార్తా	పుష్కర	వివాహం, ప్రతిష్ఠ.
18.6.17	ఆది	బ॥ నవమి	రేవతి	మకరం	రా. 09-27	పక్షమార్తా	పుష్కర	వివాహం.
18.6.17	ఆది	బ॥ నవమి	రేవతి	మీనం	రా. 12-27	ధృవక	పుష్కర	వివాహం.
18.6.17	ఆది	బ॥ నవమి	రేవతి	మేషం	రా. 02-54	పక్షమార్తా	పుష్కర	వివాహం.
19.6.17	సోమ	బ॥ దశమి	రేవతి	కర్కాటకం	ఉ. 08-07	పక్షక	పుష్కర	గృహారంభం, ప్రతిష్ఠ.
19.6.17	సోమ	బ॥ దశమి	అశ్విని	మకరం	రా. 09-22	పక్షక	పుష్కర	శుభాదులు.

www.granthanidhi.blogspot.in

25-06-2017 ఆదివారం నుండి 23-07-2017 ఆదివారం వరకు ఆషాఢమాసం శుభముహూర్తములు లేవు.

శ్రావణ మాసం 24-07-2017 సోమ నుండి 21-08-2017 సోమ వరకు

తేది	వారం	తిథి	నక్షత్రం	లగ్నం	సమయం	పంచక	అంశ	వివరములు
27.7.17	గురు	శు॥ పంచమి	ఉత్తర	మీనం	రా. 09-57	పంచక	పుష్కర	గృహప్రవేశం.
27.7.17	గురు	శు॥ పంచమి	ఉత్తర	మేషం	రా. 12-23	పంచక	పుష్కర	వివాహం.
27.7.17	గురు	శు॥ పంచమి	హస్త	మిథునం	రా.తె.4-59	మార్తాండ	వర్గో	వివాహం, గృహారంభం.
28.7.17	శుక్ర	శు॥ షష్ఠి	హస్త	కన్య	ఉ. 10-24	ధృవక	పుష్కర	వివాహం, గృహారంభం, ప్రతిష్ఠ.
28.7.17	శుక్ర	శు॥ షష్ఠి	హస్త	మీనం	రా. 09-53	ధృవక	పుష్కర	శుభాదులు.
28.7.17	శుక్ర	శు॥ షష్ఠి	హస్త	మేషం	రా. 12-19	ధృవక	పుష్కర	వివాహం.
28.7.17	శుక్ర	శు॥ షష్ఠి	హస్త	మిథునం	రా.తె.4-37	ధృవక	పుష్కర	వివాహం, గృహారంభం.
29.7.17	శని	శు॥ సప్తమి	చిత్త	సింహం	ఉ. 08-43	ధృవక	పుష్కర	శుభాదులు.
29.7.17	శని	శు॥ సప్తమి	చిత్త	కన్య	ఉ. 10-20	పంచక	పుష్కర	వివాహం, గృహారంభం, ప్రతిష్ఠ.
29.7.17	శని	శు॥ సప్తమి	చిత్త	మీనం	రా. 09-49	మార్తాండ	పుష్కర	వివాహం, గృహప్రవేశం.
29.7.17	శని	శు॥ సప్తమి	చిత్త	మేషం	రా. 12-15	మార్తాండ	పుష్కర	వివాహం.
29.7.17	శని	శు॥ సప్తమి	చిత్త	మిథునం	రా.తె.4-33	మార్తాండ	పుష్కర	వివాహం, గృహారంభం, గృహప్రవేశం.
30.7.17	ఆది	శు॥ అష్టమి	స్వాతి	కన్య	ఉ. 10-16	పంచక	పుష్కర	వివాహం.
30.7.17	ఆది	శు॥ అష్టమి	స్వాతి	మీనం	రా. 09-45	పంచక	పుష్కర	వివాహం.
30.7.17	ఆది	శు॥ అష్టమి	స్వాతి	మిథునం	రా.తె.4-29	పంచక	పుష్కర	వివాహం.
01.8.17	మంగ	శు॥ దశమి	అనూరాధ	మిథునం	రా.తె.4-22	మార్తాండ	పుష్కర	శుభాదులు.
02.8.17	బుధ	శు॥ దశమి	అనూరాధ	సింహం	ఉ. 08-28	పంచక	పుష్కర	శుభాదులు.
02.8.17	బుధ	శు॥ దశమి	అనూరాధ	కన్య	ఉ. 10-05	ధృవక	పుష్కర	వివాహం, గృహారంభం.
03.8.17	గురు	శు॥ ద్వాదశి	మూల	మీనం	రా. 09-29	పంచక	పుష్కర	వివాహం, గృహప్రవేశం.
03.8.17	గురు	శు॥ ద్వాదశి	మూల	మేషం	రా. 11-55	మార్తాండ	పుష్కర	వివాహం.
03.8.17	గురు	శు॥ ద్వాదశి	మూల	మిథునం	రా.తె.4-13	పంచక	పుష్కర	వివాహం, గృహారంభం, గృహప్రవేశం.
04.8.17	శుక్ర	శు॥ ద్వాదశి	మూల	సింహం	ఉ. 07-53	మార్తాండ	వర్గో	శుభాదులు.

www.granthanidhi.blogspot.in

తేది	వారం	తిథి	నక్షత్రం	లగ్నం	సమయం	పంచక	అంశ	వివరములు
04.8.17	శుక్ర	శు॥ ద్వాదశి	మూల	కన్య	ఉ. 10-56	పంచక	వర్గో	వివాహం, గృహారంభం, ప్రతిష్ఠ.
09.8.17	బుధ	బ॥ విదియ	శతతార	సింహం	ఉ. 08-01	పంచక	పుష్కర	శుభాదులు.
09.8.17	బుధ	బ॥ విదియ	శతతార	కన్య	ఉ. 09-38	పక్షమార్తా	పుష్కర	వివాహం, గృహారంభం, ప్రతిష్ఠ.
09.8.17	బుధ	బ॥ విదియ	శతతార	మీనం	రా. 09-07	పంచక	పుష్కర	వివాహం, గృహప్రవేశం.
09.8.17	బుధ	బ॥ విదియ	శతతార	మేషం	రా. 11-33	ధృవక	పుష్కర	వివాహం.
09.8.17	బుధ	బ॥ తదియ	శతతార	మిథునం	రా.తె.3-51	పక్షమార్తా	పుష్కర	వివాహం, గృహారంభం, గృహప్రవేశం.
11.8.17	శుక్ర	బ॥ చవితి	ఉ॥భాద్ర	సింహం	ఉ. 07-52	పక్షమార్తా	పుష్కర	శుభాదులు.
11.8.17	శుక్ర	బ॥ చవితి	ఉ॥భాద్ర	కన్య	ఉ. 10-29	పంచక	వర్గో	వివాహం, గృహారంభం, ప్రతిష్ఠ.
11.8.17	శుక్ర	బ॥ చవితి	ఉ॥భాద్ర	తుల	ఉ. 10-44	పంచక	వర్గో	వివాహం, గృహారంభం, ప్రతిష్ఠ.
11.8.17	శుక్ర	బ॥ చవితి	ఉ॥భాద్ర	మీనం	రా. 08-59	పంచక	పుష్కర	వివాహం, గృహప్రవేశం.
11.8.17	శుక్ర	బ॥ చవితి	ఉ॥భాద్ర	మేషం	రా. 11-25	పంచక	పుష్కర	వివాహం.
11.8.17	శుక్ర	బ॥ పంచమి	ఉ॥భాద్ర	మిథునం	రా.తె.3-43	పక్షమార్తా	పుష్కర	వివాహం, గృహారంభం, గృహప్రవేశం.
12.8.17	శని	బ॥ పంచమి	రేవతి	కన్య	ఉ. 09-25	పక్షక	పుష్కర	వివాహం, గృహారంభం, ప్రతిష్ఠ.
12.8.17	శని	బ॥ పంచమి	రేవతి	తుల	ఉ. 10-40	పంచక	వర్గో	వివాహం, గృహారంభం, ప్రతిష్ఠ.
12.8.17	శని	బ॥ పంచమి	రేవతి	మీనం	రా. 08-55	పంచక	పుష్కర	గృహప్రవేశం, శుభాదులు.
12.8.17	శని	బ॥ షష్ఠి	రేవతి	మేషం	రా. 11-21	పక్షక	పుష్కర	వివాహం.
12.8.17	శని	బ॥ షష్ఠి	రేవతి	మిథునం	రా.తె.3-39	పంచక	పుష్కర	వివాహం, గృహారంభం, గృహప్రవేశం.
13.8.17	ఆది	బ॥ షష్ఠి	అశ్విని	కన్య	ఉ. 09-20	పక్షక	పుష్కర	వివాహం, గృహారంభం, ప్రతిష్ఠ.
13.8.17	ఆది	బ॥ షష్ఠి	అశ్విని	మీనం	రా. 08-50	మార్తాండ	పుష్కర	వివాహం.
13.8.17	ఆది	బ॥ సప్తమి	అశ్విని	మేషం	రా. 11-16	పంచక	పుష్కర	వివాహం.
16.8.17	బుధ	బ॥ నవమి	రోహిణి	కన్య	ఉ. 09-09	పక్షక	పుష్కర	వివాహం, ప్రతిష్ఠ, శుభాదులు.
16.8.17	బుధ	బ॥ దశమి	రోహిణి	మీనం	రా. 08-39	పంచక	పుష్కర	వివాహం, గృహప్రవేశం.
16.8.17	బుధ	బ॥ దశమి	మృగశిర	మిథునం	రా.తె.3-23	మార్తాండ	పుష్కర	వివాహం, గృహప్రవేశం.
17.8.17	గురు	బ॥ దశమి	మృగశిర	కన్య	ఉ. 09-05	పంచక	పుష్కర	వివాహం, గృహారంభం, ప్రతిష్ఠ.
17.8.17	గురు	బ॥ ఏకాదశి	మృగశిర	మీనం	రా. 08-34	పంచక	పుష్కర	వివాహం, గృహప్రవేశం.

www.granthanidhi.blogspot.in

22-08-2017 మంగళవారం నుండి 20-09-2017 బుధవారం వరకు భాద్రమాసం. శుభముహూర్తములు లేవు.								
ఆశ్వీయుజ మాసం 21-09-2017 గురు నుండి 19-10-2017 గురు వరకు								
21.9.17	గురు	శు॥ పాడ్యమి	హస్త	తుల	ఉ. 09-39	-----	పుష్కర	శుభాదులు.
21.9.17	గురు	శు॥ విదియ	హస్త	మేషం	రా. 08-42	పంచక	పుష్కర	వివాహం, శుభాదులు.
21.9.17	గురు	శు॥ విదియ	చిత్త	మిథునం	రా. 01-00	ధృవక	పుష్కర	వివాహం.
22.9.17	శుక్ర	శు॥ తదియ	చిత్త	మేషం	రా. 08-38	మార్తాండ	పుష్కర	వివాహం, శుభాదులు.
22.9.17	శుక్ర	శు॥ తదియ	స్వాతి	మిథునం	రా. 12-56	పంచక	పుష్కర	వివాహం, శుభాదులు.
22.9.17	శుక్ర	శు॥ తదియ	స్వాతి	కర్కాటక	రా. 01-53	ధృవక	పుష్కర	శుభాదులు.
23.9.17	శని	శు॥ తదియ	స్వాతి	తుల	ఉ. 09-31	పంచక	పుష్కర	వివాహం, శుభాదులు.
23.9.17	శని	శు॥ చవితి	స్వాతి	మేషం	రా. 08-34	పంచక	పుష్కర	శుభాదులు.
23.9.17	శని	శు॥ చవితి	స్వాతి	మిథునం	రా. 12-52	ధృవక	పుష్కర	వివాహం, గృహప్రవేశం.
25.9.17	సోమ	శు॥ పంచమి	అనూరాధ	తుల	ఉ. 07-46	ధృవక	వర్జ్యో	శుభాదులు.
27.9.17	బుధ	శు॥ అష్టమి	మూల	మేషం	రా. 08-18	పంచక	పుష్కర	శుభాదులు.
27.9.17	బుధ	శు॥ అష్టమి	మూల	మిథునం	రా. 12-56	పంచక	పుష్కర	వివాహం, శుభాదులు.
28.9.17	గురు	శు॥ అష్టమి	మూల	తుల	ఉ. 09-11	పంచక	పుష్కర	వివాహం, శుభాదులు.
30.9.17	శని	శు॥ దశమి	ఉ॥షా॥	తుల	ఉ. 09-03	పంచక	పుష్కర	వివాహం, శుభాదులు.
30.9.17	శని	శు॥ దశమి	శ్రవణం	మేషం	రా. 08-06	ధృవక	పుష్కర	శుభాదులు.
1.10.17	ఆది	శు॥ ఏకాదశి	శ్రవణం	తుల	ఉ. 09-00	పంచక	పుష్కర	శుభాదులు.
1.10.17	ఆది	శు॥ ఏకాదశి	శ్రవణం	మేషం	రా. 08-03	ధృవక	పుష్కర	శుభాదులు.
1.10.17	ఆది	శు॥ ఏకాదశి	ధనిష్ఠ	మిథునం	రా. 10-42	ధృవక	శుభ	వివాహం, శుభాదులు.
2.10.17	సోమ	శు॥ ద్వాదశి	ధనిష్ఠ	తుల	ఉ. 08-56	మార్తాండ	పుష్కర	వివాహం, శుభాదులు.
4.10.17	బుధ	శు॥ చతుర్దశి	ఉ॥భాద్ర	మిథునం	రా. 12-17	మార్తాండ	పుష్కర	వివాహం, శుభాదులు.
5.10.17	గురు	శు॥ పౌర్ణిమ	ఉ॥భాద్ర	తుల	ఉ. 09-04	మార్తాండ	శుభ	వివాహం, శుభాదులు.
5.10.17	గురు	శు॥ పౌర్ణిమ	ఉ॥భాద్ర	మేషం	రా. 07-47	-----	పుష్కర	శుభాదులు.
5.10.17	గురు	శు॥ పౌర్ణిమ	రేవతి	మిథునం	రా. 12-05	పంచక	పుష్కర	వివాహం, శుభాదులు.
6.10.17	శుక్ర	బ॥ పాడ్యమి	అశ్విని	మేషం	రా. 07-42	పక్షక	పుష్కర	శుభాదులు.
6.10.17	శుక్ర	బ॥ విదియ	అశ్విని	మిథునం	రా. 12-00	పంచక	పుష్కర	వివాహం, శుభాదులు.
7.10.17	శని	బ॥ విదియ	అశ్విని	తుల	ఉ. 08-35	పంచక	పుష్కర	వివాహం, శుభాదులు.

www.granthanidhi.blogspot.in

12-10-2017 గురువారం నుండి 09-11-2017 గురుమౌఢ్యమి. శుభముహూర్తములు లేవు.

మార్గశిర మాసం 19-11-2017 ఆది నుండి 18-12-2017 సోమ వరకు

తేది	వారం	తిథి	నక్షత్రం	లగ్నం	సమయం	పంచక	అంశ	వివరములు
23.11.17	గురు	శు॥ పంచమి	ఉ॥షా॥	మకరం	ఉ. 11-09	పంచక	పుష్కర	శుభాదులు.
23.11.17	గురు	శు॥ పంచమి	ఉ॥షా॥	సింహం	రా. 01-00	పంచక	పుష్కర	వివాహం, గృహప్రవేశం.
23.11.17	గురు	శు॥ పంచమి	ఉ॥షా॥	తుల	రా.తె. 5-29	ధృవక	పుష్కర	వివాహం, గృహారంభం.
24.11.17	శుక్ర	శు॥ షష్ఠి	శ్రవణం	మకరం	ఉ. 11-04	ధృవక	పుష్కర	శుభాదులు.
24.11.17	శుక్ర	శు॥ షష్ఠి	శ్రవణం	సింహం	రా. 12-55	పంచక	పుష్కర	శుభాదులు.
24.11.17	శుక్ర	శు॥ షష్ఠి	శ్రవణం	తుల	రా.తె. 5-24	పంచక	పుష్కర	శుభాదులు.
25.11.17	శని	శు॥ సప్తమి	శ్రవణం	మకరం	ఉ. 10-59	మార్తాండ	పుష్కర	శుభాదులు.
25.11.17	శని	శు॥ సప్తమి	ధనిష్ఠ	సింహం	రా. 12-50	ధృవక	పుష్కర	వివాహం, గృహప్రవేశం.
25.11.17	శని	శు॥ సప్తమి	ధనిష్ఠ	తుల	రా.తె. 5-19	మా.ధృవ	పుష్కర	వివాహం, గృహారంభం.
26.11.17	ఆది	శు॥ అష్టమి	ధనిష్ఠ	మకరం	ఉ. 10-56	ధృవక	పుష్కర	శుభాదులు.
26.11.17	ఆది	శు॥ అష్టమి	శతతార	సింహం	రా. 12-47	మార్తాండ	పుష్కర	వివాహం.
26.11.17	ఆది	శు॥ అష్టమి	శతతార	తుల	రా.తె. 5-16	మార్తాండ	పుష్కర	వివాహం.
27.11.17	సోమ	శు॥ అష్టమి	శతతార	మకరం	ఉ. 10-51	ధృవక	పుష్కర	శుభాదులు.

28-11-2017 మంగళవారం నుండి 19-02-2018 సోమవారం వరకు శుక్రమౌఢ్యమి. శుభముహూర్తములు లేవు.

ధీ ప్రద్యుమ్నమయీ మథాపి నితరాం ప్రద్యుమ్న సంసేవితాం । అవ్యక్తాది మథాపి వేంకటపతే స్సౌందర్య సంభావితాం ।
దేవీముత్తర శైలజామపి సదా శ్రీదక్షిణాస్యానుగాం । కాలాత్మనమథాపి కాలశమనీం శ్రీ త్రైపురీం భావయే ॥
శ్రీవేంకటాద్రి నిలయః కమలాకాముకః పుమాన్ । అభంగుర విభూతిర్నస్తరంజ్గయతు మంగళం ॥

www.granthanidhi.blogspot.in

ఫాల్గుణ మాసం 16-02-2018 శుక్ర నుండి 17-03-2018 శని వరకు

21.2.18	బుధ	శు॥ షష్ఠి	అశ్విని	కుంభం	ఉ. 07-31	మార్తాండ	పుష్కర	వివాహం, గృహారంభం, గృహప్రవేశం, ఉపనయన, ప్రతిష్ఠ.
21.2.18	బుధ	శు॥ షష్ఠి	అశ్విని	మీనం	ఉ. 08-14	పంచక	పుష్కర	వివాహం, గృహారంభం, గృహప్రవేశం, ఉపనయన, ప్రతిష్ఠ.
23.2.18	శుక్ర	శు॥ అష్టమి	రోహిణి	కన్య	రా. 08-35	ధ్రువక	పుష్కర	వివాహం.
23.2.18	శుక్ర	శు॥ అష్టమి	రోహిణి	తుల	రా. 11-27	పంచక	పుష్కర	వివాహం.
24.2.18	శని	శు॥ నవమి	రోహిణి	మీనం	ఉ. 08-02	పంచక	పుష్కర	వివాహం, ప్రతిష్ఠ.
24.2.18	శని	శు॥ నవమి	రోహిణి	మేషం	ఉ. 10-29	పంచక	పుష్కర	వివాహం, ప్రతిష్ఠ.
24.2.18	శని	శు॥ నవమి	మృగశిర	కన్య	రా. 08-31	పంచక	పుష్కర	వివాహం.
24.2.18	శని	శు॥ దశమి	మృగశిర	తుల	రా. 11-23	మార్తాండ	పుష్కర	వివాహం, గృహప్రవేశం.
25.2.18	ఆది	శు॥ దశమి	మృగశిర	కుంభం	ఉ. 07-15	పంచక	పుష్కర	వివాహం, గృహారంభం, గృహప్రవేశం, ఉపనయన, ప్రతిష్ఠ.
25.2.18	ఆది	శు॥ దశమి	మృగశిర	మీనం	ఉ. 07-58	మార్తాండ	పుష్కర	వివాహం, గృహారంభం, గృహప్రవేశం, ఉపనయన, ప్రతిష్ఠ.
26.2.18	సోమ	శు॥ ఏకాదశి	పునర్వసు	మేషం	ఉ. 10-21	పంచక	పుష్కర	శుభాదులు.
02.3.18	శుక్ర	బ॥ పాడ్యమి	ఉత్తర	తుల	రా. 10-59	పంచక	పుష్కర	వివాహం, గృహప్రవేశం.
03.3.18	శని	బ॥ విదియ	ఉత్తర	మేషం	ఉ. 10-00	ధ్రువక	పుష్కర	శుభాదులు.
03.3.18	శని	బ॥ విదియ	ఉత్తర	కన్య	రా. 08-02	పక్షక	పుష్కర	వివాహం, గృహప్రవేశం.
03.3.18	శని	బ॥ విదియ	హస్త	తుల	రా. 10-54	మార్తాండ	పుష్కర	వివాహం.
04.3.18	ఆది	బ॥ తదియ	హస్త	మీనం	ఉ. 07-29	పక్షధ్రువక	పుష్కర	వివాహం, ఉపనయనం, ప్రతిష్ఠ.
04.3.18	ఆది	బ॥ తదియ	హస్త	మేషం	ఉ. 09-56	పక్షక	పుష్కర	వివాహం, ప్రతిష్ఠ. శుభాదులు.
04.3.18	ఆది	బ॥ తదియ	హస్త	కన్య	రా. 07-58	పక్షక	పుష్కర	వివాహం.
04.3.18	ఆది	బ॥ తదియ	చిత్త	తుల	రా. 10-50	పక్షక	పుష్కర	వివాహం, గృహప్రవేశం.
05.3.18	సోమ	బ॥ చవితి	చిత్త	మీనం	ఉ. 07-25	పక్షక	పుష్కర	గృహారంభం, గృహప్రవేశం, ఉపనయన, ప్రతిష్ఠ. శుభాదులు.
05.3.18	సోమ	బ॥ చవితి	చిత్త	మేషం	ఉ. 09-52	పంచక	పుష్కర	ప్రతిష్ఠ, శుభాదులు.
05.3.18	సోమ	బ॥ చవితి	చిత్త	కన్య	రా. 07-54	పంచక	పుష్కర	శుభాదులు.
08.3.18	గురు	బ॥ సప్తమి	అనూరాధ	మీనం	ఉ. 07-13	పక్షక	పుష్కర	వివాహం, గృహారంభం, గృహప్రవేశం, ఉపనయన, ప్రతిష్ఠ.
08.3.18	గురు	బ॥ సప్తమి	అనూరాధ	మేషం	ఉ. 09-40	పంచక	పుష్కర	వివాహం, గృహారంభం, గృహప్రవేశం, ప్రతిష్ఠ.
08.3.18	గురు	బ॥ సప్తమి	అనూరాధ	తుల	రా. 10-34	పక్షక	పుష్కర	వివాహం, గృహప్రవేశం.

సర్వం శ్రీమాతృ చరణార విందార్పణమస్తు

విద్వత్కృపాభిలాషి **దైవజ్ఞ లక్కావఝ్ఝుల సుబ్రహ్మణ్య సిద్ధాన్తి**
9963732303, 9866839560, 9550017546

www.granthanidhi.blogspot.in

కాల మహిమ

శ్లో॥ ద్విఘుటీ ప్రమితం తత్ర ముహూర్తం కథితం బుధైః ।
షడ్భిః ప్రాణైర్వినాడిస్యాత్ తద్దశా క్షణికా స్మృతా ॥

మనం చేసే ప్రతీ పనిలో కొంత ఆలస్యమైతేనో లేకపోతే లేదా తొందరగా వస్తానని చెప్పడానికో ఇదిగో క్షణం లో పూర్తి చేస్తాను. క్షణం లో వస్తాను. క్షణంలో వెళ్తాను ఇలాంటి మాటలు సహజంగా మాట్లాడుతూనే ఉంటాం కాని క్షణకాలం అంటే అందరం మన కాలమానం లో 1 నిమిషం అని లేదా కొద్ది సమయం అని భావన చెందుతూ ఉంటాము. మరి ఇంతకీ **క్షణకాలమంటే ఎంత? మన పూర్వులు ఏం చెప్పారు**? మన పూర్వులు మనకందించిన కాలమానం లో

1 ప్రాణము (4 సెకన్లు)	–	10 లిప్తలు (ఒక శ్వాస కాలము).
6 ప్రాణములు	–	60 లిప్తలు (ఒక విఘుడియ), (24 సెకన్లు).
2.1/2 విఘుడియలు	–	1 నిమిషం
10 విఘుడియలు	**–**	**4 నిమిషాలు 1క్షణ కాలం**
60 విఘుడియలు, 6 క్షణాలు	–	1 ఘుడియ (24 నిమిషములు).
2 ఘుడియలు	**–**	**1 ముహూర్త కాలము. (48 నిమిషములు)**
2.1/2 ఘుడియలు	–	1 గంట
60 ఘుడియలు, 30 ముహూర్తములు	–	1 అహోరాత్రము (24 గంటలు).

6 ప్రాణములు 1 విఘుడియగా, అటువంటి 10 విఘుడియల తో సమానం మనం వాడుకలో వాడుతున్న ఒక్క క్షణ కాలం.

1 క్షణ కాలం - 4 నిమిషములు

1 ముహూర్త కాలం - 48 నిమిషములు

న్యూయార్క్, టెక్సాన్, లాస్ఎంజిల్స్, చికాగో, అట్లాంటికా, లండన్, మెక్సికో మొదలగు విదేశీ ప్రాంతముల హిందూ క్యాలెండర్ (విదేశీ పంచాంగము)ల కొరకు, మరియూ విదేశీ ప్రాతముల వారికి కావలసిన వివాహాది శుభముహూర్తముల కోసం సంప్రదించగలరు.

Consult Me For ..

New york,Techwon,Los Angeles,Chicago,London,Mexico...etc International any Places Tithi, Nakshatra,Varjya, Marriages & all the Good Timings

AP ENDOWMENTS AGAMA ADVISOR, KANCHI PETHA ASTHANA SIDDHANTHI

"Jyothisha kesari" "jyothisha chaturanana" "daivagna shiroratna"

Brahma Sri.DAIVAGNA SUBRAHMANYA SIDDHANTHY

e-mail: lssiddhanthy@gmail.com, lssiddhanthy.blogspot.com

9963732303, 9550017546, 9866839560.

మేష రాశి

ARIES

ఆదాయం - 08
వ్యయం - 14
రాజ్యపూజ్యం - 04
అవమానం - 03

అశ్వని, భరణి, కృత్తిక 1 వ పాదాలలో జన్మించినవారు.
చూ,చే,చో,ల,లీ,లూ,లే,లో,ఆ అను అక్షరములతో ప్రారంభమగు పేర్లు గలవారు

మేష రాశి వారి లక్షణములు :

వీరు సామాన్య శరీర ధారుఢ్యం, పొడవైన మెడ, గుండ్రని యెర్రని కళ్ళు, హస్తములో పుట్టుమచ్చలాంటి చిహ్నములు, కోల ముఖము కలిగి ఉంటారు.వేడి పదార్థములు భుజించుటయందు ఆసక్తి కలిగి అల్పాహారులై యుందురు.తీవ్రత, శక్తి, దృఢత్వం, అచంచలమైన నిశ్చయము, సాహసము, వ్యవహార దక్షత, విశ్లేషణ, నైపుణ్యత, స్వతంత్ర జీవనము నందు అభిలాష కలిగి, విద్యావంతులు, ఆరోగ్యవంతులు శౌర్యవంతులై ఉందురు. సాహసము ఆవశ్యకత ఉన్న చోట రాణింతురు.అభ్యాసము వలన శరీరశక్తి మరింత దృఢంగా ఉంటుంది. ముక్కుకు సూటిగా ఆవేశముగా ఎన్ని అడ్డంకులు వచ్చిననూ పోరాడి విజయం సాధింతురు. పదిమందిని కూడగట్టుకొని నాయకత్వం వహించుదురు.వేద శాస్త్ర సదాచారములయందు ప్రీతి కల్గి ఉందురు.నీరు,అగ్నిభయం ఎక్కువ. ప్రేమ, జాలి, దయా గుణములతో ఆకర్షించ గల నేర్పు కలిగి ఉంటారు.అహంకార పూరితమైన స్వభావము కారణంగా అపాయాలు,ఇబ్బందులు, కష్టాలు కొని తెచ్చుకుంటారు. కన్యారాశిలో జన్మించినవారు శత్రువులై వీరిని పొగిడి, రెచ్చగొట్టి పతనము చేయుదురు. బాల్యంలో కష్టాలు, చిన్న వయస్సులో ఆర్థిక ఇబ్బందులు, స్నేహితులను విడిచిపెట్టి, ఇతర ప్రాంతాలకు వెళ్ళడం, కుటుంబ పరిస్థితి మారడం జరుగును. దుడుకు స్వభావాన్ని వదిలి పెట్టలేరు. అతిస్నేహం, అతి శత్రుత్వం కలిగిన మనస్తత్వం వీరిని క్రుంగదీయును. ఏ చిన్న ఎదురు దెబ్బ తలిగినా నిరుత్సాహ పడే తత్వం. తండ్రియందు వ్యతిరేఖత తల్లి యందు అనురాగభావం, జ్యేష్ఠ సంతతి వలన కష్టములు, తోబుట్టిన వారి వలన సౌఖ్యమును కలిగి యుందురు. అబ్బాయిలు సౌందర్యం పట్ల, అలంకరణ పట్ల ఆసక్తి చూపుతారు. ప్రేమలో నూతనత్వాన్ని కాంక్షిస్తారు. కొత్త వ్యక్తి మీద ప్రేమ కలుగగానే పాతవారిని మరచిపోతారు.పొగడ్తలకు ఉబ్బి పోయెదరు. అశ్వినీ నక్షత్రమున జన్మించిన వారు అందముగా ఉందురు. అలంకార ప్రియులు. కార్యదక్షులు. భరణీ నక్షత్రం వారు సమర్థులు, సుఖవంతులు,మొండి పట్టు కలిగిన వారు. కృత్తికా నక్షత్రం వారు భోజన ప్రియులు, ఇతరుల విషయముల యందు ఆసక్తి కలవారు. తూర్పు, ఉత్తర సింహ ద్వారములు శుభప్రదం. 2,3,8,9,11లకు ఆది, మంగళ, బుధ, శనివారములు కలసిన శ్రేయోదాయకం.

మేష రాశి వారి సంవత్సర ఫలితాంశము

ఈ సంవత్సరము ఈ రాశివారికి గురువు 6,7 స్థానములలో, శని 9వ స్థానములో, రాహువు 5,4 స్థానములలో, కేతువు 11,10 స్థానములలో ఉండుట వలన

పనులలో అనేక ఆటంకములు ఉన్నప్పటికీ దైవానుగ్రహమువలన నెరవేరుట, తొందరపాటు నిర్ణయముల వలన దగ్గరివారితో మాటపట్టింపులు వచ్చుట, సోదర వర్గం వారితో విభేదములు తగ్గుముఖం పట్టుట, ఆర్థికపరమైన అంశములలో ఇతరుల వలన ఇబ్బందులు ఏర్పడుట,ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తుట, పూర్వుల ఆస్తి వివాదములు తొలగిపోవుట, ఆడంబరములకై, వైద్యసేవా నిమిత్తమై ధనవ్యయం అధికమగుట, గృహములో మార్పులు చేయుట, కళాకారులకు, యోగదాయకముగా ఉండుట, వ్యవసాయదారులకు పంటలయందు నష్టం వాటిల్లుట, ఋణములు చేయవలసి వచ్చుట, విద్యార్థులకు శ్రమచేత ఉన్నత ఫలితములు, ఉన్నత ఉద్యోగ అవకాశములు చేకూరుట, ఉద్యోగస్థులకు అధికారుల వత్తిడి అధికమగుట, వ్యాపారస్తులకు మిశ్రమ ఫలితములేర్పడుట, రాజకీయవర్గం వారికి ప్రజలలో వ్యతిరేఖత పెరుగుట, పై అధికారులతో విభేదములు ఏర్పడుట, ధనసంబంధమైన ఇబ్బందులు ఏర్పడుట జరుగును. ఈ సంవత్సరము **ఈ రాశివారు గణపతి హోమములు, దుర్గాద్వాత్రిశన్నామావళి, లక్ష్మీ హృదయ పారాయణములు, ఆకుపచ్చ వస్త్రములను దానముచేయుట, మారేడు వృక్షములకు నీళ్లుపోయుట** వలన శుభములు చేకూరును.

www.granthanidhi.blogspot.in

ఏప్రియల్ : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం మానసిక ఒత్తిడి తగ్గించు కొనుటకు చేయు ప్రయత్నములు సఫలమగుట, కుటుంబ వ్యక్తులతో మాటపట్టింపులు తగ్గుముఖం పట్టుట, నిర్మాణాది పనులకై ఆలోచించుట, మిత్రుల సహకారము తీసుకొనుట జరుగును.

మే : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం బంధువర్గం నుండి శుభవార్తలు వినుట, ఆడంబరములకై ధనవ్యయము అధికమగుట, వృత్తివ్యాపారాదులలో ఆటంకములు మెల్లమెల్లగా తగ్గుముఖం పట్టుట, శుభకార్యక్రమములలో స్వల్ప వివాదములేర్పడుట జరుగును.

జూన్ : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం చాలాకాలంగా ఆగిపోయిన పనులను నూతన ఉత్తేజముతో ప్రారంభించుట, సంఘములో గౌరవ మర్యాదలకై తీవ్రంగా శ్రమించుట, శ్రమకుతగిన గుర్తింపులు రాకపోవుట, అకాల భోజనములు, నిద్రలేమితనముల వలన ఇబ్బందులు పడుట, ఆకస్మిక ప్రయాణములు చేయవలసి వచ్చుట జరుగును.

జూలై : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం ఆదాయమును మించి ఖర్చులు అధికమగుట, నిర్మాణాది పనులు సజావుగా సాగుట, సమయానికి ధనము ఏదోరకముగా చేతికందుట, బంధువర్గం వారితో స్వల్ప వివాదములు వచ్చి మరల తగ్గిపోవుట, పాతమిత్రులను కలుసుకొనుట, పొత్తువ్యాపారములు లాభించుట జరుగును.

ఆగస్టు : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం ఇతరులను మెప్పించుటకై తలవొగ్గి పనులను చేయవలసి వచ్చుట, అధికారుల మన్ననలకై తీవ్ర ప్రయత్నములు చేయుట, సన్నిహితుల సహకారముతో కుటుంబ వ్యక్తుల సహకారముతో నూతన ప్రయత్నములు లాభించుట, ఎక్కడ తప్పుదొరుకుతుందా అని ఎదుటివారు గమనించుట జరుగును.

సెప్టెంబర్ : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం సకాలములో ఋణములు లభించుట, శుభకార్యక్రమములను నిర్వహించుటకు ఒప్పందములు తీసుకొనుట, ఇతరుల బాధ్యతలను స్వీకరించుట, తొందరపాటు నిర్ణయాలవలన ప్రారంభములో ఇబ్బందులు వచ్చిననూ అనుకూల వాతావరణములు ఏర్పడుట, దైవకార్యక్రమాదులలో పాల్గొనుట జరుగును.

అక్టోబర్ : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం కుటుంబవ్యక్తులకు గౌరవ పురస్కారములు లభించుట, స్త్రీమూలక ధనవ్యయములు అధికమగుట, ఒంటరి జీవనము గడపవలసి వచ్చుట, వైద్యసేవ తప్పనిసరి అగుట, మిత్రుల సహకారముతో పనులు పూర్తియగుట, నూతన ప్రయత్నములు, పెట్టుబడులు లాభించుట, వస్తులాభములు ఏర్పడుట జరుగును.

నవంబర్ : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం ఆరోగ్య భంగములు ఏర్పడుట, అయిష్ట బదలీలు జరుగుట, అనవసరపు ఖర్చులు అధికమగుట, కీలక నిర్ణయములు సరియైన సమయములో తీసుకోవుట వలన శుభములు పొందుట, కడుపు, కీళ్ళకు సంబంధించిన ఇబ్బందులు వాటిల్లుట, వాహనపరమైన ఒడిదుడుకులు ఏర్పడుట జరుగును.

డిసెంబర్ : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం నూతన గృహోపకరణములు కొనుగోలు చేయుట, గృహమునందు మార్పులు చేయుట, వివాదాలను తగ్గించుకొనుటకు చేయు ప్రయత్నములు సఫలమగుట, ప్రముఖుల మన్ననలు పొందుట, పాతమిత్రులతో కలసి చేయు ప్రయాణాదులలో లాభములు ఏర్పడుట, ఆకస్మిక ధనలాభములేర్పడుట జరుగును.

జనవరి : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం పనిభారము అధికమగుట, సంకల్పించిన పనులు పూర్తిచేసి అధికారుల మన్ననలుపొందుటకు తీవ్ర ప్రయత్నములు చేయుట, ఆధ్యాత్మిక వాతావరణములో గడుపుట, ప్రముఖులను కలుసుకొనుట, అంతఃశత్రువులను తెలుసుకొని తగుజాగ్రత్తలు పడుట, ఋణప్రయత్నములు సఫలమగుట జరుగును.

ఫిబ్రవరి : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం నిర్మాణాది శుభకార్యక్రమ పనులు ఒకకొలిక్కి వచ్చుట, చాలాకాలంగా ఇబ్బందిపెడుతున్న మనస్పర్ధలు మాటపట్టింపులు తగ్గుముఖం పట్టుట, అందరినీ స్నేహభావముతో కలుపుకొనిపోవుట, కుటుంబవ్యక్తులతో కలసి దూరప్రాంత ప్రయాణములు చేయుట, వ్యాపార చర్చలు వాయిదాపడుట జరుగును.

మార్చి : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం శుభకార్యక్రమ, వైవాహిక ప్రయత్నములు సఫలమగుట, ఇతరుల కార్యక్రమములలో ముఖ్యపాత్ర వహించుట, తెలియకుండానే నీచులతో సఖ్యత ఏర్పడుట, తద్వారా సన్నిహితులు దూరమగుట, స్వల్ప విషయములకే కోపతాపములు అధికమగుట, శారీరక శ్రమ, పనిఒత్తిడి అధికమగుట, వైద్యసేవ చేయవలసి వచ్చుట జరుగును.

www.granthanidhi.blogspot.in

వృషభ రాశి
TAURUS

ఆదాయం - 02
వ్యయం - 08
రాజ్యపూజ్యం - 07
అవమానం - 03

కృత్తిక 2,3,4, రోహిణి 1,2,3,4, మృగశిర 1,2 పాదాలలో జన్మించినవారు.
ఇ,ఉ,ఏ,ఓ,వ,వి,వు,వే,వో అను అక్షరములతో ప్రారంభమగు పేర్లు గలవారు

వృషభ రాశి వారి లక్షణములు :

వీరిది పుష్టిగల శరీరం, గుండ్రని ముఖము, పొట్టి మెడ, తొడలు, పృష్టము విశాలముగా నుండును. ముఖము మీద గాని, వృష్ణము మీదగాని, పార్శ్వ భాగమున గానీ వుట్టమచ్చ ఉండును. మూపురముండును. శరీరశిక్షణ, ఫుట్‌బాల్ వంటి ఆటలు ఆరోగ్యమును పెంచును. స్థిరత్వము, ఆనందము, వాత్సల్యము, దృఢత్వము, పెదవులపై చిరునవ్వు, నిజాయితీ, ఆప్యాయత, మంచి మనస్సు ఉండును. సంగీత సాహిత్యా భిలాషులు. వీరిలోని నిష్కల్మషమైన గుణము, మంచితనము, నమ్మకము కలిగించె స్వభావము ఎదుటివారిని ఆకర్షిస్తాయి. ఉన్నతాధికారులుగా నియమించినచో చక్కగా పనులు చేయింపగలరు. మధ్య వయస్సులోనూ, వృద్ధాప్యంలోనూ సుఖపడుదురు. ఎదుటివారిని ఆకర్షించగల శక్తివిక్కువ. తండ్రిగానీ, తాతగానీ, అత్యంత ప్రతిభావంతులై ఉంటారు. పూర్వ బంధువులుందురు. వీరి వలన కుటుంబమునకు మంచిపేరు,ప్రతిష్ఠలు వస్తాయి. వ్యాపారంలో భాగస్వామ్యం పనికిరాదు.స్త్రీ ప్రియులు.ప్రేమ వ్యవహారాలలో చిక్కుకున్నచో, ఎదుటి వ్యక్తి చేతిలో కీలు బొమ్మ కాగలరు. ఒక యువతి చేత ఒకసారి ప్రభావితులైతే శక్తులన్నియూ వ్యర్థమై పోవును. చిన్న వయస్సులో వివాహమాడుట గానీ, ప్రేమ కలాపము గానీ, ఏదైనను మొదటి ప్రయత్నము విఫలమగును. 30ఏళ్ళ తర్వాత వివాహమాడినచో వైవాహిక జీవితం ఆనందమయమగును. ఈ రాశి స్త్రీలు బహు రూపవతులు. కళాత్మక దృష్టితో చిత్రములు, గృహోపకరణములు కంటికింపుగా ఏర్పాటు చేయుదురు. రుచిగల మధుర పదార్థములు తయారు చేయగలరు. విలాసముల కొరకు ఖర్చు చేయుదురు. పుత్రులు, పుత్రికలు కలిగి దీర్ఘాయుర్దాయము కలవారగుదురు. అబ్బాయిలకు-ప్రేమ వ్యవహారాల్లో నిజాయితీ కాస్తంత ఉధృతంగా ఉంటుంది. గుడ్డిగా ప్రేమిస్తారు. ప్రేమ,అభిమానాల విషయంలో ఎదురుదెబ్బ తగిలితే జీవితంలో కోలుకోలేరు. మనస్ఫూర్తిగా చేసే పొగడ్తలు అంటే ఇష్టం. కృత్తిక నక్షత్రం వారు భోజన ప్రియులు. తేజస్సు, ఇతరుల యందు ఆసక్తి కలిగి ప్రఖ్యాతి చెందుతారు. రోహిణి నక్షత్రము వారు స్థిరచిత్తులు, మధుర సత్యభాషణులు, శుచి కలిగి అందముగా నుందురు. మృగశిర నక్షత్రం వారు ఉత్సాహం, ధనము, భోగము కలిగి బాగా మాట్లాడుదురు. భయపడు స్వభావ ముండును. చపల చిత్తులు కానీ సమర్థులు. వీరి అదృష్ట సంఖ్య 1,2,5,6,9, శని, బుధ, శుక్ర, సోమవారములు కలసిన యోగించును.

వృషభ రాశి వారి సంవత్సర ఫలితాంశము

ఈ సంవత్సరము ఈ రాశివారికి గురువు 5,6 స్థానములలో, శని 8వ స్థానములో, రాహువు 4,3 స్థానములలో, కేతువు 10,9 స్థానములలో ఉండుట వలన

నూతన ప్రణాలికలు ప్రారంభించుట, నూతన వ్యక్తుల పరిచయములు ఏర్పడుట, సోదర బంధు వర్గం వారి సహకారములు లభించుట, శుభమూలక ధనవ్యయములు అధికమగుట, పనులలో ఆలస్యమైననూ విజయవంతముగా పూర్తియగుట, ఆర్థికపరమైన అభివృద్ధి ఉన్ననూ ఏదోరకముగా ధనవ్యయము అధికమగుట, సంతానపరమైన అభివృద్ధి ఏర్పడుట, పదిమందిలో మంచి గుర్తింపులు వచ్చుట, గృహమునందు శుభకార్యక్రమాలు జరుగుట, గౌరవ సన్మానములు జరుగుట, మధ్యవర్తిత్వ వ్యవహారములలో ఇబ్బందులు ఏర్పడుట, ఆకస్మిక ప్రయాణములు అధికమగుట, ఏది మాట్లాడిననూ ఇతరులకు తప్పుగా అర్థమగుట, వ్యాపారాలలో ఇతరుల సహకారముతో శుభఫలితములు ఏర్పడుట, విద్యార్థులకు మంచి గుర్తింపులు వచ్చి ఉన్నత స్థితికి వెళ్లుట, వ్యవసాయ దారులకు రెండు పంటలూ లాభించుట, ఉద్యోగస్థులకు అధికారుల ఒత్తిడి తగ్గి అనుకూల వాతావరణమేర్పడుట, వైవాహిక ప్రయత్నములు సఫలమగుట, రాజకీయ వర్గం వారికి అనుకోని శుభములు కలుగుట జరుగును. ఈ సంవత్సరము **ఈ రాశివారు సుందరాకాండ, మన్యుకల్ప పారాయణములు, అరటి పండ్లు, గంధం, తమలపాకులు, అన్నదానములు, కోతులకు ఆహారమందించుట** వలన శుభములు చేకూరును.

www.granthanidhi.blogspot.in

ఏప్రియల్ : ఈ నెల ఫలితానుసారం చేయు వృత్తి వ్యాపారాదులయందు పోటీతత్వములు అధికమగుట, ఆశించిన లాభములు నెమ్మదిగా వచ్చుట, ఆకస్మిక స్థానచలనములు జరుగుట, శుభకార్యక్రమ ప్రయత్నములు ప్రారంభించుట, వస్తులాభములు జరుగును.

మే : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం కుటుంబ వ్యక్తులకు ఆరోగ్యపరమైన ఇబ్బందులు ఏర్పడుట, వైద్య నిమిత్తమై ధనవ్యయము అధికమగుట, శారీరక శ్రమ అధికమగుట, అత్యవసర వ్యవహారములకై ఋణప్రయత్నములు చేయవలసి వచ్చుట జరుగును.

జూన్ : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం అనవసరపు మాటల వలన ఇతరులతో ఇబ్బందులు ఏర్పడుట, ఋణప్రయత్నములు మరలా మరల జరుగుట, అంతఃశత్రువులు అధికమగుట, నూతన ప్రయత్నములు సఫలమగుట, కీలక నిర్ణయములు వాయిదాపడుట, ఆకస్మిక ప్రయాణములు చేయవలసివచ్చుట, దైవకార్యక్రమాలలో పాల్గొనుట జరుగును.

జూలై : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం ఆర్థికముగా అభివృద్ధి ఉన్ననూ ఖర్చులు అధికంగా ఉండటము వలన అంతకుఅంతే సరిపోవుట, సోదరవర్గం వారితో మనస్పర్ధలు ఏర్పడుట, అనవసర విమర్శలు అధికమగుట, పొత్తువ్యాపారులతో చర్చలు వాయిదాపడుట, ఆరోగ్యపరమైన జాగ్రత్తలు తీసుకోకపోవడము వలన ఇబ్బందులు పడుట జరుగును.

ఆగస్టు : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం శుభకార్యక్రమములు సఫలమగుట, సోదరవర్గం వారితో ఇబ్బందులు మెల్లమెల్లగా తగ్గుముఖం పట్టుట, బంధుమిత్రులను కలుసుకొనుట, ప్రభుత్వాధికారులతో సఖ్యత కుదురుట, ఆడంబరములకై ధనవ్యయము అధికమగుట, ఇతరుల ఏడ్పు తెలియకుండానే ఇబ్బందిపెట్టుట, వస్తులాభములు జరుగును.

సెప్టెంబర్ : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం నూతన వస్తువాహనాదులను కొనుగోలు చేయుట, వైద్యసేవ తప్పనిసరి అగుట, పాతమిత్రులతో కలసి చేయుప్రయత్నములు సఫలము అగుట, సొంతవర్గం వారి ఈర్ష్యాసుయలు అధికమగుట, ప్రముఖులను కలుసుకొనుట, అనవసరపు ప్రయాణములు అధికమగుట, పనివారిపై అసహనము ఏర్పడుట జరుగును.

అక్టోబర్ : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం ఆర్థిక అభివృద్ధికై చేయు ప్రయత్నములు లాభించుట, కుటుంబ వ్యవహారములకై స్త్రీమూలక ధనవ్యయము అధికమగుట, తెలియకుండానే చెడుకార్యక్రమములకు సహకారము అందించుట, వాహన నిమిత్తమై ధనవ్యయములు ఏర్పడుట, ఆకస్మిక పురస్కారములు లభించుట, కీర్తి వృద్ధియగుట జరుగును.

నవంబర్ : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం చాలాకాలంగా ఇబ్బందిపెడుతున్న సమస్యలు మెల్లమెల్లగా తగ్గుముఖం పట్టుట, నిర్మాణాదిపనులను ప్రారంభించుట, ఆర్థిక ఒడిదుడుకులు అలాగే ఉండుట, స్థిరాస్తుల విషయములలో ఇబ్బందులు వాటిల్లుట, ఇతరుల కార్యక్రమములకు పెద్దరికం చెలాయించుట, సహకారములు అందించుట జరుగును.

డిసెంబర్ : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం శుభకార్యక్రమ ప్రయత్నములు సఫలమగుట, చేయువృత్తివ్యాపారాదులయందు లాభములు ఏర్పడుట, వాహనపరమైన ఇబ్బందులు తలెత్తుట, కుటుంబవ్యక్తులతో స్వల్ప విషయములకే విభేదములు వచ్చుట, కోపతాపములు అధికమగుట, నూతన కార్యక్రమాలను ప్రారంభించుట జరుగును.

జనవరి : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం సోదరవర్గం వారి ఈర్ష్యాసుయలు అధికమగుట, దూరప్రయాణములు చేయవలసి వచ్చుట, అకాల భోజనములు, నిద్రలేమితనము వలన ఆరోగ్య భంగములు ఏర్పడుట, ముఖ్యమైన నిర్ణయములు వాయిదా పడుట, ఎన్ని వ్యతిరేఖతలు ఉన్ననూ, అన్నిటిని పూర్తిగా తొలగించుకొనుట జరుగును.

ఫిబ్రవరి : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం ఔషదసేవ చేయవలసివచ్చుట, వివాదములు మెల్లమెల్లగా తగ్గుముఖం పట్టుట, ఋణబాధలు తొలగించుకొనుటకై చేయు ప్రయత్నములు సఫలమగుట, శుభకార్యక్రమముల వలన ఆకస్మిక ఖర్చులు ఏర్పడుట, శత్రు బాధలు తొలగి, మిత్రవృద్ధి అధికమగుట, అయాచిత సహకారములు లభించుట జరుగును.

మార్చి : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం ఆడంబరముల వలన ఖర్చులు అధికమగుట, మానసిక ప్రశాంతతకై విహారయాత్రలకు వెళ్లుట, సోదరవర్గం వారితో విభేదములు ఏర్పడుట, జనుల ఈర్ష్యాసుయలు అధికమగుట, ఇతరులను నమ్మి మోసపోవలసి వచ్చుట, ధనము నిల్వ చేయుటకు నూతన ప్రణాళికలను సిద్దం చేసుకొనుట, స్థానమార్పులు జరుగును.

www.granthanidhi.blogspot.in

మిథున రాశి
GEMINI

ఆదాయం - 05
వ్యయం - 05
రాజ్యపూజ్యం - 03
అవమానం - 06

మృగశిర3,4, ఆర్ద్ర 1,2,3,4, పునర్వసు1,2,3, పాదాలలో జన్మించినవారు.
క,కి,కు,ఖం,జ్ఞ,చ,కే,కో,హ అను అక్షరములతో ప్రారంభమగు పేర్లు గలవారు

మిథున రాశి వారి లక్షణములు :

వీరికి మేధస్సు, జ్ఞాపకశక్తి, ప్రపంచ జ్ఞానమెక్కువ. ఎదుటివారిని క్షణాల్లో ఆకర్షిస్తారు. సందర్భాన్ని బట్టి మాట్లాడటంలో నేర్పు కలిగి ఉంటారు. కాలాన్ని, డబ్బును, వ్యక్తుల సామర్థ్యాలను చక్కగా వినియోగించగలరు. వీరు హాస్య ప్రియులు. జూద ప్రియులు. జ్యోతిష్య, కావ్య, గాన, నాట్య, కళా ప్రియులు. చాలా హాస్యముగాను, చమత్కారము గానూ మాట్లాడగలరు. దర్పంగా కనపడాలనే ఉద్దేశంతో అనవసర ఖర్చులు, ఆర్థిక ఇబ్బందులు తెచ్చుకుంటారు. వివాహంతో ధనంగాని, ఆస్తిగాని, ఉద్యోగ వ్యాపారాది లాభములు గానీ కలుగును. అనహనం, చికాకులు, వినుగు, అందర్ని క్రమశిక్షణలో వుంచుదామని నసపెట్టడం,ఈసడించుకోవడం,చులకనగా చూచుట,ఒత్తిడి చేయటం తగ్గించుకుంటే వీరి కుటుంబ సభ్యులు వీరి పట్ల ప్రేమగా వ్యవహరిస్తారు.వీరికి స్త్రీ లోలత్వము,స్త్రీల వలన అపకారం జరుగుతుంది.వార్తా ప్రసారము,విద్యా బోధనము, ఉపన్యాసములు, ఇతరుల సిద్ధాంతములను ప్రచారం చేయు గ్రంథముల రచనలందు అభిలాష కలిగి జీవితంలో రెండు రకాల వృత్తి ఉద్యోగాలలో ప్రావీణ్యత ఉంటుంది. వ్యాపార సంస్థలకు ప్రణాళికలను రూపొందించుట తెలియును.ఇష్టపడి చదివిననూ మధ్యలో నేర్చుకున్నదే జీవితంలో ఉపయోగపడుతుంది,ఆర్జించిన ధనం మాత్రం స్థిర చరాస్తులకు, గృహ క్షేత్రాదులకు సరిపోతుంది.ఆలోచించకుండా చేసే పనులలో విశేష ధనలాభం కలుగును.అబ్బాయిలు ఎప్పుడు ఆనందంగా వుండే వారంటే ఇష్టపడతారు.ప్రపంచంలోని అందాలన్నీ అందిస్తారు.తమ భావాలని అర్థం చేసుకునే, జాగ్రత్తగా చూసుకునే వారిని కోరుకుంటారు.అమ్మాయిలు–తెలివిగలవారు గనుక అందచందాలు చూసి కాక బహుముఖ ప్రజ్ఞాశాలై అన్ని విషయాలనూ చర్చించే వారిని ప్రేమిస్తారు. మృగశిరా నక్షత్రము వారు ఉత్సాహము, ధనము, భోగము కలిగి బాగా మాట్లాడుదురు. భయపడు స్వభావముండును. చపలచిత్తము కాని సమర్థులు.ఆర్ద్రా నక్షత్రమువారు పరకార్యములందు విముఖత్వము, గర్వము,కృతజ్ఞత,హింసించు స్వభావము కలిగి పాప కార్యములు చేయుదురు.పునర్వసు నక్షత్రం వారు ఇంద్రియ నిగ్రహం కలిగి తపస్సు చేయుటయందు ఆసక్తి కలిగి యుందురు.సుఖ పడుదురు.సుశీలత్వముండి, అమాయకుని వలె కనిపించుదురు. ఆరోగ్యము తక్కువ, దాహము జాస్తి, అల్ప సంతోషులు. వీరి అదృష్ట సంఖ్య 1,3,6,9. ఆది, సోమ, బుధ వారములు కలిసివచ్చును.

మిథున రాశి వారి సంవత్సర ఫలితాంశము

ఈ సంవత్సరము ఈ రాశివారికి గురువు 4,5 స్థానములలో, శని 7వ స్థానములో, రాహువు 3,2 స్థానములలో, కేతువు 9,8 స్థానములలో ఉండుట వలన

చాలాకాలంగా పూర్తికాని పనులు పూర్తియగుట, తోటి మిత్రుల సహకారముచేత నూతన కార్యక్రమములలో విజయములు చేకూరుట, ఆర్థిక అభివృద్ధి ఏర్పడుట, న్యాయ సంబంధ వ్యవహారములు ఒక కొలిక్కి వచ్చుట, అంతఃశతృవులు అధికమగుట, ఆకస్మికమగు ప్రయాణముల వలన లాభములు చేకూరుట, ఆరోగ్యపరంగా ఇబ్బందులు ఉన్ననూ మరలా సానుకూలత ఏర్పడుట, చేయు వృత్తివ్యాపారాదులలో మార్పులు జరుగుట, విద్యార్థులు ఉన్నతస్థితిని పొందుట, వ్యవసాయదారులకు రెండుపంటలూ లాభించుట, వ్యాపరస్థులకు నూతన వ్యాపారములు వృద్ధిచెందుట, ఉద్యోగస్థులకు మంచి గుర్తింపులు వచ్చుట, అధికారుల సఖ్యత, కళాకారులకు నూతన అవకాశములేర్పడుట, రాజకీయవర్గం వారికి ప్రజా అనుకూలత ఏర్పడుట, శారీరక రుగ్మతలేర్పడుట జరుగును. ఈ సంవత్సరము **ఈ రాశివారు విష్ణు సహస్ర నామ పారాయణములు, విష్ణువుకు ప్రీతికరమైన పూజలు, తేనె, కర్పూరం, సాలగ్రామ, దేవతాప్రతిమల దానములు చేయుట** వలన శుభములు చేకూరును.

www.granthanidhi.blogspot.in

ఏప్రియల్ : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం చాలాకాలంగా ఇబ్బందులు పడుతున్న సమస్యలు మెల్లమెల్లగా తగ్గుముఖం పట్టుట, శుభకార్యక్రమ ప్రయత్నములు సఫలమగుట, కుటుంబ వ్యక్తుల సహకారము లభించుట, పొత్తుదారులతో సఖ్యత లేకపోవుట జరుగును.

మే : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం ఉద్యోగాభివృద్ధి ఏర్పడుట, చెడుకార్యక్రమముల కు సహకారమందించుట, తప్పిదాన్ని తెలుసుకొనుట, శుభకార్యక్రమాదుల నిమిత్తమై ధనవ్యయములు అధికమగుట, ప్రముఖుల దగ్గర మీ ప్రస్తావనలు వచ్చుట జరుగును.

జూన్ : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం ఆర్థికపరంగా ఒడిదుడుకులు ఉన్ననూ మానసిక ప్రశాంతత ఏర్పడుట, నిర్మాణాదిపనులకై ప్రయత్నములు సాగించుట, శ్రమ అధికమైననూ శుభప్రయత్నములు సాగించుట, అయాచిత ఋణములు ప్రాప్తించుట, పనులు వాయిదా లేకుండా పూర్తియగుట, క్రిందివారికి యమునివలే కన్పించుట జరుగును.

జూలై : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం గౌరవ ప్రదమైన బాధ్యతలను స్వీకరించుట, సంఘంలో గౌరవమర్యాదలు పెరుగుట, ప్రతిచిన్న విషయానికి కుటుంబవ్యక్తులకు ముఖ్యమైన ప్రాధాన్యత ఇచ్చుట, అధికారుల మన్ననలు ఉన్ననూ ఆర్థిక అభివృద్ధి లేకపోవుట, శుభమూలక ఖర్చులు అధికమగుట, గృహోపకరణముల కొనుగోలు జరుగును.

ఆగస్టు : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం కుటుంబవ్యక్తులను సంతోషపరచుటకై ఆభరణ వస్తువులను కొనుగోలు చేయుట, చేయువృత్తి వ్యాపారాదులయందు మధ్యవర్తిత్వ లోపములు ఏర్పడుట, అతినమ్మకము వలన ఇబ్బందులు పడవలసివచ్చుట, విందువినోదాల లో పాల్గొనుట, ఆరోగ్య భంగములు వాటిల్లుట, గృహములో మార్పులేర్పడుట జరుగును.

సెప్టెంబర్ : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం నూతన ప్రయత్నములు లాభించుట, కొనుగోలు వ్యవహారములయందు విజయములు చేకూరుట, ఒప్పంద వ్యవహారములు సానుకూలత చెందుట, భూతగాదాలు సమసిపోవుట, వాహనప్రయాణాదులలో ఇబ్బందులు వాటిల్లుట, వైద్యుల సలహా తీసుకొనుట, సమయానికి ధనము చేతికందుట జరుగును.

అక్టోబర్ : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం సంఘములో గౌరవమర్యాదలు పెరుగుట, మాటకు విలువ లభించుట, అయాచితంగానే ఇతరుల సహకారము వెనువెంటనే లభించుట, పనులన్నియు ఆగకుండా పూర్తియగుట, సొంత నిర్ణయములు ఫలించకపోవుట, ప్రతి అంశమునకు ఇతరులపై ఆధారపడవలసి వచ్చుట, కుటుంబవ్యక్తులతో చర్చలు జరుగును.

నవంబర్ : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం ఇతరుల నిర్ణయములే శిరోధార్యములు అగుట, తోటి వ్యాపారస్తులతో, ఉద్యోగస్తులతో చర్చలు సఫలమగుట, క్రయవిక్రయాదులలో లాభములు చేకూరుట, నిర్మాణాదిపనుల వలన ఖర్చులు అధికమగుట, చేయు వృత్తి వ్యాపారాదుల యందు తీరిక లేకుండా శ్రమించుట, నూతన బాధ్యతలు వచ్చుట జరుగును.

డిసెంబర్ : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం ప్రభుత్వపరమైన పనులు సానుకూల పడుట, ఆకస్మిక ప్రయాణాదుల వలన స్థానచలనముల వలన వస్తునష్టములు ఏర్పడుట, కుటుంబ వ్యక్తులకు సమయము కేటాయించక పోవుట, తద్వార కుటుంబ వ్యక్తులతో మనస్పర్ధలు వచ్చుట, పితృవంశమూలకముగా ఆస్తితగాదాలు తలెత్తుట జరుగును.

జనవరి : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం చేయువృత్తి వ్యాపారాదుల యందు నూతన ప్రయత్నములు లాభించుట, ఒప్పందములు సానుకూలపడుట, వైవాహిక ప్రయత్నములు ఒక కొలిక్కి వచ్చుట, పొత్తుదారులతో చర్చలు వాయిదాపడుట, శ్రమకు తగిన గుర్తింపు వచ్చుట, కుటుంబవ్యక్తులతో పండగ వాతావరణములో గడుపుట జరుగును.

ఫిబ్రవరి : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం మిత్రుల సహకారము తీసుకొనుట, శత్రుత్వబాధలు తగ్గించుకొనుటకు మౌనాన్నే ప్రధాన ఆయుధంగా వాడుట, వ్యక్తిగత విమర్శలకు స్పందించకపోవుట, ఇతరుల కోసమై, శుభ ప్రయత్నములకై దూరప్రాంత ప్రయాణములు చేయవలసివచ్చుట, సోదర వర్గపోరులు తగ్గుముఖం పట్టుట జరుగును.

మార్చి : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం నూతన వస్తువాహనాదులను కొనుగోలు చేయుట, సంతానాదులకై ఆభరణాది సౌభాగ్య వస్తువులను కొనుగోలు చేయుట, వ్యాపార లావాదేవీలు వాయిదా పడుట, గౌరవమర్యాదలకై తీవ్రముగా శ్రమించుట, బంధుమిత్రులతో కలసి విందువినోదాలలో పాల్గొనుట, వ్యాపార పొత్తు వ్యవహారములు చెడిపోవుట జరుగును.

www.granthanidhi.blogspot.in

కర్కాటక రాశి
CANCER

ఆదాయం - 14
వ్యయం - 02
రాజ్యపూజ్యం - 06
అవమానం - 06

పునర్వసు 4, పుష్యమి 1,2,3,4, ఆశ్రేష 1,2,3,4 పాదాలలో జన్మించినవారు.
హి,హు,హే,హో,డ,డి,డు,డె,డో అను అక్షరములతో ప్రారంభమగు పేర్లు గలవారు

కర్కాటకరాశి వారి లక్షణములు :

ఎత్తైన జఘన ప్రదేశము. పొట్టితనము, కంఠము లావుగాను, గుండ్రని నవ్వు ముఖము, తెల్లటి శరీర కాంతి మధ్యమ శరీర ధారుడ్యం కలిగియుందురు. వీరి జీవితం సుఖ సంతోషాల అదృష్టాల మిశ్రమం. విషయ విశ్లేషణ, అవగాహనలలో వీరికి శక్తి, ఏకాగ్రత ఎక్కువ. ఆలోచించి, చక్కటి నిర్ణయాలు తీసుకుంటారు. మిత్రుల విషయంలో, స్వజన బంధువుల విషయంలో, ఆత్మీయతతో, నమ్మకంగా మసలుకొంటారు. మర్యాదగా సంభాషించెదరు. కొంతమందితో స్నేహంగా ఉంటారు. సముద్రానికి గాని, నదికిగాని చేరువలో ఉండే ప్రదేశాలు కలసివస్తాయి. జలగండం ఉండును. ఒక్కొక్కసారి అకారణభీతి, ఒంటరితనము పట్ల అభిలాష, వివాదం, నిరాశ,దిగులు, బంధుమిత్ర బృందముతో కలిసి ఉండలేరు. వీరు వక్రముగానూ, శీఘ్రముగాను నడుస్తారు. వ్యవహారాలను అతి జాగ్రత్తగా సమర్థించుకోలేరు. యుక్తాయుక్త విచక్షణ ఎక్కువ. చదవటమన్నా, అధ్యయనం చేయుట అన్నా మక్కువ. జ్యోతిష్య, వైద్య, గణిత శాస్త్రముల యందు అభిరుచి ఎక్కువ. సరుకుల ఎగుమతి దిగుమతులు, ధాన్యం,వస్త్రములు, తినుబండారములు,పానీయముల వ్యాపారాలు కలిసివచ్చును. భాగస్వామ్య వ్యాపారాలలో మెలకువ అవసరము. ఉద్యోగం కన్నా వ్యాపారం లాభదాయకం. స్వతంత్ర నిర్ణయాలతో ప్రగతిని సాధిస్తారు. భూమి పేర్లతో చేసే వ్యాపారాలు లాభదాయకంగా ఉంటాయి. వృద్ధి క్షయములు గల ధనము కలిగియుందురు. 20 సం॥రాలలోపు ఆర్థిక ఇబ్బందులు ఎక్కువ. సరదాగా మాట్లాడిన మాటల వలన ఎక్కువగా నష్టపోతారు. నీటియందు పూలతోటయందు ఆసక్తి ఎక్కువ. చిన్న వయస్సులోనే వివాహం జరుగును. పిల్లలను విడిచి ఎక్కువకాలం ఉండలేరు. పిల్లల్ని అల్లరి పెడతారు. చిన్న మాటకే ఎక్కువగా నొచ్చుకుంటారు. త్వరగా మరచిపోకుండా పదేపదే తలుచుకుంటారు. పరస్త్రీలయందు మక్కువ ఎక్కువ. మంచిపేరు, ప్రతిష్టలతో ఉన్నత పదవిలో దూర దేశమున స్థిరపడును. పునర్వసు నక్షత్రమున జన్మించినవారు ఇంద్రియ నిగ్రహం, తపఃశక్తి, సౌఖ్యము, సుశీలత్వము అమాయకత్వం, అనారోగ్యము ఉండును. దాహము జాస్తి, అల్ప సంతోషము ఉండును. పుష్యమి వారు ఇంద్రియ నిగ్రహము, అందరియందు అనుకూలత, శాస్త్రార్థ జ్ఞానమును కలిగియుందురు. ధనవంతులు ధర్మాసక్తిపరులు అగుదురు.ఆశ్లేషవారు ఇతరుల పనులయందు విముఖత్వము కల్గియుందురు. సర్వభక్షకులై పాపకర్మలు చేయుదురు. చేసిన ఉపకారము మరచుదురు. ఇతరులను వంచన చేయుదురు. వీరి అదృష్ట సంఖ్య 2,3,6,9, సోమ, మంగళ, శుక్ర, ఆది వారములు కలిసిన మరింతమేలు.

కర్కాటక రాశి వారి సంవత్సర ఫలితాంశము

ఈ సంవత్సరము ఈ రాశివారికి గురువు 3,4 స్థానములలో, శని 6వ స్థానములో, రాహువు 2,1 స్థానములలో, కేతువు 8,7 స్థానములలో ఉండుట వలన

చేయువృత్తి వ్యాపారాదులలో అనుకోని సమస్యలు ఏర్పడుట, అనవసరపు మాటలు ఇవ్వడం వలన ధన నష్టము చేకూరుట, బయటి వారి సమస్యలు తలమీద వేసుకొని అనవసరపు కష్టములు కొనితెచ్చుకునుట, కుటుంబ వ్యక్తులతో బయటివ్యక్తులతో ఏది మాట్లాడినా వివాదములు ఏర్పడుట, శుభకార్యక్రమాదులకై తీవ్రముగా శ్రమించవలసి వచ్చుట, వైద్యసేవ తప్పనిసరి యగుట, నూతన వ్యాపారాదులలో తొందరపాటు నిర్ణయములతో ధననష్టములు వాటిల్లుట, వాహన పరమైన ఇబ్బందులు ఏర్పడుట, చోరభయములు ఏర్పడుట, విద్యార్థులు అధిక శ్రమచేత ఉత్తీర్ణతను పొందుట, వ్యవసాయదారులకు పంటలు లాభించినసూ ధనమునిల్వ లేకపోవుట, ఉద్యోగస్థులకు అనుకోని సమస్యలు తలెత్తుట, రాజకీయవర్గం వారికి స్వపక్షవిరోధములు, ప్రజావ్యతిరేఖత ఏర్పడుట, పదవికి గడ్డుకాలమేర్పడుట జరుగును. ఈ సంవత్సరము **ఈ రాశివారు గణపతి ఆరాధనలు, గణపతి హోమములు, వేద పండితులకు వెండిగణపతిని, అన్నదానమును చేయుట** వలన శుభములు చేకూరును.

www.granthanidhi.blogspot.in

ఏప్రియల్ : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం శారీరక శ్రమ అధికమగుట, చేయు వృత్తివ్యాపారాదులయందు, పనివారియందు అసహనము ఏర్పడుట, అధికారుల ఒత్తిడిలు అధికమగుట, ఏ పని చేయాలన్న పదింతలు కష్టపడవలసి వచ్చుట జరుగును.

మే : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం ఉహించనిరీతిలో ఖర్చులు అధికమగుట, గౌరవ మర్యాదలకు భంగము వాటిల్లుట, శత్రువుల విమర్శలు అధికమగుట, ఒప్పంద వ్యవహారములలో విభేదములు అధికమగుట, మానసిక వేదన అధికమగుట జరుగును.

జూన్ : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం వాహన ప్రయాణాదులలో ఇబ్బందులు వాటిల్లుట, చేయువృత్తి వ్యాపారాదులలో స్వల్ప అభివృద్ధి ఏర్పడుట, ఆకస్మిక ధనలాభము ఏర్పడుట, అంతకుమించిన ఖర్చులు ఉండుట, స్వల్ప విషయములకే కోపతాపములు అధికమగుట, శుభ ప్రయత్నములు ఇతరుల సహకారముతో ప్రారంభించుట జరుగును.

జూలై : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం సంకల్ప కార్యసిద్ధికై తీవ్రముగా శ్రమించుట, ఋణబాధలు అధికమగుట, ముఖ్యమైన విషయాదులలో కుటుంబవ్యక్తుల సలహాలు తీసుకొనుట, అనుకోని విషయాలలో మాటపట్టింపులు వచ్చుట, దగ్గరివారిని దూరము చేసుకొనుట, మరల పశ్చాత్తాప పడుట, మానసిక ఒత్తిడి ఏర్పడుట జరుగును.

ఆగస్టు : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం చేయు వృత్తి వ్యాపారాదులయందు స్థానచలనములు ఏర్పడుట, పొత్తుదారులతో చర్చలు వాయిదాపడుట, దూరప్రాంత వ్యక్తులను కలుసుకొనుట, విందువినోదాలలో బంధుమిత్రులతో కలసి పాల్గొనుట, కీలక అంశములు వాయిదాపడుతూ ఎట్టకేలకు పూర్తియగుట, అనుకోని మార్పులు జరుగును.

సెప్టెంబర్ : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం ఋణబాధలు అధికమగుట, ఆస్తినష్టములు వాటిల్లుట, వాహన కొనుగోళ్ళకై ఆలోచించుట, ఒంటరి జీవనము అధికమగుట, గృహమునకు దూరంగా ఉండవలసి వచ్చుట, శుభకార్యక్రమ ప్రయత్నములు సానుకూలం గా ఉండుట, సన్నిహితుల పరపతితో అభివృద్ధిని పొందుటకై యత్నించుట జరుగును.

అక్టోబర్ : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం స్త్రీమూలక ధనవ్యయములు అధికమగుట, ఎంత ఆలోచించినా ఖర్చులు తగ్గకపోవుట, తోటివారితో పోటితత్వము అధికమగుట, పోటితత్వమును తట్టుకొనుటకు విశేషప్రయత్నములు చేయవలసి వచ్చుట, ఇతరులు మీకిచ్చిన హామీలను నెరవేర్చుట, వైరాగ్యభావనలు అప్పుడప్పుడు తలెత్తుట జరుగును.

నవంబర్ : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం చిన్నవిషయాలకే కుటుంబములో కలతలు ఏర్పడుట, సంబంధంలేని విషయాదులలో తలదూర్చి వివాదాలపాలగుట, సంతానాదుల ఉన్నత అభివృద్ధికై అధికముగా ధనవ్యయము చేయవలసి వచ్చుట, శారీరక శ్రమ అధికమగుట, బంధువుల సహకారము సమయానికి అందుట జరుగును.

డిసెంబర్ : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం ప్రయాణాదులలో ఇబ్బందులు ఏర్పడుట, తొందరపాటు తనమువలన వస్తువులను చేజార్చుకొనుట, శత్రువుల నిందలు అధికమగుట, ఔషదసేవ చేయవలసి వచ్చుట, సంతానాదుల వలన గౌరవమర్యాదలు పెరుగుట, శుభ ప్రయత్నములు ప్రారంభించుట, దైవకార్యక్రమాదులలో పాల్గొనుట జరుగును.

జనవరి : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం కీలకమైన విషయాదులు వాయిదాపడుట, దైవకార్యక్రమాదులలో పాల్గొనుట, స్త్రీమూలక సహకారముల వలన ఋణ ప్రయత్నములు సఫలమగుట, సమయానికి ధనము చేతికందుట, మానసిక ఒత్తిడి మెల్లమెల్లగా తగ్గుట, సర్దుకుపోయే తత్వం అలవర్చుకోవలసి వచ్చుట, క్రయవిక్రయాలు చేయుట జరుగును.

ఫిబ్రవరి : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం చెడుకార్యకలాపాలకై సమయము వెచ్చించి ధననష్టం పొందుట, కుటుంబవ్యక్తుల సహకారముతో సానుకూలించుట, పోటీతత్వములు అధికమగుట, పోటీతత్వములను తట్టుకొనుటకు నూతన ప్రణాళికలు సిద్ధం చేసుకొనుట, నూతన ప్రయత్నములు సఫలమగుట, చేయు వృత్తివ్యాపారాదులయందు స్థానమార్పులు ఏర్పడుట జరుగును.

మార్చి : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం అహంభావాన్ని వీడి ఇతరులను గొప్పగా చేసి మాట్లాడి ధనమును అందుకొనుట, శత్రుత్వబాధలు తగ్గుముఖం పట్టుట, అనవసర ప్రయాణములతో కాలయాపన చేయుట, మిత్రుల నుండి శుభవార్తలు వినుట, నూతన వ్యాపారాదులయందు, పెట్టుబడులయందు లాభములు చేకూరుట జరుగును.

www.granthanidhi.blogspot.in

సింహ రాశి

LEO

ఆదాయం - 02
వ్యయం - 11
రాజ్యపూజ్యం - 02
అవమానం - 02

మఖ 1,2,3,4, పుబ్బ 1,2,3,4, ఉత్తర 1వ పాదాలలో జన్మించినవారు.
మా,మి,ము,మే,మో,టా,టీ,టు,టే అను అక్షరములతో ప్రారంభమగు పేర్లు గలవారు

సింహరాశి వారి లక్షణములు :

చెక్కిళ్ళు వెడల్పుగాను, కపిల వర్ణమైన నేత్రములు, కోల ముఖము, ఎముక బలము కలిగి ఉందురు. వీరికి ధైర్యం, సాహసం, పరాక్రమం స్థిరమైన బుద్ధి, దూసుకుపోయే చొరవ కలిగి, ఎంతటి సమస్యనైనా విశ్లేషించి అవగాహన చేసుకొని నిర్ణయాలు తీసుకోగల శక్తి సామర్థ్యాలు, మేధస్సు, జ్ఞాపకశక్తి, ఆకర్షణ శక్తి కలిగి ఉంటారు. టెక్నికల్ విద్యయందు అభిరుచి ఉండును. జీవితంలో ఎలాంటి క్లిష్ట పరిస్థితిలోనైనా ఎదుర్కోగలరు. రాశి చిహ్నమైన సింహానికి తగినట్లే వీరి ప్రవర్తన ఉంటుంది.నిష్కారణంగా కోపం తెచ్చుకుంటారు. క్రమశిక్షణ, ఆరోగ్యానికి, వ్యక్తిగత ప్రతిష్టకు ప్రాధాన్యత ఇస్తారు. గర్వం, ఆకలి దప్పులు ఎక్కువ. వీరు మౌన ప్రియులు. మానసిక, ఉదర, దంతముల బాధలు కలుగుచుండును. ఎదుటి వారిని మెప్పించగల వాక్చాతుర్యంతో పదిమందిని ఆకర్షించి, వారిని శాసించి, చెప్పుచేతలలో నుంచుకొని తూచా తప్పకుండా వీరి అభిప్రాయాలను ఆచరించేలా చేయగల నాయకత్వ లక్షణాలు కలిగి ఉంటారు. స్వతహాగా ఎప్పుడూ కులాసాగా, ఉల్లాసంగా, హాస్యంగా ఉండే వీరు కొన్ని సందర్భాలలో ఒక్కసారి మాటలతో ఎదుటివారిని ఆదేశించగల కాఠిన్యం ఓడించగల నేర్పు ఉంటుంది. ఇతరుల బాధ్యతలు నెత్తిన వేసుకొని బాధపడుచుందురు. జీవనోపాధి మార్గములో దెబ్బలు తినుట, ఇతరులను భయపెట్టుట, పీడించుట వీరికి అలవాటు. అధికారులతో పొత్తు కుదురదు. ఇట్టివారు సామాన్యంగా చిన్నతనం నుండి తండ్రితోగానీ, జ్యేష్ఠ పుత్రునితోగాని విరోధం పెట్టుకొని విడిపోదురు. భారీ ఎత్తున వ్యాపార సంస్థలు నిర్వహింపగలరు. స్నేహమంటే ప్రాణమిచ్చే సన్నిహితులు, స్నేహితులు ఎక్కువ. కష్టాలలో ఉన్నవారికి చేయూతనిస్తారు. త్యాగ గుణములను, కళలలోనూ, నటనలో బాగా రాణిస్తారు. ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం. ఆహార విషయంలో నియంత్రణ చూపవలెను. బంధువుల వలన పరస్త్రీల వలన నష్టం కలుగుతుంది. స్త్రీల యందు మంచి ఇష్టత ఉంటుంది. స్త్రీలు తమ తల్లిదండ్రులకు భర్తకు తెలియని విషయములు చెప్పుదురు. అబ్బాయిలు ప్రేమ విషయంలో తొందరపాటు నిర్ణయాలు చేస్తారు. ప్రేమించటంలో వీరికెవ్వరూ సాటిరారేరు. మఖా నక్షత్రంలో జన్మించిన వారికి భృత్యులు, ధనము, పరివారము ఉండును. భోగవంతులు, దేవ, పితృభక్తి గలవారు, ఉత్సాహవంతులు. పూర్వఫల్గుణి వారు ప్రియముగా మాట్లాడుదురు. దాతృత్వ గుణము, అందము, తిరుగుటయందాసక్తి ఉండును. రాజసేవ చేయుదురు. ఉత్తర ఫల్గుని (ఉత్తర) వారు సర్వజన ప్రియులు. విద్యా ప్రావీణ్యముతో ధనార్జన చేయుదురు. భోగవంతులు, సుఖవంతులు. వీరు అదృష్ట సంఖ్య 1,3,6,8,9, ఆది,మంగళ,శుక్ర, సోమ,శని వారములు కలిసి వచ్చును.

సింహ రాశి వారి సంవత్సర ఫలితాంశము

ఈ సంవత్సరము ఈ రాశివారికి గురువు 2,3 స్థానములలో, శని 5వ స్థానములో, రాహువు 1,12 స్థానములలో, కేతువు 7,6 స్థానములలో ఉండుట వలన

ఆర్థిక అభివృద్ధికై అధిక భారములను పెంచుకొనుట, ఆర్థిక అభివృద్ధి కంటే ఏదోరకముగా ఖర్చులు అధికమగుట, మానసిక, శారీరక శ్రమ అధికమగుట, ఆర్థిక పరంగా ఎలా ఉన్న గౌరవ మర్యాదలకు ఏ ఇబ్బంది లేకపోవుట, మాటకు విలువ ఉండి ఋణములు సరి అయిన సమయములో అందుట, పితృ వర్గం (బంధు వర్గం) వారితో విభేదములు ఏర్పడుట, మొండి పట్టుదలతో అనుకున్నపనులు కష్టించి సాధించుట, మిత్రుల సహకారముతో చేయు వృత్తివ్యాపారాదులలో మార్పులు వచ్చుట, కోర్టు వ్యవహారములు సఫలీకృతమగుట, అధికారుల మన్ననకై ప్రయత్నము చేయుట, నిర్మాణాది పనులు చేపట్టుట, విద్యార్థులకు ఉన్నత విద్యాయోగములేర్పడుట, ఉద్యోగ ప్రయత్నములు లాభించి అనుకూల ఉద్యోగములు కలుగుట, స్థానమార్పులు ఏర్పడుట, వ్యవసాయ దారులకు రెండుపంటలూ లాభించుట, ప్రభుత్వ సహకారము లభించుట, రాజకీయవర్గము వారికి మంచి గుర్తింపులేర్పడును. ఈ సంవత్సరము **ఈ రాశివారు సూర్యనమస్కారములు, అరుణహోమములు, ఎరుపు వస్త్రములను దానము చేయుట, మందారపుష్పములను పెంచుట** వలన శుభములు చేకూరును.

www.granthanidhi.blogspot.in

ఏప్రియల్ : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం ప్రయాణములు వాయిదా పడుట, పరుల కార్యక్రమాదులకై సమయము కేటాయించుట, మధ్యవర్తిత్వముల వలన నష్టపోవలసి వచ్చుట, వాత సంబంధమైన ఇబ్బందులు ఏర్పడుట, శుభవార్తలు వినుట జరుగును.

మే : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం మాతృవంశమునుండి ఆకస్మిక లాభములు ఏర్పడుట, పొత్తుదారులతో చర్చలు సఫలమగుట, ఆర్థికంగా అనుకూలత ఉన్ననూ ఖర్చులు అధికమగుట, విమర్శలు ఎన్ని వచ్చినను సంకల్ప కార్యసిద్ధికై యత్నించుట జరుగును.

జూన్ : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం కుటుంబంలో చిన్నచిన్నవివాదములే చిలికిచిలికి గాలివానలా పెరుగుట, సొంతవ్యక్తులే బయటివారికి తొత్తులుగా మారుట, కీర్తిభంగములేర్పడుట, శుభమూలకంగా ప్రయత్నములు సానుకూల పడుట, ఎంత దూరంగాఉన్నా వివాదములలో చిక్కుకొనుట, సామరస్యధోరణి అవలంబించుట జరుగును.

జూలై : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం నూతన లావాదేవీలు సఫలమగుట, ఋణబాధలు కొద్దిగా తగ్గుముఖం పట్టుట, ఆకస్మిక స్థానమార్పులు ఏర్పడుట, క్రయవిక్రయాదులలో స్వల్పలాభములు ఏర్పడుట, మానసిక శ్రమ, శారీరక శ్రమ అధికమగుట, ఆశించిన ఫలితములకై తీవ్ర ప్రయత్నములు సాగించుట జరుగును.

ఆగస్టు : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం కుటుంబ వ్యక్తుల మధ్య వచ్చిన మనస్పర్థలు తగ్గుముఖం పట్టుట, అధికారుల సహకారములు లభించుట, ఆశించిన ఫలితములు కొంతమేర సఫలమగుట, వ్యాపారాదులలో కల స్తబ్ధత తగ్గుముఖం పట్టుట, దీర్ఘకాలిక ఋణాదుల బెడద తొలగుట, నూతన ప్రయత్నములు సఫలమగుట జరుగును.

సెప్టెంబర్ : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం పనులను ముందుగా పూర్తి చేయాలనే పట్టుదలతో తీవ్రముగా శ్రమించుట, అధికారుల మన్ననలు పొందుట, ఆగిపోయిన నిర్మాణ పనులు తిరిగి ప్రారంభమగుట, ఇతరులను నమ్మక అన్ని పనులకు ముందుండి చూసు కొనుట, ఇతరులఏడుపు అధికంగాఉండుట, కీలక నిర్ణయములు తీసుకొనుట జరుగును.

అక్టోబర్ : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం విందువినోదాలలో పాల్గొనుట, దైవసందర్శనములు చేయుట, అపూర్వ స్థలములకు వెళ్లుట, వంశమూలక ఆస్తి పై చర్చలు వాయిదా పడుట, వాతావరణ మార్పుల వలన అనారోగ్యములు వాటిల్లుట, ఔషధసేవ తప్పనిసరియగుట, తోటివారితో పోటీతత్వం పెరుగుట, మిత్రుల కలయిక జరుగును.

నవంబర్ : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం సన్నిహితుల సహకారములు అధికంగా లభించుట, శక్తికి మించిన పనులకై నిర్ణయములు తీసుకొనుట, వ్యక్తిగత విమర్శల వలన ఇబ్బందులు వాటిల్లుట, వ్యాపారనిమిత్తమై ఋణప్రయత్నములు తప్పనిసరియగుట, నూతన వస్తువాహనాదులను కొనుగోలు చేయుట, అధికారిక హోదా పెరుగుట జరుగును.

డిసెంబర్ : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం వాహన ప్రయాణాదులలో తగుజాగ్రత్త అవసరమగుట, శారీరక రుగ్మతను తగ్గించుకొనుటకై చేయుప్రయత్నములు అప్రయత్నముగా సఫలమగుట, శుభకార్యక్రమాదులకై చర్చలు సాగించుట, చిరకాల బంధుమిత్రులను కలుసుకొనుట, స్త్రీ మూలకంగా వస్తు, ధనలాభములు ఏర్పడుట జరుగును.

జనవరి : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం కీలక అంశములు వాయిదాపడుట, తోటివర్గం వారితో ఉన్న విభేదములు మెల్లమెల్లగా తగ్గుముఖం పట్టుట, వైవాహిక ప్రయత్నములు ఆశించినంత అనుకూలత లేకపోవుట, స్థిర చరాస్తుల విషయాలలో సోదర పరంగా ఇబ్బందులేర్పడుట, ఆర్థిక అభివృద్ధి ఉన్ననూ ఖర్చులు అధికమగుట, జరుగును.

ఫిబ్రవరి : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం తెలియకుండానే చెడుకార్యక్రమాదులకు సహకారమందించుట, సొంతవారిని దూరము చేసుకుని పరులను దగ్గరకు చేసుకొనుట, రహస్య విషయములు బయటవారికి తెలిసిపోవుట, సోదరవర్గ సహకారమును గుర్తించుట, బుద్ధికిపదునుపెట్టుట, తప్పిదములను సరిదిద్దుకొనుటకు ప్రయత్నములుచేయుట జరుగును.

మార్చి : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం అనవసర ప్రయాణములను తగ్గించుకొనుటకు ప్రయత్నములు చేయుట, దుబార ఖర్చులకు ఆనకట్ట వేయుట, శుభకార్యక్రమములకు రంగం సిద్ధమగుట, వివాదములు తగ్గుముఖం పట్టుట, మానసిక ప్రశాంతతకై ప్రశాంత స్థలములకు కుటుంబ వ్యక్తులతో కలసి వెళ్లుట, ఆడంబరములకై ధనవ్యయం అధికమగుట జరుగును.

www.granthanidhi.blogspot.in

కన్య రాశి
VIRGO

ఆదాయం - 05
వ్యయం - 05
రాజ్యపూజ్యం - 05
అవమానం - 02

ఉత్తర 2,3,4, హస్త 1,2,3,4, చిత్తా 1,2, పాదాలలో జన్మించినవారు.

టో,పా,పి,పూ,షం,ణ,ఠ,పె,పో, అను అక్షరములతో ప్రారంభమగు పేర్లు గలవారు

కన్యారాశి వారి లక్షణములు :

తెల్లని శరీరకాంతి, శరీర ధారుఢ్యత, గుండ్రని ముఖము, పొడవు, పొట్టికాక మధ్యరకమైన మృదువైన స్త్రీ శరీరాకృతి కలిగి ప్రియముగా, అతి నెమ్మదిగా మాట్లాడుదురు. లజ్జగానూ, నెమ్మదిగాను, చూచుచు, నడచుదురు. దైవభక్తి కలిగియుందురు. శరీరాకృతి ఉండును. వీరికి దయాగుణం, దానగుణం ఎక్కువ. మేధా సంపన్నులు, నిజాయితీ, నమ్మకం కలుపుగోలుతనం, సానుకూల బాధ్యతాయుత ప్రవర్తన వాత్సల్యము, అభిమానము, వినయ విదేయతలు, బంధుప్రేమ వీరికి గౌరవం పొందే స్థితిలో వుంచుతాయి. నవ్వుతూ ఇతరులను నవ్వించగలరు. మాట సహాయము పొందుదురు. భార్యా బిడ్డలు, దాస దాసీ జనము, వీరిని అభిమానింతురు. జ్యోతిష్య గణిత విజ్ఞాన శాస్త్రము, నాట్యము, గానము, వాయిధ్యము, పుస్తక రచన, చిత్రలేఖనమందు నేర్పరులు. విజ్ఞానానికి సంబంధించిన రంగాలలోనూ మానసిక శ్రమతో కూడిన పరిశీలన, పరిశోధన, విశ్లేషణ వంటి వృత్తులలో స్వయం ప్రతిభ కలిగి బాగా రాణిస్తారు. ఆధ్యాత్మిక గురువులతో సన్నిహిత సంబంధాలు లభిస్తాయి. తల్లియందు ఎక్కువ అనురాగం కలిగియుందురు. మనస్సులోని గుట్టును రహస్యంగా ఉంచుకుంటారు. 24 సం॥రాల లోపుగాని 34 సం॥రాల తర్వాతగానీ వివాహం జరుగును. ఎక్కువకాలం ఇల్లు వదిలి, ఊరు వదిలి ఉండలేరు. గాఢమైన పరస్పరాపేక్ష యుండును. ఉత్తరోత్తర దాంపత్య జీవితం చక్కని అనురాగంతో కూడియుండును. సామాన్యంగా భార్య తరపు వారు మీయందు ధూర్తులై ఉందురు. వీరు పట్టినది బంగారమగును. జనసమూహమున్నచో బిడియము, పెద్ద వారిని స్వయముగా కలుసు కొనుటకు సిగ్గు, సంకోచము కలుగును. సహాయము అపరిచిత వ్యక్తుల నుండి లభించుచుండును.అవకాశములు ఇసుక నుండి నూనె తీసినట్లు వచ్చుచుండును. భాగస్వామ్య వ్యాపారం లాభసాటిగా ఉంటుంది. వీరికి పేకాట, లాటరీలు లాభించును. పెద్దలు ఇచ్చిన ఆస్తులు అన్యాక్రాంతమయ్యే అవకాశం ఎక్కువ. స్త్రీలకు అనకువ మంచితనం గృహ కార్యకలాపములలో కూడా చక్కగా పాల్గొని ఇల్లు తీర్చుకొనగల దక్షత ఉండును. ప్రణయ వివాహము జరుగు అవకాశమున్నది. ఉత్తర ఫల్గుణి నక్షత్రములో జన్మించిన వారు సర్వజన ప్రియులు, విద్య వలన ధనార్జన చేయువారు భోగవంతులు, సుఖవంతులు. హస్తవారు ఉత్సాహవంతులు, ప్రతిభ కలవారు, మధుపానాసక్తి కలవారు, దయతక్కువ. చిత్త వారు చిత్ర వస్త్రములను చిత్రమాలికలను ధరింతురు. మంచి నేత్రములు, అవయవ సౌష్టవము కలిగియుందురు. వీరి అదృష్ట సంఖ్య 1,3,5,6,7,9, ఆది, మంగళ, గురు, శుక్ర వారములు కలిసిన మరింత మేలు.

కన్య రాశి వారి సంవత్సర ఫలితాంశము

ఈ సంవత్సరము ఈ రాశివారికి గురువు 1,2 స్థానములలో, శని 4వ స్థానములో, రాహువు 12,11 స్థానములలో, కేతువు 6,5 స్థానములలో ఉండుట వలన

సంవత్సరమంతయూ మిశ్రమ ఫలితములు కలుగుట, ప్రముఖ వ్యక్తుల పరిచయముల వలన శుభములు చేకూరుట, తీర్థయాత్రా సందర్శనములు చేయుట, ఋణ నివృత్తికై చేయు ప్రయత్నములు లాభించుట, వైద్య సేవ తప్పనిసరియగుట, ఏదోరకముగా ఆదాయమును మించి ఖర్చులు అధికమగుట, సన్నిహితుల సహకారముతో నూతన ప్రయత్నములు లాభించుట, అకాల భోజన, నిద్రలేమితనం వలన ఆరోగ్య భంగములేర్పడుట, వ్యాపారస్తులు విలువైన వస్తువులను పోగొట్టుకొనుట, చోర భయములు, కళాకారులకు ఆశించినంత గుర్తింపులు రాకపోవుట, నిర్మాణ పనులకై ధనవ్యయమధికమగుట, వ్యాపారలావాదేవీలు లాభించుట, విద్యార్థులకు విశేషమైన అభివృద్ధి ఏర్పడుట, విదేశ ప్రయాణములు లాభించుట, దూరప్రాంత ప్రయాణములు సఫలమగుట, ఉద్యోగస్థులకు తాత్కాలికంగా ఇబ్బందులు ఉన్ననూ అనుకూలత ఏర్పడుట, వ్యవసాయదారులకు పంటలు లాభించుట, రాజకీయ వర్గం వారికి యోగించుట జరుగును. ఈ సంవత్సరము **ఈ రాశివారు సుబ్రహ్మణ్య ఆరాధనలు, నవనాగ హవనములు, పిల్లలకు తీపి పదార్థములు, గింజలు లేని ఫలములు దానము చేయుట** వలన శుభములు చేకూరును.

www.granthanidhi.blogspot.in

ఏప్రియల్ : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం చేయువృత్తి వ్యాపారాదులయందు అభివృద్ధి, శుభకార్యక్రమ ప్రయత్నములు సఫలమగుట, వస్తు వాహనాదులను కొనుగోలు చేయుట, ఆకస్మికముగా దూర ప్రయాణాదులు చేయవలసి వచ్చుట, పురస్కారములు లభించుట జరుగును.

మే : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం పొత్తువ్యాపారాదులు వృద్ధిచెందుట, శారీరక శ్రమ అధికమగుట, విందువినోదాలలో పాల్గొనుట, ప్రముఖ వ్యక్తులను కలుసుకొనుట, సోదర వర్గం నుండి వ్యతిరేఖతలు ఏర్పడుట, అధికారుల ఒత్తిడి అధికమగుట జరుగును.

జూన్ : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం ఋణబాధలు తగ్గుముఖం పట్టుట, ఆర్థిక పరంగా అనుకూలత ఏర్పడుట, గొంతు సంబంధమైన ఇబ్బందులు ఏర్పడుట, సంతానాదుల వలన ఆనందమైన జీవనము కలుగుట, ఆకస్మిక ప్రయాణములు చేయవలసి వచ్చుట, పోయిన వస్తువులు లభించుట, క్రయవిక్రయాలలో లాభములేర్పడుట జరుగును.

జూలై : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం పొత్తువ్యాపారములు లాభించుట, ఆదాయపరంగా అనుకూలత ఉన్ననూ అధిక ఖర్చులు ఏర్పడుట, ఋణప్రయత్నములు తప్పనిసరియగుట, స్థానచలనములు ఏర్పడుట, అంతఃశత్రుకలహములు అధికమగుట, నూతన ప్రయత్నములు లాభించుట, సంఘంలో ఈర్ష్యాసూయలు అధికమగుట జరుగును.

ఆగస్టు : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం శుభకార్యక్రమ ప్రయత్నములు సాగించుట, అధికారుల నుండి మన్ననలు పొందుట, మాటకు విలువ పెరుగుట, ఆభరణాదులను కొనుగోలు చేయుట, ప్రభుత్వ కార్యక్రమాదులలో పాల్గొనుట, వృత్తివ్యాపారాదులలో లాభములు చేకూరుట, శుభమూలక ధనవ్యయము అధికమగుట జరుగును.

సెప్టెంబర్ : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం సహోద్యోగుల నుండి ఇబ్బందులు అధికమగుట, నరఘోష అధికమగుట, దైవకార్యక్రమాదులలో పాల్గొనుట, స్థిరాస్తుల విషయాదులలో ఇబ్బందులు తలెత్తుట, ప్రముఖులను కలుసుకొనుట, గౌరవ మర్యాదలకై అధిక శ్రమచేయవలసి వచ్చుట, నిద్రలేమితనము, అకాలభోజనములు జరుగును.

అక్టోబర్ : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం చేయువృత్తి వ్యాపారాదులలో మిత్రుల సహకారము లభించుట, ఆదాయపరంగా అనుకూలత ఉన్ననూ ఋణములు చేయవలసి వచ్చుట, ఉద్యోగాదులలో మార్పులు వచ్చుట, వైద్య సేవ చేయవలసివచ్చుట, దూర ప్రాంతములనుండి శుభవార్తలు వినుట, వివాదములు తగ్గుట జరుగును.

నవంబర్ : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం శుభకార్యక్రమాదులలో ముఖ్యవ్యక్తులుగా ఉండుట, ప్రయాణాదుల వలన ఇబ్బందులు పడుట, అకారణ కలహములు ఏర్పడి మరలా తగ్గుముఖం పట్టుట, దేవాలయాదులకు, విహార స్థలములకు వెళ్లుట, వాహన పరంగా ఒడిదుడుకులు ఏర్పడుట, ఉద్యోగాభివృద్ధికై చేయు ప్రయత్నములు సఫలమగుట జరుగును.

డిసెంబర్ : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం కుటుంబ భాగస్వామి తో విభేదములు ఏర్పడుట, సఖ్యతను పెంచుకొనుటకు ప్రయత్నములు చేయుట, ఇంటి కంటే బయట విషయములకు సమయము కేటాయించుట, శారీరక ఒత్తిడి అధికమగుట, చాలాకాలంగా ఇబ్బంది పెడుతున్న సమస్యలు మెల్లమెల్లగా తగ్గుముఖం పట్టుట జరుగును.

జనవరి : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం ఆర్థిక అభివృద్ధికై నూతన ప్రయత్నములు చేయుట, ఎంత కష్టించినా ధనము నిల్వలేకపోవుట, ఖర్చులు అధికమగుట, దుబారా ఖర్చులను తగ్గించుటకై విశ్వ ప్రయత్నములు చేయుట, మానసిక ఆందోళన అధికమగుట, అధికారుల సహకారముతో మిత్రుల సహకారముతో పనులు సానుకూలమగుట జరుగును.

ఫిబ్రవరి : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం బాగా నమ్మిన వారి వలన మోసపోవలసి వచ్చుట, ఇంటి వారికంటే బయటవారినే అధికంగా నమ్ముట, పొత్తుదారులతో మాటపట్టింపులు తగ్గించుకునేందుకు అనవసరంగా తప్పులను నెత్తిమీద వేసుకోవలసి వచ్చుట, సానుకూల పరిస్థితులు ఒకవైపు ప్రతికూలములు మరోవైపు ఉండుట జరుగును.

మార్చి : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం చేయు వ్యాపారాదులు అభివృద్ధిపథములో వెళ్లుట, ప్రయాణ బడలికలు అధికమగుట, నూతన ప్రయత్నములు ఇబ్బంది పెట్టినా లాభించుట, తొందరపాటు నిర్ణయముల వలన ఇబ్బందులు రాకుండా జాగ్రత్త పడుట, ఆర్థిక అభివృద్ధి ఏర్పడుట, బంధుమిత్రులను కలుసుకొనుట జరుగును.

www.granthanidhi.blogspot.in

తులా రాశి

LIBRA

ఆదాయం - 02	
వ్యయం - 08	
రాజ్యపూజ్యం - 01	
అవమానం - 05	

చిత్తా 3,4, స్వాతి 1,2,3,4, విశాఖ 1,2,3 పాదాలలో జన్మించినవారు.

రా,రి,రూ,రే,రో,త,తీ,తూ,తే అను అక్షరములతో ప్రారంభమగు పేర్లు గలవారు

తులారాశి వారి లక్షణములు :

వీరు మేధావంతులు, శుచిమంతులు, ధనవంతులు, క్రయ విక్రయమునందు నేర్పరులు, తిరుగుటయందు ఆసక్తిపరులు. వీరికి రెండుపేర్లుండును. స్నేహపాత్రులు, జాలి, దయ, మానవత్వం, ప్రేమ, మంచితనం లాంటి భావాలు ఎక్కువ. దేవతలను, బ్రాహ్మణులను, సాధువులను పూజింతురు. సినీ రంగమునందు, అధ్యాపకులుగానూ, వైద్య వృత్తియందున ప్రఖ్యాతిగాంతురు. ఉపకారము చేసిననూ బంధువులు వీరిని పరాభవింతురు. మానసికంగాను, శారీరకంగానూ చురుకుగా ఉంటారు. నలుగురితో కలిసిపోయే తత్వము వలన ఎదుటివారు వీరిని అపార్థం చేసుకుంటారు. ఒకరి ముందు తలవంచి బ్రతకటం అంటే ఇష్టపడరు. ఎదుటి వారి స్వార్థపూరిత ఆలోచనలను హర్షించలేరు. తల్లిదండ్రులు, మిత్రులు వీరిని అర్థం చేసుకోలేరు. భాగస్వామ్య వ్యాపారం అన్ని వేళలా కలిసిరాదు. సమాజంలో ఉన్నత స్థానానికి ఎదగగలరు. వీరిని మెప్పించటం, వీరిచేత శభాష్ అనిపించుకోవడం తేలికకాదు. ఆకర్షణ,అందం, హుందాతనం వీరి సొంతం. ఆర్థిక క్రమశిక్షణ బాగా పాటిస్తారు. యవ్వనంలో అదృష్టం కలిసివస్తుంది. స్థిరాస్థి వృద్ధి విలువ పెరుగుతుంది. తరతరాలకు ఆదర్శంగా నిలుస్తారు. చంద్రగ్రహణ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. కుటుంబంలో అనైక్యత చికాకు కలిగిస్తుంది. భార్య మనసుకు అసంతృప్తి కలగకుండా ప్రవర్తింతురు. స్త్రీలకు గృహనిర్వాహణా దక్షత, అనేక లలితకళా నైపుణ్యం, చక్కని వస్తువులను సేకరించి భద్రపరచి వినియోగించుట, శుచి శుభ్రత హెచ్చు.పువ్వుల వంటి దుస్తులు, చక్కగా అమర్చిన తల్పము, తీర్చిన ఇల్లు, రుచ్యములైన వివిధ భక్ష్య భోజ్యములు ఇష్టము. లలిత కళలలో చక్కని అభిరుచి, నైపుణ్యముండును. భర్తకును బిడ్డలకు సుఖము చేకూర్చుట, మంచి పోషణ రక్షణ దక్షతయుండును. పాక విద్యలో ప్రత్యేక ప్రావీణ్యముండును. వీరి పెంపకమున పిల్లలు విద్యా, వివేక, వినయవంతులగుదురు. వివాహ సంబంధములు కుదుర్చుట, పెండ్లి పనులు సానుకూలముగా చేయుట యందు వీరికి నైపుణ్యము, అభిలాష హెచ్చు. గుండ్రటి ముఖము తీరైన ముక్కు పొడవైన, ధృడమైన, అందమైన శరీరాకృతి కలిగియుందురు. చిత్తా నక్షత్రమున జన్మించిన వారు చిత్ర వస్త్రములు చిత్రమైన మాలలను ధరింతురు. మంచి నేత్రములు అవయవ సౌష్టవము కలిగియుందురు.స్వాతి వారు వినయము కలవారు. జితేంద్రియములు, వ్యాపార కుశలురు, దయగలవారు, ప్రియముగమాట్లాడుదురు. ధర్మమునందాసక్తికలిగి ఉందురు. విశాఖవారు ఈర్ష్య గలవారు, లోభత్వముండును. ప్రకాశవంతులు మాట్లడుటలోను ధనార్జనలోను సమర్థులు. విరోధ స్వభావము కలిగియుందురు. పడమట, దక్షిణ దిక్కులు కలసివస్తాయి. వీరి అదృష్ట సంఖ్య 1,3,4,6,9, మంగళ, బుధ, శుక్రవారములు కలిసి వచ్చును.

తుల రాశి వారి సంవత్సర ఫలితాంశము

ఈ సంవత్సరము ఈ రాశివారికి గురువు 12,1 స్థానములలో, శని 3వ స్థానములో, రాహువు 11,10 స్థానములలో, కేతువు 5,4 స్థానములలో ఉండుట వలన

చేయు వృత్తి వ్యాపారాదులలో ఇబ్బందులేర్పడుట, సోదర, బంధు సహకారం వలన అనుకూలత ఏర్పడుట, నమ్మక ద్రోహములు అధికమగుట, నిర్మాణాది వ్యవహారములలో లేనిపోని చికాకులు ఏర్పడుట, ఇతరుల సహకారముచేత చాలాకాలముగా ఆగిన పనులు పూర్తియగుట, వాహన పరమైన ఇబ్బందులు వాటిల్లుట, పుణ్యకార్యక్రమాలలో పాల్గొనుట, ఆకస్మిక ప్రయాణములు, నూతనవ్యాపారాదులలో ఇతరుల సహకారం వలన అనుకూలత ఏర్పడుట,రిటైల్ వ్యాపారస్థులకు అనుకూలత ఏర్పడుట, వ్యాపారలావాదేవీలు అనుకూలించుట, విద్యార్థులకు ప్రభుత్వ గుర్తింపులు వచ్చుట, ఉద్యోగస్థులకుధనవ్యయముచేత అనుకూలత ఏర్పడుట, ఆశించిన ఫలితములు ఆలస్యముగా వచ్చుట, వ్యవసాయ దారులకు రెండు పంటలూ లాభించినా చేతిలో ధనము నిల్వ లేకపోవుట, పాత బకాయిలకే సరిపోవుట, రాజకీయ వర్గం వారికి అధికార రక్షణకై ధనవ్యయము చేయుట జరుగును. ఈ సంవత్సరము **ఈ రాశివారు గోసేవ చేయుట, రుద్రహవనములు, సహస్రలింగార్చనలు, దుంపకూరలను దానము చేయుట** వలన శుభములు చేకూరును.

www.granthanidhi.blogspot.in

ఏప్రియల్ : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం క్రయవిక్రయాదుల వలన లాభములు ఏర్పడుట, చాలాకాలంగా ఇబ్బందిపడుతున్న సమస్యలు తగ్గుముఖం పట్టుట, ప్రయాణాదులలో విలువైన వస్తువులను కోల్పోవుట, శుభమూలక ధనవ్యయము అధికమగుట జరుగును.

మే : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం దైవీక ప్రాంతములను సందర్శించుట, మధ్యవర్తిత్వముల వలన మాటలు పడవలసివచ్చుట, నూతన పెట్టుబడుల వలన లాభములు ఏర్పడుట, శ్రమాధిక్యము, పనుల విషయమై అసహనము చెందుట జరుగును.

జూన్ : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం గౌరవ మర్యాదలు పెంపొందుట, సన్నిహితుల నుండి శుభవార్తలు వినుట, అంతఃశత్రువులు అధికమగుట, దుబారా ఖర్చులు పెరుగుట, ధనార్జనకై విశేష ప్రయత్నములు చేయుట, ప్రభుత్వ అంశములలో ముఖ్యమైన పాత్ర వహించుట, ఇతరుల సహకారముతో శుభప్రయత్నములు లాభించుట జరుగును.

జూలై : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం పాతమిత్రులను కలుసుకొనుట, ఋణ బాధలను తగ్గించుకొనుటకు చేయు ప్రయత్నములు సఫలమగుట, చేయు వృత్తి వ్యాపారాదులయందు మార్పులు ఏర్పడుట, ముఖ్యమైన విషయములకై కుటుంబ వ్యక్తులతో సంప్రదింపులు చేయుట, కుటుంబ సభ్యత ఆకస్మిక ధన లాభములు జరుగును.

ఆగస్టు : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం ఆరోగ్యపరమైన ఇబ్బందులను తొలగించుకొనుటకు వైద్యుల సలహా తీసుకొనుట, పొత్తు వ్యాపారములు ప్రారంభము చేయుట, ఆర్థికపరంగా అనుకూలత ఉన్ననూ ఏదోరకంగా ఖర్చులు అధికమగుట, శ్రమ అధికమగుట, తోటివారి ఈర్ష్యాసుయల వలన ఇబ్బందులు పడుట జరుగును.

సెప్టెంబర్ : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం మానసిక శ్రమ అధికమగుట, గృహోపకరణాదులకై ధనవ్యయము చేయవలసి వచ్చుట, నిర్మాణాది పనులలో ఆటంకములు ఏర్పడుట, గౌరవ పురస్కారములు లభించుట, సోదర విభేదములు తగ్గుముఖం పట్టుట, ప్రముఖ వ్యక్తులతో పరిచయములు ఏర్పడుట, అధికారుల మన్ననలు పొందుట జరుగును.

అక్టోబర్ : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం చేయువృత్తి వ్యాపారాదులలో సానుకూల ఫలితములు ఏర్పడుట, పొత్తుదారులతో అభిప్రాయ భేదములు తొలగుట, నూతన వస్తు వాహనాదులను కొనుగోలు చేయుట, అధికపనుల వలన కోపోద్రిక్తములు అధికముగుట, దైవసందర్శనములు చేయుట, గుర్తింపుకై చేయు ప్రయత్నములు సఫలమగుట జరుగును.

నవంబర్ : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం ఏదిమాట్లాడిననూ ఇతరులకు వ్యతిరేఖము గా అర్థమగుట, ముఖ్యమైన పనులు నెమ్మదిగా జరుగుట, వైవాహిక శుభ ప్రయత్నములు సఫలమగుట, దూరప్రాంత ప్రయాణములు చేయవలసి వచ్చుట, తొందరపాటు నిర్ణయముల వలన మానసిక ప్రశాంతత కోల్పోవుట, ఆరోగ్య భంగములు ఏర్పడుట జరుగును.

డిసెంబర్ : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం మాటను అదుపులో పెట్టుకోలేకపోవుట, తద్వార పశ్చాత్తాప పడుట, ప్రముఖ వ్యక్తులతో కలసి ప్రయాణములు చేయుట, ఋణబాధలు తొలగి సానుకూలత ఏర్పడుట, అన్నీ తానై అన్నవిధంగా పనులు చేయవలసి వచ్చుట, పనివారిపై అసహనము పొందుట, ఆకస్మిక ప్రయాణములు చేయవలసివచ్చుట జరుగును.

జనవరి : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం ఆర్థిక అభివృద్ధికై పాతమిత్రుల సహకారము తీసుకొనుట, అధికారుల సహకారములు అప్రయత్నంగా లభించుట, ఎముక, చర్మ సంబంధమైన ఇబ్బందులు వచ్చుట, వైద్యసేవ తప్పనిసరియగుట, మధ్యవర్తిత్వ పనుల యందు ఆశించిన ఫలితములు రాకపోవుట, అనవసరంగా మాటలు పడుట జరుగును.

ఫిబ్రవరి : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం నూతన మిత్రులతో పరిచయములు ఏర్పడుట, బంధుమిత్రులతో కలుసుకొని విందువినోదాలలో పాల్గొనుట, శుభమూలక ఆభరణాదుల నిమిత్తమై అధిక ధనవ్యయమగుట, శారీరక మానసిక శ్రమ అధికమగుట, ఉద్యోగాదులయందు అభివృద్ధి ఏర్పడుట, ప్రయాణములు వాయిదా పడుట జరుగును.

మార్చి : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం దూరప్రాంత ప్రయాణముల వలన శ్రమ అధికమగుట, కుటుంబ వ్యక్తులను సంతోష పరుచుటకై అధికంగా ధనవ్యయము చేయవలసి వచ్చుట, కుటుంబ వ్యక్తుల సహకారముల వలన అన్ని శ్రమలను మరచిపోయి ఆనందమయ జీవనము గడుపుట, నూతన వ్యాపారాదుల అభివృద్ధికై ఆలోచించుట జరుగును.

www.granthanidhi.blogspot.in

వృశ్చిక రాశి

SCORPIO

ఆదాయం - 08	
వ్యయం - 14	
రాజ్యపూజ్యం - 04	
అవమానం - 05	

విశాఖ 4, అనురాధ 1,2,3,4, జ్యేష్ఠ 1,2,3,4 పాదాలలో జన్మించినవారు.

తో, నా, నీ, ను, నే, నో, యా, యి, యు, అను అక్షరములతో ప్రారంభమగు పేర్లు గలవారు

వృశ్చికరాశి వారి లక్షణములు :

వీరికి మంచి కలుపుగోలుతనం, దయ, ప్రేమాభిమానాలు, నిజాయితీ, ధైర్యము, నేర్పరితనం, ఓర్పు ఎక్కువ. మానసిక శక్తిని మానవాతీత శక్తులపై కేంద్రీకరించి మంచి ప్రగతిని సాధిస్తారు. బలమైన శరీర ధారుఢ్యము, విశాల నేత్రములు, పక్ష స్థలము, వర్తులమైన పిక్కలు, తొడలు, మోకాళ్ళు కలిగియుందురు. రాజవంశములచే పూజింపబడుదురు. పింగళ వర్ణముతో విషయ స్వభావముతో నుందురు. మత్స్యరేఖ, ఆయుష్య రేఖ, పక్షి రేఖలు కలిగియుందురు. తల్లిదండ్రుల, గురువుల యెడల గౌరవం కలిగి ఉంటారు. తల్లిదండ్రులు వీరిలోని భయము, రహస్య గోపనములను గుర్తించి, మంచి వారితోగాని, హోదాగల వారితో గాని నిమగ్నులను చేసిన చక్కని ధైర్యం, స్వతంత్ర ప్రవృత్తి, విద్యాబుద్ధులు అలవడి చాలా గొప్పవారగుదురు. నిత్య నూతన ఆలోచనలతో ఏ రంగంలోనైనా రాణిస్తారు. ఆటలయందు నాటకములందు, శస్త్ర విద్యయందు అభిరుచి ఎక్కువ. రహస్య విషయములు బయట పెట్టరు. భూమి, వాహన, యంత్ర సంబంధిత వ్యవహారాలు కలిసివస్తాయి. గర్వమెక్కువ, నిశ్చితాభిప్రాయములను నిర్మొహమాటముగా వెల్లడిస్తారు. డాక్టర్స్‌గా, సర్జన్స్‌గా ఉన్నవారు మంచి హస్త వాసి కలిగి రాణిస్తారు. మంచి వాక్ చాతుర్యంతో ఎదుటివారిని ఆకర్షిస్తారు. కోపం ఎక్కువ గట్టిగా మాట్లాడుదురు. కక్ష సాధించే పట్టుదల ఉండును. మితిమీరిన అలవాట్లు ఉంటాయి. కష్టం, కన్నీళ్ళు ఆవేదన వ్యక్తం చేసి కొంతమంది వీరిని మోసగిస్తారు. ఇతరులను హేళన చేయు స్వభావముండును. సలహాలు ఇవ్వటంలో నేర్పరులు. సమస్యా పరిష్కారమునకు ఏ పనినైనను, సమర్థవంతముగా చేస్తారు. ఇద్దరు విభిన్న వ్యక్తుల వంటి ప్రవర్తనమును వీరు వేర్వేరు రంగాలలో జీవితాంతము నిర్వహింపగలరు. భూ వసతి కల్గియుందురు. స్త్రీలతో బంధువులతో వైరం, పరోక్ష శత్రుత్వం కలిసిరావు,స్త్రీలు – శిశు పోషణ, గృహ నిర్వహణ నైపుణ్యం, సామర్థ్యము కలిగి ఉందురు. భర్తలకన్నా భార్యలు చాలా మంచివారు, భర్తయందు, పిల్లలయందు ప్రేమాభిమానాలు, పోషణ నిర్వహణ సామర్థ్యము కల్గియుందురు. ప్రేమలో మోసం చేయగల సాహసులు, బహు తత్వముండును. విశాఖ నక్షత్రంలో జన్మించినవారు. ఈర్ష్యా, లోభత్వము కలవారు, ప్రకాశవంతులు, ధనార్జన యందు నిపుణులు, కలహప్రియులు, అనురాధవారు, సమర్థులు విదేశ నివాసమందు ప్రీతి గలవారు.ఆకలిని ఓర్చుకొనలేరు. తిరుగుటయందాసక్తి కలిగియుందురు. జ్యేష్టవారు స్వల్ప మిత్రులు కలిగి సంతోష స్వభావం, ధర్మ కార్యాచరణయందాసక్తి అతి కోపము కలిగియుందురు. వీరి అదృష్ట సంఖ్య 1,2,4,6,8,9, బుధ, గురు, శుక్ర, శని వారములు కలసిన మరింత మేలు.

వృశ్చిక రాశి వారి సంవత్సర ఫలితాంశము

ఈ సంవత్సరము ఈ రాశివారికి గురువు 11,12 స్థానములలో, శని 2వ స్థానములో, రాహువు 10,9 స్థానములలో, కేతువు 4,3 స్థానములలో ఉండుట వలన

చేయు ప్రతి పని యందు ఏదోరకమైన ఆటంకములు ఏర్పడుట, ప్రతి పనియందు ఒక్కరే అను విధానమున శ్రమచేయవలసి వచ్చుట, ఋణబాధలు అధికమగుట, కుటుంబమున అభిప్రాయభేదములు అధికమగుట, తెలిసికూడా చెడుపనులకు సహకరించుట, తద్వారా కీర్తిభంగములు కలుగుట, అతిశ్రమచేత వైవాహిక ప్రయత్నములు సానుకూలించుట, సంబంధములేని పనులకై సమయమును కేటాయించుట, శారీరక శ్రమ అధికమగుట, ఇతరులకై ఋణముచేసి మరీ ధనవ్యయంచేయుట, కట్టవలసిన బకాయిలు సరి అయిన సమయంలో కట్టలేకపోవుట, విద్యార్థులకు అధిక శ్రమచేత ఉత్తీర్ణులగుట, వ్యవసాయదారులకు రెండవ పంటలాభించుట, ఉద్యోగస్థులు అధికార వర్గం వారితో విభేదములు ఏర్పడుట, రాజకీయవర్గం వారికి స్వపక్ష విరోధములు, అవమానములేర్పడుట జరుగును. ఈ సంవత్సరము **ఈ రాశివారు దుర్గాఆరాధనలు, శ్రీచక్ర నవావరణార్చనలు, పప్పుదినుసులు, భోజన సామాగ్రి దానం చేయుట** వలన శుభములు చేకూరును.

www.granthanidhi.blogspot.in

ఏప్రియల్ : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం మానసిక ఆందోళనలు అధికమగుట, ఆర్థిక ఇబ్బందులు ఏర్పడుట, ఆర్థిక అభివృద్ధికై చేయు లాటరీ విధానాలలో నష్టపోవుట, శత్రుత్వ బాధలు అధికమగుట, మిత్రుల ద్వార స్వల్ప లాభములను పొందుట జరుగును.

మే : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం శుభకార్యక్రమాదులలో పాల్గొనుట ద్వార మానసిక ప్రశాంతత పొందుట, ఋణములకై తీవ్ర ప్రయత్నములు చేయవలసి వచ్చుట, మిత్రులు కూడా శత్రువులుగా మారుట, ఎవరిని నమ్మలేని పరిస్థితి ఏర్పడుట జరుగును.

జూన్ : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం సానుకూల ఫలితములకై పొత్తుదారుల దగ్గర తలవంచుకోవలసిన పరిస్థితి వచ్చుట, అనవసరపు మాటల వలన ఇబ్బందులు పడుట, ప్రముఖుల సహకారములతో సమస్యలు మెల్లమెల్లగా తగ్గుట, సన్నిహితుల వలన చేయు పనులయందు లాభములు చేకూరుట, మానసిక ప్రశాంతత ఏర్పడుట జరుగును.

జూలై : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం పని ఒత్తిడి అధికమగుట, ముఖ్యమైన కార్యక్రమాదులలో పాల్గొనుట, సమయానికి ధనము చేతికందుట, వృత్తివ్యాపార అభివృద్ధికై చేయు ప్రయత్నములు సఫలమగుట, వైవాహిక శుభ ప్రయత్నములు ఒక కొలిక్కివచ్చుట, ఆడంబరముగా కనిపించుటకు ప్రయత్నములు చేయుట, నూతన మార్పులేర్పడుట జరుగును.

ఆగస్టు : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం సంఘంలో గౌరవమర్యాదలు పెరుగుటకు తీవ్ర ప్రయత్నములు చేయుట, ప్రతివారిని కలుపుకొని వెళ్ళడానికి అహాన్ని విడిచిపెట్ట వలసివచ్చుట, నిర్మాణాదిపనులకై ఆలోచన చేయుట, జల విహార ప్రాంతములకు వెళ్లుట, ముఖ్యమైన నిర్ణయములు వాయిదాపడుట, మానసిక ఒత్తిడి అధికమగుట జరుగును.

సెప్టెంబర్ : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం అధికారుల ఒత్తిడిని తగ్గించుకొనుటకు పనులను ముందుగానే పూర్తి చేయుట, వారి మన్ననలను పొందుట, సొంత విషయములకై సమయము కేటాయించక పోవుట, తద్వార కుటుంబ వ్యక్తులతో స్వల్ప మనస్పర్ధలు వచ్చుట, మరల తగ్గుముఖం పట్టుట, ప్రముఖుల దగ్గర తగిన గుర్తింపు వచ్చుట జరుగును.

అక్టోబర్ : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం నిర్మాణాది పనులు ప్రారంభము చేయుట, తెలియకుండానే చెడు కార్యక్రమములకు సహకారమందించుట, మరల పశ్చాత్తాప పడుట, సమయస్ఫూర్తితో నిర్ణయములు తీసుకొనుట, ఆరోగ్యపరమైన ఇబ్బందులు ఏర్పడుట, నూతన విషయములను తెలుసుకొనుటకై ప్రయాణములు చేయవలసి వచ్చుట జరుగును.

నవంబర్ : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం పనివారి వలన ఇబ్బందులు ఏర్పడుట, కొత్తవారితో పరిచయములు ఏర్పడుట, ఋణ సంబంధమైన విషయములు సానుకూల పడుట, బంధుమిత్రులను కలుసుకొనుట, విందువినోదాలలో పాల్గొనుట, నూతన వస్తు వాహనాదులను కొనుగోలు చేయుట, స్థిరాస్తి చర్చలు వాయిదాపడుట జరుగును.

డిసెంబర్ : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం కుటుంబ వ్యక్తుల వలన ధనవ్యయము అధికమగుట, స్థానచలనములు ఏర్పడుట, దూరప్రాంత ప్రయాణములు కలసివచ్చుట, క్రయవిక్రయాదులలో లాభములేర్పడుట, శుభప్రయత్నములు అనుకూలించుట, సొంతవారికై సమయము వెచ్చించుట, సంతానాదుల అభివృద్ధికై ఆలోచించుట జరుగును.

జనవరి : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం చేయువృత్తి వ్యాపారాదుల యందు సానుకూల వాతవరణములు ఏర్పడుట, ఆదాయ వనరులను అభివృద్ధి చేసుకొనుటకు, ప్రయత్నములను సాగించుట, కొనుగోలు వ్యవహారములలో ఇబ్బందులు వాటిల్లుట, భూవివాదములు తగ్గుముఖం పట్టుట, మనస్పర్ధలు తొలగిపోవుట జరుగును.

ఫిబ్రవరి : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం చేయని తప్పిదములకు మాటలు పడవలసివచ్చుట, శుభ కార్యక్రమ ప్రయత్నములు వాయిదా పడుట, పితృవర్గం నుండి చెడువార్తలు వినవలసివచ్చుట, వాహనపరమైన ఒడిదుడుకులు ఏర్పడుట, న్యాయ వ్యవస్థకు అపరాద రుసుము చెల్లించవలసివచ్చుట, శారీరక శ్రమ అధికమగుట జరుగును.

మార్చి : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం వృత్తి వ్యాపరాదులలో అనవసరపు వ్యక్తుల జోక్యము వలన ఇబ్బందులు వాటిల్లుట, అతివిశ్వాసము వలన మాటలు పడవలసి వచ్చుట, దగ్గరివారి వలన మోసపోవలసి వచ్చుట, అకాల భోజనములు, నిద్రలేమి తనము వలన వైద్యసేవ తప్పనిసరి అగుట, ధీర్ఘకాలిక సమస్యల నివారణకై ప్రయత్నించుట జరుగును.

www.granthanidhi.blogspot.in



ధనస్సు రాశి

SAGITTARIUS

ఆదాయం - 11
వ్యయం - 05
రాజ్యపూజ్యం - 07
అవమానం - 05

మూల 1,2,3,4, పూ॥షా॥ 1,2,3,4, ఉ॥షా॥ 1వ పాదాలలో జన్మించినవారు.
యె,యో,బా,బి,బు,ధా,భా,ధా,బే అను అక్షరములతో ప్రారంభమగు పేర్లు గలవారు

ధనుస్సురాశి వారి లక్షణములు :

వీరు ఏకాగ్రత, పట్టుదల, అభిమానము, కార్యసాధన, దీక్ష, త్యాగ, ధర్మ గుణములను కలిగి ఉంటారు. ప్రతిభావంతులై ప్రతి విషయాన్ని అర్థం చేసుకొని బాగా మాట్లాడగలరు. విద్యాభిమానులు, తీర్థయాత్రలు, సంగీత, సాహిత్యములందు మతపరమైన విషయములందు ఆసక్తి చూపిస్తారు. లౌక్యులు, లెక్కలు వేయువారు, ప్రజలతో సంబంద బాంధవ్యములు కలిగి లిపి, పుస్తక లేఖన, విజ్ఞానములు, వ్యాయామములు, తాలింఖానా, సర్కసు మున్నగు వినోద విద్యలు కలిగి బోధన, న్యాయవృత్తులు, రేడియో మున్నగు వానిలో ప్రకటనోపన్యాస వృత్తులు, బ్యాంకు ఇన్సూరెన్స్, ట్రెజరీ వృత్తులు అనుకూలం. నీతి నిజాయితీ కలిగి, నిక్కచ్చిగా మాట్లాడే స్వభావం వలన శత్రువర్గం పెరుగుతుంది. వీరు నిర్లక్ష్యం చేసినవారు సమస్యలు సృష్టించి కుట్రలు చేయుట వలన ఆదాయమునకు విఘాతములు కలుగును.ఆహార సౌఖ్యమునకు మిత్రులకు, గొప్పకు ధనవ్యయముండును. నూతన పనులు ప్రారంభించి మధ్యలో నిలిపివేస్తారు. భాగస్వామ్యం బాగా కలిసివస్తుంది. వాహన యోగముండును. జీవితంలో అత్యున్నత పదవులను అందుకుంటారు.వీరి తండ్రి ధనవంతుడు, 21,26,30 సం॥ముల వయస్సులో తొందరపాటుతనముతో మాటజారి దానికి కట్టుబడ వలసి వచ్చుట, లౌక్యమెరిగిన వ్యక్తితో వీరికి దాంపత్యముండును. సంగీత, చిత్ర లేఖనము, కుట్లు, అల్లికలలో ప్రావీణ్యము, గృహాలంకరణ పై ఇష్టత ఉండును. దాంపత్యమున చిన్న చిన్న విఘాతములు ఉండును. నడి వయస్సులో ఖర్చులు పెరుగుట వలన ఆర్థిక ఇబ్బందులు పెరుగును. గుర్రపు పందాలు, షేర్లు, గుర్తులు గల వ్యక్తులు, సంస్థలు అనుకూలించును. పిల్లలు చురుకుదనం కలిగి సాంఘికం, విద్యా సంబంధముల యందు ఉన్నత స్థితి పొందుదురు. యంత్ర వాహన శాఖలలో పనిచేయుదురు. నడి వయస్సులో బరువు బాధ్యతలు పెరుగును. సూర్యగ్రహణ సమయాలలో మరిచిపోలేని సంఘటనలు జరుగును. 39,48,57 సం॥రములలో స్థానచలనము జరుగును. 45,54,63 సం॥రములలో మారక సంబంధములు కలవు. ఒక వ్యక్తితో ఎక్కువ కాలము స్నేహపూర్వకంగా స్థిరమైన ఆలోచనలతో ఉండుట కష్టము. ఎంత మందిని ప్రేమిస్తే అంత గొప్ప అనుకునే తత్వం గలవారు.స్వేచ్ఛా తత్వాన్ని ఇష్టపడేవారు. మూలా నక్షత్రమున జన్మించినవారు మానవంతులు, సుఖవంతులు, సౌమ్యులు, స్థిర చిత్తులు, గర్వం కలవారు, స్థిరమైన మిత్రులు లేనివారై ఉందురు. పూర్వాషాఢ నక్షత్రం వారు వారి ఇష్టమునకు తగ్గట్టుగా నడుచుకునేవారిని ప్రేమించెదరు. భోగవంతులు, మిత్రుల వలన మోసపోవుదురు. ఉత్తరాషాఢ నక్షత్రం వారు వినయమును కలిగి సర్వజనులకు ప్రియమైనవారు అనేకమంది మిత్రులు కలిగినవారు అవుదురు. వీరి అదృష్ట సంఖ్య 1,3,5,6,9 ఆది, గురు, బుధ, శనివారములు అత్యంత శుభదాయకము.

ధనస్సు రాశి వారి సంవత్సర ఫలితాంశము

ఈ సంవత్సరము ఈ రాశివారికి గురువు 10,11 స్థానములలో, శని 1వ స్థానములో, రాహువు 9,8 స్థానములలో, కేతువు 3,2 స్థానములలో ఉండుట వలన

చాలాకాలంగా ప్రయత్నిస్తున్న శుభకార్యక్రమాదులు సఫలమగుట, సరి అయిన సమయంలో సన్నిహితుల సహకారము లభించుట, మానసిక శ్రమ అధికమగుట, అడ్డంకులు ఉన్ననూ మొండి పట్టుదలచేత విజయమును సాధించుట, వాహన పరమైన ఒడిదుడుకులు ఏర్పడుట, స్వపక్షంలోనే విమర్శలు వ్యతిరేఖమాటలు వచ్చిననూ వాటన్నింటినీ ధైర్యముతో ఎదుర్కొనుట, ఆకస్మిక ప్రయాణములు చేయవలసి వచ్చుట, స్థిరాస్తి పరమైన వివాదములు అధికమగుట, అంతఃశత్రువులు అధికమగుట, దైవకార్యక్రమాలలో పాల్గొనుట, రావలసిన బకాయిలు వసూలగుట, వైద్యసేవ తప్పనిసరి అగుట, విద్యార్థులకు శ్రమచేత మంచి ఉత్తీర్ణత వచ్చుట, విదేశీ ప్రయాణములు లాభించుట, ఉద్యోగస్థులకు అధికారుల బెదద, ప్రభుత్వ బెదద అధికమగుట, వ్యాపారస్థులకు ఆశించిన లాభములు లేకపోవుట, వ్యవసాయదారులు పంటమార్పిడి చేయుటచే లాభించుట, రాజకీయ వర్గం వారికి ప్రజావ్యతిరేఖత అధికమగుట, ధనవ్యయమధికమగును. ఈ సంవత్సరము **ఈ రాశివారు వరాహమూర్తిని ఆరాధించుట, అమ్మవారి ఆలయాలలో ముదురు ఎరుపు రంగు వస్త్రములను సమర్పించుట, ఉసిరిక వృక్షములను సేవించుట, వేదపండితులకు ఉసిరిక ఫలములను దానము చేయుట** వలన శుభములు చేకూరును.

www.granthanidhi.blogspot.in

ఏప్రియల్ : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం నూతన అవకాశములు ఏర్పడుట, ఔషధసేవ తప్పనిసరియగుట, విరోధములను తగ్గించుకొనుటకు ప్రయత్నములు చేయుట, అనవసరపుమాటలు పడుట, ఉన్నత స్థాయి వ్యక్తులతో పరిచయములేర్పడుట జరుగును.

మే : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం ప్రతి పనికీ మీరే అన్న విధంగా పనిచేయవలసి వచ్చుట, తోటి వారి సహకారము సమయానికి అందకపోవుట, మొండి బకాయిలు వసూలగుట, ఆర్థికపరంగా ఊరట చెందుట, సమ్మక్రద్రోహులు అధికమగుట జరుగును.

జూన్ : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం దూరప్రాంత ప్రయాణముల వలన లాభములు ఏర్పడుట, ఋణబాధలు తగ్గుముఖం పట్టుట, స్థిరాస్తుల విషయాదులలో మాటపట్టింపులు వచ్చుట, స్త్రీమూలక వివాదములు అధికమగుట, గౌరవ మర్యాదలకు భంగము వాటిల్లుట, అధికారుల, పనుల ఒత్తిడి అధికమగుట, దైవదర్శనములు జరుగును.

జూలై : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం అధికారుల మన్ననలు పొందుటకు ధనవ్యయము చేయవలసి వచ్చుట, అనవసర ఖర్చులు తగ్గించుటకు చేయు ప్రయత్నములు సఫలమగుట, కుటుంబవ్యక్తులతో సమయము గడుపుట, ఇతరుల మన్ననలు పొందుటకు లాభాపేక్ష లేకుండా పనులు చేయుట, అయిననూ ఏదోరకంగా మాటపడుట జరుగును.

ఆగస్టు : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం వైవాహిక ప్రయత్నములు సఫలమగుట, చేయు వృత్తివ్యాపారాదులలో మార్పులు ఏర్పడుట, పేరు ప్రతిష్ఠలు వృద్ధిచెందుట, కుటుంబ వ్యక్తులతో కలసి ఆనందమైన జీవనము గడుపుట, సమస్యలను తగ్గించుకొనుటకు ప్రయత్నములు సాగించుట, శుభవార్తలు వినుట, ధనవ్యయము అధికమగుట జరుగును.

సెప్టెంబర్ : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం ఆదాయముతో పాటు ఖర్చులు కూడా అధికమగుట, ఉన్నత అధికారుల మెప్పుకై ప్రయత్నించుట, శ్రమతో పనులు పూర్తియగుట, ఆశించిన పేరుతో పాటు తోటివారి ఈర్ష్యాసుయలు అధికమగుట, ఆధ్యాత్మిక కార్యక్రమాదులలో పాల్గొనుట, మధ్యవర్తిత్వములు ఇబ్బంది పెట్టుట జరుగును.

అక్టోబర్ : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం గృహములో మార్పులు చేయుట, అయిష్ట స్థానమార్పులు ఏర్పడుట, ఉద్యోగాభివృద్ధికలిగిననూ మానసిక ఒత్తిడి తగ్గకపోవుట, పాతమిత్రులను కలుసుకొనుట, ఆడంబరములకై అధిక ధనవ్యయము చేయవలసి వచ్చుట, పరనిందల వలన ఇబ్బందులు పడవలసి వచ్చుట, దగ్గరి వారితో మోసములు జరుగును.

నవంబర్ : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం దైవకార్యక్రమాదులలో పాల్గొనుట, మిత్రుల సహకారముతో పనులను పూర్తి చేయుట, నూతన అంశములు వాయిదా పడుట, మొండిబకాయిలు వసూలగుట, ఆకస్మిక ధనలాభములు ఏర్పడుట, సేవాకార్యక్రమాదులలో పాల్గొనుట, ప్రముఖులతో ప్రయణాదులు చేయుట, తగిన గుర్తింపులు వచ్చుట జరుగును.

డిసెంబర్ : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం సంఘంలో గౌరవ మర్యాదలు వృద్ధిచెందుట, పొత్తువ్యాపారాదులలో లాభములు చేకూరుట, నరఘోష అధికమగుట, సంతానాదుల వలన ఆనందం పొందుట, ఆహార సంబంధ ఇబ్బందులు వాటిల్లుట, శుభకార్యక్రమాదులకు మధ్యవర్తిత్వం వహించుట, తద్వారా శ్రమాధిక్యమధికమగుట జరుగును.

జనవరి : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం స్థిరనిర్ణయములతో ఇతరులకు చెడ్డవారిగా తోచుట, వినోదాలకై ధనవ్యయము అధికమగుట, ఆదాయ పనరులు అభివృద్ధిచెందుటకు నూతన ప్రయత్నములు, చెడుకార్యక్రమములకు సహకారములు అందించుట, మానసిక ఒత్తిడిలను అధిగమించుట, స్వల్పవివాదములు ఏర్పడుట జరుగును.

ఫిబ్రవరి : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం కుటుంబ వ్యక్తుల వలన లాభములు ఏర్పడుట, గౌరవ మర్యాదలు వృద్ధిచెందుట, ప్రముఖుల మన్ననలు పొందుట, ఆర్థికాభివృద్ధి ఉన్ననూ అనవసర ఖర్చులు ఏర్పడుట, ఖర్చులను తగ్గించుటకు చేయుప్రయత్నములు సఫలమగుట, అకాల భోజనములు, నిద్రలేమితనముల వలన ఇబ్బందులేర్పడుట జరుగును.

మార్చి : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం నరఘోష అధికమగుట, అనవసర పనులకై సమయము కేటాయించి చెడ్డపేరు తెచ్చుకొనుట, సమయానికి మిత్రుల సహకారముతో సానుకూలత ఏర్పడుట, తొందరపాటు తనముతో వస్తువులను పోగొట్టుకొనుట, కష్టము మీద లభించుట, వ్యాపారాభివృద్ధి, కుటుంబసఖ్యత, మిత్రుత్వ వృద్ధి ఏర్పడుట జరుగును.

www.granthanidhi.blogspot.in

మకర రాశి
CAPRICORN

ఆదాయం - 14
వ్యయం - 14
రాజ్యపూజ్యం - 03
అవమానం - 01

ఉత్తరాషాఢ 2,3,4, శ్రవణం 1,2,3,4, ధనిష్ఠ 1,2 పాదాలలో జన్మించినవారు.
బో,జా,జి,జూ,జె,జో,ఖ,గా,గీ అను అక్షరములతో ప్రారంభమగు పేర్లు గలవారు

మకరరాశి వారి లక్షణములు :

వీరి ముఖ కవళికలు, ఆకర్షనీయముగా ఉన్నప్పటికీ ఎప్పుడూ కోపంగా కన్పిస్తారు. ఆనందంగా ఉండాలన్నా ఉండలేరు, చిరునవ్వు కూడా కనబడదు. ఎవరైన వీరిలోని జింకపిల్లవంటి ఆకర్షనల వలన ముచ్చటపడి ఏ పనినైనా చేసిపెడతారు. వీరికి జాగ్రత్త, గట్టిపట్టు, సూక్ష్మ పరిశీలన, బుద్ధి కుశలత, ఓర్పు, యుక్తి కలిగి ఇష్టమైన విషయాలలో మనస్సుకు నచ్చినట్లుగా ప్రవర్తిస్తారు. తమ తప్పును దాచి, ఎదుటివారిని నిందించుట, ఏ విషయంలోనైనా మొసలి పట్టు పట్టుట మంచి పద్ధతి కాదు. దైవ భక్తి, పూనకాలు వచ్చుట, దయ్యము, గాలి పట్టుట జరుగును.బాల్యమున బాలారిష్ట దోషములు, అనారోగ్య చికాకులు ఉండును. స్థిర ఆస్థి, ఇల్లు, భూ వసతి, గనులు, లాటరీలు, వ్యవసాయం, పల్లె జీవితంలో ఎక్కువ సుఖముండును.చిన్నతనమున తల్లిదండ్రులలో ఒకరికి తీవ్రమైన అనారోగ్యం స్థితి గతులు చెడుట, వారితో విరోదములు, స్థల మార్పులు, ఇబ్బందులు కలుగును. చేరువైన వారి పట్ల ఆప్యాయంగా ఉంటారు. కుటుంబాన్ని నిర్లక్ష్యం చేయరు. డబ్బును సక్రమంగా సద్వినియోగం చేస్తారు. మార్పులేని వృత్తులలో ఉద్యోగాలలో కలిసి వస్తుంది. వ్యాపారంలో బాగా రాణిస్తారు. రైల్వే ఉద్యోగాలలో కాంట్రాక్టర్లుగాను, మిలటరీలోను స్థిరపడతారు. అధికారులకు నమ్మకస్తులై ఉంటారు. ప్రోత్సాహం లేకపోతే నేర్పరితనాన్ని ప్రదర్శిస్తారు. వివాహం యాదృచ్ఛికంగా జరుగును. ఇతర సదుపాయములు, లాభాదులు, వినియోగ దృష్టిని అనుసరించి వివాహం చేసుకొందురు. స్త్రీలకు పురుషులపై వారి ప్రవర్తనపై సందేహములుండును. ఈ మానసిక లక్షణం వలన జీవితంలో వీరు సుఖపడలేరు. స్త్రీలుగాని, పురుషులు గాని వివాహం ఆలస్యంగా చేసుకొందురు. చురుకైన, ఉత్సాహవంతమైన వ్యక్తితో దాంపత్యముండును. పిల్లలు తెలివి కలిగి రాణింతురు. స్త్రీలకు దాంపత్య జీవనమున ఆధిక్యము కలుగుతున్న కొలది పట్టుదలలు విద్వేశములు పెరుగును. నడి వయస్సు తరువాత ఆర్థిక సుఖం పెరుగును. స్త్రీ సంతానం పట్ల ప్రత్యేక అభిమానము ఉండును. చాలా మందికి తండ్రి వలన ఆశించిన మేలు జరుగదు. చంద్ర గ్రహణ సమయాలలో జాగ్రత్తలు అవసరం.ఉత్తరాషాఢ నక్షత్రంయందు జన్మించినవారు వినయం కలిగి సర్వ జనులకు ప్రియమైన వారై అనేక మంది మిత్రులను కలిగి ఉపకార ప్రత్యుప కారాలు చేయుదురు. శ్రవణా నక్షత్రం వారు అన్ని విషయములు తెలిసినవారై ఉదారమైన భార్య కలవారు, ధనవంతులు, శ్రీమంతులు, ప్రఖ్యాతి చెందినవారగుదురు. ధనిష్టా నక్షత్రం వారు, దానశీలురు, సమర్థులు, శూరులు, గానప్రియులు. వీరిఅదృష్ట సంఖ్యలు 1,3,6,7,9, సోమ, బుధ, గురు, శుక్ర వారములు కలసిన మరింత మేలు.

మకర రాశి వారి సంవత్సర ఫలితాంశము

ఈ సంవత్సరము ఈ రాశివారికి గురువు 9,10 స్థానములలో, శని 12వ స్థానములో, రాహువు 8,7 స్థానములలో, కేతువు 2,1 స్థానములలో ఉండుట వలన

చాలాకాలంగా పూర్తికాని పనులు ఇతరుల సహకారముచేత పూర్తియగుట, ఒక సమస్య పూర్తయినది అనే లోపు మరొక సమస్య వచ్చుట, న్యాయసంబంధ వ్యవహారములు ఒకకొలిక్కి వచ్చుట, స్థిరాస్తులలో మార్పులు చేకూరుట, శుభకార్యక్రమ ప్రయత్నములు ఫలించుట, ఆడంబరమునకై, విందువినోదాలకై ధనవ్యయమధికమగుట, అనుకోని ఆరోగ్య సమస్యలు తలెత్తుట, వైద్యసేవ తప్పనిసరియగుట, స్థానచలనములు ఏర్పడుట, దూరప్రాంతములకు, పుణ్యక్షేత్రములకు వెళ్లుట, నిర్మాణాది పనులు ప్రారంభించుటకై నూతన వ్యవహారాదులకై ఋణ ప్రయత్నములు చేయుట, కుటుంబ వ్యక్తుల సహకారం లభించుట, ఆదాయ వృద్ధికై తీవ్రంగా శ్రమించుట జరుగును, విద్యార్థులకు మంచి ఉత్తీర్ణతలు కలిగి ఉన్నతవిద్యాయోగములేర్పడుట, వ్యవసాయదారులకు రెండు పంటలూ లాభించుట, ఉద్యోగస్తులకు ఇబ్బందులు ఉన్ననూ ఏదోరకముగా అన్నింటినీ చక్కబెట్టుకొనుట, వ్యాపారస్తులకు ఓల్‌సేల్ వ్యాపారములు లాభసాటిగా జరుగుట, నూతన వ్యాపారములు ప్రారంభించుట, రాజకీయ వర్గం వారికి శత్రుత్వ బాధలు, అధికారుల బెదదలు అధికమగుట, పదవులలో మార్పులు, కీర్తిభంగములు జరుగును. ఈ సంవత్సరము ఈ సంవత్సరము **ఈ రాశివారు దుర్గాసప్తశతీ పారాయణములు, సుదర్శన హవనములు, వెన్నదానము చేయుట** వలన శుభములు చేకూరును.

www.granthanidhi.blogspot.in

ఏప్రియల్ : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం చేయువృత్తి వ్యాపారాదులలో మార్పులు ఏర్పడుట, కుటుంబవ్యక్తులతో, బంధుగణముతో ఉన్న విభేదములు మెల్లగా తగ్గుముఖం పట్టుట, ఆర్థిక లావాదేవీల చర్చలు సఫలమగుట, నూతన ప్రయత్నములు సాగించుట, స్థిర నిర్ణయములు తీసుకొనుట జరుగును.
మే : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం బందుమిత్రులను కలుసుకొనుట, శుభకార్యక్రమాలలో పాల్గొనుట, ముఖ్యమైన పనులు, కీలకమైన ఒప్పంద వ్యవహారములు ఫలించుట, ఉద్యోగాభివృద్ధితో పాటు పనిభారము కూడా అధిక మగుట జరుగును.
జూన్ : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం మానసిక ప్రశాంతతకై విహారయాత్రలకు వెళ్లుట, స్థిరమైన నిర్ణయములు లాభించుట, ఉద్యోగాదులయందు అనుకూలత ఏర్పడుట, అధికారుల మన్ననలు పొందుట, నూతన వ్యక్తులతో మనసిక ప్రశాంతత దెబ్బతినుట, శుభకార్యక్రమ ప్రయత్నములు చేయుట, మిత్రుల సహకారము తీసుకొనుట జరుగును.
జూలై : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం పాత బకాయిలు వసూలగుట, ఆర్థికాభివృద్ధి ఏర్పడుట, గృహములో మార్పులు, పరనిందా దోషము వలన ఇబ్బంది పడవలసి వచ్చుట, మధ్యవర్తుల వలన సోదర వర్గ పోరు తగ్గుముఖం పట్టుట, చేయువృత్తివ్యాపారాదులలో నూతన పొత్తుదారులను చేర్చుకొనుట, శ్రమాధిక్యము వలన ఆరోగ్యభంగములు జరుగును.
ఆగస్టు : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం దైవిక కార్యక్రమాదులలో పాల్గొనుట, పనివారి మీద అసహనమేర్పడుట, స్వల్ప విషయములకే కోపోద్రిక్తముల వలన ఇబ్బందులు పడుట, పాత సమస్యలే మరలా తలెత్తుట, శాశ్వత పరిష్కారమునకై తీవ్ర ప్రయత్నములు చేసి సఫలమగుట, కీళ్ళ రుగ్మత ఏర్పడుట, వైద్య, ఔషధ సేవ తప్పనిసరియగుట జరుగును.
సెప్టెంబర్ : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం కీలక నిర్ణయములతో పరిస్థితులు మార్పు జరుగుట, శక్తికి మించిన పనులకై ధనవ్యయము అధికమగుట, పని ఒత్తిడి అధికమగుట, అతినమ్మకము వలన ఇబ్బందులు ఏర్పడుట, అభివృద్ధి నిమిత్తమై ఋణ ప్రయత్నములు తప్పనిసరియగుట, సామూహిక కార్యక్రమాలలో పాల్గొనుట జరుగును.
అక్టోబర్ : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం సమయానికి ధనము చేతికందుట, మానసిక ఒత్తిడిని, కోపాన్ని తగ్గించుకొనుటకు ప్రయత్నములు సాగించుట, కీలక విషయములలో లాభములు చేకూరుట, వృత్తివ్యాపారాదులలో ప్రారంభంలో అనుకూలత లేకపోయిననూ మాసాంతములో లాభములు ఏర్పడుట, నూతన పరిచయములు జరుగును.
నవంబర్ : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం శ్రమకు తగిన గుర్తింపు వచ్చుట, అసలైన మిత్రులను తెలుసుకుని పశ్చాత్తాప పడుట, ఆహార పరమైన ఇబ్బందులు వచ్చుట, పెద్దలతో కల వివాదములు, మనస్పర్థలు తగ్గుముఖం పట్టుట, శుభకార్యక్రమములలో ప్రముఖ పాత్ర వహించుట, పొత్తువ్యాపారాదులు మందకొడిగా ఉండుట జరుగును.
డిసెంబర్ : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం చేయువృత్తివ్యాపారాదులలో మెల్లమెల్లగా మార్పులు వచ్చుట, ఆర్థిక ఒడిదుడుకులు తగ్గుముఖం పట్టుట, అనవసరపు వాగ్దానాల వలన ధననష్టము వాటిల్లుట, శారీరక శ్రమ అధికమగుట, ఆదాయ వనరులు శ్రమచేత పెరిగినప్పటికీ గృహోపకరణములు, ఆడంబరమైన వస్తువులు కొనుగోలు చేయుట, శుభమూలక ధనవ్యయములు అధికమగుట జరుగును.
జనవరి : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం నిద్రలేమితనములు ఏర్పడుట, విజ్ఞాన చర్చలలో పాల్గొనుట, నూతన ప్రయత్నములు, ఒప్పందాలు లాభించుట, దూర ప్రాంత ప్రయాణములు చేయుట, చిరకాల బంధుమిత్రులను కలుసుకొనుట, పండగ వాతావరణములో గడుపుట, విందువినోదాలకై ధనవ్యయం అధికమగుట జరుగును.
ఫిబ్రవరి : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం శతృత్వ బాధలు తొలగించుకొనుటకై చేయు ప్రయత్నములు సఫలమగుట, మిత్రత్వములు పెరుగుట, ఆకస్మిక ధనలాభములు, అయాచిత సహకారములు లభించుట, శుభకార్యక్రమములు సఫలమగుట, కుటుంబ వ్యక్తుల వలన గౌరవ మర్యాదలు పెరుగుట, కొన్ని నిర్ణయములు ఇబ్బంది పెట్టుట జరుగును.
మార్చి : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం వైవాహిక ప్రయత్నములు సఫలమగుట, దంతములకు సంబంధించిన ఇబ్బందులు వాటిల్లుట, కలివిడి తనముతో అందరినీ కలుపుకొని మంచి గౌరవమును సంపాదించుకొనుట, వృత్తివ్యాపారాదులలోని ఆటంకములు తగ్గుముఖం పట్టుట, అయాచిత బాధ్యతలు వచ్చుట, స్థానచలనములేర్పడుట జరుగును.

www.granthanidhi.blogspot.in

కుంభ రాశి
AQUARIUS

ఆదాయం - 14
వ్యయం - 14
రాజ్యపూజ్యం - 06
అవమానం - 01

ధనిష్ఠ 3,4, శతభిషం 1,2,3,4, పూ॥భా॥ 1,2,3 వ పాదాలలో జన్మించినవారు.
గూ,గే,గో,సా,సి,సు,సే,సో,ద అను అక్షరములతో ప్రారంభమగు పేర్లు గలవారు

కుంభరాశి వారి లక్షణములు :

వీరు మంచి తెలివితేటలు, జ్ఞాపకశక్తి, అవగాహన, లోతైన స్వభావం, మంత్ర తంత్రాలు, మానవాతీత శక్తులపై నమ్మకం, గొప్పవారితోను, ధనవంతులతోనూ స్నేహ సంబంధాలు కలిగియుందురు.వ్యాపారముల కొరకు ఇతరముల ద్రవ్యమును అపారముగా కుమ్మరించెదరు.తల్లియందు మంచి ఇష్టము, రెచ్చగొడితె రెచ్చిపోయె బలహీనత, ఆవేశము, ఇబ్బందులకు దారి తీస్తుంది. ఏకపక్ష నిర్ణయాలు, ఇబ్బందులు కల్గిస్తాయి. ఉన్నది ఉన్నట్లుగా చెప్పడం వలన విరోదాలు వస్తాయి.భూసంబంధిత వ్యాపారాలు కలసి వస్తాయి. ఎప్పటికప్పుడు మారే స్వభావం కలిగి ఉంటారు. ప్రేమించగల మనస్సు ఉన్నా ప్రేమాభిమా నాలతో మాట్లాడలేరు. జాతకమునందు క్రూర గ్రహముల వక్రదృష్టి ఉన్నా విప్లవాత్మకంగా మార్పు చెందుట, ప్రభుత్వమునకు చట్టమునకు భద్రతకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించుట, ఎవరితో ఉద్దేశాలను అభిప్రాయాలను బయట పెట్టకుండా ఉండుట, చిన్నమాటకు నొచ్చుకొని తట్టుకోలేని కోపం తెచ్చుకొని దుర్భాషలాడుట, ఆహార పానీయాల విషయంలో అనారోగ్యం వాటిల్లుట, ఏ రంగంలోనైనా రాణింపు ఉండుట, ఆస్తి విలువ పెరుగుట వలన ధనవంతులగుతారు. వయస్సు దాటిన తరువాత వివాహం జరుగును. ఒక సన్నివేశంలో తొందరపడి అహంకారిని వివాహమాడి, తరువాత బాధపడ వచ్చును.వరుణ గ్రహమునకు లేక సప్తమ స్థానమునకు కుజ, శనులలో ఒకరి కేంద్ర దృష్టి ఉన్నచో చట్టమునకు, ఆచారమునకు నీతికి విరుద్ధంగా వివాహము చేసుకొందురు. వివాహం తరువాత స్థలము, పరిసరములు, జీవనోపాది మారవచ్చును. స్త్రీ సంతానం పట్ల ఎక్కువ మమకారం ఉండును. సంతానం వల్ల కుటుంబ ప్రతిష్ట ఎలా ఉన్నా స్థితిగతులు బాగుంటాయి. వ్యాపార కూడలి ప్రదేశాలు అద్దెకు ఇవ్వడం వలన అదృష్టాన్ని జారవిడుచుకుంటారు. సరియైన సమయంలో నిర్ణయం తీసుకోని కారణంగా చాలా మంచి అవకాశాలు చేతులదాకా వచ్చి జారిపోతాయి. ధనిష్ఠా నక్షత్రమున జన్మించినవారు గానప్రియులు, గానాసక్తి, దానశీలత,కలిగి ఉందురు. శతభిషా నక్షత్రము వారు సాహసములు కలవారు, సత్యము పలుకువారై శత్రువులను జయించుదురు. పూర్వాభాద్రా నక్షత్రమువారు మనస్సులో బాధగలవారై ధనవంతులు, సమర్థులు, స్త్రీలచే జయింపబడువారు అగుదురు. ధాతృత్వ గుణము ఉండదు. మాఘమాసంలో జన్మించినవారు సత్యం పలికెదరు.స్నాన దానములయందు ప్రీతి కలిగి ఉందురు. పడమర ఉత్తర దిక్కులు కలసి వచ్చును. వీరి అదృష్ట సంఖ్యలు 3, 4, 5, 8,9, ఆది, సోమ, గురు, శుక్రవారములు కలసి వచ్చును.

కుంభ రాశి వారి సంవత్సర ఫలితాంశము

ఈ సంవత్సరము ఈ రాశివారికి గురువు 8,9 స్థానములలో, శని 11వ స్థానములో, రాహువు 7,6 స్థానములలో, కేతువు 1,12 స్థానములలో ఉండుట వలన

చేయు వృత్తి వ్యాపారాదులలో అనుకూలముగా ఉండుట, శుభకార్యక్రమ ప్రయత్నములు లాభించుట, కుటుంబమునందు ఆరోగ్యభంగములేర్పడుట, అనారోగ్య భయము అధికమగుట, ప్రముఖులతో పరిచయములు ఏర్పడుట, ఆర్థికపరంగా అనుకూలత ఉన్ననూ ఆదాయముతో సమానముగా ఖర్చులు ఉండుట వలన ధనము నిల్వ లేకపోవుట, ఆర్థిక అభివృద్ధికై తీవ్రముగా శ్రమించుట,శత్రుబాధలు అధికమగుట, దగ్గరివారి నుండి చెడువార్త వినవలసి వచ్చుట, నూతన వస్తువాహనాదులను, స్థిరాస్తులను కొనుగోలుచేయుట, సంతానము ద్వారా మంచి గుర్తింపులు ఏర్పడుట, నూతన ప్రయత్నములు సఫలమగుట, విద్యార్థులకు ఉన్నత విద్యాయోగములేర్పడుట, ప్రయత్నములు సఫలమగుట, వ్యవసాయదారులకు రెండు పంటలూ లాభించుట, ఉద్యోగస్తులకు అధికారుల సహకారము వలన మంచి గుర్తింపులు వచ్చుట, ప్రభుత్వ గుర్తింపులు కలుగుట, వ్యాపారస్తులకు వ్యాపారాదులలో అనుకూలత ఏర్పడుట, కళాకారులకు, పండితులకు మంచి గుర్తింపులు వచ్చుట, ప్రభుత్వ ధనయోగమేర్పడుట, రాజకీయ వర్గం వారికి ఈర్ష్యా అసూయలు అధికమగుట, అధికారుల సహకారమేర్పడుట, ప్రజా సఖ్యత ఉండుట జరుగును. ఈ సంవత్సరము **ఈ రాశివారు దైవ కళ్యాణములను, పాశుపత అభిషేకములను, ముత్తైదువ సామాగ్రి, గుమ్మడిపండ్లను, పసుపురంగు వస్త్రములను దానము చేయుట** వలన శుభములు చేకూరును.

www.granthanidhi.blogspot.in

ఏప్రియల్ : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం నూతన వ్యాపారాదులకై ధనవ్యయము చేయుట, చిన్ననాటి మిత్రులను కలుసుకొనుట, తలకుమించిన పనులను చేస్తానని అనవసరపు వాగ్దానములు చేయుట, అనవసరంగా మాటలు పడవలసి వచ్చుట జరుగును.

మే : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం శత్రుత్వములు అధికమగుట, ఎవరిని నమ్మలేని మనస్తత్వము ఏర్పడుట, దైవకార్యక్రమాదులలో పాల్గొనుట, నిద్రలేమి తనములు ఏర్పడుట, గొంతుకు సంబంధించిన ఇబ్బందులు వాటిల్లుట, ఔషధసేవ జరుగును.

జూన్ : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం ఆర్థికపరంగా అనుకూలతకై చేయుపనులు సఫలమగుట, మధ్యవర్తుల వలన మనస్పర్ధలు తొలగి అభివృద్ధి చేకూరుట, గౌరవ పురస్కారములు లభించుట, అన్నిపనులు మీరే చేసుకోవలసి వచ్చుట, ప్రయాణాదులు ఇబ్బంది పెట్టుట, ముఖ్య విషయములు ధనపరంగా వాయిదా పడుట జరుగును.

జూలై : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం కోర్టు వ్యవహారములు, మధ్యవర్తిత్వ వ్యవహారములు సమసిపోవుట, ఆరోగ్యపరంగా ఇబ్బంది ఉన్ననూ పనులను పూర్తి చేయుట, ఆర్థికపరంగా అభివృద్ధికై నూతన ఆలోచనలు చేయుట, కొనుగోలు వ్యవహారములకై చర్చలు చేయుట, పెద్దల, బంధువుల వలన స్థిరాస్తులు కలసివచ్చుట జరుగును.

ఆగస్టు : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం వైవాహిక ప్రయత్నములు సానుకూల పడుట, స్థిరాస్తుల విషయమై శుభములు చేకూరుట, బంధువర్గం వారి నుండి మాట సహాయము లభించుట, ఆహారపరమైన ఇబ్బందులు వాటిల్లుట, విందువినోదాలలో పాల్గొనుట, ఆకస్మిక ధనలాభములు ఏర్పడుట, కళాకారులను కలుసుకొనుట జరుగును.

సెప్టెంబర్ : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం సేవాకార్యక్రమాదులకు సమయము కేటాయించుట, ఋణప్రయత్నములు సఫలమగుట, పితృవంశ మూలకముగా లాభములు చేకూరుట, విద్యా, ఉద్యోగ విషయాదులలో అభివృద్ధి ఏర్పడుట, పొత్తుదారులతో చర్చలు వాయిదా పడుట, మధ్యవర్తిత్వంగా వ్యవహరించడము వలన నష్టపడుట జరుగును.

అక్టోబర్ : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం నిర్మాణాది పనులకై ఋణప్రయత్నములు చేయవలసి వచ్చుట, అతినమ్మకము వలన దగ్గరివారితో మోసపోవలసి వచ్చుట, సొంతవారి నిర్ణయములను పట్టించుకోకపోవుట, ముఖ్యమైన పనులు వాయిదాపడుట, అధికారికి బరువు బాధ్యతలు అధికమగుట, మొండిబకాయిలు వసూలగుట, ఖర్చులధికంగా జరుగును.

నవంబర్ : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం శత్రుత్వ నివారణకై ఆలోచనలు చేయుట, ప్రతిఒక్కరితో కలుపుగోలుతనముతో ముందుకు వెళ్లుట, అతిథి మర్యాదలకై ధనవ్యయము అధికమగుట, ఇతరుల మన్ననలకై ప్రాకులాడుట, స్థిరాస్తుల కొనుగోలుకై మోసపోవుట, రాజీప్రయత్నములు సఫలమగుట, పండితులను కలుసుకొనుట జరుగును.

డిసెంబర్ : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం ప్రముఖుల ప్రోత్సాహముతో చేయు ప్రయత్నములు సఫలమగుట, అనవసరపు హామీల వలన ఇక్కట్లు పడుట, తప్పించుకొనుటకై ప్రముఖులను ఆశ్రయించుట, సంతానాదుల విద్యాభివృద్ధికై సమయము వెచ్చించుట, శారీరక శ్రమ అధికమగుట, ధార్మిక, యోగా కార్యక్రమాదులలో పాల్గొనుట జరుగును.

జనవరి : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం చేయువృత్తి వ్యాపారాదుల యందు శ్రమకు తగిన ఫలితము వచ్చుట, కుటుంబవ్యక్తులకు ఆరోగ్యపరమైన ఇబ్బందులు వచ్చుట, దైవకార్యక్రమాదులలో పాల్గొనుట, శుభకార్యక్రమములకు ముహూర్తములను నిర్ణయము చేసుకొనుట, శుభమూలక ధనవ్యయము ఏర్పడుట, అధికారుల సఖ్యత ఏర్పడుట జరుగును.

ఫిబ్రవరి : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం గొప్పవారిని కలుసుకొనుట, సేవా కార్యక్రమాదులలో పాల్గొనుట, చాలాకాలంగా పూర్తికాని పనులు మిత్రుల ధన సహాయము వలన పూర్తియగుట, మానసిక ప్రశాంతత ఏర్పడుట, వివాదములను తొలగించుకొనుటకు, ప్రయత్నములు చేయుట, వాహనపరమైన అభివృద్ధి, బంధు సఖ్యత ఏర్పడుట జరుగును.

మార్చి : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం స్థిరమైన అభిప్రాయముతో అధికారులు అప్పజెప్పిన పనులన్నింటినీ పూర్తి చేయుట, చరాస్తులను కొనుగోలు చేయుట, బంధుమిత్రుల తో కలసి దూరప్రాంత ప్రయాణములు చేయుట, శుభమూలక ధనవ్యయములు ఏర్పడుట, స్థానచలనములు ఏర్పడుట, గృహోపకరణములు కొనుగోలు చేయుట జరుగును.

www.granthanidhi.blogspot.in

మీన రాశి

PISCES

ఆదాయం - 11
వ్యయం - 05
రాజ్యపూజ్యం - 02
అవమానం - 04

పూ।భా। 4, ఉ।భా। 1,2,3,4, రేవతి 1,2,3,4 పాదాలలో జన్మించినవారు.

ది,దు,శం,ఝ,థ,దే,దో,చా,చీ అను అక్షరములతో ప్రారంభమగు పేర్లు గలవారు

మీనరాశి వారి లక్షణములు :

వీరు సౌమ్యులు, ఏకాగ్రత, ప్రశాంతత కలిగిన మనస్కులై, దైవభక్తి, తెలివితేటలు, సంభాషణా చాతుర్యం కలిగి అసమాన ప్రతిభను ప్రదర్శించగలరు. వీరిది మృదు స్వభావం, వస్త్రములందు మక్కువ, ప్రేమాభిమానాలు, మనోభావాలు వ్యక్తం చేయడం కాకుండా దాచుకోవడం, ఇతరులను దగ్గరకు రానివ్వకపోవడం వలన కలసి రాదు. చూపులతో మనష్యులను ఆకట్టుకుంటారు. చిన్న మాటకే బాధపడతారు. కోపం, ఆగ్రహం నిరాశను కల్గిస్తాయి. అనుమానాలు, భయాల కారణంగా స్వంత వ్యాపారాది వృత్తులలో అనేక అడ్డంకులు తెచ్చుకొని బాధపడతారు.ప్రజోపయోగకరములైన నిర్మాణములు, కట్టడములు, ఉద్యోగములో భాగస్వామ్య వ్యాపారాలలో బాగా రాణిస్తారు. ప్రేమాభిమానాలు కొంత మనోధైర్యాన్నిస్తాయి. కుటుంబ వాతావరణానికి ఎటువంటి మనస్థాపం కలగకుండా ఆనందమయంగా ఉంచుకోవడానికి ప్రయత్నిస్తారు. జలసంబంధిత వ్యవహారాలు కలసి వస్తాయి. ఉదక మందు ఉత్పన్నమైన వాటి వలన వచ్చు ధనము అనుభవింతురు. భూములు ఎట్టి పరిస్థితిలోనూ తనఖాగాని, అమ్ముటగాని చేయకూడదు. భద్రత, ఆరోగ్య విషయాలలో జాగ్రత్త అవసరము. బాల్యమందు కష్టాలు, గండములు కలవు. బంధుమిత్రాదులలో ఎవరికో ఒకరికి సేవ చేయుటగాని, రోగులపై దక్షత వహించుటగాని జరుగవచ్చును. చెడ్డమార్గం నుండి మంచికో లేక మంచి నుండి చెడ్డకో ఆశ్చర్యకరంగా ఒక్కరోజులో మారిపోగలరు. భార్య వలన గాని మిత్రుల వలన గాని అకారణముగా తల్లిదండ్రులకు, తోబుట్టువులకు దూరంగా ఉండవలసి వచ్చును. సోదరులతో స్వల్ప సంబంధములు మాత్రము ఉండును. బంధువులతో కన్నా స్నేహితులతో సన్నిహితంగా ఉంటారు. విలాసవంతమైన జీవితం గడుపుతారు. కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా ఆనందమును, సౌఖ్యమును చేకూర్చగలరు. నడి వయస్సు తరువాత మీ జీవితంలో ప్రవేశించిన స్త్రీ వలన ఇబ్బందులు కలుగును. ఈ రాశిలో జన్మించిన స్త్రీలు ఇల్లు దిద్దుకొనుటలో, ఉదాత్తమైన జీవితమును గడుపుటలో చక్కని మాతృమూర్తులై సంతానమును పెంచి పెద్దచేయగలిగి ఉందురు. పనులు చేయుటలో తొందర, కంగారు వలన అలసి నీరసించిపోయెదరు. ప్రేమ విషయంలో తొందరపాటు మంచిదికాదు. రుచికరమైన పదార్థాలను వండి తినిపించేవారిని, ఇంటిని చక్కగా అలంకరించేవారిని ఇష్టపడతారు. వీరిని బుజ్జగిస్తుండాలి. పూర్వాభాద్రా నక్షత్రమున జన్మించినవారు మనస్సులో బాధను ఇతరులకు చెప్పరు. ఉత్తరాభాద్రా నక్షత్రము వారు మాట్లాడుటలో నిపుణత కలిగి సుఖవంతులై సంతానాభివృద్ధి చెంది ఉందురు. రేవతి నక్షత్రము వారు అవయవ సౌష్టవం కలిగి అందరికి ఇష్టులై, శూరులు, ధనవంతులు, ఇతరుల ధనద్రవ్యములు కోరనివారగుదురు.

మీన రాశి వారి సంవత్సర ఫలితాంశము

ఈ సంవత్సరము ఈ రాశివారికి గురువు 7,8 స్థానములలో, శని 10వ స్థానములో, రాహువు 6,5 స్థానములలో, కేతువు 12,11 స్థానములలో ఉండుట వలన

చాలాకాలంగా ఉన్న ఇబ్బందులు మెల్లమెల్లగా తగ్గుముఖం పట్టుట, సమయానికి ధనము ఏదోరకముగా చేతికందుట, శుభకార్యక్రమాలలో, విందు వినోదాలలో పాల్గొనుట, పది మందిలో మంచి గుర్తింపు పొందుటకు చేయు ప్రయత్నములు సఫలమగుట, ధన విషయములో, ఖర్చు విషయంలో అనుకోని సమస్యలు ఏర్పడుట, చోరభయములేర్పడుట, కుటుంబ వ్యవహారములలో శుభమూలక ప్రయత్నములు లాభించుట, మధ్యవర్తిత్వం వలన వివాదములేర్పడుట, అప్రయత్న ధనలాభములు, ప్రభుత్వ గుర్తింపులు కలుగుట, అంతఃశత్రువులు అధికమగుట, దైవకార్యక్రమాలలో పాల్గొనుట, విద్యార్థులకు మంచివిద్యాయోగములేర్పడుట, అధికంగా శ్రమించవలసి వచ్చుట, వ్యవసాయదారులకు మొదటి పంటకంటే రెండవ పంట లాభించుట, ఉద్యోగస్తులకు అధికారుల, తోటివారి సహకారములు లేకపోవుట, దూరప్రాంత ప్రయాణములేర్పడుట, వ్యాపారస్తులకు సమస్థితిలో ఉండుట, కళాకారులకు నూతన అవకాశములేర్పడుట, రాజకీయపర్గం వారికి ప్రజావ్యతిరేఖత తగ్గించుకొనుట గడ్డుసమస్యగా మారుట, ధనవ్యయము ఏర్పడుట, అధికారుల బెడద అధికమగుట జరుగును. ఈ సంవత్సరము **ఈ రాశివారు దుర్గా సంబంధమైన ఆరాధనలు చేయుట, కంచుపాత్రలో మినుములు దానము చేయుట, సౌరహోమములు చేయుట** వలన శుభములు చేకూరును.

www.granthanidhi.blogspot.in

ఏప్రియల్ : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం కుటుంబ వ్యక్తులకు దూరంగా ఉండవలసి వచ్చుట, ఒంటరి ప్రయాణములు చేయవలసి వచ్చుట, శుభకార్యక్రమములు వాయిదా పడుట, నూతన ఒప్పందములు లాభించుట, వ్యాపారాలలో మార్పులు వచ్చుట జరుగును.

మే : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం సరియైన సమయములో నిర్ణయములు తీసుకోకపోవడము వలన పనులు చేజారిపోవుట, చేయు వృత్తివ్యాపారాదుల యందు ఆసక్తి లేకపోవుట, నిర్లక్ష్యధోరణి అధికమగుట, ఋణభారములు అధికమగుట జరుగును.

జూన్ : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం ఆర్థికపరంగా ఇబ్బందులు అధికంగా ఉండుట, ఋణభారములు అధికమగుట, మిత్రులతో సమన్వయము కుదరకపోవుట, తద్వారా లావాదేవిలు మందకొడిగా సాగుట, రహస్యమైన విషయములు బయటివారికి తెలిసిపోవుట, మానసిక ఒత్తిడి అధికమగుట, అనుకూల ప్రతికూలములేర్పడుట జరుగును.

జూలై : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం ఋణబాధావిముక్తికై తీవ్ర ప్రయత్నములు చేయుట, ఇతరుల వివాదములలో తలదూర్చి అనవసరముగా మానసిక స్పర్ధలు కొని తెచ్చుకొనుట, పొత్తుదారులతో చర్చలు కొలిక్కివచ్చుట, వ్యాపారాభివృద్ధికై ప్రయత్నములు సుగమము చేసుకొనుట, దుబారా ఖర్చులను తగ్గించుటకై ప్రయత్నించుట జరుగును.

ఆగస్టు : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం నూతన ప్రయత్నములు సఫలమగుట, కుటుంబ వ్యక్తులకై ధనవ్యయము అధికమగుట, శత్రువర్గపోరులను తగ్గించుటకై ప్రయత్నము లు సాగించుట, శుభకార్యక్రము ప్రయత్నములు మందకొడిగా సాగుట, ఇతరుల మన్ననలు పొందుటకు తీవ్ర ప్రయత్నములు చేయుట, మానసిక స్వస్థత చేకూరుట జరుగును.

సెప్టెంబర్ : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం పనులను సక్రమంగా పూర్తిచేసిననూ అధికారుల బెడదలు తగ్గకపోవుట, ఆత్మన్యూనతాభావము ఏర్పడుట, మీ మీద మీకే అసహనము ఏర్పడుట, కుటుంబ వ్యక్తులకు ప్రాధాన్యత ఇచ్చుట, తేలిక పనులకు కూడా అతిగా శ్రమించవలసి వచ్చుట, అనవసరపు నిందలు అధికమగుట జరుగును.

అక్టోబర్ : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం అధికారుల మన్ననలకై వేరువేరు ప్రయత్నములు చేయుట, గృహముయందు మార్పులు ఏర్పడుట, అనవసర విషయములకై సమయము వెచ్చించుట, ప్రతిపనికి పదింతలు కష్టపడవలసి వచ్చుట, ఇతరుల సహకారముతో మెల్లమెల్లగా సానుకూలత ఏర్పడుట, ఋణబాధలు కొద్దిగా తగ్గుట జరుగును.

నవంబర్ : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం నిర్మాణాది శుభకార్యక్రమములో బాధ్యతను తీసుకొనుట, ఇతరుల విషయాలలో జోక్యం వలన స్పర్ధలు అధికమగుట, తోటివారి చెడగొట్టుపనులు అధికమగుట, శుభకార్యక్రమ ప్రయత్నములు ఎదోరకంగా ఆటంకములతో ఆగిపోవలసి వచ్చుట, మానసిక ఒత్తిడి అధికమగుట జరుగును.

డిసెంబర్ : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం ప్రతిపనియందు స్థిరమైన నిర్ణయము తీసుకోలేకపోవుట, ప్రతిచిన్న విషయానికి ఇతరులపై ఆధారపడవలసివచ్చుట, వైద్యసేవ తప్పనిసరి అగుట, పాతమిత్రులను కలుసుకొనుట, మిత్రుల సహకారముతో మొండి పనులు మెల్లమెల్లగా పూర్తియగుట, అహంభావము వలన చెడ్డ పేరు వచ్చుట జరుగును.

జనవరి : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం సోదరవర్గం వారితో ఉన్నటువంటి ఇబ్బందులు తగ్గుముఖం పట్టుట, ఋణబాధ విముక్తికై చేయు ప్రయత్నములు సఫలమగుట, తెలియకుండానే చెడు కార్యక్రమాదులలో పాల్గొనుట, బంధుమిత్రులతో కలసి దూర ప్రయాణములు చేయుట, అనవసరమైన విషయాలకు ఖర్చులు అధికమగుట జరుగును.

ఫిబ్రవరి : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం వైవాహికాది శుభ ప్రయత్నములు మధ్యవర్తుల వలన సఫలమగుట, అనవసరపు వాగ్దానాల వలన ఆపదలు కొనితెచ్చుకొనుట, స్థానమార్పులు అధికమగుట, శుభమూలక ధనవ్యయములు అధికమగుట, నూతన బాధ్యతలు నెత్తిమీద పడుట, శారీరర శ్రమ అధికమగుట, ఆరోగ్య భంగములేర్పడుట జరుగును.

మార్చి : ఈ నెలలో గ్రహస్థితి ఫలితానుసారం బంధుమిత్రులతో కలసి సామరస్య ధోరణితో ముందుకు వెళ్లుట, శత్రుబాధలు మెల్లమెల్లగా తగ్గుముఖం పట్టుట, దైవానుగ్రహమువలన చేయువృత్తి వ్యాపారాదులయందు సానుకూల వాతావరణములు ఏర్పడుట, శారీరక శ్రమ, అకాల భోజనములు, నిద్రలేమితనముల వలన ఔషధసేవ తప్పనిసరి అగుట జరుగును.

www.granthanidhi.blogspot.in

వధూవర గుణమేళన చక్రము 18 గుణములకు తగ్గిన పనికిరాదు

వరుడు		మేషం			వృషభం			మిథునం			కర్కాటకం			సింహ			కన్యా			తుల			వృశ్చికం			ధనస్సు			మకరం			కుంభం			మీనం		
	వధువు	అశ్వి	భర	కృత్తి1	కృత్తి3	రోహి	మృగ2	మృగ2	ఆర్ద్ర	పున3	పున1	పుష్య	ఆశ్లే	మఖ	పుబ్బ	ఉత్త1	ఉత్త3	హస్త	చిత్త2	చిత్త3	స్వాతి	విశా1	విశా3	అనూ	జ్యేష్ఠ	మూల	పూషా	ఉషా1	ఉషా3	శ్రవ	ధని2	శత	పూభా	పూభా1	ఉభా	రేవ
మేషం	అశ్వి	28	33	28	18	23	23	26	18	19	23	32	27	26	30	20	09	10	13	22	28	24	27	35	22	13	26	23	18	21	13	13	09	10	22	31	33
	భర	33	28	28	19	25	16	27	27	26	31	25	26	25	23	30	19	21	04	13	31	23	26	26	28	20	19	24	19	22	03	03	14	17	30	25	35
	కృత్తి1	26	29	28	18	10	16	18	19	18	23	27	23	21	23	23	13	15	18	27	15	15	22	27	33	23	16	10	05	06	18	16	19	10	23	27	20
వృషభం	కృత్తి3	25	26	23	28	19	25	16	16	16	20	23	19	17	19	19	25	26	29	21	10	13	20	25	31	26	19	12	09	17	22	21	23	15	12	15	07
	రోహి	33	33	17	19	28	35	25	25	22	26	29	14	12	26	25	30	32	25	17	16	11	15	32	26	22	28	17	15	18	19	17	20	23	20	21	15
	మృగ2	32	24	24	26	34	28	16	22	21	25	19	21	20	16	23	28	30	16	09	22	17	24	23	26	20	18	22	19	25	10	09	19	21	18	10	21
మిథునం	మృగ2	21	22	13	25	32	24	28	32	31	18	11	13	24	21	26	30	31	17	18	32	26	13	11	14	23	19	24	26	31	16	10	21	22	18	10	21
	ఆర్ద్ర	13	21	13	23	33	32	33	28	24	11	20	15	24	30	22	23	26	25	25	34	26	12	19	05	18	30	27	29	31	23	18	12	16	10	21	21
	పున3	12	19	13	25	29	30	31	25	28	12	20	17	24	28	20	22	25	25	25	33	25	12	20	07	15	28	26	27	31	22	17	12	13	08	18	19
కర్కాటకం	పున1	16	23	17	14	17	17	23	17	18	28	33	30	18	22	14	15	18	20	19	25	18	28	33	20	09	22	19	25	28	20	18	12	14	13	24	25
	పుష్య	24	16	20	16	20	11	18	25	26	33	28	29	20	16	25	26	28	12	11	28	19	26	25	28	17	12	22	25	27	13	11	22	23	28	18	27
	ఆశ్లే	18	18	15	11	06	14	20	21	23	30	29	28	16	18	19	20	22	26	26	24	16	23	29	34	23	18	08	13	16	26	24	27	18	18	20	12
సింహం	మఖ	19	19	15	09	04	11	15	15	14	25	28	24	28	30	27	16	17	22	25	18	17	24	27	35	31	26	16	06	08	21	26	27	20	27	28	20
	పుబ్బ	25	17	17	11	18	19	13	22	10	31	25	26	30	28	33	22	22	08	11	25	19	27	23	26	25	23	30	24	21	07	12	21	26	33	26	34
	ఉత్త1	15	22	17	11	17	15	19	14	22	23	34	27	27	33	28	14	15	12	15	26	15	23	34	20	15	31	29	09	21	12	17	11	15	22	35	33
కన్యా	ఉత్త3	18	27	20	18	23	22	22	17	15	10	21	14	24	30	22	28	26	23	15	26	15	17	27	13	14	28	27	27	30	21	15	09	13	16	28	26
	హస్త	18	27	23	20	24	23	24	17	17	12	22	16	26	30	22	25	28	27	19	28	18	20	28	15	17	29	27	29	31	24	19	10	14	16	29	29
	చిత్త2	20	12	24	22	18	10	10	18	16	11	05	19	30	16	20	23	26	28	17	18	25	27	11	25	27	13	21	22	23	19	13	23	15	18	10	19

www.granthanidhi.blogspot.in

	వరుడు	మేషం			వృషభం			మిథునం			కర్కాటకం			సింహ			కన్యా			తుల			వృశ్చికం			ధనస్సు			మకరం			కుంభం			మీనం		
	వధువు	అశ్వి	భర	కృత్తి1	కృత్తి3	రోహి	మృగ2	మృగ2	ఆర్ద్ర	పున3	పున1	పుష్య	శ్లే	మఖ	పుబ్బ	ఉత్త1	ఉత్త3	హస్త	చిత్త2	చిత్త2	స్వాతి	విశా3	విశా1	అనూ	జ్యేష్ఠ	మూల	పూషా	ఉషా1	ఉషా3	శ్రవ	ధని2	ధని2	శత	పూభా	పూభా1	ఉభా	రేవ
తుల	చిత్త2	22	14	27	29	25	17	10	19	17	11	04	18	19	05	10	24	26	25	28	26	33	22	07	21	27	13	21	23	24	21	22	32	24	11	03	12
	స్వాతి	29	31	16	28	22	30	25	26	25	19	22	07	06	19	19	33	36	26	26	28	19	07	28	17	24	29	19	22	24	24	26	26	31	17	21	14
	విశా3	22	22	19	21	17	24	18	19	18	12	12	10	11	13	09	23	26	32	33	18	28	14	16	22	25	19	13	17	18	30	29	30	22	13	13	14
వృశ్చికం	విశా1	18	18	14	18	18	24	24	21	20	16	18	16	14	16	12	09	11	19	28	13	20	28	26	32	22	16	07	12	12	25	23	24	17	2425		18
	అనూ	27	17	20	25	30	22	17	24	31	26	18	22	18	14	22	18	20	04	14	29	22	27	28	31	17	15	22	26	28	13	11	23	23	31	26	34
	జ్యేష్ఠ	13	19	23	30	25	24	16	11	12	12	20	27	23	17	10	05	06	17	17	23	27	32	28	28	14	18	17	21	22	26	24	20	10	18	29	28
ధనస్సు	మూల	19	27	30	18	14	13	21	17	13	15	24	31	23	17	09	06	08	19	19	16	19	29	22	22	28	18	26	14	16	20	29	23	15	16	26	26
	పూషా	34	26	23	11	20	11	19	29	28	31	21	26	18	16	23	20	22	05	05	21	13	24	24	26	28	28	34	25	24	07	16	26	30	31	24	33
	ఉషా1	31	31	17	04	09	15	24	26	26	28	31	16	08	22	21	19	20	13	13	12	05	15	31	25	27	34	28	13	14	19	22	24	28	2924		28
మకర	ఉషా3	27	27	13	17	22	28	18	21	20	27	29	14	13	27	26	21	23	15	15	15	07	06	21	15	22	30	21	28	26	25	15	17	21	28	31	32
	శ్రవ	30	29	12	17	24	32	22	22	23	29	28	18	16	28	27	22	24	17	17	16	09	07	23	18	25	31	21	25	28	28	18	20	22	30	31	25
	ధని2	20	11	25	29	26	16	16	15	13	20	13	27	28	14	19	14	16	12	12	16	20	19	06	20	28	15	21	25	27	28	15	22	17	25	16	23
కుంభం	ధని2	20	11	24	29	25	16	16	25	23	11	04	18	26	12	17	23	25	21	15	19	23	17	04	18	23	10	16	23	25	23	28	32	27	16	07	13
	శత	16	22	27	31	27	26	27	19	18	05	15	21	27	21	11	17	17	31	24	19	25	18	16	14	17	20	18	25	27	30	32	28	18	07	16	17
	పూభా	17	25	18	23	32	31	31	24	21	09	18	12	18	26	15	21	23	23	17	25	17	11	18	14	09	24	22	29	31	25	27	18	28	14	21	20
మీనం	పూభా1	15	22	15	18	26	25	23	16	15	21	31	25	18	24	13	15	15	17	17	24	17	17	26	11	08	22	21	21	23	17	22	13	20	2832		31
	ఉభా	24	17	19	21	27	17	16	27	25	32	26	27	19	17	26	27	27	09	10	28	17	18	20	22	18	16	23	23	24	08	13	22	27	3228		34
	రేవ	25	26	12	15	20	27	26	26	25	32	34	20	12	24	23	24	28	19	19	20	11	11	27	22	19	24	14	14	16	16	21	24	25	3033		28

వధూవరులది ఒకే నక్షత్రమైనపుడు, వధూనామము ముందుండుట అశుభం, వరనామము ముందున్నను ఒకే నామమైన శుభం.

www.granthanidhi.blogspot.in

శుభకార్యక్రమములకు యోగ్యమైన తిథివార లగ్న నక్షత్రాదులను తెలియజేయు చక్రము

శుభకార్యములు	తిథులు	నక్షత్రములు	వారములు	లగ్నములు	విశేషములు
శంకుస్థాపన గృహారంభం	2-3-5-7 10-13	అశ్వి, రో, మృగ, పున, పుష్య, ఉప.హ, చిత్త, అనూ, ఉషా, శ్ర, ధని, శ, ఉ.భా., రే	బు-గు-శు	వృష, మిధు, కన్య, ధను, కుం, మీనం	చతుర్థ, అష్టమ శుద్ధి
గృహ ప్రవేశం	2-3-5-7 10-13	రో, మృ, ఉప, అనూ, ఉషా, ధని, శత, ఉ.భా., రే	బు-గు-శు	వృష, మిధు, కన్య, ధను, కుం, మీనం	చతుర్థ, అష్టమశుద్ధి, వృషభ కలశ శుద్ధి
నిషేకము	2-3-5-7 10-13	అశ్వి, రో, ఉప, హ, ధని, మఖ, మూ, ఉ.భా., శ్ర, శత	బు-గు-శు సో	వృష, మిధు, కన్య, తుల, ధను, కుం, మీనం,	లగ్న శుద్ధి, మాఘాది పంచకం శుభం
గర్భాదానం	2-3-5-7 10-13	రో, మృ, పున, పుష్య.ఉప, హ, చి, స్వా., అనూ, మూ, ఉషా,శ్రవ,ధని, శత, ఉ.భా., రే	బు-గు-శు సో	మే, వృష, కట, కన్య, తుల, ధను, మీన	1-8 శుద్ధి, పంచవ్రత దినములు కానివి.
పుంసవనం సీమంతం	2-3-5-7 10-13	అశ్వి, రో, మృగ, పున, ఉప, హ, చి, స్వా, అనూ, మూ, ఉషా, శ్రవ, శత, ఉభా., రే	బు-గు-శు సో	వృశ్చి, సిం, మీన, ఇతర పుం లగ్నములు	8-9 శుద్ధి 4-6-8 మాసములు
జాతకర్మ నామకరణం	2-3-5-7 10-11-13	అశ్వి, రో అనూ, పు, ఉప, హ, చి, స్వా ఉ.భా., శ్ర, ధని, శత	బు-గు-శు సో	వృష, మిధు, కట, కన్య తుల, ధను, మీనం	అష్టమ శుద్ధి పక్షచ్ఛిద్ర రహితం 1-3-5 మాసములు
డోలారోహణం	2-3-5-7 10-13	అశ్వి, రో, మృ, పుష్య, ఉప, హ, చి, స్వా అనూ, ఉషా, ఉభా, రేవ	బు-గు-శు సో	వృష, మిధు, కన్య, కట, ధను, మీనం	1-3-5 మాసములు అష్టమ శుద్ధి
అన్న ప్రాశనం	2-3-5-7 10-13	అశ్వి, రో, మృ, పున, పు, ఉప, హ, చి, స్వా,అనూ,ఉషా,శ్రవ,ధని, శత, ఉభా, రే	బు-గు-శు సో	వృష, మిధు, ధను, మీన, కన్య	10 శుద్ధి పురుషులకు సరి మాసం, స్త్రీలకు బేసి మాసం
కర్ణవేధ	2-3-5-7 10-13	అశ్వి, మృగ, పున, పు, ఉప, హ, చి, ఉషా, శ్రవధని, ఉభా, అనూ, రే	బు-గు-శు సో	వృష, మిధు, కట, కన్య, ధను, మీనం	అష్టమశుద్ధి 6-7-8 మాసములు శుభం

www.granthanidhi.blogspot.in

కేశఖండన	2-3-5-7 10-13	అశ్వి, మృగ, పున, పు, హ, స్వా, శ్ర, ధని, శత, రే	బు-గు-శు సో	వృష, మిథు, కన్య, కట, తుల, ధను, మీనం	ఉత్తరాయణ ప్రథమ యానము
అక్షరాభ్యాసం	2-3-5-7 10-13	అశ్వి, పున, పు, హ, చి, స్వా, అనూ ఆర్ద్రా, శ్ర, రే	బు-గు-శు ఆ-సో	మెష, కట, తుల, మక	అష్టమ శుద్ధి అనధ్యాయ రహితం
ఉపనయనము	2-3-5-7-10 కృష్ణ లో 2-7-3	అశ్వి, మృ, పున, ఉప, హ, చి, స్వాతి అనూ, ఉషా, శ్ర, ధని, శత, ఉభా, రే	బు-గు ఆ-సో	వృష, మిథు, కట, తుల, ధనుస్సు, మీనం	అష్టమశుద్ధి కేంద్రపాపగ్రహ రహితం
వివాహం	2-3-5-7 10-13	రో, మృ,మఖ, ఉప, హ, స్వా, అనూ, మూ, ఉషా, ఉ.భా., రే	సో-శు-బు-గు ఆ-శ	వృష, మిథు, కట తుల, కన్య, ధను, మీన	7 శుద్ధి కేంద్రపాపగ్రహ రహితం మాఘాది పంచకం
నూతన వస్త్రధారణ	2-3-5-7 10-13	అశ్వి,రో,మృ,పుష్య,ఉప,హ,చి, స్వా, వి, అనూ, మూ, ఉషా, శ్ర, ధ, శత, ఉభా, రే	సో-బు-గు శు	వృష, మిథు, కట, కన్య తుల, ధను, మీన	3-8 శుద్ధి
కూపారంభం బోర్ వేయుటకు	2-3-5-7-10 13	రో, పు, మృ, ఉప, అనూ, జ్యే, ఉషా, మూ, శ్ర, ధని, శత, ఉభా, కృత్తి, పుబ్బ, పూషా, విశా	సో-బు-గు-శు	కట, మకర, మీన, శుభం కుం, వృ,	3 శుద్ధి లగ్నమందు చంద్ర గురు శుక్రులు
ప్రయాణం	2-3-5-7 10-13	రో, మృ, ఉప, హ, అనూ, మూ, శ్రవ, ధని, రే	సో-గు-శు	మేష, వృష, మీనం, కటక, తుల, ధను	వార శూలలు పనికిరావు
దేవతా ప్రతిష్ఠ	2-3-5-7 8-10-12-13	అశ్వి, రో, పున, పు,ఉత్తరాత్రయం,చి, స్వా, అనూ, శ్ర,ధని, శత, రే, (దేవ నక్షత్రం)	ఆ-సో-బు గు-శు	వృష, సిం, మిథు, కన్యా, ధను, కుంభ, మీనం	సౌమ్య దేవతలకు ఉత్తరాయణం ఉగ్ర దేవతలకు దక్షిణాయణం
వాణిజ్యం	2-3-5-10	అశ్వి, రో, మృ, పుష్య, హ, చి, స్వా, అనూ, ఉషా, శత, రే	ఆ-బు-గు శు	కట, వృష, మిథు, కన్య, తు, ధను, మీనం	ఏకాదశ శుద్ధి శుభులకు కేంద్రస్థితి

www.granthanidhi.blogspot.in

శిశు జనన నక్షత్రముల దోషాది వివరములు సూచించు చక్రము

నక్షత్రం	1వ పాదం	2 వ పాదం	3 వ పాదం	4 వ పాదం	విశేషములు
అశ్విని	శిశువుకి,తండ్రికి	దోషం లేదు	దోషం లేదు	దోషం లేదు	ముఖావలోకనం,ఏకాదశ రుద్రాభిషేకం,సువర్ణదానం.
భరణి	దోషం లేదు	దోషం లేదు	శిశువు,తలిదండ్రులకు	దోషం లేదు	ముఖావలోకనం, జప హోమతర్పణాదులు, సువర్ణదానం.
కృత్తిక	దోషం లేదు	దోషం లేదు	శిశువు,తలిదండ్రులకు	దోషం లేదు	ముఖావలోకనం, రజితదానం.
రోహిణి	తల్లికి,మేనమామకు	తల్లిదండ్రి,మేనమామకు	తల్లి మేనమామకు	మేనమామకు	ముఖావలోకనం,హోమశాన్త్యాదులు,రజితదానం.
మృగశిర	దోషం లేదు	దోషం లేదు	దోషం లేదు	దోషం లేదు	----------
ఆర్ద్రా	దోషం లేదు	దోషం లేదు	దోషం లేదు	దోషం లేదు	----------
పునర్వసు	దోషం లేదు	దోషం లేదు	దోషం లేదు	దోషం లేదు	----------
పుష్యమి	మేనమామకు	తల్లి తండ్రులకు	తల్లి తండ్రులకు	సామాన్య దోషం	ముఖావలోకనం, రుద్రాభిషేకం, హోమాదులు, గంధ దానం.
అశ్రేష	దోషం లేదు	తండ్రికి ధనానికి	తల్లికి	తండ్రికి,శిశువుకి	ముఖావలోకనం, యథావిధిహోమశాన్త్యాదులు, సువర్ణదానం.
మఖ	శిశువుకి,తండ్రికి	తల్లి తండ్రులకు	తల్లి తండ్రులకు	దోషం లేదు	ముఖావలోకనం, యథావిధిహోమశాన్త్యాదులు, సువర్ణదానం.
పుబ్బ	సామాన్య దోషం	సామాన్య దోషం	సామాన్య దోషం	సామాన్య దోషం	ముఖావలోకనం, శ్వేత వస్త్రదానం.
ఉత్తర	మాతా పితరులకు	సామాన్య దోషం	సామాన్య దోషం	సోదరులకు	ముఖావలోకనం, హోమశాన్త్యాదులు, తిలపాత్ర సహిత వస్త్రదానం.
హస్త	దోషం లేదు	దోషం లేదు	తల్లి తండ్రులకు	దోషం లేదు	ముఖావలోకనం, హరిద్రా వస్త్రదానం.
చిత్తా	మాతాపితరులకు	తల్లితండ్రులకు	సోదరులకు	సామాన్య దోషం	ముఖావలోకనం, హోమశాన్త్యాదులు, సువర్ణ మేషదానం.

www.granthanidhi.blogspot.in

నక్షత్రం	1వ పాదం	2వ పాదం	3వ పాదం	4వ పాదం	విశేషములు
స్వాతి	దోషం లేదు	దోషం లేదు	దోషం లేదు	దోషం లేదు	----------
విశాఖ	బావ,బావమరిది,మరదలికి	బావ,బావమరిది,మరదలికి	విశేష శాన్తి	విశేష శాన్తి	ముఖావలోకనం,జప హోమ తర్పణాదులు,సువర్ణదానం.
అనూరాధ	దోషం లేదు	దోషం లేదు	దోషం లేదు	దోషం లేదు	----------
జ్యేష్ఠ	అధికముగా దోషం	అధికముగా దోషం	అధికముగా దోషం	అధికముగాదోషం	ముఖావలోకనం,హోమశాన్త్యాదులు,వస్త్ర సహితరజితదానం.
మూల	తల్లిదండ్రులకు	తల్లిదండ్రులకు	తల్లిదండ్రులకు,ధనానికి	మాతృవర్గపితృవర్గం	ముఖావలోకనం,హోమశాన్త్యాదులు,సువర్ణమహిషదానం.
పూ.షా.	సామాన్య దోషం	సామాన్య దోషం	తల్లిదండ్రులకు	సామాన్య దోషం	ముఖావలోకనం,హోమశాన్త్యాదులు,చిత్రవస్త్రదానం.
ఉ.షా.	దోషం లేదు	దోషం లేదు	దోషం లేదు	దోషం లేదు	----------
శ్రవణం	దోషం లేదు	దోషం లేదు	దోషం లేదు	దోషం లేదు	----------
ధనిష్ఠ	దోషం లేదు	దోషం లేదు	దోషం లేదు	దోషం లేదు	----------
శతతార	దోషం లేదు	దోషం లేదు	దోషం లేదు	దోషం లేదు	----------
పూ.భా.	సామాన్య దోషం	సామాన్య దోషం	సామాన్య దోషం	సామాన్య దోషం	ముఖావలోకనం,హరిద్రావర్ణవశితకస్త్రదానం.
ఉ.భా.	దోషం లేదు	దోషం లేదు	దోషం లేదు	దోషం లేదు	----------
రేవతి	దోషం లేదు	దోషం లేదు	దోషం లేదు	తల్లిదండ్రులకు,శిశువుకు	ముఖావలోకనం,హోమశాన్త్యాదులు, వస్త్రసహిత రజితదానం.

పుత్రుడు జన్మించినపుడు చేయవలసిన విధి :

పుత్రుడు జన్మించిన తోడనే శిశువు యొక్క ముఖమును తండ్రి చూడవలెయును.అట్లు చేయుటచే తండ్రికి తన పితృ ఋణం తీరును. పిదప పెద్దల యాజ్ఞననుసరించి తటాకమునందుగాని,బావియందుగాను,ఉత్తరాభిముఖుడై సచేల స్నానము చేసి భగవానుని ధ్యానించి తరువాత జాతకర్మ,నామకరణాదులు నిర్వహించి,గో,భూ,సువర్ణదానములు సమర్పించి,శిశువు యొక్క జననకాల లగ్నమును,తత్ ఫలితమును జ్యోతిష శాస్త్ర పండితుల దగ్గరకు వెళ్ళి తెలుసుకోవలయును.

www.granthanidhi.blogspot.in

శ్లో॥ గ్రహమైత్రం ద్విజాతీనాం ! క్షత్రియాణాం గణస్తధా !
కన్యాదూరంతు వైశ్యానాం ! శూద్రానాం యోనిరేవచ !!

అను ప్రమాణము చే బ్రాహ్మణులకు గ్రహమైత్రి, క్షత్రియులకు గణపొంతన,వైశ్యులకు స్త్రీ దీర్ఘ పొంతన,శూద్రులకు యోని పొంతన పరిశీలించ వలయును.

గ్రహమైత్రి పొంతన నిర్ణయం

గ్రహములు	రవి	చంద్రుడు	కుజుడు	బుధుడు	గురుడు	శుక్రుడు	శని
మిత్రులు	చం,కు,గు.	ర,బు.	ర,చం,గు.	ర,శు.	ర,చం,కు.	బు,శ.	బు,శు.
సములు	బు.	కు,గు,శు,శ.	శు,శ.	కు,గు,శ.	శ.	కు,గు.	గు.
శత్రువులు	శు,శ.	లేరు.	బు.	చం.	బు,శు.	ర,చం.	ర,చం,కు.

పై చక్రము నైసర్గికమగు శతృత్వమును,మిత్రత్వమును,సమత్వమును తెలియజేయునది.

విశేష యోగమున శతృత్వ మిత్రత్వ నిర్ణయం :-

1. రాశిచక్రమునందు గ్రహమునకు 2-3-4-10-11-12 స్థానములయందుగల గ్రహములు తాత్కాలిక మిత్రులగుదురు.
2. రాశిచక్రమునందు గ్రహమునకు 1-5-6-7-8-9 స్థానములయందుగల గ్రహములు తాత్కాలిక శతృవులగుదురు.
3. నైసర్గిక మిత్రులు తాత్కాలిక మిత్రులైన అధిమిత్రులగుదురు.
4. నైసర్గిక శత్రువులు తాత్కాలిక శత్రువులైన అధిశత్రువులగుదురు.
5. నైసర్గిక మిత్రులు తాత్కాలిక శత్రువులైన లేదా నైసర్గిక శత్రువులు తాత్కాలిక మిత్రులైన సములగుదురు.
6. నైసర్గిక సములు తాత్కాలిక శత్రువులైన శత్రువులే అగుదురు.
7. నైసర్గిక సములు తాత్కాలిక మిత్రులైన మిత్రులే అగుదురు.

వధూవరుల జన్మ రాశ్యధిపతులు/అంశ రాశ్యధిపతులు మిత్రులైన లేదా ఏక రాశ్యధిపతు లైననూ శుభప్రదము. రాశ్యధిపతులు శత్రువులైన పరస్పరం కలహం కలవారగుదురు.

గణ పొంతన నిర్ణయం :-

శ్లో ॥ స్వగణంచోత్తమం ప్రీతి మధ్యమం దైవమానుషం ! అధమం దేవదైత్యానాం!
మృత్యోర్మానుష రాక్షసమ్ !! స్త్రీ రాక్షసం నకర్తవ్యం ! కర్తవ్యం పురుష రాక్షసమ్ !!

వధూవరుల నక్షత్ర గణములు ఏక గణములైన ఉత్తమం,దేవ మనుష్య గణములైన మధ్యమం,దేవ రాక్షస గణములైన అధమం,మానుష రాక్షస గణములైన మరణప్రదం.

పనికి వచ్చు రాక్షస గణములు :- ఆశ్లేష, చిత్త, విశాఖ, జ్యేష్ఠ, మూల, శతతార ఈ నక్షత్రములలో స్త్రీ రాక్షసమైనను దోషంలేదు. ఏకాధిపత్యమైనను,రాశి,నాడి,యోని, గ్రహమైత్రి మొదలయినవి శుభప్రదములైనప్పుడు స్త్రీ రాక్షసమైనను దోషము లేదు.

స్త్రీ దీర్ఘ పొంతన నిర్ణయం :-

శ్లో॥ వధూనక్షత్రమారభ్య వరభంచోర్ధ్వ సంస్థితం !
వరభం శుభదంప్రోక్తమితి దైవవిదాంవరైః !!

వధూ నక్షత్రము నుండి వర నక్షత్రం వరకూ లెక్కించగా 1నుండి9 లోపల వచ్చిన కలహప్రదం,

www.granthanidhi.blogspot.in

10నుండి18 లోపల వచ్చిన మధ్యమ ఫలం, 19నుండి27 లోపల వచ్చిన పరిపూర్ణ శుభదాయకం. మరియూ వర నక్షత్రమునుండి వధూ నక్షత్రము వరకూ లెక్కించగా 13 నక్షత్రములపైన వచ్చిన పూర్తి సుఖదాయకం. వధూ నక్షత్రము నుండి వర నక్షత్రం వరకూ లెక్కించి 9చే భాగించగా 1 మృత్యువు. 2 ప్రేమ. 3 ఆపద, 4 సుఖం, 5 పీడ, 6 పశులాభం, 7 రోగప్రాప్తి, 8 ప్రజావృద్ధి, 9 శతృవృద్ధి.

యోని పొంతన నిర్ణయం :- కుక్క-లేడి, పాము-ముంగీస, సింహం- ఏనుగు, కోతి-మేక, గుఱ్ఱము-బఱ్ఱే, ఆవు-పులి, పిల్లి-ఎలుక ఇవి పరస్పర వైరములుగా గుర్తించ వలెను. పైన ఉదహరించిన విధంగా పరస్పర వైర నక్షత్ర సంబంధం కల్గిన వధూవరులు నిత్యం తగువులతో జీవింతురు.

నాడీ పొంతన నిర్ణయం :-"భిన్ననాడి శుభావహమ్" భిన్న నాడి అయినచో శుభప్రదం.

ఆదినాడి దోష పరిహార నక్షత్రములు :- ఉ॥ఘ॥, శతతార, పూ॥భా॥, పునర్వసు, ఆర్ద్ర, మూల, అశ్విని ఈ నక్షత్రములలో వధూవరుల నక్షత్రములుండిన నాడీ దోషం లేదు.

మధ్యైకనాడి దోష పరిహార నక్షత్రములు :- పూ॥షా॥, అనూరాధ, ధనిష్ఠ, పుష్యమి, చిత్త, పూ॥ఘ॥, మృగశిర ఈ నక్షత్రములలో వధూవరులుండిన నాడీ దోషము లేదు.

పార్శ్వనాడి దోష పరిహార నక్షత్రములు :- కృత్తిక, ఆశ్లేష, రోహిణి, మఘ, విశాఖ, శ్రవ ణం ఈ నక్షత్రములలో వధూవరులుండిన నాడీ దోషము లేదు.

ఏక నక్షత్రమైన దోషము లేని నక్షత్రములు :- విశా, ఆర్ద్రా, శ్రవణ, రోహి, పుష్య రేవతి, ఉ.భా. మఘ. ఈ నక్షత్రములలో వధూవరులకు ఏకనక్షత్ర దోషము లేదు.

ఏకపాదమైన దోషము లేని నక్షత్రములు :- కృత్తిక, పున, ఆశ్లే, పూఘ, చిత్త, స్వాతి, విశా, అనూ, ఉషా, శ్రవ, రేవ ఈ నక్షత్రములలో వధూవరులకు ఏకపాద దోషం లేదు.

రాశి పొంతన నిర్ణయం :- స్త్రీ రాశి నుండి పురుష రాశి వరకు లెక్కించవలయును.

2-12 మృత్యువు, 12-2 ఆయువు, 3-11 సౌఖ్యము, 11-3 దుఃఖము, 4-10 ప్రీతి, 10-4 హాని, 5-9 శుభం, 9-5 దరిద్రం, 6-8 లాభం (పాఠాంతరే కలహం), 8-6 పుత్ర లాభం, 7-7 శుభం, ఈ విధముగా రాశి కూటములు తెలియవలెను.

పనికి వచ్చు ద్విర్వాదశములు (2-12):- మీన-మేష. వృష-మిథు. కట-సిం. కన్యా-తుల. వృశ్చి-దను. మక-కుంభం. వీటిలో మొదటిది వధువు రాశి అయుననూ శుభప్రదము.

పనికి వచ్చు ఏకాదశ త్రికములు (11-3):- వృష-కర్క. ధను-కుంభ. మక-మీనం. వీటిలో మొదటిది వధువు రాశి అయుననూ శుభప్రదము.

పనికి వచ్చు దశ చతుర్థకాలు (10-4):- కటకం-మేష. వృష-కుంభ. కన్యా-మిథునం. మకరం-తుల. వృశ్చికం-సింహం. మీనం-ధనస్సు. వీటిలో మొదటిది వధువు రాశి అయుననూ శుభప్రదము.

పనికి వచ్చు నవ పంచకములు (9-5):- కన్యా-వృష. కుంభ-తుల. వృశ్చి-కట. సింహ-మేష. కర్కా-మీనం. వీటిలో మొదటిది వధువు రాశి అయుననూ శుభప్రదము.

పనికి వచ్చు షష్టాకములు (6-8):- వృష-తుల. వృశ్చి-మేష. కట-ధను. కన్యా-కుంభ. మీన-సింహ. మక-మిథు. వీటిలో మొదటిది వధువు రాశి అయుననూ శుభప్రదము.

శ్లో ॥ ద్విర్వాదశేవా నవ పంచమేవా ! షష్టాష్టకే రాక్షస కన్యకాయా ः !
ఏకాధిపత్యం ఉభయోస్సఖిత్వం ! పాణిగ్రహే మంగళ మాతనోతు !!

ద్విర్వాదశములైనను, నవపంచకములైనను, షష్టాష్టకములైనను, స్త్రీ రాక్షసమైనను, ఏకాధిపత్యమైనచో పై కూటములు దోషములు కావు. **(వసిష్ఠ సంహిత, విద్యామాధవీయం)**

www.granthanidhi.blogspot.in

కుజదోషం వివరణ

శ్లో॥ ధన వ్యయెచ పాతాళె జామిత్రె చాష్టమె కుజె !
స్త్రీణాం భర్తృ వినాశ స్యాత్పుంసాం భార్యా వినశ్యతి !!

వధూవరుల జన్మజాతకములయందు లగ్నాదిగా 2,4,7,8,12, స్థానములలో కుజుడు ఉన్నయెడల కుజదోషము అనబడును. ఈ దోషము వరుని జాతకమునందు వుంటె భార్యా వియోగం, వధువు జాతకమునందు వుంటె భర్తృ వియోగం, వధూవరుల ఇద్దరి జాతకములయందు కుజదోషం వున్నట్లయితే పూర్తి శుభప్రదం.

శ్లో॥ కన్యా మిథున యోర్వాపి తులా వృషభయోరపి ।
సంపూర్ణ దోష కారీ స్యాత్తత్పాద్దోషం శనేర్గృహే ॥
దోషమర్ధం గురుక్షేత్రే స్వక్షేత్రే పాద దోషకృత్ ।
కుజః కటక లగ్నస్థ సింహస్థ చ న దోషకృత్ ॥

శ్లో॥ ద్వితీయే భౌమ దోషస్తు యుగ్మ కన్యకయోర్వినా ।
ద్వాదశే భౌమ దోషస్తు వృష తౌళిక యోర్వినా ॥

శ్లో॥ చతుర్థే భౌమ దోషస్తు మేషవృశ్చిక యోర్వినా ।
సప్తమే భౌమ దోషస్తు నక్ర కర్కట యోర్వినా ॥

శ్లో॥ అష్టమే భౌమ దోషస్తు ధనుర్మీన ద్వయోర్వినా ॥
కుంభే సింహే న దోషస్స్యా త్ ప్రత్యక్షం దేవ కేరళే ॥

శ్లో॥ గురుమంగళ సంయోగే భౌమదోషో నవిద్యతే ।
చంద్రమంగళ సంయోగే భౌమదోషో నవిద్యతే ॥

కన్యా, మిథున తులా, వృషభ లగ్న జాతకులకు కుజదోషము కలిగెనేని పరిపూర్ణముగా బాధించును. మకర కుంభ లగ్న జాతకులకు కుజదోషము కలిగెనేని ముప్పాత్తిక పాళ్ళు బాధ కలిగించును. ధనుర్మీన లగ్నజాతకులకు కుజదోషము కలిగెనేని అర్ధభాగము బాధ కలిగించును. మేష వృశ్చిక లగ్న జాతకులకు కుజదోషము కలిగెనేని పావు భాగము బాధ కలిగించును.

మిథున కన్యా లగ్న జాతకులకు ద్వితీయ భౌమదోషము వుండదు. వృషభ తులా లగ్న జాతకులకు ద్వాదశ భౌమదోషము వుండదు. మేష వృశ్చిక లగ్నజాతకులకు చతుర్థ భౌమదోషము వుండదు. మకర కర్కాటక లగ్న జాతకులకు సప్తమ భౌమదోషము వుండదు. ధనుర్మీన లగ్నజాతకులకు అష్టమ భౌమదోషము వుండదు. కుంభలగ్నజాతకులకు సింహ లగ్నజాతకులకు ఏ స్థానమందు కుజుడు వున్ననూ కుజ దోషము వుండదు.

కుజుడు గురునితో చేరినప్పుడు లేదా, చంద్రునితో చేరినప్పుడు కుజ దోషము వర్తించదు. కావున పండితులు జాతకములను పరిశీలించునప్పుడు పై ఆధారములను కూడా గమనించి ఫలిత నిర్ధారణ చేయగలరు. **(వసిష్ఠ సంహిత, నారదసంహిత, దేవకేరళం)**

కర్తరి విశాఖలలో చేయకూడనివి :- చెట్టు నరుకుట, నూతన వస్త్రధారణం, గర్భదానం, కట్టతో చేయు పనులు, ఓడిబియ్యం, మట్టెలు, పుట్టు వెంట్రుకలు, స్తంభం, కడప, వ్యవసాయారంభం, గృహారంభం, కోత్త ధాన్యం భుజించుట, ఆరామ తటాక కూపములు తవ్వుట, కొత్త బండినెక్కుట చేయకూడదు.

కర్తరి లో చేయదగినివి :-

మౌంజీబంధే వివాహేచ ప్రవేశే యజ్ఞకర్మణి ! భరణీ కృత్తికా చైవ న దోషో మండపాదిషు !!

ఉపనయనం, వివాహం, గృహప్రవేశం, యజ్ఞం, మండపాదులు గట్టుట చేయవచ్చును.

మౌఢ్యమిలో చేయగూడని పనులు :- గర్భదానం, ఓడిబియ్యం, మట్టెలు, పుట్టువెంట్రుకలు, స్తంభం, కడప, వ్యవసాయారంభం, గృహారంభం, కోత్త ధాన్యం భుజించుట, ఆరామ తటాక కూపములు తవ్వుట, కొత్త బండినెక్కుట, ఉపనయనం, వివాహం, గృహారంభం, గృహప్రవేశం, ప్రతిష్ఠలు మొదలగు శుభకార్యక్రమములు చేయకూడదు.

www.granthanidhi.blogspot.in

మౌఢ్యమిలో చేయదగినవి :- దేవతాపూజ, ప్రాయశ్చిత్తము, నక్షత్ర శాంతులు, దోష శాంతులు, మాస ప్రయుక్త పుంసవనాది కార్యక్రమాలు చేయుటకు మౌఢ్యదోషము లేదు.

వర్జంలో చేయదగినవి :- స్నానము, దానము, జపము, నిత్యకర్మలు, దేవతాపూజ, ప్రాయశ్చిత్తము, భుజించుట, మల, మూత్ర విసర్జన చేయుటకు వర్జ్యదోషము లేదు.

జన్మనక్షత్రమందు చేయుదగినవి :- నిషేకము, చౌలము, త్యాగము, అన్నప్రాశనము, వ్యవసాయము, ఉపనయనము, ఆక్షరాభ్యాసము, పట్టాభిషేకము చేయవచ్చును. స్త్రీలకు వివాహం శ్రేష్టం కాని **జన్మతారయందు** కాకుండా **అనుజన్మతారయందు చేసిన శ్రేష్ఠం.**

జన్మ నక్షత్రమందు చేయగూడనవి :- గర్భాదానము,వివాహం,పుంసవనము,సీమంతము, ప్రయాణం, ఔషధ సేవ,క్షౌరం చేయకూడదు.

నామ నక్షత్ర అవసరము :- ఊరచ్చుబాటు,గ్రామార్వణము,గృహ పథకమునకు, యుద్ధమునకు, జ్వరమునకు వ్యవహారమునకు,దూత కార్యము చేయుటకు దానం చేయునప్పుడు మంత్రమునందు, దేవతాపూజలందు,భూమి కొన్నప్పుడు జన్మనామము ఉన్ననూ పేరు మాత్రమే ప్రధానము కాని జన్మనక్షత్రము కాదు.

జన్మ నక్షత్ర అవసరము :- గృహ నిర్మాణ, గృహ ప్రవేశ, పట్టబంధ, రాజ్యాభిషేక, వ్యవసాయ ఆరంభ, ఉపనయన, అన్నప్రాశనం, ఆభరణములు ధరించుటకు, వివాహమునకు జన్మనామము చూచుకోవలెను.

విషకన్యా దోష విషయం :- మూలా నక్షత్రం 1-2-3 పాదములందు పుట్టిన కన్య మామను ఆశ్లేష 1వ పాదము విడచి తక్కిన మూడు పాదములందు జన్మించినది అత్తను జ్యేష్ట 4వ పాదము కలిగిన యువతి బావను, విశాఖ 2వ పాదమున జన్మించిన స్త్రీ మరిదిని హరించును పై నక్షత్రములయందు మిగిలిన పాదములయందు దోషములేదు. ఈదోషము వివాహమప్పుడేనని గ్రహించ వలయును. ఈ అంశము స్త్రీలవరకే వర్తించును.

వివాహ కన్యకు బదులు పేరు పెట్టుటకు విధి

వివాహ సమయమునందు పురోహితుడు జలముతో కూడిన కొత్త కలశమున మర్రి, మామిడి, జువ్వి, నేరేడు, రావి చెట్ల యొక్క బెరడు, తెల్లని ఆవగింజలు, గరిక, రావి చిగుళ్ళతో అలంకరించిన ఆ కలశోదకముచే కన్యకను ప్రోక్షించి ఒక ముత్తైదువుచే కొత్త పేరుతో పిలిపించవలెయును.

వివాహానంతరము చేయగూడని పనులు :- కర్ణవేధ, ఉపనయనము, ఉద్యాపనలు, తీర్థ యాత్రలు, పుట్టు వెంట్రుకలు, గంగాస్నానము, క్షౌరం, గయాశ్రాద్ధం, పిండ ప్రదానములు, ఆరు నెలలలోగా మళ్ళీ వివాహాది శుభకార్యములు చేయకూడదు.

ఏకోదర వివాహ విషయం :- ఒక తల్లి పిల్లలకు ఒకే సమయమున ఒకే సంస్కారము చేయకూడదు. ఆరు మాసముల తర్వాతగాని, ఒక సంవత్సర భేదమునగాని చేయ వచ్చు. అన్నదమ్ములకు అక్క చెల్లెండ్లను ఇవ్వకూడదు. అట్లు చేసిన ఒకరు నష్టపోదురు. ముహూర్త భేదమైనను, స్థల భేధమైనను ఇద్దరు కూతుళ్ళకు చేయవచ్చును. కూతురుని ఇచ్చినవారి ఇంటి నుండి తన కూమారునకు కన్యను తేకూడదు.బదులు వివాహం చేయకూడదు. మొదలు ఇచ్చిన పుత్రిక జీవించియుం డగా తిరిగి ఆతనికే ఇంకో పుత్రికను ఇవ్వకూడదు. జ్యేష్ట పుత్రపుత్రికాదులను విడిచి చిన్నవానికి చేయకూడదు. పుత్రుని వివాహం తర్వాత పుత్రిక వివాహం చేయకూడదు. పుత్రిక వివాహానంతరము పుత్రునకు కేశఖండనము, ఉపనయనము చేయకూడదు. ముందు కేశఖండనము చేసిన తర్వాత పుత్రిక వివాహం చేయవలెను. ఒక సంవత్సరం కన్నా ముందుగాని లేక ఒకే వేదికపై గాని 3 శుభ కార్యక్రమములు ఒకేసారి చేయకూడదు.

తండ్రి మొదలగువారు మరణించిన పిమ్మట వివాహమునకు తగిన కాలము :- తండ్రి చనిపోయిన యెడల ఒక సంవత్సరము, తల్లి మరణించిన ఆరు మాసములు, భార్య గతించిన మూడు మాసములు, సహోదరులుగాని, పుత్రులుగాని మృతి చెందిన ఒకటిన్నర మాసము, ఇతర జ్ఞాతులు మరణించిన ఒక మాసము విడిచిపెట్టి తరువాత వివాహము చేసుకోవలెను.ఈ విధముగా విడిచిపెట్టుటకు వీలుగాని

www.granthanidhi.blogspot.in

పరిస్థితి ఏర్పడిన పండితులను కలిసి **వినాయకశాన్తి** చేసి, తిలయుక్త సువర్ణాన్ని దానము చేసి శుభకార్యము చేయవచ్చును. పెండ్లినాడు మొదలు నాలుగు రోజల లోపు తద్దినము కాని, అమావాస్య కాని వచ్చిన ఆకస్మకు దుఃఖము సంభవించును. ఒకవేళ భర్తకు హాని కలుగుట కాని లేక సంతాన హీనురాలగుటగానీ జరుగునని శాస్త్రవచనం.

వివాహమైన సంవత్సరమున వధువు అత్తవారింట, పుట్టినింట వుండు మాసముల వలన కలుగు దోష విషయము:- వివాహం అయిన సంవత్సరములో కొత్త కోడలు అత్తవారింట ఆషాఢ మాసమునందు ఉన్న యెడల అత్తకు కీడు, ఇట్లే క్షయమాసమందు ఉన్న యెడల తనకు జ్యేష్ఠమాసమందు బావకు, పుష్యమాసమునందు మామకు, అధికమాసము నందు భర్తకు హాని సంభవించును. చైత్రమాసమున పుట్టింట ఉన్నయెడల తండ్రికి కీడు కలుగును.

త్రిజ్యేష్ఠ వివరము

శ్లో॥ జ్యేష్ఠే మాసి కరగ్రహో నశుభకృజ్జ్యేష్ఠాంగనా పుత్రయోః ।
జ్యేష్ఠేమాస్యపి జాతయోశ్చయదివా జ్యేష్ఠోడు సంభూతయోః ।
దంపత్యోర్యది యోన కేన విధినా జ్యేష్ఠాత్రయం చాస్తిచే ।
త్రిజ్యేష్ఠాహ్వయదోషదోహి సతతం నాపాద్యగర్భధ్వయే ॥

అద్యగర్భ ప్రసూతాయాః కన్యకాయా పరస్యచ । జ్యేష్ఠమాసే నకుర్వీత కదాచిదపి మంగళమ్ ॥
॥కాలామృతం॥

ప్రథమగర్భంలో జన్మించిన వరుడు, ప్రథమగర్భంలో జన్మించిన వధువునకు జ్యేష్ఠమాసము యందు వివాహము చేయుటను లేదా వధూవరులలో ఒకరు ప్రథమగర్భ జనితులు, మరొకరు జ్యేష్ఠానక్షత్ర జాతకులైనప్పుడు జ్యేష్ఠమాసము యందు వివాహము చేయుటను త్రిజ్యేష్ఠ అందురు. ఇటువంటి సమయమున జ్యేష్ఠమాసముయందు కాక వేరొక మాసమందు వివాహము చేసిన త్రిజ్యేష్ఠ దోషముండదు. దీనియందు జ్యేష్ఠం ఒక్కటి శుభప్రదం. రెండు జ్యేష్ఠములు మధ్యమము. మూడు జ్యేష్ఠములు హాని కలుగును. ఒకరు జ్యేష్ఠులై ఇంకొకరు ద్వితీయ గర్భ సంజాతులైన దోషము లేదు.

వివాహ విషయమై వైశ్యుల గోత్ర సందేహ నివృత్తి

నాయక ప్రథమంబు నారీతృతీయంబు, మానుగా గూడిన మనుమరాలు పురుషునిది మూడోది పూబోణి మొదటిది, దనరంగ గలసిన తల్లివావి పిల్లవానిది రెంట పిల్లది మూడింట పోసగజేసిన నాతి పుత్రికయగును. పరగనాథుని మూట పడుచుదిరెంటను సమరిన నామె మేనత్తయగును కూడనొక పతిసతీ రెంట కోడలగును. వరుని రెంటను సతియాది మరదయ్యె పిల్లలిద్దరు నొకటైన చెల్లెలగును. వైశ్య గోత్రంబు లీరీతి వరుసదెలసీ పెండ్లి జేసిరి తగునని పెద్దలపుడు.

శుభప్రదమైనవి

1. వరుని **2** వ గోత్రం వధువు **1** వ గోత్రం అయినప్పుడు **మరదలు** వరుస అగును.
2. వరుని **1** వ గోత్రం వధువు **2** వ గోత్రం అయినప్పుడు **కోడలు** వరుస అగును.
3. వరుని **3** వ గోత్రం వధువు **2** వ గోత్రం అయినప్పుడు **మేనత్త** వరుస అగును.
4. వరుని **1**వ గోత్రం వధువు **3**వ గోత్రం అయినప్పుడు **మనుమరాలు** వరుస అగును.

కావున వివాహమునకు పనికివచ్చును.

అశుభప్రదమైనవి

1. వరుని **3** వ గోత్రం వధువు **1** వ గోత్రం అయినప్పుడు **తల్లి** వరుస అగును.
2. వరుని **1** వ గోత్రం వధువు **1** వ గోత్రం అయినప్పుడు **చెల్లెలు** వరుస అగును.
3. వరుని **2** వ గోత్రం వధువు **2** వ గోత్రం అయినప్పుడు **చెల్లెలు** వరుస అగును.
4. వరుని **2**వ గోత్రం వధువు **3**వ గోత్రం అయినప్పుడు **పుత్రిక** వరుస అగును.
5. వరుని **3**వ గోత్రం వధువు **3**వ గోత్రం అయినప్పుడు **చెల్లెలు** వరుస అగును.

కావున వివాహమునకు పనికిరాదు.

www.granthanidhi.blogspot.in

రాహుకాల - దుర్ముహూర్త చక్రము

వారం	దుర్ముహూర్తం	రాహు	వారం	దుర్ముహూర్తం	రాహు
ఆది	సా.4-24	సా.4-30	గురు	ఉ.10-00, మ.2-48	మ.1-30
సోమ	మ.12-24, మ.2-48	ఉ.7-30	శుక్ర	ఉ.8-24, మ.12-24	ఉ.10-30
మంగళ	ఉ.8-24, రా.10-48	మ.3-00	శని	ఉ.6-00, ఉ.6-48	ఉ.9-00
బుధ	ఉ.11-36	మ.12-00			

ప్రతీది ప్రారంభ సమయం. దుర్ముహూర్తము 0-48 ని॥ రాహుకాలం 1-30 ని॥ ఉండును.

స్పుటలగ్న పుష్కరాంశ ప్రమాణములు

లగ్నం	ప్రమాణములు		పుష్కరాంశ		లగ్నం	ప్రమాణములు		పుష్కరాంశ	
	ఘ.వి.	గ॥ని॥	ఘ.వి.	గ॥ని॥		ఘ.వి.	గ॥ని॥	ఘ.వి.	గ॥ని॥
మేషం	౪-౨౨	1-45	౩-౦౩	1-13	తుల	౫-౨౬	2-10	౪-౨౧	1-45
వృషభం	౫-౦౧	2-00	౨-౨౦	0-56	వృశ్చికం	౫-౩౪	2-14	౧-౧౮	0-31
మిథునం	౫-౩౦	2-12	౪-౨౪	1-46	ధనుస్సు	౫-౦౭	2-07	౩-౪౧	1-29
కర్కాటకం	౫-౩౦	2-12	౧-౦౭	0-31	మకరం	౪-౩౯	1-52	౨-౧౦	0-52
సింహం	౫-౦౮	2-07	౩-౪౩	1-29	కుంభం	౪-౦౮	1-39	౩-౦౮	1-19
కన్య	౫-౦౫	2-06	౨-౨౭	0-59	మీనం	౪-౦౧	1-36	౦-౫౬	0-22

ఘాత చక్రము

రాశి	తిథి	వారం	నక్ష	చక్ర	రాశి	తిథి	వారం	నక్ష	చక్ర
మేషం	షష్టి	ఆది	మఘ	౧	తుల	ద్వాద	గురు	శత	౩
వృషభం	చవితి	శని	హస్త	౫	వృశ్చికం	దశమి	శుక్ర	రేవతి	౭
మిథునం	అష్టమి	సోమ	స్వాతి	౯	ధనస్సు	విదియ	శుక్ర	భరణి	౪
కర్కాటకం	షష్టి	బుధ	అనూ	౨	మకరం	ద్వాద	మంగ	రోహి	౮
సింహం	నవమి	శని	మూల	౯	కుంభం	చవి	గురు	ఆర్ద్ర	౧౧
కన్య	అష్టమి	శని	శ్రవ	౧౦	మీనం	తది	శుక్ర	ఆశ్లే	౧౨

ఘాతవారమందు చేయగూడనివి :- గృహ ప్రవేశము, వ్యాపారారంభము, యాత్రలు, బావిత్రవ్వుట, ప్రయాణం చేయకూడదు.

ఘాత వారమందు పనికి వచ్చునవి :- వివాహము, ఉపనయనము, పట్టాభిషేకము, సీమంతము, జాతకర్మ, పుంసవనము చేయుటకు దోషము లేదు.

AP ENDOWMENTS AGAMA ADVISOR, KANCHI PETHA ASTHANA SIDDHANTHI
Brahma Sri.DAIVAGNA SUBRAHMANYA SIDDHANTHY

www.granthanidhi.blogspot.in

శుభ కార్యక్రమములకు శుభసమయములు

వివాహము :- మాఘ, ఫాల్గుణ, వైశాఖ, జ్యేష్ఠ మాసములు శ్రేష్ఠం, మార్గశిర, కార్తీక మాసములు మధ్యమం, చైత్ర, ఆషాఢ, శ్రావణ, భాద్రపద, ఆశ్వీయుజ మాసములు అధమములు, శుక్ల పక్షములో విదియ,తదియ,పంచమి,సప్తమి, నవమి, దశమి,త్రయోదశి, చతుర్దశి, పౌర్ణిమ తిథులు, బహుళ పక్షములో పాడ్యమి, విదియ, పంచమి, సప్తమి, నవమి, దశమి తిథులు ఆది, బుధ, గురు, శుక్ర, శనివారములు, అశ్విని,రోహిణి,మృగశిర,మఖ,ఉత్తర, హస్త,స్వాతి,అనూ, మూల,ఉ॥షాఢ, ఉ॥భాద్ర, రేవతి నక్షత్రములు, మేష, వృషభ, మిధున, కర్కాటక, సింహ,తుల,కన్య,ధను, మీన లగ్నములు మంచివి. సప్తమ (7)వ స్థానములో ఏగ్రహము లేకుండా ఉండవలెను. మీనరాశిలో సూర్యుడు ఉండగా చైత్రమాసం వచ్చిన ఆ మాసమునందు ముహూర్తం పెట్టరాదు. అష్టమశుద్ధి చూడవలయును. కుమార్తె వివాహానంతరం కుమారుని వివాహం చేయవలెను. కుమారునకు ముందు ఉపనయనం చేసి తర్వాత కుమార్తెకు వివాహం చేయవచ్చును. ఏకోదరులకు 6 నెలలు లోపున వివాహం చేయరాదు. కాని ఫాల్గుణ మాసమందు ఒకరికి, మీనేతర చైత్రమాసమందు ఒకరికి వివాహం చెయ్యవచ్చును. ఒకే ఇంటికి అన్నదమ్ములకు అక్కచెల్లెండ్రనిచ్చి వివాహం చేయరాదు. ఇద్దరు సోదరులకు ఒకే లగ్నములో ఒకే ఇంటిలో వివాహముగాని, ఉపనయనముగాని చేయరాదు. ఒకే లగ్నమందు కుమార్తెకు, కుమారునకు వివాహం చేయరాదు. ఒకే ఇంటియందు (ఒకే ఆవరణలో) మూడు వివాహములు చేయరాదు.

పునర్వివాహము :- భార్య పోయినవారు మరల వివాహము చేసు కొనదలచిన యెడల చనిపోయిన భార్యయొక్క సంతానం జీవించియున్న బేసి మాసం-బేసి సం॥రములయందు, సంతానము లేనియెడల సరిమాసము, సరి సంవత్సరములయందు వివాహం చేసుకొనవలెను.

నిశ్చయ తాంబూలములకు :- ఉభయ పక్షముల యందు విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, శుక్ల పక్షమున ఏకాదశి, త్రయోదశి, పౌర్ణమి తిథులయందు, అశ్వని, పునర్వసు, పుష్యమి, హస్త, చిత్త, స్వాతి, అనూ, శ్రవ, ధని, శతభిష నక్షత్రములయందు, ఆది, బుధ, గురు, శుక్ర, శనివారములయందు, లగ్నమునకు 5-9 స్థానముల యందు పాపగ్రహములు లేకుండగను నిశ్చయ తాంబూలములు తీసుకొనుటకు శుభప్రదము.

పెండ్లి కుమారుని, పెండ్లి కుమార్తెను చేయుటకు :- మంచి తిథులతో కలిసిన ఆది, బుధ, గురు, శనివారములు, పునర్వసు, పుష్య, అశ్వ, అనూ, హస్త, చిత్త, స్వాతి, శ్రవ, ధనిష్ఠ ఈ నక్షత్రములు మంచివి. మంగళవారం పెండ్లికుమారుని పెండ్లికూతురుని చేయరాదు. పసుపు కొమ్ములను కొట్టరాదు. సోమ, శుక్రవారములు మధ్యమము.

పెండ్లిపీట :- పెండ్లిపీట 6 అంగుళముల ఎత్తు, 8 అంగుళముల వెడల్పు, 37 అంగుళముల పొడవు ఉండునట్లు చేయించవలెను.

గర్భాధానము :- విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, త్రయోదశి తిథులు, సోమ, బుధ, గురు, శుక్రవారములు, రోహిణి, మృగ, పునర్వసు, పుష్యమి, ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, అనూ, ఉ॥షాఢ, శ్రవ, ధని, శత, ఉ॥భాద్ర నక్షత్రములు, వృష, కర్కాటక, కన్య, తుల, ధను, మీనలగ్నములు, లగ్నశుద్ధి, అష్టమశుద్ధి యుండవలెను. పంచపర్వములు, వ్రత దినములు, శ్రాద్ధ దినములు, సంధ్యా సమయం పనికిరావు. గురు, చంద్ర, శుక్రబలములు ఉండవలయును. ఇరువురిలో ఏ ఒక్కరికి నైధనతార కాకూడదు. వివాహము అయిన 16 రోజుల లోపున ముహూర్తములు చూడనవసరములేదు.

సత్యన్నారాయణ వ్రతము చేసుకొన్న రోజున రాత్రి గర్భాధానము చెయరాదు.

గర్భాధానము అయిన తర్వాత మరుసటి రోజున సత్యన్నారాయణ వ్రతము చేసుకొనవచ్చును.

నిషేకము :- విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి తిథులు, సోమ, బుధ, గురు, శుక్రవారములు, అశ్వ, రోహిణి, ఉత్తర, హస్త, స్వాతి, అనూ, ఉ॥షాఢ, శ్రవ, శత, ఉ॥భాద్ర నక్షత్రములు, వృషభ, మిధున, కర్కా, కన్య, తుల,ధను, మీన, లగ్న ములు, లగ్నశుద్ధి తప్పనిసరి. సంధ్యా, పర్వ, వ్రత, శ్రాద్ధ దినములు, పగటి వేళలు పనికిరావు. వయోవతియైన స్త్రీ రజస్వల కాలస్యముగా నున్నచో భర్తతో కలుపుటను నిషేకమందురు.

www.granthanidhi.blogspot.in

వివాహానికి మృతాశౌచ శంక :- వివాహ విషయములో తండ్రి మరణించిన యెడల 1 సం॥రం, తల్లి మరణించిన 6 మాసములు, భార్య మరణించిన 3 మాసములు, పుత్రులుగాని, సోదరులుగాని మరణించిన ఒకటిన్నర మాసములు, ఇతర జ్ఞాతులు మరణించిన ఒక మాసం విడిచిపెట్టి వినాయక శాన్తి చేసి వివాహం చేసుకొనవచ్చును.

నవ వధూ ప్రవేశము :- వివాహము జరిగిన 6వ రోజున మొదలు 16 రోజులు లోపున గృహప్రవేశము చేయు వారు తిథి వారాది నక్షత్రములను పాటించక గృహప్రవేశము చెయ్యవచ్చును. ముహూర్తములు చూడనవసరములేదు. తరువాత అయినచో విషమ వర్ష, మాసాదులు చూసుకోవలయును.

విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, తిథులు, బుధ, గురు, శుక్రవారములు, అశ్వ, రోహిణి, మృగ, పుష్య, ఉత్తరాత్రయం, హస్త, చిత్త, స్వాతి, అనూ, శ్రవణం, మఖ, మూల, పున, జ్యేష్ఠ, ధని, రేవతి నక్షత్రములు, వృషభ, మిథు, కర్కా, సింహ, వృశ్చిక, ధను, కుంభ, మీన లగ్నములు, ద్వాదశ శుద్ధి తప్పనిసరిగా చూడవలయును.

కొత్త పెండ్లికూతురు పెండ్లియైన మొదటి సం॥రములో అత్తవారింట జ్యేష్ఠ మాసములోయున్న బావగారికి, పుష్య, ఆషాఢ మాసములో మామగారికి, అధిక మాసములో అత్త వారింట యున్న భర్తకు, క్షయమాసములో తనకు కీడు సంభవించును.

నవ వధువు పుట్టింట ఉండరగనివి :-పెండ్లియైన మొదటి చైత్రమాసములో పుట్టింట యుండరాదు. ఉన్న తండ్రికి లేదా కుటుంబ యజమానికి హాని కలుగును.

గాజులు పెట్టుటకు :- 5 వ నెలలో గానీ 7 నెలలో గానీ (బేసి నెలలలో) పెట్టవలెను.

పుంసవన, సీమంతములు :- విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, త్రయోదశి, పౌర్ణమి తిథులు, బుధ, గురు, శుక్ర వారములు, రోహిణి, హస్త, చిత్త, స్వాతి, పుష్య, ఉత్తరాత్రయం, పునర్వసు, అనూ, శ్రవ, ధని, శత, రేవతి నక్షత్రములు, మేష, మిథున, తుల, ధను, కుంభ లగ్నములు శుభం. **పుంసవనమునకు** 3వ మాసం, **సీమంతమునకు** 4-6-8 మాసములు మంచివి.

పురిటి విషయములు

గర్భవతియైన స్త్రీని పురిటికి తీసుకొని వచ్చుటకు :- తిథి-వార- నక్షత్రములు మంచివి చూసి 7వ మాసమునందుగాని, 9వ మాసం రాగానే పుట్టింటికి తీసుకొని రావలెను. **మొదటి రెండు పురుళ్లు పుట్టింట్లోను, మూడవ పురుడు అత్తవారింటిలోను పోయవలెను.**

బాలింతరాలికిపథ్యము :- విదియ, తదియ, పంచమి, సప్తమి, నవమి, దశమి, ఏకాదశి, త్రయోదశి, పౌర్ణమి తిథులు, బుధ, గురు, శుక్రవారములు, పున, పుష్య, ధని, మృగ, హస్త, చిత్త, స్వాతి, రోహి, శ్రవ, శత, ఉత్త, ఉ॥షాఢ,ఉ॥భాద్ర, అనూ,రేవతి నక్షత్రములందు శుభం. దశమ స్థానమందు గ్రహములు లేకుండా ఉండవలయును.

బాలింతరాలికి స్నానమునకు :- పురుడు అయిన 11వ రోజుననే చేయించవలెను, ఒకవేళ అట్లు కుదరని ఎడల ఆది, సోమ, మంగళ, గురువారములు, హస్త, మృగ, అనూ, రోహి, రేవతి, అశ్వ, ఉత్తర, ఉ॥షాఢ, ఉ॥భాద్ర, స్వాతి నక్షత్రములు శుభం.

బాలింతరాలు నీళ్ళు తోడుటకు :- పునర్వసు, పుష్యమి, హస్త, మృగ, మూల, అనూ,శ్రవణ నక్షత్రములు, సోమ, బుధ, గురువారములు, విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, త్రయోదశి తిథులయందు, 21-23-25-27-29 రోజులలో బాలింతరాలచే జలపూజ చేయించి నూతిలో చాద వేయించి నీరు తోడించవలెను.

స్త్రీలు ఆభరణములు ధరించుటకు :- అశ్వ, ధని, రేవ, హస్త, చిత్త, స్వాతి, విశా, అనూ నక్షత్రములందు స్త్రీలు వెండి-బంగారు రత్నాభరణములు, నూతన వస్త్రములు ధరించిన మంచిది.

ధరించకూడని నక్షత్రములు :- రోహి, ఉత్తరాత్రయం, ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, పునర్వసు, పుష్యమి, నక్షత్రముల యందు, మంగళ వారమునందు సౌభాగ్యవతియగు స్త్రీ నూతన వస్తు వస్త్రములు ధరించకూడదు.

స్త్రీలు కొత్తకాటుక వాడుటకు :- అశ్వని, చిత్త, స్వాతి, విశా, అనూ, ధని , రేవతి ఈ నక్షత్రములయందు, శుక్ర, శని, ఆదివారముల యందు స్త్రీలు కొత్తకాటుకను వాడుటకు శ్రేష్ఠము.

www.granthanidhi.blogspot.in

బిడ్డల విషయమై శుభాశుభములు

శిశువును ఉయ్యాలలో వేయుటకు :- శిశువును జననాదిగా 11వ రోజునగాని, 21వ రోజునగాని 29వ రోజునగాని, 1,3,5 నెలలలో,వర్జ్యం, దుర్ముహూర్తం లేకుండా ముహూర్త నిర్ణయముచేసి శిశువు యొక్క తల్లిగాని, పెద్దముత్తైదువుగాని శిశువు యొక్క శిరస్సు తూర్పు దిక్కుగా ఉండునట్లుగా చూచి బిడ్డను ఉయ్యాలలో పరుండబెట్టవలెను. విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, త్రయోదశి తిథులు, సోమ, బుధ, గురు, శుక్రవారములు, అశ్వని, రోహిణి, మృగ, పున, పుష్య, హస్త ,చిత్త, అనూ, ఉత్తరాత్రయం, రేవతి నక్షత్రములు, వృష, మిధున, కర్కా కన్య, తుల, ధను, మీన లగ్నములు శుభం, అష్టమశుద్ధి తప్పనిసరిగా చూడవలెను.

శిశువునకు మొలత్రాడ కట్టుటకు:-అశ్వ, రోహి, మృగ, పుష్య, ఉత్తర, హస్త, అనూ, మూల, ఉ॥భాద్ర, రేవతి నక్షత్రములు, మంగళవారం పురిటి శుద్ధి రోజున మంచిది. వెండి లేక బంగారు మొలత్రాడు 5వ మాసమందు కట్టవలెను. మొలత్రాడు నకు నల్లపూసలు, రాగికాణి, శిశువుయొక్క పురిటి సమయ మందు తీసిన బొడ్డుగాని కట్టిన గాలి దోషములు, దృష్టిదోషములు తొలగును.

బిడ్డను ఇల్లు కదుపుటకు :- విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, ఏకాదశి, ద్వాదశి, త్రయోదశి, పౌర్ణిమ తిథులు, అశ్వ, రోహి, పున, పుష్య, మృగ, ఉత్తరాత్రయం, హస్త, చిత్త, అనూ, శ్రవ, ధనిష్ట, శత, రేవతి నక్షత్రములు, మేష, వృషభ, కర్కా, తుల, ధను, మీన లగ్నములు,సోమ, బుధ, గురు, శుక్రవారములు మంచివి. శిశువుపుట్టిన 3వ మాసములో ఇంటినుండి బయలుదేరి మొదట దేవాలయమునకు తీసుకొని వెళ్ళి ఆపైన మేనమామ ఇంటికి తీసుకొని వెళ్ళవలెను.

శిశువుతో అత్తవారింటికి వెళ్ళుటకు :- పైన తెలిపిన వారములు తిథులు, నక్షత్రములయందు, శిశువుకు,తల్లికి తారాబలం–ఆనందాదియోగం చూచుకొని, 3,5,7,9,11 బేసి నెలలయందు వెళ్ళవలెను. వారశూల లేకుండా చూడవలెను. బేసి నెలలలో శూన్య మాసము, మూఢమి వచ్చినను వెళ్ళవచ్చును.

సూర్య చంద్రుల దర్శనము :- శిశువు జన్మించిన 3వ నెలలో మంచి తిథి–వార–నక్షత్రములు చూసి సూర్య చంద్రులను చూపించవలెను.

నామకరణము :- నామకరణము అనగా బిడ్డకు పేరు పెట్టుట. ఈ కార్యమును పురిటిశుద్ధి అనంతరం బాలసారె రోజున 11–21–29 రోజులలో లేదా 1,3వ నెలలో చేయవలయును. బాలసారె రోజున నామకరణము. గ్రహశాంతులు మొ॥ జరిగించుట శుభం. విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి,త్రయోదశి తిథులయందును, అశ్వ, రోహి, పున, పుష్య, ఉత్తరాత్రయం, హస్త, స్వాతి, అనూ, శ్రవ,ధని, శతభిష నక్షత్రములు, వృషభ, మిధువ, కర్కా కన్య, తుల, ధను, మీనలగ్నములు, అష్టమశుద్ధి, పక్షచ్ఛిద్రముకాని దినములు చూడవలయును.

శిశువును భూమిపై కూర్చుండబెట్టుటకు :- అశ్వని, మృగ, పుష్య, జ్యేష్ట నక్షత్రములు మంచివి. కుంచెడు ధాన్యం రాశిగా పోసి దానిపైన నూతన వస్త్రము వేసి, 5వ నెలలో శిశువును దానిపై కూర్చుండబెట్టవలెను. పెద్దలచే ఆశీర్వాదము చేయించవలెను.

అన్నప్రాశన :- పురుషులకు సరిమాసం, స్త్రీలకు బేసిమాసం చూడవలయును. లగ్నశుద్ధి, దశమశుద్ధి చూడవలయును. మగపిల్లవానికి 6,8,10,12, సరి మాసములలో చెయ్యవలెను. ఆడపిల్లకు 7,9,11 బేసి మాసములలో చెయ్యవలెను.

విదియ, తదియ, పంచమి, సప్తమీ, దశమి త్రయోదశి తిథులు, సోమ, బుధ, గురు, శుక్రవారములు, అశ్వని, రోహిణి, మృగ, పున, పుష్య, ఉత్త, హస్త, చిత్త, స్వాతి, అనూరాధ, ఉ॥షాఢ, శ్రవ, ధని, శత, ఉ॥భాద్ర, రేవతి నక్షత్రములు; వృషభ, మిధున,కర్కా కన్య, ధను, మీన లగ్నములు శుభం.

కేశఖండనము (పుట్టు వెంట్రుకలు) :- విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, త్రయోదశి తిథులు,సోమ,బుధ, గురు,శుక్రవారములు; అశ్వని, మృగ, పున, పుష్య, హస్త, చిత్త, స్వాతి, శ్రవ, ధని,శత, రేవతి నక్షత్రములు; వృషభ, మిధున, కర్కా కన్య, తుల, ధను, మీనలగ్నములు; ఉత్తరాయణమునందు, 1,3,5 సంవత్స రములలో చేయవలెను. అష్టమశుద్ధి చూసి **పురుషులకు**

www.granthanidhi.blogspot.in

సరిమాసం, స్త్రీలకు బేసిమాసం చూడవలయును. పుణ్యక్షేత్రములలో కూడ జరిపించవచ్చును. శిశువు యొక్క తల్లి 5 మాసములుదాటి గర్భవతియైన యెడల పుట్టు వెంట్రుకలు తీయించరాదు. 5 సం॥లు దాటిన (పిల్ల) పిల్లవానికి తల్లి గర్భవతి యైననూ కేశఖండన చేయవచ్చును.

చెవులు కుట్టుటకు :- విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, త్రయోదశి తిథులు, సోమ, బుధ, గురు, శుక్రవారములు, అశ్వని, మృగ, పున, పుష్య, ఉత్తర, హస్త, చిత్త, అనూ, ఉ॥షాఢ, శ్రవ, ధని, ఉ॥భాద్ర, రేవతి నక్షత్రములు వృషభ, మిథు, కర్కాటక, కన్య, ధను, మీనలగ్నములు, 6,7,8 మాసములందు జరిగించవలెను. అష్టమశుద్ధి, గురుబలం ఉండవలెను.

కన్యలకు ముక్కు కుట్టుటకు :- అశ్వ, మృగ, పున, ఉత్తరాత్రయం, హస్త, చిత్త, స్వాతి, శ్రణ, ధని, శతభిష, రేవతి నక్షత్రములయందు, శుక్ల పక్షమునందు ముక్కు కుట్టవలెను.

అక్షరాభ్యాసం :- విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి తిథులు, సోమ, బుధ, గురు, శుక్ర వారములు, అశ్వని, పున, పుష్యమి, హస్త, చిత్త, స్వాతి, అనూ, శ్రవ, రేవతి, నక్షత్రములు, మేష, కర్కా, తుల, మకర లగ్నములు; అష్టమ శుద్ధి కావలెను. ఉత్తరాయణములోను, 5వ సం॥రమున జరిగించవలయును. గురు, శుక్ర మూఢములలో చేయకూడదు.

ఉపనయనము :- 2,3,5,7,10 కృష్ణపక్షమున 2,3 తిథులు; బుధగురు, శుక్రవారములు, అశ్వ, రోహి, మృగ, పున, పుష్య,ఉత్త,హస్త, అనూ స్వాతి, ఉ॥షాఢ, శ్రవ, ధని, శత, ఉ॥భాద్ర, రేవతి నక్షత్రములు, వృషభ, మిథున, కర్కాటక, కన్య, ధను, మీనలగ్నములు, అష్టమశుద్ధి చూడవలయును. అనధ్యయనం కూడదు. మీనచైత్రం దీనికి శుభప్రదము. గ్రహబలం, తల్లిదండ్రులకు తారాబలం చూడవలెను. కేంద్రమున పాపులుండకూడదు. ఉత్తరాయణమందు చెయ్యవలెను.

దత్తత స్వీకారము :- 2,3,5,7,10 శుద్ధ ఏకాదశి, త్రయోదశి తిథులు, రోహి, పున, పుష్య, ఉత్తర, ఉ॥షాఢ, ఉ॥భాద్ర, హస్త, స్వాతి, అనూ, శ్రవణం, ధనిష్ట, శత, రేవతి, నక్షత్రములు, బుధ, గురు, శుక్రవారములందు జరిగించ వచ్చును. లగ్నమందు శుభగ్రహములుండుట, శుభగ్రహదృష్టి మంచిది.

విద్యా విషయమై శుభ సమయములు

విద్యాభ్యాసము :- అశ్వని, మృగశిర, పున, పుష్య, ఆర్ద్ర, ఆశ్లే, హస్త, చిత్త, స్వాతి, మూల, శ్రవ, రేవతి నక్షత్రములు; మేష, కర్కాతుల,మకర, మీన లగ్నములు; విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, తిథులు; ఆది, సోమ, బుధ, గురు, శుక్ర వారములు మంచివి. అష్టమ శుద్ధి, అనాధ్యాయ రహితం చూసి పగటి కాలమున చేయవలెను.

మంత్రోపదేశమునకు :- విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, త్రయోదశి తిథులు; సోమ, బుధ, గురు, శుక్రవారములు; అశ్వ, రోహి, పున, పుష్య, ఉత్తర, మృగ, స్వాతి, అనూ, శ్రవణ, రేవతి నక్షత్రములు; వృషభ, మిథున, కర్కా, కన్య, తుల, ధను, మీనలగ్నములు మంచివి.

న్యాయశాస్త్రమునకు :- అశ్వని,రోహిణి, పున, పుష్యమి, శ్రవణం, హస్త, శతభిషం, ఉత్తరాత్రయం, స్వాతి నక్షత్రములయందు మంచిది.

వైద్య విద్యారంభమునకు :- ఆది,సోమ, మంగళవారములు; అశ్వ,మృగ, ఆర్ద్ర, పున, పుష్య, ఆశ్లేష, హస్త, చిత్త, స్వాతి, అనూ, జ్యేష్ట, మూల, శ్రవ, ధని, శత, రేవతి.

హిందీ, ఉర్దూ మొదలగు భాషలు నేర్చుకొనుటకు :- భరణి, కృత్తిక, ఆరుద్ర, ఆశ్రేష, మఘు,పుబ్బ, విశా, జ్యేష్ట, పూ॥షాఢ, ఉ॥షాఢ, శత, పూ॥భాద్ర, రేవతి నక్షత్రములు; ఆది, మంగళ, శనివారములందు; చంద్రునితో కూడిన స్థిరలగ్నమందు చాల మంచిది.

కంప్యూటర్, గణిత విద్యారంభములకు :- శత, పూ॥భాద్ర, అనూరాధ, ఆరుద్ర, రోహి, హస్త, పుష్య, రేవతి; బుధ, గురువారములు చాలా మంచివి.

సంగీత,నృత్యములకు,లలితకళలకు:- సోమ,బుధ,గురు,శుక్రవారములు, ఉత్తర, ఉ॥షాఢ, ఉ॥భాద్ర, అనూ, పుష్య, జ్యేష్ట, శతభిషం,ఆరుద్ర,ధనిష్ఠ,రేవతి నక్షత్రములు శుభం.

వ్యాకరణవిద్యకు :- రోహిణి,మృగ,ఆరుద్ర,పున,పుష్య, హస్త, చిత్త, స్వాతి, విశాఖ, అనూ, అశ్వని నక్షత్రములయందు; సోమ, బుధ, గురు, శుక్రవారములయందు మంచిది.

www.granthanidhi.blogspot.in

ధర్మశాస్త్ర పురాణములకు :- అశ్వని, మృగ, శ్రవణం, ధనిష్ఠ, శత, హస్త, చిత్త, స్వాతి,విశా,అనూ,పుష్య, రేవతి నక్షత్రములయందు ధర్మశాస్త్ర పురాణములు ప్రారం భించుటకు మంచిది.

వేదవిద్యారంభమునకు :- అశ్వని, ఆర్ద్ర, పున, పుష్యమి, హస్త, చిత్త, స్వాతి, అనూ, మూల, పూర్వాషాఢ, శ్రవణం, ఉత్తరాత్రయం, రోహిణి, రేవతి, నక్షత్రములు మంచివి. పాడ్యమి, చవితి, అష్టమి, నవమి, చతుర్దశి, పూర్ణిమ తిథులు పనికిరావు. సప్తమి, త్రయోదశి మధ్యమములు. తక్కిన తిథులు, ద్విస్వభావ రాశులు మంచివి. లగ్నమునకు ఎనిమిదింట ఏ గ్రహము యుండరాదు.

శస్త్ర చికిత్సకు :- శుక్లపక్షమందు శస్త్రచికిత్స చేయుట మంచిది.పౌర్ణమి యందు పనికిరాదు. మంగళ, శనివారములు; చవితి, నవమి, శుద్ధ చతుర్దశి తిథులయందు; ఆరుద్ర, జ్యేష్ఠ, ఆశ్లేష, మూల, నక్షత్రములయందు మంచిది. అష్టమ శుద్ధిగల లగ్నమందు కుజుడు బలవంతుడై ఉండగా చికిత్స చేయించ వలెను. చంద్రుడు జన్మరాశియందున్నప్పుడు పాపగ్రహక్రాంత యున్న ప్పుడు చంద్రస్థిత నక్షత్రమునకు పాపగ్రహక్రాంత యున్నప్పుడు ప్రారంభించకూడదు.

వీణ, ఫిడేలు, మాండలీను మొ॥ సంగీత వాయిద్యములు నేర్చుకొనుటకు :- రోహి, మృగ, పుష్యమి, ఉత్తర, హస్త,అనూ,ఉ॥షాఢ,శత,ఉ॥భాద్ర, రేవతినక్షత్రములు, సోమ, బుధ, గురు, శుక్రవారముల యందు, పంచమి, దశమి, త్రయోదశి, పౌర్ణమి మొదలగు తిథులు మంచివి.

తబలా, మద్దెల మొ॥ వ్రేళ్ళతో నేర్చుకొను సంగీత వాయిద్యములు :- అశ్వని,మృగ, పున,పుష్య,హస్త,చిత్త,స్వాతి,అనూ,శ్రవ,ధని,శత,రేవతి,నక్షత్రములయందు;బుధ, గురు, శుక్రవారములయందు,తదియ,పంచమి,అష్టమి,దశమి,త్రయోదశి, పౌర్ణమి తిథులు చాలా మంచివి.

కార్టూన్లు, పెయింటింగ్స్,(చిత్రలేఖనం)బొమ్మలువేయుటకు :- అశ్వని, భరణి, రోహిణి, మృగశిర, పునర్వసు, మఖ, పుబ్బ, ఉత్తర, హస్త, చిత్త, స్వాతి,ఉ॥షాఢ, శ్రవ, పూ॥భాద్ర, రేవతి నక్షత్రములు; ఆది,సోమ,గురు,శుక్రవారములు; విదియ, పంచమి, సప్తమి, దశమి, ఏకాదశి తిథులు మంచివి.

అన్నిరకములైన యితర భాషలు నేర్చుకొనుటకు :- భరణి, కృత్తిక, ఆరుద్ర, ఆశ్లేష, మఖ,పుబ్బ,విశాఖ, జ్యేష్ఠ, పూ॥షాఢ,ఉ॥షాఢ,శతభిషం, పూ॥భాద్ర, రేవతి నక్షత్రములు; ఆది, మంగళ, శనివారములు; విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి తిథులు మంచివి. చంద్రుడు స్థిరలగ్నమందుండిన చాలా మంచిది.

గారడీవిద్య మ్యాజిక్ నేర్చుకొనుటకు :- ఆది, సోమ, మంగళ, వారములు; అశ్వని, మృగశిర, ఆరుద్ర, పునర్వసు, పుష్యమి, ఆశ్లేష,హస్త,చిత్త,స్వాతి,అనూరాధ,మూల, శ్రవణం, ధనిష్ఠ, శతభిషం, రేవతినక్షత్రములు మంచివి.

ఉద్యోగములో ప్రవేశించుటకు :- రోహిణి, మృగశీర్ష,మఖ, ఉత్తర, హస్త,స్వాతి, అనూరాధ, మూల, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర,రేవతినక్షత్రములు;బుధ,గురు, శుక్రవార ములు; వృషభ, మిథున, కర్కాటక, తుల, కన్య, ధనస్సు మీనలగ్నములు మంచివి.

వ్యాపార విషయమై శుభ సమయములు

వెండి, బంగారు దుకాణములుకు :- విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి తిథులయందును; అశ్వ,రోహి, పున, పుష్య, హస్త, చిత్త, స్వాతి, ఉత్తరాత్రయం, అనూ, శ్రవ, ధని, రేవతి, నక్షత్రములయందును; సోమ, బుధ, గురు, శుక్రవారములు శుభదాయకమైనవి.

ఇనుము, స్టీలు వ్యాపారములకు :- బుధ, శనివారములు; విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి తిథులు; అశ్వ, రోహిణి, మృగ, పుష్య, అనూ, స్వాతి, ఉ॥భాద్ర నక్షత్రములు మంచివి.

మందుల షాపులు :- రోహి, మృగ, ఉత్తర, చిత్త, స్వాతి, అనూ, ఉ॥షాఢ, శ్రవణ, ధనిష్ఠనక్షత్రములు; ఆది, మంగళ, బుధవారములు యోగించును.

ఫ్యాన్సీ షాపులు :- విదియ, తదియ పంచమి, సప్తమి, దశమి తిథులు; సోమ, బుధ, గురు, శుక్రవారములు; రోహి, మృగ, పుష్య, హస్త, చిత్త, శ్రవణ, ధనిష్ఠ నక్షత్రములు లాభదాయకమైనవి.

పండ్ల దుకాణములు :- రోహి,మృగ,పున,పుష్య,ఉత్తర,హస్త,చిత్త, స్వాతి, శ్రవ, ధని,పూ॥భాద్ర, ఉ॥భాద్ర, రేవతినక్షత్రములు;సోమ,బుధ,గురు,శుక్రవారములు మంచివి.

www.granthanidhi.blogspot.in

బట్టల షాపులు :- అశ్వ, రోహి, పున, ఉత్త, హస్త, చిత్ర, స్వాతి,అనూ, ఉ॥షాఢ, శ్రవ, ధని, శత, ఉ॥భాద్ర, రేవతి నక్షత్రములు; విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి తిధులు; సోమ, బుధ, గురు, శుక్రవారములు శుభం.

గాజు మరియు ఎలక్ట్రికల్ షాపులు :- రోహి, మృగ, పుష్య, హస్త, అనూ, శ్రవ, ధని, ఉ॥భాద్ర నక్షత్రములు, సోమ, మంగళవారములు; 2,3,5,7,10; పూర్ణిమ తిధులు మంచివి.

రేడియో,టి.వి.వాచీలు, ఎలక్ట్రానిక్ మొ॥ షాపులకు :- సోమ, బుధ, శనివార ములు; మృగ, హస్త, చిత్త, స్వాతి, అనూ, ఉ॥షాఢ, శ్రవ, ఉ॥భాద్ర నక్షత్రములు; 2,3,5,7,10 తిధులు మంచివి.

అన్ని రకములవాయిద్యములు విక్రయించు వ్యాపారములకు :- అశ్వ, మృగ, పున, పుష్య, హస్త, చిత్త, స్వాతి, అనూ, శ్రవ, ధని,శత, రేవతి నక్షత్ర ములు; 2,3,5,7,10,13 పౌర్ణమితిధులు; బుధ, గురు, శుక్రవారములుమంచివి.

పేపరు, పుస్తకములు, స్టేషనరీ దుకాణములు :- సోమ, బుధ, గురు, శుక్రవారములు; 2,3,5,7,10 తిధులు; రోహి, మృగ, హస్త, స్వాతి, అనూ, ఉ॥షాఢ, శ్రవ, శత, పూ॥భాద్ర, ఉ॥భాద్ర, రేవతి నక్షత్రములు శుభం.

కిరణా దుకాణములు :- రోహి, మృగశిర, ఉత్తర హస్త, చిత్త, స్వాతి, అనూ, ఉ॥షాఢ, శ్రవ, ధని, శత, ఉ॥భాద్ర, రేవతి నక్షత్రములు; సోమ, బుధ, గురు, శుక్రవారములు మంచివి.

ఫర్నిచర్ షాపులకు :- సోమ, బుధ, గురు, శుక్రవారములు; 2,3,5,7,10 తిధులు; రోహి, మృగ, పుష్య, ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, అనూ, ఉ॥షాఢ, శ్రవ, శత, ఉ॥భాద్ర, రేవతి నక్షత్రములు యోగ్యమైనవి.

జోళ్ళ షాపులకు :- ఆది, బుధ, శనివారములయందు; మఖ, కృత్తిక, మృగ, ఆర్ద్ర, ఆశ్లేష, పుబ్బ, చిత్త, విశా, జ్యేష్ఠ, మూల, పూ॥షాఢ, పూ॥భాద్ర, రేవతి నక్షత్రములు యోగించును. మరియు చర్ముతో చేసే పనులకు, క్రొత్త చెప్పులు ధరించుటకు మంచిది.

బట్టలకు రంగులు వేయు వ్యాపారములకు :- అశ్వని, పున, పుష్య, హస్త, చిత్త, స్వాతి, విశా, అనూ, శ్రవ, ధనిష్ఠ నక్షత్రముల యందు, ఆది, మంగళ, గురు, శుక్రవారములు; 2,3,5,7,10 తిధులయందు వస్త్రములకు రంగులు వేయుటకు శుభం.

కాఫీ హోటల్స్, స్వీటుస్టాల్స్ వ్యాపారములకు :- అశ్వ, రోహి, మృగ, పున, పుష్య, మఖ, ఉత్తరాత్రయం, హస్త మూల, శ్రవ, ధని, శత, రేవతి నక్షత్రములయందు; సోమ, బుధ, గురు, శుక్రవారములయందు; 2,3,5,7,10 తిధులయందు ప్రారంభించవలెను. లగ్నమునకు తృతీయ శుద్ధి యుండవలెను.

మత్తు పానీయములు (బ్రాంది, విస్కీ మొదలగువాటికి) :- ఆది, మంగళ, శనివారములు, 2,3,5,7,10,11,15 తిధులు, భరణి, ఆరుద్ర, ఆశ్లేష, మఖ, పుబ్బ, పూర్వాషాఢ, పూర్వాషాఢ, పూర్వాభద్ర, జ్యేష్ఠ, మూల, శతభిష నక్షత్రములు, మేష, వృషభ, తుల, ధనస్సు, మకర, కుంభ, మీనలగ్నములు మంచివి.

చిట్‌ఫండ్ సంస్థలకు :- బుధ, గురువారములు; 2,5,7,10,11 తిధులు; అశ్వని, రోహిణి, మృగశిర, ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, స్వాతి, అనూరాధ, శ్రవణం, రేవతి నక్షత్రములు; వృషభ, మిధున, కర్కాటక, తుల, ధనస్సు, మీనలగ్నములు మంచివి. సప్తమమందు శుభగ్రహము యుండవలెను.

మోటారు వాహనముల ఫైనాన్స్ వ్యాపారమునకు :- సోమ, బుధ, గురు, శుక్రవారములు; 2,3,5,7,10 తిధులు; అశ్వని, రోహిణి, మృగశిర, పునర్వసు పుష్యమి, మఖ, ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, హస్త, స్వాతి, అనూరాధ, మూల, శ్రవణం, ధనిష్ఠ, శతభిష, రేవతి నక్షత్రములు మంచివి.

మోటారు వాహనముల ఫైనాన్స్ వ్యాపారమునకు :- సోమ, బుధ, గురు, శుక్రవారములు; 2,3,5,7,10 తిధులు; అశ్వని, రోహిణి, మృగశిర, పునర్వసు, పుష్యమి, మఖ, ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, హస్త, స్వాతి, అనూరాధ, మూల, శ్రవణం, ధనిష్ఠ, శతభిష, రేవతి నక్షత్రములు మంచివి.

రైసు మిల్లులు ప్రారంభించుటకు :- సోమ, బుధ, గురు, శుక్రవార ములు; 2,3,5,7,10,11 తిధులు; అశ్వని, రోహిణి, మృగశిర, పునర్వసు, పుష్యమి, ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, చిత్త, స్వాతి, అనూరాధ, శ్రవణం, రేవతి నక్షత్రములు మంచివి. స్థిర లగ్నం, చతుర్ధ, అష్టమ శుద్ధి యుండవలెను.

ఫిలిం డిస్ట్రిబ్యూషన్ వ్యాపారమునకు :- అశ్వని, రోహిణి, మృగశిర, పునర్వసు, పుష్యమి, ఉత్తర స్వాతి, అనూరాధ, ఉ॥భాద్ర, రేవతి, నక్షత్రములు; సోమ,బుధ, గురు, శుక్రవారములయందు; 2,3,5,7,10,11,13,15 తిధులయందు చెయ్యవలెను. శుక్రుడు బలముగా యుండవలెను. సప్తమశుద్ధి కలిగియుండవలెను.

www.granthanidhi.blogspot.in

గృహసంబంధమైన శుభాశుభములు

బంగారు, వెండి పాత్రలయందు భుజించుటకు :- అశ్వని, రోహిణి, మృగశిర, పునర్వసు, పుష్యమి, ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, హస్త, చిత్త, స్వాతి, అనూరాధ, శ్రవణం, శతభిషం, రేవతినక్షత్రములు; బుధ, గురు, శుక్ర వారములయందు అమృతయోగ ఘడియలలోను సువర్ణ, రజిత పాత్రలయందు భోజనము చేయుటకు మంచిది.

స్టీలు పాత్రలు, కంచములు, గ్లాసులు ఉపయోగించుటకు :- అశ్వని, రోహిణి, మృగశిర, పునర్వసు, పుష్యమి, ఉత్తర, హస్త, చిత్త, అనూరాధ ఈ 9 నక్షత్రములయందు; సోమ, బుధ, గురు, శుక్రవారములయందు; శుభతిథులు, శుభ లగ్నములయందు ఉపయోగించవలెను.

సైకిళ్ళు, కార్లు, లారీలు మొ॥గు కొత్త వాహనములు వాడుటకు :- రోహిణి, పునర్వసు, పుష్యమి, ఉత్తరాత్రయం, హస్త, చిత్త, స్వాతి, అనూరాధ, జ్యేష్ఠ, శ్రవణం, రేవతి నక్షత్రముల యందు; సోమ, బుధ, గురు, శుక్ర వారముల యందు; వృషభ, మిథున, కర్కాటక, కన్య, తుల, ధనస్సు, మీన లగ్నముల యందు ఉపయోగించవలెను. అష్టమశుద్ధిగల లగ్నము అయి ఉండవలెను. పగటి భాగము నందు ముహూర్తము నిర్ణయించవలెను. రాత్రియందు కూడదు.

మంచములు, కుర్చీలు, టేబుల్స్ వాడుటకు :- అశ్వని, రోహిణి, మృగశిర,పునర్వసు, పుష్యమి, ఉత్తరాత్రయం,హస్త,చిత్ర,స్వాతి,శ్రవణం,శతభిషం,రేవతినక్షత్రములయందు; విదియ, తదియ,పంచమి, సప్తమి, దశమి,శుద్ధ ఏకాదశి, త్రయోదశి తిథులు; బుధ,గురు, శుక్రవారములు మంచివి.

కొత్తజోళ్ళు ధరించుటకు :- ఆరుద్ర, మృగశిర, మఖ, ఆశ్లేష, చిత్త, విశాఖ, జ్యేష్ఠ, మూల, పుబ్బ, పూర్వాషాఢ, పూర్వాభాద్ర, రేవతి నక్షత్రములు, బుధ, శని, ఆదివారములు మంచివి.

గ్యాస్ స్టౌ,ఫ్రిజ్, మిక్సీ, గ్రైండర్ మొ॥నవి వాడుటకు :- మంగళ, బుధ, గురు, శుక్రవారముల యందు; విదియ, తదియ, పంచమి, సప్తమి,దశమి,ఏకాదశి, త్రయోదశితిథులు;వర్జ్యం–దుర్ముహూర్త ములులేకుండా కుజహోరలోవాడినయెడల చాలాకాలం వరకు రిపేర్లు రావు.

ఇండ్లస్థలములు కొనుటకు అమ్ముటకు :- 1,2,3,5,7,10,11 తిథులు మృగ, పున, ఆశ్రే, మఖ, పూర్వాత్రయం, విశా, అనూ, మూల, రేవతీ తారలు మంచివి. గురు, శుక్రవారములు కొనుటకు, బుధ, గురువారములు అమ్ముటకు మంచివి.

కూపాది జలాశయములకు :- రోహి, ధని, పుష్య, శత, పూ.షాఢ, అనూ, మఖ, హస్త, ఉత్తరాత్రయం, రేవత్యాదినక్షత్రములందు శుభమాస, శుభతిథులయందు ఆరంభించదగును.

శంకుస్థాపన :- రాత్రియొక్క మూడవభాగమందుగాని ప్రాతఃకాలమందుగాని చేయవలయును. యజమానికి ఎట్టిఆశౌచములు కలిగినపుడుగాని భార్యగర్భవతిగా ఉన్నప్పుడు, బహిష్టురాలై ఉన్నప్పుడుగాని శంకుస్థాపనచేయరాదు. చైత్ర,వైశాఖశ్రావణ,కార్తీక,మార్గశిర,మాఘ, ఫాల్గుణమాసములు గృహారంభమునకు యోగ్యములు.

గృహప్రవేశము :- గృహప్రవేశమైనది మొదలు అందు కాపురముండవలెను. ఏకారణముచేతనైనను గృహప్రవేశ ముహూర్తమునకు ఆలస్యమైన ఎడల కట్టబడి చేసిన గృహమును ఖాళీగా ఉంచక దీపారాధన చేయుచుండవలెను. భార్యగర్భిణితో ఉండగా 5 మాసములు దాటిన తరువాత గృహప్రవేశము చేయరాదు.

ఇనుపపెట్టె స్థానము :- ఇనుపపెట్టె, ధనముదాచుకొనే బీరువాలు గృహములో ఉత్తరమున ఉంచుట శుభదాయకము. రోళ్లు, తిరగళ్ళు సామాన్లు పెట్టుకొను బీరువాలు మొదలగునవి బరువుగల సామానులు దక్షిణమున నైఋతి భాగమున పెట్టుకొనవలెను.

దేవతాపూజా :- ఈశాన్యమున దైవమందిరముండవలెను.

వృక్షములు నరకుటకు :- మృగశిర, పునర్వసు, అనూరాధ, హస్త, మూల, ఉత్తరాత్రయం, స్వాతి, శ్రవణం ఈ తారలందు వృక్షములు నరకుట మంచిది. వృక్షములు నరకిన తరువాత 6 మాసములు లేదా కనీసం 3 మాసములలోగా గృహారంభము చేయరాదు. తులసికోట సింహద్వారముకెదురుగా లేదా వంట యింటికి ఎదురుగా పెరటిలో ఉండుట సర్వవిధముల శుభకరము.

తేనెపట్టు :- తూర్పున ధనలాభం, పడమర మనోవ్యధ, ఉత్తరమున పుత్రలాభం, దక్షిణమున మరణం, ఆగ్నేయమున అగ్నిభయం, వాయువ్యమున ధనహాని, ఈశాన్యమున బంధుదర్శనము, నైఋతి ధాన్యహాని నట్టింట యజమాని మరణం.

www.granthanidhi.blogspot.in

వ్యవసాయ సంబంధమైన శుభాశుభములు

క్రొత్తభూమిలో కృషికి ప్రవేశించుటకు :- అనూ,హస్త, చిత్త, స్వాతి,రోహిణి, ధని,మఖ, అశ్వని, ఉత్తరాత్రయం, రేవతి, మూల నక్షత్రములు; ఆది, మంగళ,బుధ, శుక్రవారముల యందు ప్రవేశించుటకు మంచిది. సోమవారము మధ్యమము, రిక్త, దగ్ధ తిథులు; ప్రతిపత్తు,అమావాస్య,ఆవమ, వైధృతి, వ్యాఘాత, వ్యతీపాత ఈయోగములు, విష్టి లేకభద్ర కరణంబులు విడిచి తక్కినదినములలో భూమిలో కృషికి ప్రవేశించుటకు మంచిది.

ఏరువాకకు, దుక్కిదున్నటకు :- అశ్వని, రోహి, మృగ, పునర్వసు, పుష్య, మఖ, హస్త, చిత్త, స్వాతి, విశాఖ, అనూరాధ, మూల, ఉ॥షాఢ, శ్రవణం, ధనిష్ఠ, శతభిష, ఉ॥భాద్ర, రేవతి నక్షత్రములందును; ఆది, మంగళ, గురువారము లందును; వృషభ, మిథున, కన్య, ధను, వృశ్చిక, మీన లగ్నములయందు వ్యవసాయం, హలకర్మకు మంచిది. మేషలగ్నమున పశునాశనము, కర్కాటకమున వర్షం వలన నాశనము, సింహమున విషజంతుభయం, తులయందు ప్రాణహాని, మకరమున సస్యనాశనం, కుంభమున చోరభీతి కల్గును.

విత్తనములు చల్లుటకు :- అశ్వ, హస్త, పుష్య, చిత్త, రేవతి, మృగ, అనూ, రోహి, ఉత్తరాత్రయం, స్వాతి, మూల, మఖ, శ్రవణం, ధనిష్ఠ, శతభిషం ఈ 17 నక్షత్రములలో విత్తనములు జల్లిన ఫలించును. ఇంకా వన్నెగల విత్తనములు ఆ రంగుగల గ్రహవారములందు అన్నివిధములైన విత్తనములు జల్లిన శుభం చేకూరును. బుధ, గురు, శుక్రవారములలో శుభము. పైన చెప్పిన ఏరువాక లగ్నములలో మంచిది. పంట బాగా పండును.

పాలి పెట్టుటకు :- అశ్వ, రోహి, పున, పుష్యమి, మఖ, హస్త, చిత్త, స్వాతి, అనూరాధ, మూల, రేవతి ఈ నక్షత్రములు; గురు, శుక్ర, ఆదివారములు; తదియ, పంచమి, సప్తమి, దశమి, త్రయోదశి, పౌర్ణమి తిథులు మంచివి.

వరి ఆకు ఊడ్చుటకు :- అశ్వ, రోహి, మృగ, పుష్య, మఖ, ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, అనూ, మూల, ధని, రేవతి నక్షత్రములు; సోమ, బుధ, గురు, శుక్రవారములు; రిక్తతిథులు; చవితి, నవమి, చతుర్దశి తిథులు మొలకపైరు ఊడ్చుటకు శుభం.

పంట కుప్ప వేయుటకు, నూర్చుటకు :- తదియ, పంచమి, సప్తమి, దశమి, త్రయోదశి తిథులు, బుధ, గురు, శుక్రవారములు; అశ్వ, రోహి, మృగ,పుష్య, చిత్త, స్వాతి, అనూ, మూల, శ్రవ, ధని, ఉత్తరాయం, పూర్వాత్రయం, రేవతి నక్షత్రములు మంచివి.

క్రొత్తధాన్యం పాలము నుండి తెచ్చుటకు :- చిత్త, రేవతి, మృగ, అనూరాధ, పుష్య, హస్త ఈ 6 నక్షత్రములు; సోమ,గురు,శుక్రవారములుమంచివి.

ధాన్యం దంచుటకు :- మఖ, పుబ్బ, అనూ, జ్యేష్ట, మూల, రేవతి నక్షత్రములతో కూడిన సింహ లగ్నమునందు మంచిది

కొత్త ధాన్యాన్నమును భుజించుటకు :- అశ్వ, రోహి, మృగ, పున, పుష్య, మఖ, హస్త, చిత్త, స్వాతి, విశాఖ, అనూ, మూల, శ్రవణం, ధనిష్ఠ, శతభిషం, రేవతి నక్షత్రములు; విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, ఏకాదశి, త్రయోదశి తిథులు; మేష, వృశ్చిక, మీన లగ్నములందు అష్టమ చంద్రుడు లేకుండా శని, గురువారములయందు మంచిది.

ధాన్యం, బియ్యం, అపరదినుసులు, పగైరాలు రాసికొలతలకు వార ఫలములు :- గురు, శుక్ర వారములలో కొలచిన తరుగు గాని, హరింపు గాని కలగదు.

పొగాకునారు పోయుటకు :-అశ్వ, భరణి, మృగ, ఆరుద్ర, పుష్య, స్వాతి, నక్షత్రములు; ఆది, మంగళ, గురువారములు మంచివి.

ప్రత్తిచేను వేయుటకు :- ఆది, గురువారములోను; కర్కా, కన్య, మీన లగ్నములు; అశ్వ, భరణి, మృగ, హస్త, పున, పుష్య, స్వాతి, మూల, రేవతి, నక్షత్రములు మంచివి.

అరటిమొక్కలు, మామిడి మొక్కలు వేయుటకు :- పుష్య, ఉ॥భాద్ర, మఖ, అశ్వ, అనూ, ఉత్తర, రేవతి నక్షత్రములు; మేష, వృషభ, వృశ్చిక, కన్యా లగ్నములు; తదియ, పంచమి, సప్తమి, దశమి, త్రయోదశి, పౌర్ణమి తిథులు; బుధ, గురు, శుక్రవారములు మంచివి.

www.granthanidhi.blogspot.in

ఖర్జూర, పోక, కొబ్బరి తోటలు వేయుటకు :- అశ్వ, పుష్య, హస్త, మృగ, అనూ, మూల నక్షత్రము లందును; బుధ, గురు, శుక్రవారములు; స్థిర లగ్నము లందును, శుభ తిథులయందును పై మొక్కలు వేసినచో ఫలప్రదమగును.

కంది, శెనగ, పెసర, మినుము, గోధుమ విత్తనములు చల్లుటకు :- మూల, ఉత్తరాత్రయం, శ్రవ, మృగ, పున, ధని, రేవతి, రోహి, అనూ, స్వాతి, ఈ 12 నక్షత్రములు; కర్కాటక, ధను, తుల, వృషభ, సింహ, వృశ్చిక, కుంభ, లగ్నములు; బుధ, గురు శుక్రవారములు మంచివి. ➤ మూల, ఉత్తర, ఉ॥షాఢ ఉ॥భాద్ర, అనూ, విశా,మఖ, శ్రవ, రేవతి, పుష్యమి ఈ 10 నక్షత్రములలో సమస్త జాతి విత్తనములు కట్టగా కట్టిన నిలువకు శుభం.

జామి, బత్తాయి, నిమ్మ, దానిమ్మ పంటలకు :- అశ్వని, భరణి, రోహిణి, ఆరుద్ర, పునర్వసు, ఆశ్లేష, పూర్వాత్రయం, ఉత్తరాత్రయం, హస్త, చిత్త, స్వాతి, అనూరాధ, శ్రవణం, ధనిష్ఠ, రేవతి నక్షత్రములు; బుధ, గురు, శుక్ర, శని, ఆదివారములు మంచివి.

గుమ్మడి, చిక్కుడు, పాట్ల, కాకర, బీర, దోస పాదులకు :- అశ్వని, భరణి, శ్రవణం, ధనిష్ఠ, రేవతి, నక్షత్రములు, బుధ, గురు, శుక్ర, శని, ఆది వారములు మంచివి.

పూలమొక్కలు వేయుటకు :- విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, ఏకాదశి, త్రయోదశి తిథులున్నూ; సోమ, బుధ, గురు, శుక్ర వారములు; అశ్వని, రోహి, మృగ, స్వాతి, హస్త, శ్రవ, పుష్యమి నక్షత్రములు; మిథున, కన్య, ధను, మీనలగ్నములు మంచివి.

పశు, మత్స్య పరిశ్రమ సంబంధమైన శుభాశుభములు

దూడలకు దుక్కి అలవాటు చేయుటకు :- అశ్వ, రోహి, మృగ, పున, పుష్య, మఖ, ఉత్తర, ఉ॥షాఢ, ఉ॥భాద్ర, హస్త, స్వాతి, విశాఖ,అనూరాధ, మూల,శ్రవ, ధని,రేవతి; 2,3,5,7, 10,11,శుద్ధ త్రయోదశి తిథులు;ఆది, సోమ, గురు, శుక్రవార ములు మంచివి.

పశువులను క్రొత్తగా తెచ్చుటకు :- భరణి, కృత్తిక, ఆరుద్ర, అనూ, మూల, మఖ,స్వాతి,పున,చిత్త,మృగశిర ఈ 10 నక్షత్రములు; మంగళ, శని ఆదివారములలో కొనుటకు మంచిది.

పశువులకు బంధము వేయుటకు :- రేవతి, అశ్వని, పుష్య, పుబ్బ, మృగశిర, మూల, ఈ 6 నక్షత్రములు; గురు, శుక్ర, ఆదివారములు మంచివి.

క్రొత్తగా పశువులకు కాడి పూన్చుటకు :- ఆది, గురువారములలోను, శతభిషం, విశాఖ, హస్త, పునర్వసు, రోహి, జ్యేష్ఠ, భరణి, అశ్వని, రేవతి, ఈ 9 నక్షత్రములు మంచివి.

పోతులను పూన్చుటకు :- భరణి, చిత్త, శ్రవ, రోహి, ఉత్తరాత్రయం, ఈ 7 నక్షత్రములు; శనివారం; చవితి, అష్టమి, నవమి, చతుర్దశి, అమావాస్య తిథులు దుక్కి కుప్పుటకు, కాడి పూయుటకు శుభం.

పశువులను అమ్ముటకు :- పుబ్బ, పూ॥షాఢ, పూ॥భాద్ర, ధనిష్ఠ, జ్యేష్ఠ, మృగశిర, రేవతి, విశాఖ, ఆశ్లేష, మఘ, అశ్వని ఈ 11 నక్షత్రములు లాభదాయకమైనవి.

పశువులను కట్టుటకు, పశువులశాల వేయుటకు :- మృగశిర, పూ॥భాద్ర, మూల,అశ్వని, పుష్యమి, హస్త ఈ 6నక్షత్రములలో పశువులను నూతనముగా కట్టిన పశువృద్ధి అవును. విదియ, తదియ, పంచమి,సప్తమి, దశమి, ఏకాదశి, త్రయోదశి తిథులు; సోమ, బుధ, గురు, శుక్రవారములలో పశువులశాల వేయుట మంచిది.

పాలము కాపలా కాయుటకు :- బుధ, గురు, శుక్రవారములు; అశ్వని, ధని, చిత్త, కృత్తిక, మూల నక్షత్రములు మంచివి.

పిచ్చుకలగూడు పెట్టుటకు :- విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, త్రయోదశి తిథులు; సోమ, బుధ, గురు, శుక్రవారములు; పుష్య, శ్రవణ, హస్త, మృగ, అనూ, మూల, చిత్త, స్వాతి నక్షత్రములు; వృషభ, మిథున, సింహ, కన్య,వృశ్చిక, ధను, కుంభ లగ్నములు మంచివి. లగ్నమునకు శుభగ్రహ దృష్టి యుండవలెను.

పడవలు తయారుచేయుటకు :- బుధ, గురు, శుక్రవారములు; అశ్వని, రోహి, మృగ, పున, పుష్య, హస్త, చిత్త,ఉత్తరాత్రయం, శ్రవ, అనూ, రేవతి; 2,3,5,7, 10,13 తిథులు; వృష, మిథు, కర్కా

www.granthanidhi.blogspot.in

కన్య, తుల, ధను, మీన లగ్నములు శుభం.

పడవలను నీటిలో దింపుటకు :- సోమ, బుధ, గురు, శుక్రవారములు; అశ్వ, మృగ, హస్త, చిత్త, మూల, ఆశ్లేష, మఖ, పుబ్బ, పూ॥షాఢ, పూ॥భాద్ర, విశాఖ, రేవతి నక్షత్రములు; విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, ఏకాదశి, పౌర్ణమి, బహుళ పాడ్యమి తిథులు; మేష, మిథు, కర్కా తుల, మకర, మీన లగ్నములు మంచివి.

వల ముడుచుటకు :- రోహి, పుష్య, ఉత్తర, ఉత్తరాషాఢ, ఆర్ద్ర, శ్రవ, ధని, శతభిషా నక్షత్రములయందు; సోమ, బుధ, గురు, శుక్రవారములు మంచివి.

వల నీటిలో తడుపుటకు :- అశ్వని, రోహి, స్వాతి, శ్రవణ, అనూ, పుష్య, జ్యేష్ఠ, హస్త, పున, ఉత్తర, శతభిష, మూల నక్షత్రములు; ఆది, సోమ, బుధ, వారములు; పాడ్యమి, పంచమి, సప్తమి దశమి, ఏకాదశి, పౌర్ణమి తిథులు మంచివి.

గాలము మూహూర్తము :- రోహి, మృగ, ఆర్ద్ర, పున, పుష్య, పుబ్బ, ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, విశా, అనూ, పూ॥షా, ఉ॥షా, శ్రవ, ధని, శత, పూ॥భాద్ర, ఉ॥భాద్ర, రేవతి నక్షత్రములు; సోమ, బుధ, గురు, శుక్రవారములు; పాడ్యమి, విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, త్రయోదశి, పౌర్ణమి తిథులు; వృష, మిథు, కర్కా తుల, మకర, మీన, కుంభలగ్నములు శుభం కలిగించును.

బోట్లు, పడవలు ప్రయాణమునకు :- 2,3,5,7,10,13 తిథులు; సోమ, బుధ, గురు, శుక్ర వారములు; అశ్వని, మృగ,పున,పుష్య,హస్త, అనూ, జ్యేష్ఠ, శ్రవణ, ధని, రేవతి నక్షత్రములు; మేష, వృషభ, కర్కా కన్య, తుల, ధను, మీనలగ్నములు మంచివి.

రొయ్య విత్తనం (సీడ్) చెప పిల్లలు చెరువులలో వేయుటకు :- అశ్వని, భరణి, రోహిణి, మృగశిర, పునర్వసు, ఆశ్లేష, ఉత్తరాత్రయం, హస్త, చిత్త, స్వాతి, విశాఖ, శ్రవణ, రేవతి నక్షత్రములు; 2,3,5,7,9,10,11,12,15 తిథులు మంచివి.

పాలములో చేపల చెరువులు త్రవ్వించుటకు :- రోహిణి, పుష్యమి, మఖ, హస్త, అనూరాధ, పూర్వాషాఢ, శతభిషం, ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, రేవతి నక్షత్రములు, శుభ తిథులు, బుధ, గురు, శుక్ర వారములు, శుభ మాసములు మంచివి.

సర్వార్థ సాధనా చక్రము (సర్వ కార్యక్రమములకు శుభప్రదము)

ఆది	సోమ	మంగ	బుధ	గురు	శుక్ర	శని
అశ్విని	శ్రవణం	అశ్విని	–	అశ్విని	అశ్విని	శ్రవణం
పుష్యమి	పుష్యమి	ఆశ్లేష	–	పుష్యమి	–	–
ఉత్తర	రోహిణి	–	రోహిణి	–	–	రోహిణి
హస్త	–	–	హస్త	రేవతి	రేవతి	–
మూల	మృగశిర	–	మృగశిర	పునర్వసు	పునర్వసు	–
ఉ॥షా॥	–	కృత్తిక	కృత్తిక	–	–	స్వాతి
ఉ॥భా॥	–	ఉ॥భా॥	అనూరాధ	అనూరాధ	అనూరాధ	–

పరామర్శకు :- ద్విపాద, త్రిపాద నక్షత్రములు; ధనిష్ఠా పంచకములు, ఆది, మంగళ, శుక్రవారములయందు పరామర్శ చేయరాదు. సంవత్సర మధ్యలో ఎప్పుడు చూచుటకు వెళ్ళినా బేసి మాసము (1,3,5,7,9,11) లలో చూడవలెను.

సకేశస్త్రీని పరామర్శ చేయుటకు :- వర్జ్య, దుర్ముహూర్తములు. పంచ పర్వములు, మంగళవారం శుక్రవారం వీటిని తప్పించి సకేశిగాఉన్న విధవా స్త్రీని,భోజనము చేసిన తర్వాత వెళ్ళి పరామర్శించవలెను. ఈ విషయంలో ద్విపాద, త్రిపాద నక్షత్ర విచక్షణ అవసరము లేదు.

సంగమము చేయకూడనవి :- పగటి భాగము సంధ్యా కాలము, పర్వదినములు, తండ్రి లేక తల్లి తద్దినము పెట్టినరోజున, జాతాశౌచము, మృతాశౌచదినములు; పురుడు, మైల, దుష్ట నక్షత్రముల యందు భార్యతో గర్భాదానము చేయరాదు.

www.granthanidhi.blogspot.in

జననకాల నక్షత్రముల సూక్ష్మ ఫలములు

1. **ఆశ్విని నక్షత్రం :** అనుకూలవంతుడు, శౌర్యవంతుడు, అందగాడు,సమర్థుడు, క్రౌర్యము గలవాడు గొప్ప శరీరము గలవాడై యుండును.
2. **భరణీ నక్షత్రం :** విద్యావంతుడు, ఆరోగ్యవంతుడు, మనస్థైర్యము గలవాడు విషయ గ్రహణము గలవాడు, యదార్థముగా భాషించు వాడును, ఖచ్చితమైన నిర్ణయము గైకొనువాడగును.
3. **కృత్తిక నక్షత్రం :** న్యాయశాస్త్ర మెరుంగువాడును, భోజన ప్రియుడు, అధికారము చలాయించువాడు అత్మాభిమానము గలవాడగును.
4. **రోహిణి నక్షత్రం :** మంచి రూపము గలవాడు, స్థిర అలోచన గలవాడు, అభిమానవంతుడు, సుఖ జీవనం గడుపువాడును, మంచి ప్రవర్తన గలవాడును, తేజోవంతుడు, సంభోగ ప్రియుడును స్త్రీ జన్మించిన సంతానము గలదియు సౌందర్యవంతురాలు కీర్తి ప్రతిష్టలు గలది పూర్ణాయువు గలదై యుండును.
5. **మృగశిర నక్షత్రం :** ధనార్జనలో పైచేయిగలవాడు, శత్రువులను జయించు వాడును, చురుకైన ప్రవర్తన గలవాడు,కోపాధికము గలవాడును, స్త్రీ పుట్టిన రూపవతి సంతోషము గలదియు మంచి మర్యాదలు గలదియు, ధర్మపు నడక గలదియు పుత్ర సంతానము గలదియగును.
6. **ఆర్ద్రా నక్షత్రం :** శూరవంతుడు, సాహస కార్యములు చేయువాడు, క్రయవిక్రయముల లో ఆరితేరినవాడు కృతఘ్నుడు క్రౌర స్వభావం గలవాడు చీకూచింత లేనివాడగును, స్త్రీ జన్మించిన సతతం కలహించుకొనునది దుష్కార్యములు చేయునదగును.
7. **పునర్వసు నక్షత్రం :** రూపలావణ్యయుక్తుడును పరస్త్రీ కార్యములు చేయువాడు, ఆలోచించి కార్యములు సాధించువాడు, కొద్దితో తృప్తిపడువాడు,స్త్రీ పుట్టిన శాంత స్వభావముగలది తమవారితో ప్రేమాధికముగలది,సహనముగలది,ధార్మిక కార్యములు చేయునదియగును.
8. **పుష్యమీ నక్షత్రం :** కామోద్రేకములు గలవాడు స్థిర బుద్ది గలవాడు శుభ్రముగా ఉండువాడు, మంచి చదువు గలవాడును, స్త్రీ పుట్టిన రూపవతియై ధార్మిక ప్రవర్తనలో దేవబ్రాహ్మణులను తృప్తి పరుచునదియగును.
9. **ఆశ్లేష నక్షత్రం :** సుఖ సౌఖ్యములు అనుభవించువాడు.క్రూర స్వభావము గలవాడు వ్యసనములు గలవాడును స్త్రీ జన్మించినఅధికముగా మాట్లాడునదియు క్రూర స్వభావం గలది కలహమందాసక్తి గలది యగును.
10. **మఘ నక్షత్రం :** నలుగురిలో క్రూరుడనిపించుకొనును.బలిసిన చెక్కిళ్ళుగ లవాడు, కోపాధికము గలవాడు,వాదనలో దక్షుడు స్త్రీ పుట్టిన గౌరవ ప్రతిష్టలు కలదియు దేవతా గురుభక్తి గలదగును.
11. **పూర్వ ఫల్గుణి నక్షత్రం :** ధనికుడు, ధార్మిక స్వభావి, కార్యాకార్య విచారము గలవాడు నృత్య శాస్త్రాభిమాని. స్త్రీ పుట్టిన నలుగురితో పేరు గడించునది,సంతానం గలది, ధనవంతురాలు,శత్రువులను జయించునది అగును.
12. **ఉత్తర ఫల్గుణి నక్షత్రం :** శత్రువులను జయించువాడును,సుఖసౌఖ్యాదులు అనుభవించువాడును,ధనవంతుడు స్త్రీ పుట్టిన ప్రేమగలదియు,యధార్థముగా మాట్లాడునది,ఇంటి పనులలో నేర్పరియైయుండును.
13. **హస్తా నక్షత్రం :** విద్యావంతుడు,ధనవంతుడు,పరులకు మేలు చేయువాడు, సౌఖ్యవంతుడు, ధైర్యసాహసం గలవాడు, స్త్రీ పుట్టిన శీల, గుణ, సౌందర్యవతి, గౌరవ ప్రతిష్టలు గలదై యుండును.
14. **చిత్తా నక్షత్రం :** వస్త్రధారణలో అభిలాషగలవాడును, ప్రయాణములతో సమాయాన్ని హెచ్చుగా వెచ్చించువాడు,ధనవంతుడు, భోగభాగ్యములను అనుభవించువాడు, స్త్రీ పుట్టిన రూపవతి,ఆభరణములుధరించునది,సౌఖ్యములను అనుభవించునదియగును.

www.granthanidhi.blogspot.in

15. **స్వాతి నక్షత్రం :** ధర్మప్రవర్తన గలవాడు,వ్యవహారములలో పైచేయు గలవాడు,విద్యావంతుడు, ధైర్య సాహసములు గలవాడు,స్త్రీ పుట్టిన కీర్తి ప్రతిష్టలు గడించునది,మంచినడవడిక గలదై యుండును.

16. **విశాఖ నక్షత్రం :** సూక్ష్మంగా విచారించువాడును, ఓర్వలేని తనం గలవాడు, ఇంద్రియ నిగ్రహం గలవాడును, దయాదాక్షిణ్యము గలవాడును, స్త్రీ పుట్టిన మనోహర శరీరము గలది, బంధువులయందు ప్రేమగలది, తీర్థయాత్రలయందు అభిలాష గలదై యుండును.

17. **అనూరాధ నక్షత్రం :** శూరత్వము గలవాడు, విదేశములలో యుండువాడు, రాజకీయ కార్యములందాసక్తి చూపువాడు, రూపవంతుడు, స్త్రీ పుట్టిన ఉపకారము చేయునది, తగిన స్నేహితులు గలది, సౌందర్యవంతురాలుగా వుండును.

18. **జ్యేష్ఠా నక్షత్రం :** పురుషుడు పుట్టిన ధనవంతుడు,శ్రమలనోర్చువాడు, అసత్యమందు జంకువాడు,స్త్రీ జన్మించిన అధికప్రేమగలదియు,కోపాధికం గలదై యుండును.

19. **మూలా నక్షత్రం :** ధనవంతుడు, ఆత్మాభిమానం గలవాడు, సౌఖ్యవంతుడు, ధర్మ శాస్త్ర ప్రవర్తన గలవాడు, బంధువుల నాదరించువాడు, స్త్రీ పుట్టిన విద్యా ధనం గలదియు, స్వల్ప సౌఖ్యము గలదై యుండును.

20. **పూర్వాషాఢ నక్షత్రం :** వినయ విధేయతలు గలవాడు, ప్రసన్నవదనుడు, త్యాగగుణము గలవాడు, అభిమానవంతుడు, స్త్రీ జన్మించిన ఆదరాభిమానము గలదియు, విశాలమైన నేత్రములు గలదై యుండును.

21. **ఉత్తరాషాఢ నక్షత్రం :** ధార్మికుడు, విశ్వాస యోగ్యుడు, సంతానము గలవాడు, సౌందర్యవంతుడు, మంచి భార్య గలవాడు, స్త్రీ పుట్టిన అనురాగ పూరిత మనస్సు గలదియు, భోగభాగ్యములను అనుభవించునదై యుండును.

22. **శ్రవణా నక్షత్రం :** పాండిత్యము గలవాడు,ఉదార స్వభావం గలవాడు,వాదనలో సమర్థుడు విజయం పొందువాడు.స్త్రీ జన్మించిన ధర్మ ప్రవర్తన గలదై యుండును. దానధర్మములు చేయునదై యుండును.

23. **ధనిష్ఠా నక్షత్రం :** దురలవాట్లు గలవాడు, క్రూర స్వభావం గలవాడు, అపవాదులు చేయువాడు స్త్రీ జన్మించిన ఇతిహాసములందు ఆసక్తి గలది, తోటి స్త్రీలు నాదరించునది ధర్మ ప్రవర్తన గలదై యుండును.

24. **శతభిషా నక్షత్రం :** కపటము గలవాడు, దుష్టుడు, సుందరాస్యుడు, భార్యయందు ప్రేమాధిక్యము గలవాడు, స్త్రీ పుట్టిన దేవతా గురుభక్తి గలదియు ఇంటి పనులలో నేర్పరియై యుండును.

25. **పూర్వాభాద్ర నక్షత్రం :** దురలవాట్లు గలవాడు, పరస్త్రీలయందాసక్తి గలవాడు, తరచుగా అవకతవకలు గలవాడు, స్త్రీ పుట్టిన ధనవంతురాలును,దైవభక్తి గలది, సత్సంతానము గలదియు, వినయ విధేయత ప్రవర్తన గలదై యుండును.

26. **ఉత్తరాభాద్ర నక్షత్రం :** స్త్రీసంతానంగలవాడు,ధార్మిక కార్యము చేయువాడు, శత్రువులను జయించువాడు, స్త్రీ పుట్టిన గౌరవ ప్రతిష్టలు గలది ఓర్పుగలదై యుండును.

27. **రేవతి నక్షత్రం :** ధనవంతుడు, నలుగురిలో పేరు సంపాదించువాడును, సౌందర్యవంతుడును, స్త్రీ పుట్టిన శారీరక పుష్టి గలదై, ఆచారవంతురాలై యుండును.

శ్లో॥ కలౌ పారాశరీ హోరా ప్రత్యక్ష ఫల దర్శినీ ।
తదుక్త రీత్యానుమేయం జన్మకాల శుభాశుభమ్ ॥

ఈ కలియుగమున పరాశరోక్త హోరాశాస్త్రం అనుభవమునకు సరిగా సరిపోవుచున్నది. ఫలితములు చెప్పుటకు పరాశర పద్ధతి, జైమిని పద్ధతి, బృహజ్జాతక పద్ధతి, వృద్ధయవన పద్ధతి, తాచక పద్ధతి, నాడీజాతక పద్ధతి, కేరళీయ జ్యోతిష పద్ధతులు సర్వశ్రేష్ఠములు.

www.granthanidhi.blogspot.in

బాలారిష్ట దోషములు :- జనన కాల లగ్నమునకు చంద్రుడు ఎనమిదిన, కుజుడు ఏడున, రాహువు తొమ్మిదిన, శని లగ్నమున, గురుడు మూడున, సూర్యుడు ఐదున, శుక్రుడు ఆరున, బుధుడు నాల్గున, కేతువు రెండున ఉన్న యెడల బాలారిష్ట దోషము సంభవించును. శిశువు జన్మించిన లగ్నమునకు 1, 5, 6, 7, 8, 12 రాశుల యందు పాపగ్రహములు కూడియుండిన లేక పాపగ్రహములచే చూడబడినను క్షీణ చంద్రుడు 12వ రాశియందును లేదా 1, 8వ రాశులయందు పాపగ్రహములు ఉండిన బాలారిష్ట దోషములు కలుగును.

బాలారిష్ట దోష నివృత్తి : - జనన కాలానికి ఏ గ్రహమైతే బాలారిష్టము చెంది యున్నదో దాని సంవత్సర పరిమాణాన్ని రోజులలోకి మార్చుకొని జనన సమయాదిగా కలుపగా ఎన్ని రోజులు వచ్చునో అప్పటి వరకు ఆ దోషము ఉండును. కావున ఆ సమయములోపల దైవజ్ఞుని దగ్గరికి వెళ్ళి ఆ గ్రహ సంబంధ ధాన్యమును, వర్ణ వస్త్రమును, లోహమును దానమివ్వవలయును.

జన్మ సమయ తిథ్యాది దోష గండములు :- అమావాస్య, పాడ్యమిలయొక్క, దశమి, ఏకాదశమిలయొక్క, పూర్ణిమ,పాడ్యమిల సంధి యందు **3ఘడియల** కాలము దోషము. దాని వలన శిశువునకు బాలారిష్టము. బహుళ చతుర్థశి తిథియందు శిశువు జన్మించిన యెడల ఆ తిథిప్రమాణమును ఆరు భాగములు చేయవలెను. ఆ భాగములో మొదటి భాగమున జన్మించిన శుభము, రెండున తండ్రికి, మూడున అన్నకు, నాల్గున మేనమామలకు, ఐదున వంశమంతటికి, ఆరవ భాగమున శిశువునకు హాని, ధనహాని కలుగును. కావున శాస్త్రోక్త విధిగా తప్పక శాంతిని చేయవలయును.

జ్యేష్ట నక్షత్రం విశేష వివరణ

ఈనక్షత్రమందు జననమైన ప్రబలమైన హోమశాన్త్యాదులు చేయవలయును. నక్షత్ర ఆద్యన్త ఘడియలను పదిభాగములు చేయగా 1వభాగం తల్లితల్లికి, 2వభాగం తల్లితండ్రికి, 3వభాగం మేనమామలకు, 4వభాగం తల్లికి, 5వభాగం శిశువునకు, 6వభాగం పశుసంపద(వ్యాపారము,ధనం)కు, 7వభాగం ఉభయ వంశముల వారికి, 8వభాగం వంశనాశనం, 9వభాగం శ్వశురునకు, 10వభాగం అందరికి హాని కల్గును. మంగళవారం తో కూడిన జ్యేష్టయందు జననమైన జ్యేష్ట సోదరునకు హాని.

మూల నక్షత్రం విశేష వివరణ

ఈనక్షత్రమందు జననమైన ప్రబలమైన హోమశాన్త్యాదులు చేయవలయును. నక్షత్ర ఆద్యన్త ఘడియలను 12భాగములు చేయగా 1వభాగం తండ్రికి, 2వభాగం తల్లికి, 3వభాగం సోదరులకు, 4వభాగం తోబుట్టువులకు, 5వభాగం మేనమామలకు, 6వభాగం మేనత్తకు, 7వభాగం పినతల్లి,పెద్దతల్లికి, 8వభాగం మామలకు, 9వభాగం శిశువునకు, 10వభాగం అందరికి హాని 11వభాగం ధనమునకు, 12వభాగం అభివృద్ధికి హాని కల్గును.

ఏక నక్షత్ర జనన శాంతి వివరణ

శ్లో॥ ఏకస్మిన్నేవ నక్షత్రే భ్రాత్రోర్వా పితృ పుత్రయోః ।
ప్రసూతిశ్చ తయోర్మృత్యుః భవేదేకస్య నిశ్చయః ॥

శ్లో॥ భ్రాత్రోఃభ్రాత్యభగిన్యో రిత్యర్థః ।
పిత్రోః నక్షత్రే పుత్రదుహిత్రోః యతిప్రసూతి రిత్యర్థః ॥

భావం :- తండ్రిజన్మనక్షత్రమందు గాని సోదరుడి లేదా సోదరీ జన్మనక్షత్రమందు గాని పితామహుని జన్మనక్షత్రమందు గాని మాతామహుని జన్మనక్షత్రమందు గాని శిశువు జననమైన యెడల ఎవరి నక్షత్రములో జననమైనాడో వారికి మృత్యుగండము. కావున వారు ఆ శిశువు ప్రతిబింబమును తైలములో చూడవలయును. మరియు గోయమళ జనన శాంతి చేసుకోవలయును.

(ఆధారం : జ్యోతిర్నిబంధం)

www.granthanidhi.blogspot.in

పక్ష శ్రాద్ధము వివరము

రవికన్యలో ప్రవేశించిగానే యముడు సకల జీవులను భూలోకంలోనికి పంపును. వారు తమ వంశస్థులుగాని, బంధుమిత్రులుగాని, ధర్మాచరణపరులుగాని తమకు శ్రాద్ధాదులాచరింతురేమోనను ఆశతో సంచరించిన కర్మ చేయబడిన సమస్త జీవులు ఉల్పాపాత భూకంపాది భీభత్సమృతులు అనాథలు శ్రాద్ధఫలం పొంది వారు ఆచరించిన వారికి సమస్త సుఖములు కలుగునట్లు ఆశీర్వదింతురు. మరియు సప్త గోత్రముల వారి 101 వంశీయులు కూడా తరింతురు. తండ్రి తిథియందు లేక తల్లి తిథియందు లేదా ద్వాదశీ అమావాస్యయందుగాని పక్షాశ్రాద్ధ, పక్షశ్రాద్ధము ఆచరించవలెను. కాని మాతాపిత్రాదుల తిథిని ఏ పరిస్థితులలో కూడా విడవకూడదు. పక్షములోనే తిథి సంభవించిన తిథి ఆచరించి మరుసటి దినమున పక్షము ఆచరించవలెను. సితృతిథి శ్రేష్టము, మాతృతిథి మధ్యమం మిగతా ప్రతినెల తిథియందు కూడా బ్రాహ్మణ భోజనం పెట్టవలెను గాని శుభకార్యములు చేయరాదు.

వాయసాది దోష విషయములు

ఇంటిలోనికి కాకిగాని, గ్రద్దగాని, ద్వారము గుండా వెళ్ళినచో ఒక మాసము, కుక్క చేత తరుమబడి ఇంటిలోనికి వచ్చిన ఇంటిలో ఉండువారికి అందరికి దోషము. ద్వారం గుండా వచ్చి వేరే ద్వారం గుండా వెళ్ళినచో ఆరు మాసములు గృహ మధ్యమందు దక్షిణ భాగం ఈశాన్య, ఆగ్నేయ, నైరుతియందు పుట్టలు గాని మొండి చేతులు గాని తేనె తెట్టలుగాని మొలచినను ఇంటిలోనికి ఉడుముగాని, పైడి కట్టె, పంతరాగం, పెద్దపిట్ట క్రూర పక్షులుగాని ప్రవేశించిన మృత్యు దోషము కలుగును. కావున అట్టి ఇంటిని ఆరు మాసములు విడిచిపెట్టి అనంతరము **ఉదకశాంతి, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకము చేసినచో అట్టి దోషము పరిహారమై శుభములు కలుగును.**

కాకి గాని, గ్రద్దగాని, గుడ్లగూబగాని పైడికట్టె, పంతరాగం, పెద్ద పిట్ట మొదలగు క్రూర పక్షులు తాకినా, కాక మైథునం చూచినా, మోదుగ కట్టెలతో **"యత ఇన్ద్రభయామహే"** అను మంత్రమనుచు (1008) గాని (108) గాని చెరుహోమం చేయవలయును. మరియు(101) మందికి (11) మందికిగానీ బ్రాహ్మణులకు భోజనము పెట్టిన కీడు తొలగును. తేనె పట్టలు, గుడ్లగూబ పుట్టలు, ఉప్పలి హస్తములు గృహానికి ఈశాన్య, మధ్య, ఆగ్నేయ, వాయువ్య దిశలయందు గృహావరణములో ఎక్కడ వచ్చినను ప్రాణహాని కలుగును. దోష నివృత్తి కోసం మూడు మాసములు గృహమును విడిచిపెట్టి శాస్త్రోక్తముగా శాంతి నిర్వహించవలెను.

ఆగ్నేయ దిశమున గుడ్లగూబ వాలినచో శిశు నాశనము, వాయువ్యమున వాలిన కళత్రనాశనము, ఈశాన్యమున వాలిన శరీర నాశనము, మొదటి జామున ఇంటిమీదకు ఎక్కిన కష్టము, రెండవ జామున నష్టము, మూడవ జామున దుఃఖము, నాల్గవ జామున, శుభము.

www.granthanidhi.blogspot.in

మృత విషయమై దుష్ట తిథి- వార నక్షత్రములు

1-4-6-8-12-13-14-30 ఈ తిథుల యందును, ఆది, మంగళ, శుక్రవారముల యందు కృత్తిక, రోహిణి, మృగ, పున, మఘు, ఉప, చిత్త, విశా, ధని, శత, పూభా, ఉభా, రేవతి ఈ నక్షత్రముల యందు మృతి సంభవించిన గృహమునకు దోషము.

కేవలం తిథి వల్ల దోషం లేదు. తిథి, వారం వల్ల, స్వల్ప దోషము తిథి నక్షత్రం వల్ల అర్ధ దోషము, వారనక్షత్రము త్రిపాదదోషము. తిథి వార నక్షత్రముల వలన సంపూర్ణదోషము కలుగును.

నక్షత్రం	వర్జ్య సమయం	నక్షత్రం	వర్జ్య సమయం	నక్షత్రం	వర్జ్య సమయం
భరణి	6 నెలలు	మఖ	6 నెలలు	శతతార	6 నెలలు
కృత్తిక	4 నెలలు	చిత్త	3 నెలలు	పూ।భా।।	6 నెలలు
రోహిణి	6 నెలలు	విశాఖ	4 నెలలు	ఉ।భా।।	6 నెలలు
మృగశిర	3 నెలలు	ఉ।షా।।	4 నెలలు	రేవతి	6 నెలలు
పునర్వసు	4 నెలలు	ధనిష్ఠ	6 నెలలు		

రజస్వల విషయములు :-

శుక్ల, కృష్ణపక్షములలో 1, 4, 6, 9, 12, 14, 15, 30 ఆది, మంగ, శనివారములు భర, కృత్తి, ఆర్ద్రా, పున, ఆశ్లే, మఖ, పుబ్బ, జ్యేష్ఠ, పూషా, పూ.భాలయందును. వర్జ్య దుర్ముహూర్తముల యందును, ప్రథమ రజస్వల అయిన శాస్త్రయుక్తముగా శాంతి చేసిన శుభములు కలుగును. కృత్తి 4, మఖ, ఆర్ద్రా 5, జ్యేష్ఠ, పున, ఆశ్లే, పుబ్బ, పూషా 1, 2 భరణి 2, మాసములు పతి సంయోగము పనికి రాదు. ప్రాతఃకాలమున సౌభాగ్యవతి పూర్వాహ్ణం తీర్థయాత్రలు చేయునది మధ్యాహ్నం ధనవతియు, సాయంకాలం జారిణయు, సంధ్యలయందు దుశ్చేష్టురాలు, పూర్వరాత్రియందు దీర్ఘాయువు గలది, అర్ధరాత్రి యందు విధవయు, ఉషఃకాలంయందు సౌభాగ్యహీనురాలగును. భర్త జన్మనక్షత్రమందైనను విధవయగును.

మేషము, సింహము, వృశ్చిక, మకర, కుంభ లగ్నములయందు గాక మిగిలిన లగ్నముల యందు రజస్వల అయిన శుభప్రదము. నీలి వస్త్రము, రక్త వస్త్రము, చిత్ర వస్త్రము, జీర్ణ వస్త్రము, వస్త్రము లేకుండుట గాక మిగిలిన వస్త్రముల యందు రజస్వల అయిన శుభప్రదము. ఇతరుల గృహముల యందు, ఇతర గ్రామముల యందు, మార్గమందుగాక స్వగృహమందే అయిన శుభప్రదము.

ప్రారంభ దిన నిర్ణయము ఃస్త్రీలు రజస్వల అయినప్పుడు, ప్రసవించినపుడు, మైల కలిగినపుడు రాత్రి ప్రమాణమును మూడు భాగములు చేసి అందు మొదటి రెండు భాగములలో అయిన పూర్వ దినము, చివరి మూడవ భాగమున అయిన మరుసటి దినముగా లెక్కించవలయును.

www.granthanidhi.blogspot.in

మృత సమయము నందు ఆశౌచ సమయ నిర్ణయ చక్రము

మృతిచెందిన వారు (బాంధవ్యము)	పురుషులకు ఆశౌచ సమయం	స్త్రీలకు ఆశౌచ సమయం
1. తల్లి	10 రోజులు	3 రోజులు
2. తండ్రి	10 రోజులు	3 రోజులు
3. తండ్రి యొక్క తండ్రి (తాత)	10 రోజులు	$1^1/_2$ రోజు
4. తండ్రి యొక్క తల్లి (నానమ్మ)	10 రోజులు	$1^1/_2$ రోజు
5. చిన్నాన, పెద్దనాన్న (పితృవ్యులు)	10 రోజులు	స్నానం
6. పితృవ్యుల భార్యలు	10 రోజులు	స్నానం
7. తండ్రి యొక్క మేనత్త	$1^1/_2$ రోజు	స్నానం
8. తండ్రి యొక్క మేనత్త కుమారులు	$1^1/_2$ రోజు	స్నానం
9. తండ్రి యొక్క పిన తల్లులు, పెద్ద తల్లులు (నానమ్మ తోబుట్టులు)	$1^1/_2$ రోజు	–
10. నానమ్మ తోబుట్టువుల కుమారులు	$1^1/_2$ రోజు	–
11. తండ్రి యొక్క మేనమామ	$1^1/_2$ రోజు	–
12. తండ్రి యొక్క మేనమామ కుమారులు	$1^1/_2$ రోజు	–
13. తల్లి యొక్క తండ్రి తోబుట్టువులు (తల్లి మేనత్త)	$1^1/_2$ రోజు	–
14. తల్లి యొక్క మేనత్త కుమారులు	$1^1/_2$ రోజు	–
15. తల్లి యొక్క మేనమామ	$1^1/_2$ రోజు	–
16. తల్లి యొక్క మేనమామ కుమారులు	$1^1/_2$ రోజు	–
17. తల్లి యొక్క తోబుట్టువులు (పిన్నమ్మలు, పెద్దమ్మలు)	$1^1/_2$ రోజు	$1^1/_2$ రోజు
18. తల్లి యొక్క తోబుట్టువుల కుమారులు	$1^1/_2$ రోజు	స్నానం
19. తండ్రి యొక్క తోబుట్టువులు (మేనత్తలు)	$1^1/_2$ రోజు	స్నానం
20. మేనత్త	$1^1/_2$ రోజు	స్నానం
21. మేనత్త కుమారులు	$1^1/_2$ రోజు	–
22. మేనమామ	$1^1/_2$ రోజు	$1^1/_2$ రోజు
23. మేనమామ కుమారులు	$1^1/_2$ రోజు	$1^1/_2$ రోజు
24. సవితి మేనమామ	$1^1/_2$ రోజు	1 రోజు

www.granthanidhi.blogspot.in

మృతిచెందిన వారు (బాంధవ్యము)	పురుషులకు ఆశౌచ సమయం	స్త్రీలకు ఆశౌచ సమయం
25. అనుపనీత మేనమామ	$1^1/_2$ రోజు	$1^1/_2$ రోజు
26. సొంత మేనమామ బార్య	$1^1/_2$ రోజు	$1^1/_2$ రోజు
27. ఉపనీత మేనల్లుడు	3 రోజులు	–
28. సాపత్ని మేనల్లుడు	3 రోజులు	–
29. అనుపనీత మేనల్లుడు	$1^1/_2$ రోజు	–
30. మేనకోడలు	స్నానం	–
31. తల్లి యొక్క తండ్రి (మాతమహుడు)	3 రోజులు	3 రోజులు
32. తల్లి యొక్క తల్లి (మాతామహీ)	3 రోజులు	3 రోజులు
33. అనుపనీత దౌహిత్రుడు	$1^1/_2$ రోజు	$1^1/_2$ రోజు
34. ఉపనీత దౌహిత్రుడు	3 రోజులు	3 రోజులు
35. దౌహిత్రి	స్నానం	స్నానం
36. పిల్లనిచ్చిన అత్తమామలు (శ్వశురం)	$1^1/_2$ రోజు	–
37. స్వంత అల్లుడు	1 రోజు	1 రోజు
38. ఉపనీత భార్య సోదరుడు	1 రోజు	–
39. భార్య మృతి అనంతరం శ్యాలక మృతి జరిగిన	స్నానం	–
40. అనుపనీత భార్య సోదరుడు	స్నానం	–
41. భార్య యొక్క సోదరి	స్నానం	–
42. తమ్ముని బిడ్డ (వివాహిత)	స్నానం	–
43. నామకరణాత్పూర్వం మగ శిశువు మృతి	తండ్రి 3 రోజులు సపిండులకు స్నానం	తల్లికి 3 రోజులు
44. నామకరణాత్పూర్వం ఆడ శిశువు మృతి	తండ్రికి 1 రోజు సపిండులకు స్నానం	తల్లికి 1 రోజు
45. అనుపనీత సోదరుడు	3 రోజులు	పెళ్లయిన అక్కా చెల్లెలకు స్నానం
46. మూడు సంవత్సరముల నుండి యుక్తవయస్కురాలైన అవివాహిత మృతి	తండ్రికి 3 రోజులు సపిండులకు 1 రోజు	తల్లికి 3 రోజులు

www.granthanidhi.blogspot.in

మృతిచెందిన వారు (బాంధవ్యము)	పురుషులకు ఆశౌచ సమయం	స్త్రీలకు ఆశౌచ సమయం
47. కన్యాదాన వాగ్దానానంతరం అవివాహిత వృతి	తండ్రికి 3 రో॥లు కాబోయే భర్తకు 3 రోజులు	తల్లికి 3 రోజులు
48. వివాహిత కన్య పితృగృహమందు మృతము చెందినచో	తండ్రికి 3రోజులు సోదరులకు 3రో॥ సపిండులకు స్నానం	తల్లికి 3 రోజులు
49. వివాహిత కన్య భర్తృ గృహమందు మృతము చెందినచో	తండ్రికి 1 $^{1}/_{2}$ రో. సోదరులకు 1 $^{1}/_{2}$ రోజు	తల్లికి 1 $^{1}/_{2}$ రో. సోదరీమణులకు 1 రోజు
50. దత్తత పుత్రుడు	జనకపిత 3 రో॥	జనకమాత 3రో.
51. జనక పితమృతి	3 రోజులు	3 రోజులు
52. జనకమాత మృతి	3 రోజులు	3 రోజులు
53. పెండ్లికాని చిన్నమ్మల, పెద్దమ్మల మృతి	1 $^{1}/_{2}$ రోజు	1 రోజు
54. పెళ్లయిన సొంత అక్కాచెల్లెల్లు	1 $^{1}/_{2}$ రోజు	1 $^{1}/_{2}$ రోజు
55. సొంత అక్కాచెల్లెళ్ల భర్త (బావ)	1 $^{1}/_{2}$ రోజు	–
56. ఉపనీత సోదరుడు	10 రోజులు	3 రోజులు
57. సహాధ్యాయి	1 రోజు	స్నానం
58. మిత్రుడు	1 రోజు	స్నానం
59. రాజు (పరిపాలకుడు)	నక్షత్ర దర్శనం	స్నానం
60. ఇంటి పురోహితుడు	1 రోజు	స్నాం
61. శిష్యుడు	1 రోజు	స్నానం
62. గురువు	1 $^{1}/_{2}$ రోజు	స్నానం
63. పెంపుడు జంతువు	దాని దేహం గృహమందు ఉన్నంత వరకు ఆశౌచం	

www.granthanidhi.blogspot.in

మహాలయ పిండ ప్రదాన వివరణ చక్రం

ధర్మ పిండాః			ధర్మ పిండాః		ధర్మ పిండాః	
	31. స్వామినః			32. గురుః	33. రిక్థిన్	
28. శ్వశుర	30. శ్యాలక	29. శ్వశ్రూ			23. పితృభగినీ	
			24. మాతృభగినీ	26. భావుక	22. భాగినేయక	20. భగినీ
				25. జామాతా	21. దౌహిత్రః	19. దుహితా
10. మాతుః ప్రపితామహ		13. మాతుః ప్రపితామహి	3. ప్రపితామహ	17. పితృవ్య		6. ప్రపితామహి
9. మాతుః పితామహ			2. పితామహ	16. భ్రాతృ		5. పితామహి
	18. మాతుల	12. మాతుః పితామహీ	1. పితృ	15. సుత	27. స్నుషా	4. మాతృ
8. మాతామహ		11. మాతామహి			7. సాపత్నీ మాతృః	
			14. ఆత్మ పత్నీ			

గురు గ్రహ సంచారమును అనుసరించి పుష్కరములేర్పడు నదులు

1. మేష గురుడు	గంగానది	7. తులా గురుడు	కావేరి నది
2. వృషభ గురుడు	నర్మదా నది	8. వృశ్చిక గురుడు	భీమ నది
3. మిథున గురుడు	సరస్వతి నది	9. ధను గురుడు	బ్రహ్మపుత్ర నది
4. కర్కాటక గురుడు	యమున నది	10. మకర గురుడు	తుంగభద్ర నది
5. సింహ గురుడు	గోదావరి నది	11. కుంభ గురుడు	సింధూ నది
6. కన్యా గురుడు	కృష్ణా నది	12. మీన గురుడు	ప్రణీతా నది

పుష్కరకాలంలో పన్నెండు (12) రోజులు చేయవలసిన దానములు

1వ రోజు భూ ధాన్య రజిత అన్నదానములు	**7వ రోజు** గృహ, శయ్యా దానములు
2వ రోజు గో మణి లవణ వస్త్రదానములు	**8వ రోజు** పుష్ప, పీఠ దానములు
3వ రోజు గో గుడ శాక, ఫల దానములు	**9వ రోజు** సాలగ్రామ, కన్యాదానములు
4వ రోజు తైల క్షీర ఘృత దానములు	**10వ రోజు** పుష్ప,ముక్త, సువర్ణదానములు
5వ రోజు ధాన్య వృషభ దానములు	**11వ రోజు** పుస్తక, తాంబూలదానములు
6వ రోజు చందన ఔషధ దానములు	**12వ రోజు** షోడశ దానములు

www.granthanidhi.blogspot.in

బల్లిపడుట వలన కలుగు ఫలితములు

తలమీద లక్ష్మీకరము.	గుండెమీద అధైర్యము
నడి నెత్తిమీద రోగము.	పై కడుపున పుత్రలాభము
కుడినెత్తిలో సోదరునకు భయము.	బొడ్డున భయము
నెత్తి వెనుక తమ్మునకు భయము.	కడుపు ప్రక్కన ఆరోగ్యము
బ్రహ్మరంధ్రమునకు ముందు మేనమామకు చేటు.	భుజములయందు సహాయము తీసుకొనుట
బ్రహ్మరంధ్రమునందు మృత్యు భయము.	రెక్కల యందు – యత్నకార్యభంగము
ముఖమునందు ధనలాభము	అరచేతియందు – ద్రవ్యలాభము
ముంగురములమీద హాని	మోచేతియందు – సహాయ నాశనము
కేశాంతమందు వ్యసనము,మరణము	మణిబంధమున – గర్వభంగము
జుట్టు మీద కష్టము	గోళ్ళయందు – జంతు భయము
జడమీద పతికి మృత్యువు	చంకయందు – ప్రేత భయము
ముచ్చిలిగుంటలో భారము మోయుట	వెన్నున శత్రు భయము
పాదమందు కళ్యాణము	వెన్నెముకయందు పిశాచ భయము
గండస్థలమందు (పురుషులకు) బంధువులు వత్తురు (స్త్రీలకు అశుభం, చెవి దగ్గర, చెంప మీద స్త్రీలకు శుభం)	నడుము వెనుక – వస్త్ర లాభం
	పిరుదున – శయ్యా లాభము
తల ముసుగుల మీద స్త్రీలకు మిక్కిలి కీడు,వైధవ్య సూచన	తొడ వెనుక – విషభయము
చెవి మీద – దుర్వార్త వినుట	తొడమీద – సుఖము (స్త్రీకి – వ్యభిచారము)
కనుబొమ్మల మీద – ధనలాభము	తొడ మొదట – బరువు తగ్గుట
కను బొమ్మల మధ్య – కలహ సూచకము	శిష్నమందు – సంతానము
కుడికన్ను పరాజయము	శిష్నాగ్రహమున – దాంపత్య భంగము
ఎడమకన్ను అవమానము	శిష్ణ రోమములయందు – దేశ భ్రమణము
ముక్కు మీద కార్యహాని	వృషణములయందు– చోరత్వము
ముక్కు కొనయందు పరాజయము	గుదముయందు – ఆయుద భయం
ముక్కు ప్రక్కన మిత్రలాభము	మోకాలియందు – వాహన లాభము
మీసం మీద అధిక లాభము	మోకాలి సంధియందు – వాహన భ్రష్టత్వము
పై పెదవియందు భూలాభము	మోకిల క్రింద – వాతరోగము,వైద్య
క్రింది పెదవియందు అన్న లాభము	మూలక ధన వ్యయము
నాలుకయందు విద్యాలాభము	పిక్కలయందు – కార్యానుకూలము
గడ్డం మీద అపమృత్యువు	మోకాలి క్రింద ఎముక మీద – వ్యాపార లాభము
దంతముల మీద భూమి నష్టము	పాదము ఎముక మీద – కార్యహాని
గడ్డం వెంట్రుకల మీద కారాగృహ ప్రాప్తి	పాద సంధియందు – రోగము
వెనుక మెడయందు మరణభయం	పాదముల వెనుక – కారాగృహ ప్రవేశము
ముందు తట్టు కంఠమందు బుద్ధి నాశనము	వ్రేళ్ళయందు – రోగము
గొంతు యముకమీద ఉభయ సంకటములు	అరికాళ్ళయందు – రాజ్య లాభము
రొమ్మున జయము	కలుగును.

శరీరం అదురుట వలన కలుగు ఫలితములు

కుడిప్రక్క – మేలు, ఎడమప్రక్క–మధ్యఫలము, నడినెత్తిన–మృష్టాన్నము, నొసలు–మేలు, కుడిచెంప–రాజభయం, ఎడమచేయి–ఉద్యోగం, స్త్రీలకు కుడికన్ను – కీడు, ఎడమకన్ను – శుభము, పురుషులకు ఎడమకన్ను – కీడు, కుడికన్ను – మేలు, రెండు కన్నులు అదిరిన–మేలు, ముక్కు–రోగము, పై పెదవి–కలహము, క్రింది పెదవి–భోజన సౌఖ్యము, గడ్డము–లాభము, కుడి చెక్కిలి–ధనము, ఎడమ చెక్కిలి–దొంగల భయము, కుడి భుజము–సంభోగము, ఎడమ భుజము–కీడు, రొమ్ము–ధనము, చేతులు–వాహన లాభము, అరచేయి–సంతానము, కుడి తొడ–రాజభయం, మోకాళ్ళు–జాఢ్యము, మీగాళ్ళు–ధనలాభము, అరికాళ్ళు–సౌఖ్యము, పిక్కలు–ఆభరణ ప్రాప్తి.

www.granthanidhi.blogspot.in

ప్రయాణ సంబంధ విషయములు

అన్ని దిక్కులకు ఉత్తమ తిథులు : శుక్లపక్ష మందు-బహుళపక్షమందు విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి మరియు శుక్లపక్ష త్రయోదశి, మంచివి. **మంచి నక్షత్రములు :** అశ్వ, మృగ, పున, పుష్య, హస్త, అనూ, మూల, శ్రవ, ధని, రేవతి. **మధ్యమ నక్షత్రములు :** రోహిణి, ఉత్తర, ఉ॥షాఢ, ఉ॥భాద్ర, శతభిషం. మిగిలిన నక్షత్రములు ప్రయాణమునకు దోషం.

ప్రయాణ విషయమై తిథి, నక్షత్ర, వారశూలలు - కూడనవి

1. తూర్పునకు : 1,9 తిథులు; శని, సోమవారములు; జ్యేష్ఠ, ధనిష్ఠ నక్షత్రములు; తుల, కుంభలగ్నములు పనికిరావు.

2. ఆగ్నేయమునకు : 3,11 తిథులు; గురు, శనివారములు కూడదు. మకర లగ్నం పనికిరాదు.

3. దక్షిణమునకు : 5, 13 తిథులు; గురువారం; శ్రవణం, అశ్వని నక్షత్రములు; మీన, వృశ్చిక లగ్నములు మంచివికావు.

4. నైఋతికి : 4,12 తిథులు; సోమ, శుక్రవారములు; కర్కాటకలగ్నముకూడదు.

5. పడమరకు : 6,14 తిథులు; ఆది, శుక్రవారములు; పుష్యమి, రోహిణి నక్షత్రములు; ధనస్సు, సింహలగ్నములు మంచివికావు.

6. వాయువ్యమునకు : 7,15 తిథులు; ఆది, మంగళవారములు; మేష లగ్నము పనికిరావు.

7. ఉత్తరం : 2,10 తిథులు; మంగళ, బుధవారములు; హస్త, పుబ్బ నక్షత్రములు, వృషభ, కన్యాలగ్నములు మంచివికావు.

8. ఈశాన్యం : 8,30 తిథులు, బుధవారం, మిథునలగ్నము పనికిరావు.

నవమీ ఆదివారం, ఏకాదశీ సోమవారం, పంచమీ మంగళవారం, తదియా బుధవారం, షష్ఠీ గురువారం, అష్టమీ శుక్రవారం, ద్వాదశీ శనివారం ఇవి దగ్ధయోగ ములు గాన ఆ రోజులలో ప్రయాణము చేయరాదు. కష్టనష్టములు, చిక్కులు కలుగును.

ప్రయాణమునకు చుక్కెదురు దోషము

చుక్కెదురు పోకూడదని శాస్త్రవచనం. శుక్ర నక్షత్రాన్నే చుక్క అని వాడుకలో పిలుస్తుంటారు. ఈ శుక్రనక్షత్రం కొన్ని మాసములు తూర్పు దిక్కునందు, మరికొన్ని మాసములు పశ్చిమదిశయందు నుండగలదు. పంచాంగమును బట్టి చుక్కగల దిక్కు తెలుసుకొని చుక్క తూర్పున యున్న ప్పుడు తూర్పు ఈశాన్య-ఉత్తర-వాయువ్య దిక్కులకు, పశ్చిమదిశయందు న్నప్పుడు పడమర-నైఋతి-దక్షిణ-ఆగ్నేయ దిక్కులకు ప్రయాణమై పోకూడదు. (గమ్యస్థానమున్న దిశయే ప్రధానం) ముఖ్యంగా చుక్కెదురు దోషం గర్భిణీ స్త్రీలకు, బాలింతరాళ్ళకు, శిశువులకు, సంవత్సరంలోపల తల్లి శిశువులకు, యాత్రికులకు (తీర్థయాత్ర చేయువారు) వర్తించగలదు. దైనందిన జీవితంలో చేయవలసిన ప్రయాణములకు ఈ దోషం వర్తించదు. మరియు ఒకే గ్రామమునందు చుక్కెదురు దోషముండదు. వివాహం నిమి త్తంగా వెళ్ళువారికి, యోగులకు, జ్ఞానులకు, రోగార్తులకు ఆకలి కల్గి అన్నా ర్తులై వెళ్ళువారికి, యాచకులకు, దేశోపద్రవములు సంభవించినప్పుడు, రాజభయపీడితులకు, శత్రుపరాజితులై ప్రాణభీతితో వెళ్ళువారికి, ఈ అభిముఖ శుక్రదోషం ఉండదు, మరియు భరద్వాజ, అత్రి, అంగీరస, కాశ్యప, భృగు వశిష్ఠ, గర్గ, గౌతములను ఋషి గోత్రములు గలవారికి చుక్కెదురు దోషం లేదు. వివాహమైన పిమ్మట 16 దినములు లోపల భర్తతో సహా భర్త గృహమును ప్రవేశించుటకు ప్రయాణమగు నూతన వధువునకు, పితృగృహమందే రజస్వలయైన కన్యకు ఈ చుక్కెదురు దోషం లేదని కొన్ని గ్రంథములు దెల్పుచున్నవి.

www.granthanidhi.blogspot.in

సు స్వప్నములు (కలలు)

ఫలవృక్షములు, రథములు, గుఱ్ఱములు, ఏనుగులు, మేడ, పర్వత ములు, వీటిని ఎక్కుట, రాజు, రాజలాంఛనములు, బంగారం, ఎద్దు, ఆవు, పండ్లు, పూలు, గోక్షీరము, గోఘృతము, కన్యక, వేశ్య, రత్నములు, ముత్యాలు, శంఖము, దేవతా విగ్రహములు, చందనము, పుణ్యస్థలం, పాలు, పెరుగు, నెయ్యి, తేనె, భక్ష్యములు తినుట, పీతాంబరములు, ఆభరణములు ధరిం చుట, జయము పొందుట, దేవతాదర్శనం, సువాసినిలు, విమానయానము, ఉన్నతపదవి నందుట, సన్మాన సత్కారములు, పల్లకి, ఆకాశయానము, గాలిలో తేలిపోవుట, సూర్యచంద్రులు, సాధుపురుషులు, గురువులు, స్త్రీ సంగమము, తల్లి, చెల్లి, భార్య, వదిన, అత్త, సంగీత సాధనములు, నాట్యము, కల్లు, అగ్ని (మంటలు), నక్షత్రములు, ప్రవహించునదులు, ఉద్యాన వన ములు, స్వప్నమందు కనుపించుట శుభప్రదము.

దు స్వప్నములు

సముద్రమున పడుట, బురదలో కూరుకుపోవుట, ప్రవాహమున కొట్టుకు పోవుట, వాహనం నుండి పడుట, చెరసాలలోనుండుట, ఏడ్చుట, అరచుట, మృతివార్త వినుట, క్షౌరం చేయించుకొనుట, ముండ్ల పొదలో చిక్కుట, పర్వతం నుండి జారుట, తన గొంతుకు ఉరి తగిలినట్లు, తనను ఇతరులు కొట్టినట్లు, తన చేతిలోని ఫలవస్తువులను ఇతరులు లాక్కొనుట, సర్పం, దున్నపోతు, గాడిద, కాకి, పిల్లి, నక్క, ఆముదము, తిలభాండము, నువ్వులు, నల్లని ద్రవ్యములు, ఊక, బూడిద, బొగ్గులు, ఎముకలు, ఆయుధాలు, యముడు, యమదూతలు, భూత, ప్రేతపిశాచాలు, క్షుద్రవ్యక్తులు, మంత్రగాళ్ళు, వైద్యుడు, రక్షకభటులు, సంకెళ్ళు, ఇతర ఇనుప గొలుసులు, మంత్రసాని, బిచ్చగత్తె, చాకలిస్త్రీ, రోగగ్రస్తులు. రైలుబండి ఓడ, పడవ, అరణ్యము, క్రూరజంతువులు, వేట, శవములు, స్మశానం, సన్యాసి, రక్తం, పొగ, మలినవస్త్రములు ధరించినట్లు, ఆకాశం నుండి క్రింద పడుచున్నట్లు, దున్న, గాడిదలను ఎక్కినట్లు, తనకు శిక్షపడినట్లు, విధవా స్త్రీ, పసిపిల్లలు, చీకటిగుహలు, శత్రువు, కోతి మొ॥నవి దుష్టస్వప్నములు చెడును సూచించును, అశుభ ప్రదము.

ఔషధ సేవా శుభకాలము

ఆది, మంగళ, గురు, శుక్రవారములందు గల అశ్వని, మృగశిర, పునర్వసు, పుష్యమి, హస్త, చిత్త, స్వాతి, అనూరాధ, మూల, శ్రవణం, ధనిష్ఠ, శతభిషం, రేవతీ నక్షత్రములందు రోగికి తారాబలము గల నక్షత్రం గల దినమందు శుభగ్రహ హోరాకాలంలో ఔషధసేవనము ప్రారంభించుట శుభప్రదము.

క్షౌరమునకు శుభాశుభములు

క్షౌరము చేసుకొనుటకు 2,3,5,7,10,13 తిథులు సోమ, బుధ, గురువారములు అశ్వని, మృగశిర, పునర్వసు, పుష్యమి, హస్త, చిత్త, స్వాతి, జ్యేష్ఠ, శ్రవణం, ధనిష్ఠ, శతభిషం, రేవతీ నక్షత్రములు. భోజనాత్పూర్వము ప్రాతఃకాలము శుభప్రదము.

తూర్పులేక ఉత్తరముఖముగా కూర్చుని క్షౌరము చేయించుకొనవలెను. ముందు కుడివైపు ప్రారంభించవలెను. పుణ్యక్షేత్రము లందు వివాహ యజ్ఞాదిదీక్షా కాలములందు, రాజాజ్ఞ లందు, మృతసూతక, ప్రాయశ్చిత్తాది కార్యములందు, నిషిద్ధ తిథివారాదుల యందు కూడా దోషము లేదు.

తలంటు, నూతన మంచము నేత, క్షౌరము, నూతన వస్త్రధారణలకు ఫలములు

వారములు	తలంటు	మంచం నేత	వస్త్రధారణ	క్షౌరకర్మ
ఆదివారము	సంతానం	ధనలాభం	చిరుగుట	నెల రోజులు ఆయుక్షీణం
సోమవారము	శాంతి	సౌఖ్యం	చింతన	7 నెలలు ఆయుర్వృద్ధి
మంగళవారము	అల్పాయువు	దుఃఖం	శుభహాని	8 నెలలు ఆయుక్షీణం
బుధవారము	ధనలాభం	పీడ	ధనప్రాప్తి	5 నెలలు ఆయుర్వృద్ధి
గురువారము	ధననష్టం	సౌఖ్యం	జ్ఞానవృద్ధి	10 నెలలు ఆయుర్వృద్ధి
శుక్రవారము	సౌఖ్యహాని	రాజ్యలాభం	మిత్రప్రాప్తి	11 నెలలు ఆయుర్వృద్ధి
శనివారము	సర్వలాభం	నాశనం	మాలిన్యత	7 నెలలు ఆయుక్షీణం

www.granthanidhi.blogspot.in

రవ్యాది గ్రహ స్వభావ స్వక్షేత్రాది వివరములు (వసిష్ఠ సంహిత)

శ్రీరస్తు	జాతి	అధికారం	నీతి తత్వం	వర్ణం	స్వభావం	స్వక్షేత్రం	ఉచ్ఛరాశి	నీచరాశి	కారకములు	గ్రహదృష్టి
రవి :	క్షత్రియ	రాజు	దండనీతి	ఎరుపు	పైత్య	సింహం	మేషం	తూలా	ఆత్మబలం,పితృసౌఖ్యం,రాజయోగం, వ్యవహారములకు.	7వ
చంద్ర :	వైశ్య	రాజు/రాణి	దాననీతి	తెలుపు	సౌమ్య	కటకం	వృషభరాశి	వృశ్చికం	మనోబలం,సుగంధం,ఉదకం,మాతృ విషయములకు.	7వ
కుజ :	క్షత్రియ	యువరాజు	దండనీతి	ఎరుపు	క్రూర	మేషం,వృశ్చికం	మకరం	కటకం	భూ,గృహ,క్షేత్ర,వాహన,సోదర,సేవక,సాహస,శస్త్ర, రోగాదులకు.	4వ,7వ,8వ.
బుధ :	వైశ్య	సేనాధిపతి	బాధనీతి	ఆకుపచ్చ	ద్విస్వ	కన్య,మిధునం	కన్యా	మీనం	గణితం,కావ్యం,శిల్పం,ఉపాసన,జ్యోతిషం, విద్యబుద్ధి,మేనమామ.	7వ
గురు :	బ్రాహ్మణ	మంత్రి	సామనీతి	బంగారు	మృదు	ధనుస్సు,మీన	కటకం	మకరం	యజ్ఞం,ఉపాసన,కీర్తి,బంగారం,పుత్రులు, వస్త్రములు,అశ్వాదులకు.	5వ,7వ,9వ.
శుక్ర :	బ్రాహ్మణ	మంత్రి	సామనీతి	తెల్లని	స్థిర	తులా,వృషభరాశి	మీనం	కన్య	భార్య,కామం,క్రీడ,సంగీతం,సుఖం,అభరణాలు, హాస్యతత్వం,సరసాదులకు.	7వ
శని :	శూద్ర	దాసీజన నాయకుడు	బాధనీతి	నల్లని	తీక్షణ	మకరుకుంభరాశి	తులా	మేషం	ఆయువు,ఆయుధములు,బంధనం,జీవనోపాది, మరణాదులకు.	3వ,7వ,10వ.
రాహు :	చండాల	నీచకుల నాయకుడు	బాధనీతి	దూమ్ర	చర	కన్య	వృశ్చికం	వృషభరాశి	మాంసం,మద్యం,యవ్వనం,కామం,సేవనం, పూర్వజన్మ,బంధువిరోదాదులకు.	7వ,3వ
కేతు :	మ్లేచ్ఛ	సంకరకులనాయకుడు	బాధనీతి	చిత్ర	చంచల	కుంభరాశి	కన్య	మీనం	ఆలస్యం,నిద్ర,స్వప్నం,జ్ఞానం,మోక్షం,దానం, తంత్రం,వైద్యాదులకు.	7వ,11వ

గ్రహాదులకు మూర్తి నిర్ణయం (గోచార విషయమై)

జన్మ నక్షత్ర రాశికి గ్రహం :-1-6-11 రాశులో ఉన్న స్వర్ణమూర్తి పూర్తిశుభం, 2-5-9 రాశులో ఉన్న రజిత మూర్తి 3/4 భాగం శుభం, 3-7-10 రాశులో ఉన్న తామ్ర మూర్తి 1/2 భాగం శుభం, 4-8-12 రాశులో ఉన్న లోహమూర్తి 1/4 భాగం శుభం.గురు, శుక్రులు స్వర్ణమూర్తులుగా, బుధ, చంద్రులు రజిత మూర్తులుగా రవి, కుజులు తామ్రమూర్తిగా, శని, రాహు, కేతువులు లోహమూర్తులుగా నున్నప్పుడు శుభమునిత్తురు.

www.granthanidhi.blogspot.in

దశాంతర్దశా చక్రము

అంతర్దశ	రవి దశ 6 సం॥లు		చంద్ర దశ 10 సం॥లు		కుజ దశ 7 సం॥లు	
	కాలము	మొత్తం కాలం	కాలము	మొత్తం కాలం	కాలము	మొత్తం కాలం
	సం-నెల-రోజు	సం-నెల-రోజు	సం-నెల-రోజు	సం-నెల-రోజు	సం-నెల-రోజు	సం-నెల-రోజు
సూర్య	0-3-18	0-3-18	--	--	---	---
చంద్ర	0-6-0	0-9-18	0-10-0	0-10-0	---	---
కుజ	0-4-6	1-1-24	0-7-0	1-5-0	0-4-27	0-4-27
రాహు	0-10-24	2-0-18	1-6-0	2-11-0	1-0-18	1-5-15
గురు	0-9-18	2-10-6	1-4-0	4-3-0	0-11-6	2-4-21
శని	0-11-12	3-9-18	1-7-0	5-10-0	1-1-9	3-6-0
బుధ	0-10-6	4-7-24	1-5-0	7-3-0	0-11-27	4-5-27
కేతు	0-4-6	5-0-0	0-7-0	7-10-0	0-4-27	4-10-24
శుక్ర	1-0-0	6-0-0	1-8-0	9-6-0	1-2-0	6-0-24
రవి	---	---	0-6-0	10-0-0	0-4-6	6-5-0
చంద్ర	---	---	---	---	0-7-0	7-0-0

అంతర్దశ	రాహు దశ 18 సం॥లు		గురు దశ 16 సం॥లు		శని దశ 19 సం॥లు	
	కాలము	మొత్తం కాలం	కాలము	మొత్తం కాలం	కాలము	మొత్తం కాలం
	సం-నెల-రోజు	సం-నెల-రోజు	సం-నెల-రోజు	సం-నెల-రోజు	సం-నెల-రోజు	సం-నెల-రోజు
రాహు	2-8-12	2-8-12	---	---	---	---
గురు	2-4-24	5-1-6	2-1-18	2-1-18	---	---
శని	2-10-6	7-11-12	2-6-12	4-8-0	3-0-3	3-0-3
బుధ	2-6-18	10-6-0	2-3-6	6-11-6	2-8-9	5-8-12
కేతు	1-0-18	11-6-18	0-11-6	7-10-12	1-1-9	6-9-21
శుక్ర	3-0-0	14-6-18	2-8-0	10-6-12	3-2-0	9-11-21
రవి	0-10-24	15-5-12	0-9-18	11-4-0	0-11-12	10-11-3
చంద్ర	1-6-0	16-11-12	1-4-0	12-8-0	1-7-0	12-6-3
కుజ	1-0-18	18-0-0	0-11-6	13-7-6	1-1-9	13-7-12
రాహు	---	---	2-4-24	16-0-0	2-10-6	16-5-18
గురు	---	---	---	---	2-6-12	19-0-0

అంతర్దశ	బుధ దశ 17 సం॥లు		కేతు దశ 7 సం॥లు		శుక్ర దశ 20 సం॥లు	
	కాలము	మొత్తం కాలం	కాలము	మొత్తం కాలం	కాలము	మొత్తం కాలం
	సం-నెల-రోజు	సం-నెల-రోజు	సం-నెల-రోజు	సం-నెల-రోజు	సం-నెల-రోజు	సం-నెల-రోజు
బుధ	2-4-27	2-4-27	---	---	---	---
కేతు	0-11-27	3-4-24	0-4-27	0-4-27	---	---
శుక్ర	2-10-0	6-2-24	1-2-0	1-6-27	3-4-0	3-4-0
రవి	0-10-6	7-1-0	0-4-6	1-11-3	1-0-0	4-4-0
చంద్ర	1-5-0	8-6-0	0-7-0	2-6-3	1-8-0	6-0-0
కుజ	0-11-27	9-5-27	0-4-27	2-11-0	1-2-0	7-2-0
రాహు	2-6-18	12-0-15	1-0-18	3-11-18	3-0-0	10-2-0
గురు	2-3-6	14-3-21	0-11-6	4-10-24	2-8-0	12-10-0
శని	2-8-9	17-0-0	1-1-9	6-0-3	3-2-0	16-0-0
బుధ	---	---	0-11-27	7-0-0	2-10-0	18-10-0
కేతు	---	---	---	---	1-2-0	20-0-0

www.granthanidhi.blogspot.in

శాస్త్రీయ వాస్తు వివరణ

శ్లో॥ నమస్తే దేవి గాయత్రి సూర్య మండల వాసిని।
బ్రహ్మ విద్యే మహా విద్యే వేదమాతర్నమోస్తుతే॥
"వేద పురుషస్య వామనేత్రం వాస్తుః దక్షణ నేత్రం జ్యోతిషీ"

అను శాస్త్ర వచనానుసారము వేద పురుషుని యొక్క వామనేత్రము వాస్తు శాస్త్రము, దక్షిణ నేత్రము జ్యోతిష శాస్త్రముగా విరాజిల్లుతున్నవి.

ఈ వాస్తు శాస్త్రము **ఆలయవాస్తు, శిల్పవాస్తు, గృహవాస్తు, యంత్రవాస్తు, భూగర్భ (జలార్గళ) వాస్తు** అను ఐదు భాగములుగా భూలోకవాసులకు ఉపయుక్తమవుతున్నది. ప్రస్తుత కాలమందు ఈ వాస్తు శాస్త్రమునకు ఆదరణ అధికముగా ఉన్ననూ శాస్త్రీయ సమ్మతమగు వాస్తు విధానములు కాక పలుపలు విధములుగా వ్యవహరిస్తున్నారు. అందులో అతి ముఖ్యమైనది గృహవాస్తు. సశాస్త్రీయ వాస్తు విధానముతో నిర్మింపబడిన గృహమందు నివాసము వలన సకల క్లేశములు తొలగి శుభములు చేకూరును. సంపూర్ణముగా వాస్తు ప్రకారము నిర్మాణాదులు చేయుట, ఇప్పటి కాలమందు బహుదుర్లభం. అటువంటి సమయమునందు శాస్త్రమునంధు చెప్పబడినట్లుగా కొని ఉపహార క్రియలు చేసుకొనుట వలన శుభములు చేకూరును. **వాస్తు కర్మలయందు జన్మ నక్షత్రము ఉన్ననూ నామ నక్షత్రమే ప్రాధాన్యము.**

గ్రామార్వాణము (ఊరు అచ్చుబాటు)

ప్రతి ఒక్కరికి అన్ని గ్రామములు శుభప్రదముగా ఉండవు. కావున గ్రామము అనుకూలముగా ఉన్నదా లేదా అని తెలుసుకొనుటకు రెండు పద్దతులు కలవు.

1వ పద్ధతి ः గ్రామము యొక్క అక్షర సంఖ్యను నాలుగు చే గుణించి యజమాని యొక్క అక్షర సంఖ్యలను కలుపగా వచ్చిన సంఖ్యను మూడు చే భాగించగా ఒకటి కాని, రెండు కానివచ్చిన శుభప్రదము, సున్న వచ్చిన అశుభప్రదము.

2వ పద్ధతిः గ్రామము యొక్క నామ నక్షత్రము నుండి యజమాని నామ నక్షత్రం వరకు లెక్కించగా వరుసగా మొదటి 5 నక్షత్రములు అర్థ లాభము, 3 నక్షత్రములు ధన లాభము, 5 నక్షత్రములు ధన ధాన్య ప్రదము, 6 నక్షత్రములు దరిద్రము, 1 నక్షత్రము ప్రాణ సంకటము, 4 నక్షత్రములు సంపద, 1 నక్షత్రము పీడ, 1 నక్షత్రము లాభము, 1 నక్షత్రము నష్టము చేకూర్చును. ఈ విధముగా గ్రామము అచ్చుబాటు ఉన్నదా లేదా అను విషయము తెలుసుకొనవచ్చును.

దిశార్వాణము (దిశ అచ్చుబాటు)

మేష రాశి యందు జన్మించిన జాతకులకు గ్రామమునందు ఉత్తర దిశ శుభ ప్రధము కాదు. వృషభ, మిధున, సింహ, మకర రాశి జాతకులకు గ్రామ మధ్యమము పనికి రాదు. కర్కాటక రాశి జాతకులకు నైరుతి, కన్యారాశి జాతకులకు దక్షిణ దిశ, తులా రాశి జాతకులకు వాయవ్య దిశ, వృశ్చిక రాశి జాతకులకు తూర్పు దిశ, ధనూరాశి జాతకులకు పశ్చిమ దిశ, కుంభ రాశి జాతకులకు ఈశాన్య దిశ, మీన రాశి జాతకులకు గ్రామమునందు ఆగ్నేయ దిశ అశుభం.

యజమాని నామక్షరమును బట్టి సరిపడు దిశా వివరణ చక్రం

యజమాని పేరులోని మొదటి అక్షరం	సరిపోయే దిశ	సరిపడని దిశ
1. అ నుండి అం వరకు	తూర్పు, పడమర, దక్షిణం.	ఉత్తరం.
2. క,ఖ,గ,ఘ.	దక్షిణం, పడమర.	తూర్పు, ఉత్తరం.
3. చ,ఛ,జ,ఝ,ఞ.	తూర్పు, ఉత్తరం, పడమర.	దక్షిణం.
4. ట.ఠ.డ.ఢ,ణ.	తూర్పు, ఉత్తరం, పడమర.	దక్షిణం.
5. త,థ,ద,ధ,న.	తూర్పు, ఉత్తరం.	దక్షిణం, పడమర.
6. ప,ఫ,బ,భ,మ.	తూర్పు, ఉత్తరం.	దక్షిణం, పడమర.
7. య,ర,ల,వ.	తూర్పు, పడమర, దక్షిణం.	ఉత్తరం.
8. శ,ష,స,హ,ళ,క్ష.	దక్షిణం, తూర్పు.	ఉత్తరం, పడమర.

www.granthanidhi.blogspot.in

సరియగు స్థలము - వివరణ

గృహ నిర్మాణాదులకు నది ఒడ్డు, కొండ చర్యలు, స్మశాన ప్రాంత స్థలములు పనికిరావు. రావి చెట్టు, చింత చెట్టు నీడలు పడుతున్న స్థలము నిర్మాణమునకు యోగ్యము కాదు. శివాలయమునకు ఎదుట వంద అడుగుల దూరము, విష్ణు ఆలయమునకు వెనుక భాగమున ఇరవై అడుగుల దూరము, దేవి ఆలయమునకు ఇరుపక్కల ఇరువది అడుగుల దూరము, దేవాలయ శిఖర ధ్వజముల నీడ పడు స్థలముల యందు నిర్మాణములు ఎట్టి పరిస్థితులలో చేయుట పనికిరాదు.

గృహ నిర్మాణములకు చతురస్ర, దీర్ఘ చతురస్ర స్థలములు ఉత్తమమైనవిగా చెప్పబడినవి. పశ్చిమ, దక్షిణ, నైఋతి ప్రాంతములు ఎత్తుగా ఉండి, మిగిలిన ప్రాంతములు పల్లముగా ఉండిన శుభప్రదము. తెలుపు రంగు, సుగంధ వాసన కలుగు దర్భలు మొలచిన స్థలము శుభప్రదమైనది. ఎరుపు రంగు, తుంగలు ఉన్న స్థలము, పసుపు రంగు స్థలము మధ్యమము. నలుపు రంగు స్థలము అధమము.

స్థల పరీక్ష ఃసూర్యాస్తమయ సమయమందు గజము లోతు తవ్వి, అందు నీరు నిండుగా పోసి, మరునాడు సూర్యోదయానికి చూడగా నీరు యదాతథముగా ఉన్న మిక్కిలి శ్రేష్టమైన భూమిగా, కొద్దిగా జలము ఉండిన శుభప్రదమైన భూమిగా, నీరు లేక బురదగా ఉండిన మధ్యమ స్థలముగా, నీరు పూర్తిగా ఇంకిపోయిన అధమస్థలముగా గుర్తించవలయును.

శల్య వాస్తు పరీక్ష

శల్యములు అనగా బొగ్గులు, నూతి (బావి) ఒరలు, ఎముకలు, కుండ పెంకులు, వెంట్రుకలు, సగముకాలిన పదార్థములు వీటిని శల్యములు అని అందురు.

ఈ శల్యములు ఇంటి మధ్యమునందు ఉండిన ఎల్లవేళల గృహమునందు కలహములు కలుగును. పడమర యందు శల్యములు ఉండిన ఆకస్మిక మరణములు కలుగును. తూర్పునందు శల్యములు ఉండిన పశు నష్టములు కలుగును. ఈశాన్యమందు శల్యములు ఉండిన ఇరుగుపొరుగు వారితో ఇబ్బందులు అధికమగును. ఆగ్నేయమందు శల్యములు ఉండిన పాలక విరోధములు అధికమగును. నైరుతియందు శల్యములు ఉండిన ఋణ బాధలు అధికమగును. వాయవ్యము నందు శల్యములు ఉండిన ఆరోగ్య లోపములు అధికమగును. ఉత్తరమునందు శల్యములు ఉండిన అనుకోని ప్రమాదములు ఏర్పడుట జరుగును. కావున గృహమును నిర్మించుటకు ముందుగానే యజమాని ఎత్తుతో సమముగా స్థలమును చతురస్రముగా తవ్వించి వచ్చిన శల్యములను ఊరి బయట పారవేసి, ఆవలను ఆ స్థలమందు మూడు రోజుల పాటు మేతవేసి మేపిన పూర్తిగా శల్య దోషములు తొలగునని శాస్త్ర వచనము.

గృహ పథకములు

గృహమునకు నాలుగు దిక్కుల యందు ఖాళీ స్థలము ఉంచిన, మిక్కిలి శ్రేష్టం. గృహమునకు మూడు భాగములయందు ఖాళీ స్థలం ఉంచిన మధ్యమము. గృహమునకు రెండు భాగములయందు ఖాళీ స్థలము ఉంచిన శుభ ప్రదం. గృహము చుట్టు ఖాళీ స్థలము లేకుండా నిర్మాణం జరిపిన అశుభ ప్రదం. గృహమును నిర్మించుటకు ముందుగా నిర్మాణ స్థలము యొక్క పొడవు మరియు వెడల్పులను గుణించగా వచ్చు గజములను క్షేత్రము లేదా గృహ పథము అని వ్యవహరింతురు. ఈ గృహపథమును గుణించుటకు ఉపయోగించు పొడవు మరియు వెడల్పు కొలతలు గోడల లోపలి కొలుతలుగా వ్యవహరించినను శాస్త్ర వచనానుసారము పిల్లర్ సెంటర్ కొలతలనే ప్రధానముగా తీసుకొని క్షేత్రమును గణించవలయును. ఈ క్షేత్రములు (గృహ పథకములు) పూర్ణాంకములైన పూర్తి శుభప్రదములు. భిన్నాంకములైన మధ్యమ ప్రదములు. వచ్చిన పథకమును కొన్ని సంఖ్యలచే గుణించి, కొన్ని సంఖ్యలచే భాగించగా గృహము యొక్క ఆయము, ధనము, ఋణము, ఆయుర్దాయము మొ॥ విషయములు తెలుసుకొన వచ్చును.

www.granthanidhi.blogspot.in

గృహ పథకమునకు ఆయమును కట్టు వివరణ

గృహ పథకం x**8/12** = ధనం	గృహ పథకం x**4/27** = యోగం
గృహ పథకం x**3/08** = ఋణం	గృహ పథకం x**5/07** = కరణం
గృహ పథకం x**9/07** = వారం	గృహ పథకం x**9/08** = దిక్పతి
గృహ పథకం x**9/08** = ఆయం	గృహ పథకం x**6/09** = అంశ
గృహ పథకం x**6/30** = తిథి	గృహ పథకం x**9/120** = ఆయుర్దాయం
గృహ పథకం x**8/27** = నక్షత్రం	

జంత్రి విధానమున కొన్ని శుభ గృహ పథకములు

ఉదాః పొడవు **25** అడుగులు x వెడల్పు **27** అడుగులు/**9** = **75**వ పథకం

పథకం	ధనం	ఋణం	వారము	ఆయం	తిథి	నక్షత్రం	దిక్పతి	అంశ	ఆయువు
9	12	03	04	**01**	14	జ్యేష్ఠ	01	09	**81**
11	04	01	01	**03**	06	పునర్వసు	03	03	**99**
13	08	07	05	**05**	18	ధనిష్ఠ	05	06	**117**
21	12	07	07	**05**	06	ఆరుద్రా	05	09	**69**
25	08	03	01	**01**	30	పుబ్బ	01	06	**105**
39	12	05	01	**07**	24	స్వాతి	07	09	**111**
51	12	01	04	**03**	06	కృత్తిక	03	09	**99**
63	12	05	07	**07**	18	జ్యేష్ఠ	07	09	**87**
65	04	03	04	**01**	30	పునర్వసు	01	03	**105**
75	12	01	03	**03**	30	ఆరుద్రా	03	06	**75**
79	08	05	04	**07**	24	పుబ్బ	07	09	**111**
87	12	05	06	**07**	12	ఉ॥షా॥	07	09	**63**
89	04	03	03	**01**	24	మఖ	01	03	**81**
91	08	01	07	**03**	06	ఉ॥భా॥	03	06	**99**
93	12	07	04	**05**	18	స్వాతి	05	09	**117**
103	08	05	03	**07**	18	చిత్తా	07	06	**87**
105	12	03	07	**01**	30	కృత్తిక	01	09	**105**
115	08	01	06	**03**	30	భరణి	03	06	**75**

www.granthanidhi.blogspot.in

శుభ గృహ పథకమును గుర్తించు విధానము :- పొడవు మరియు వెడల్పును గుణించగా వచ్చిన పథకము ద్వారా ముందు చెప్పుకున్న విధానం ప్రకారం ఏకాదశ వర్గులను సాధించగా అందులో ధనము ఋణము కంటే అధికముగా ఉండవలయును. తద్వారా నిర్మించు గృహమందు లాభము చేకూరును. ఆయము ధ్వజాయం గాని, సింహాయముగాని, వృషభాయము గాని, గజాయముగాని వచ్చిన శుభప్రదము. ఆయుర్దాయము తప్పక 60 సం॥లు పైన ఉన్నప్పుడే పథకమును శుభ గృహ పథకముగా నిర్ధారించవలయును. ముఖ్యముగా ఇంటి యజమాని యొక్క నామ నక్షత్రము నుండి గృహ పథక నక్షత్రము వరకు లెక్కించగా వచ్చిన సంఖ్యను 9 చే భాగించగా శేషము 2,4,6,8,9 వచ్చినచో యజమానికి ఆ పథకము సరిగ్గా సరిపోవును అని నిర్ధారించ వలయును.

శంఖుస్థాపన వివరణ

నూతన గృహమునకు శంఖుస్థాపన చేయుటకు అధికమాసములు, క్షయమాసములు, గురుమౌఢ్యమి, శుక్రమౌఢ్యమి, శూన్యమాసములు కర్తరి, విశాఖలు, పక్షచ్ఛిద్రములయందు పనికిరాదు. ఇంకనూ యజమాని యొక్క భార్యకు గర్భవతి అయిన ఆరవ నెల మొదలు బిడ్డ పుట్టిన మూడవ నెల వరకు నూతన గృహ శంఖుస్థాపనలు చేయుటకు పనికి రాదు. ఇంటియందు వివాహము జరిపించినది మొదలు ఒక సంవత్సర పరియంతం శంఖుస్థాపనలు చేయకూడదు. శంఖుస్థాపనకు బుధ, గురు, శుక్రవారములు శుభప్రదములు. ఆది, సోమ, శనివారములు మధ్యమములు. మంగళవారం నిశిద్దం. పశ్చిమ, దక్షిణ సింహ ద్వారములు కల గృహములకు ఆశ్వీయుజ, కార్తీక మాసములలో, పశ్చిమ, ఉత్తర సింహ ద్వారములు కల గృహములకు మాఘ, మార్గశిర మాసములలో పూర్వ ఉత్తర సింహ ద్వారములు కల గృహములకు చైత్ర, వైశాఖ మాసములలో దక్షిణ తూర్పు సింహ ద్వారములు కల గృహములకు జ్యేష్ట శ్రావణ మాసములలో శంఖుస్థాపన చేయుట వలన శుభప్రదమని శాస్త్ర వచనము. శంఖుస్థాపన చేయుటకు శిలా శంఖు లేదా దారు శంఖును ఉపయోగించవలయును. దారు శంఖు చేయుటకు ఏప, పారిజాత, చంద్ర, దేవకాంచన, మద్ది, టేకు, కానుగ కలప (కర్ర) తో నిర్మాణము చేయవలయును. ఈ శంఖును మూడు భాగములుగా విభజించి మొదటి భాగమును నాలుగు పలకలుగా, రెండవ భాగమును ఎనిమిది పలకలుగా, మూడవ భాగమును గుండ్రముగా చేయించవలయును. ఈ శంఖుయొక్క ఎత్తు పద్దెనిమిది అంగుళములు ఉండవలయును. శంఖుస్థాపన ఈశాన్య ప్రాంతమందు చేయవలయును.



బావులు, బోర్లు - ఫలితములు

నూతన నిర్మాణము చేయుటకు ముందుగా బావిని కాని, బోరు వేయించుట కాని, చేయుటవలన శుభ ఫలితములు చేకూరును. ఈశాన్య ప్రాంతమందు బావి కాని, బోరు కాని ఉన్న యెడల సకల శుభములు చేకూరును. తూర్పు ప్రాంతమందు బావి కాని, బోరు కాని ఉన్న యెడల సకల సౌఖ్యదాయకము. ఆగ్నేయ ప్రాంతమందు బావి కాని, బోరు కాని ఉన్న యెడల ఇంటిలోని స్త్రీలకు మరణ సంబంధ రోగములను చేకూర్చును. దక్షిణ ప్రాంతమందు బావి కాని, బోరు కాని ఉన్న యెడల ఇంటిలోని వ్యక్తులకు నిత్యం అనారోగ్యముల ఏర్పడును. నైఋతి ప్రాంతమందు బావి కాని, బోరు కాని ఉన్న యెడల కుటుంబ కలహములు అధికమగును. పశ్చిమ ప్రాంతమందు బావి కాని, బోరు కాని ఉన్న యెడల లక్ష్మీప్రదం. వాయవ్య ప్రాంతమందు బావి కాని, బోరు కాని ఉన్న యెడల వాహన ప్రమాదములు చేకూర్చును. ఉత్తర ప్రాంతమందు బావి కాని, బోరు కాని ఉన్న యెడల నూతన వస్తు వాహన యోగములను కలిగించును.

www.granthanidhi.blogspot.in

ఇంటిలోని వాడకపు నీరు తూర్పు ఈశాన్యము ద్వారా వెళ్లుట వలన అష్టైశ్వర్య ప్రాప్తి కలుగును. తూర్పు ఆగ్నేయము ద్వారా వాడకపు నీరు వెళ్లుట వలన సంతాన పరమైన ఇబ్బందులు కలుగును. దక్షిణ నైఋతి ద్వారా వాడకపు నీరు వెళ్లుట వలన ఆరోగ్యపరమైన ఇబ్బందులు కలుగును. పశ్చిమ వాయవ్యము ద్వారా వాడకపు నీరు వెళ్లుట వలన ఋణ బాధలు అధికమగును. ఉత్తర వాయవ్యము ద్వారా వాడకపు నీరు వెళ్లుట వలన ఇరుగు పొరుగు వారితో ఇక్కట్లు తప్పనిసరియగును. ఉత్తర ఈశాన్యము ద్వారా వాడకపు నీరు వెళ్లుట వలన సర్వ శుభములు చేకూరును.

ఖాళీ స్థలములు - ఫలితములు

నిర్మించు గృహమునకు తూర్పు ప్రాంతమందు ఖాళీ స్థలము ఉన్నయెడల కార్య సాఫల్యము చేకూరును.ఈశాన్య కోణయుత తూర్పు ప్రాంతమందు ఖాళీ స్థలము ఉన్న యెడల పుత్రలాభము, విద్యా, వైద్య లాభములు చేకూరును. దక్షిణ ప్రాంతమందు మాత్రమే ఖాళీ స్థలము ఉన్నయెడల అనుకొని ఆపదలు ఏర్పడుట జరుగును. పశ్చిమ ప్రాంతమందు ఖాళీ స్థలము ఉన్నయెడల స్త్రీ ఆధిక్యత ఉండును. ఉత్తర ప్రాంతమందు ఖాళీ స్థలము ఉన్నయెడల ఐశర్వప్రదం. నైఋతి కోణం పెరిగిన యెడల వంశక్షయం జరుగుట, ఋణ బాధలు పెరుగుట జరుగును. ఆగ్నేయ కోణం పెరిగిన యెడల ఆరోగ్య భంగములు ఏర్పడుట వాహన ప్రమాదములు కలుగును. వాయవ్య కోణం పెరుగుట వలన అశుభములు, నిలకడ లేకపోవుట జరుగును. నాలుగు దిక్కులయందు ఖాళీ స్థలము ఉన్నయెడల సకల సౌఖ్యదాయకం.

ఎత్తు పల్లములు - ఫలితములు

నిర్మించు గృహమునందు, స్థలమునందు ఈశాన్యము పల్లముగా ఉండినయెడల ధనధాన్య వృద్ధి కలుగును. ఉత్తర ఈశాన్యములు ఎత్తుగా ఉండిన యెడల స్త్రీలకు మాంగల్య దోషము, ధనధాన్యములకు కొరత ఏర్పడును. ఈశాన్యము కన్న వాయవ్యము పల్లముగా ఉండిన యెడల సౌఖ్య సంబంధ ఇబ్బందులు కలుగును. ఈశాన్యము కన్న ఆగ్నేయ నైఋతులు పల్లముగా ఉండిన యెడల ఋణ బాధలు అధికమగును. ఆగ్నేయ కన్న వాయవ్యం పల్లముగా ఉన్న యెడల అశుభ కార్యక్రమములకు అది నిలయమై ఉండును. తూర్పు ఈశాన్యముల కంటే నైఋతి పడమరలు ఎంత ఎత్తుగా ఉంటే అంత ధన ధాన్యాభివృద్ధి అని శాస్త్ర వచనం.

శయన ప్రాంతములు - ఫలితములు

ఇంటియందు దక్షిణ, నైఋతి ప్రాంత గదులను శయన మందిరములుగా ఏర్పాటు చేసుకొనుట సకల శ్రేయోదాయకం. ఈశాన్య, ఉత్తర ప్రాంత గదిని శయన మందిరములు గా ఏర్పాటు చేసుకొనుట అనారోగ్య హేతువు, కుటుంబ కలహములకు నిలయమగును. తూర్పు దిక్కున శిరస్సు ఉంచి నిద్రించిన విద్యాప్రాప్తి కలుగును. దక్షిణ దిక్కున శిరస్సు ఉంచి నిద్రించిన ఆయుర్వృద్ధి కలుగును. పడమర దిక్కున శిరస్సు ఉంచి నిద్రించిన ధనధాన్య వృద్ధి కలుగును. ఉత్తర దిక్కున శిరస్సు ఉంచి నిద్రించిన బుద్ధిమాంద్యము, ఆకస్మిక మరణ ప్రదము. సొంత గృహమందు దక్షిణదిశగా, మామగారి, అత్తగారి ఇంటి యందు తూర్పుదిశగా, ప్రయాణముల యందు, క్షేత్రములయందు, పడమర దిశగా శిరస్సు ఉంచి నిద్రించుట వలన సకల శుభములు చేకూరును. ఏ ప్రాంతమందైనను ఎంత మంది చెప్పిననూ ఉత్తర దిశగా శిరస్సు చేసి నిద్రించరాదు.

వంట గదులు - వాస్తవములు

ఇంటియందు ఆగ్నేయ ప్రాంతమందు వంటగది ఉన్నయెడల అన్నపూర్ణాదేవికి అది నిలయమై ఉండును. ఈశాన్య ప్రాంతమందు వంటగది ఉన్నయెడల వరదలవలె కష్టములకు అది నిలయమగును. ఉత్తర

www.granthanidhi.blogspot.in

ముఖంగా వంట చేసిన యెడల ఉన్నదంతయూ హరించుకుపోవును. దక్షిణ ముఖముగా వంట చేసిన యెడల దరిద్రము తాండవించును. పశ్చిమ ముఖముగా వంటచేసిన యెడల పతి (భర్త)తో విరోధములు ఏర్పడును. తూర్పు ముఖముగా వంట చేసిన యెడల సకల శుభములు చేకూరును.

మరుగుదొడ్లు - ఫలితములు

ఇంటియందు ఈశాన్య ప్రాంతమందు మరుగుదొడ్లు ఉన్న యెడల అనారోగ్య హేతువు. నైఋతియందు సెప్టిక్‌ట్యాంక్ (గొయ్యి) లేకుండా మరుగుదొడ్లు నిర్మించవచ్చును. ఉత్తర వాయవ్య ప్రాంతమందు, ఆగ్నేయ ప్రాంతమందు మరుగుదొడ్లు, స్నానాల గది, సెప్టిక్‌ట్యాంక్ (గొయ్యి) నిర్మించుట సకల శుభప్రదము.

వీధి శూలలు - వివరణ

ఇంటి ప్రాంతమును వీధి మూలలయందు పడునట్లుగా నిర్మాణము చేసిన వీధి శూల అని పిలవబడును. బావికి ఎదురుగా నిర్మాణము చేసిన కూప శూల అని పిలవబడును. దేవాలయమునకు ఎదురుగా నిర్మాణము చేసిన ఆలయ శూల అని పిలవబడును. ద్వారమునకు ఎదురుగా స్తంభములు (ఫిల్లర్లు) ఉండుటను స్థంభ శూల, ద్వారా శూల అని పిలవబడును. ఈ శూలలన్నియు (చూపు) ఏ కోణమందు పడుతున్నవో దాని ద్వారా ఫలితములను ఇచ్చును. ఆలయ శూల ఏ కోణమందైననూ దోష ప్రదమని శాస్త్ర వచనము. ద్వారా శూల ఏకోణ మందైననూ ద్వారామును మార్పు చేయుట తప్ప వేరొక మార్గము లేదని శాస్త్ర వచనము.

వీధి శూలయందు ఉత్తర ఈశాన్య వీధి శూల ధన లాభములు చేకూర్చును. దక్షిణ ఆగ్నేయ వీధి శూల అనారోగ్యములను చేకూర్చును. నైఋతి వీధి శూల ఇంటి యజమాని ఆయుర్దాయమును తగ్గించును. వాయవ్య వీధి శూల ఋణ బాధలను అధికం చేయును. కావున శూలలు సర్వ బాధలకు మూలములు కావున నాలుగు దిక్కులకు శూలలు లేకుండా నిర్మాణం చేయుట శుభదాయకము.

ముఖ్య విషయములు

ఇంటి ప్రాంతమందు తూర్పు ఉత్తర దిశలలో ఎంత ఖాళీ ఉంటే అంత అనుకూలత ఏర్పడును. ఉత్తర, ఈశాన్య, తూర్పు దిశలలో ఎత్తైన అరుగులు లేదా గోడలు ఉండుట వలన ఇంటిలోని స్త్రీలకు ఆరోగ్య భంగములు అధికమగును. పశ్చిమ, దక్షిణ దిశలలో ఎత్తైన అరుగులు లేదా గోడలు ఉండుట వలన శుభములు చేకూరును. ఇంటి ప్రాంతమందు పాలుకారె చెట్లు, ముళ్లచెట్లు ఎట్టి పరిస్థితులలో ఉండరాదు. చింతచెట్లు, మారేడు చెట్లు, తాటిచెట్లు ఇంటి యందు ఉండరాదు. ఉత్తర(ప్రాంత మందు నిమ్మ చెట్లు, నేరేడు చెట్లు, కుంకుడు చెట్లు, రేగు చెట్లు ఉన్న యెడల కుటుంబ కలహములు అధికమగును. పశ్చిమ, దక్షిణ ప్రాంతములయందు కొబ్బరి చెట్లు, పనస చెట్లు, మామిడి చెట్లు, రావి చెట్లు, జువ్వి చెట్లు ఉన్నయెడల శుభములు చేకూరును. ఈశాన్య ప్రాంతమందు తులసి మొక్కలు, పూల మొక్కలు ఉండుట వలన శుభప్రదము. తూర్పు, ఉత్తర ప్రాంతమందు ఎత్తైన, బరువైన వృక్షములు ఉండరాదు. ఫలములతో కూడిన వృక్షములు ఉండవచ్చును. ఎత్తైన, బరువైన వృక్షములు దక్షిణ, పడమర ప్రాంతములయందు తప్పక ఉండవలయును. తూర్పు, ఉత్తర ప్రాంత సరిహద్దులను ఖాయము చేసి నిర్మాణము చేయుట వలన నిర్మాణములు మధ్యలోనే ఆగిపోవును. ముందుగా ప్రహారిగోడ నిర్మాణం చేసిన గృహనిర్మాణములో ఆటంకములు అధికముగా ఉండును. గృహము నిర్మాణము చేయుటకు ఉపయోగించు స్తంభములు (ఫిల్లర్లు) సరి సంఖ్యయందు ఉండవలయును. దూలములు (బీములు) గోడలను దాటి బయటకి వచ్చుట, పోటిగా గోడలు నిర్మాణము చేయకూడదు. బీములతో (దూలములతో) సమముగా గోడలను నిర్మించవలయును. ఇంటియందు మెట్లు నిచ్చెన మాదిరిగా నిటారుగా నిర్మాణము చేయకూడదు. యు ఆకారముగా కాని యస్. ఆకారముగా కాని నిర్మాణం

www.granthanidhi.blogspot.in

చేయవలెను. ఆగ్నేయ ప్రాంతమందు కాని, వాయవ్య ప్రాంతమందు కాని నైఋతి ప్రాంతమందు కాని మెట్లను నిర్మించవచ్చును. ఈశాన్య ప్రాంతమందు మాత్రం ఎట్టి పరిస్థితులలో మెట్లను నిర్మాణం చేయకూడదు. నైఋతి వాయవ్య, ఆగ్నేయ ప్రాంతములయందు నిర్మాణము చేయు మెట్లు తూర్పు, ఉత్తర ప్రహరీ గోడలకు ఆనినట్లైతే అశుభమునకు అది హేతువుగా మారును.

గృహమునకు ఏర్పాటు చేయు ద్వారములు సరిసంఖ్యయందు ఉండవలయును. మరుగుదొడ్ల, స్నానపు గదుల ద్వారములు లెక్కించకుండా ఇంటియందు ఉన్న ద్వారములే సరి సంఖ్యయందు ఉండవలయును. కిటికీలు కూడా సరిసంఖ్య యందు ఉండవలయును. ద్వారములు తూర్పు ఆగ్నేయ ప్రాంతమందు దక్షిణ నైఋతి, పశ్చిమ నైఋతి యందు ఏర్పాటు చేయుట వలన ఆరోగ్య భంగములు ఏర్పడును. ద్వారములకు ఎదురుగా బావి కాని, బోరు కాని, పొయ్యికాని రాకుండా చూసుకోవలయును. నీటిట్యాంకు ఇంటి పై భాగమందు నైఋతి ప్రాంతమందు ఏర్పాటు చేసుకోవచ్చును. ఇంటి పై కప్పు తూర్పు వాలుగా, ఉత్తరము వాలుగా ఉండేటట్లుగా నిర్మాణం చేసుకోవలయును.

దోష నివారణ

ఎంత శాస్త్రము తెలుసుకున్ననూ, ఎంత జాగ్రత్తగా నిర్మాణము చేయుటకు సమయము వెచ్చించిననూ, ఎదో రకమైన దోషములు ఏర్పడుతునే ఉంటాయి. అటువంటి వాస్తు దోషములు, శల్య దోషములు, నిర్మాణ దోషములు, వీధి శూల దోషములు పథకము శుద్దిగా లేకపోవుట మొదలగు దోషములు తొలగుటకు శాస్త్రవచనానుసారము ఇంటియందు పంచభూతత్వములకు ప్రతీకగా ఆగ్నేయ ప్రాంతమందు శీతలయంత్రము, నైఋతి ప్రాంత మందు కూర్మ యంత్రము, వాయవ్య ప్రాంతమందు వాస్తు యంత్రము ఈశాన్య ప్రాంత మందు మత్స్య యంత్రము గృహ మధ్యమమున రాజమాతంగీ ఆకర్షణ యంత్రములను జలాధివాస, ధాన్యాదివాస, శయ్యాధివాస, గర్తసంస్కార, రత్నబీజ ధాతు సంస్కార యుక్తముగా సుప్రతిష్టము చేసిన దోషములు తొలుగునని శాస్త్రవచనము.

ఇతర జాతక, వాస్తు పరమైన వివరములకు దైవజ్ఞ సుబ్రహ్మణ్య సిద్ధాన్తి గారిని సంప్రదించగలరు. దూరవాణి : 9963732303, 9550017546, 9866839560.

తిలకధారణ విధి

